bhōgam || 4-1 "barhiṇīmiva ghanō" is suggested by sri N.Ch. Krishnamacharyá

(gauḷa) - aṭa - 7

ibhōgam || 3-3 For prosodical reasons of yati Sri N. Ch. Krishnamacharyā suggested the readings "S Veṅkaṭaśaya" / 'Cira Veṅkaṭaśaya' in place of "veṅkaṭaśaya" in the lyric.

(gauḷa) - caupadadōḷam - 9

caraṇam || 2-4 Sri N. Ch. Krishnamacharya opined that 'pariṇatavāraṇa' could be a more meaningf reading than "pariṇataharaṇa"

(gauḷa) - ēkatāḷi - 10

udgrāham || 1-1 Sri N.Ch. Krishnamacharya suggested 'mṛtamṛdbhakṣaṇa' in place of the readi 'ruṇamakṣamapaṇa'

Jyāvaḷa || 2-2 Sri N.Ch. Krishnamacharya suggested the reading 'sātuvanapikī' for 'sātāvanipiki'

ābhōgam || 4-1 Sri N. Ch. Krishnamacharya opined that 'kupitākṛtibhaya' would be a better readi than 'kupitākṛtiśaya'.

nāṭa - dhruva - 1

udgrāham || 1-3 Sri N.Ch. Krishnamacharya suggested the reading 'rajanī' for 'rajanika'

ādiJyāvaḷa || 3-3 Sri N.Ch. Krishnamacharya suggested 'śāsana' in place of the reading 'kānana'

ābhōgam || 5-3 Prof. Srihari filled and supplied the lacuna in the lyric with the reading 'ghanahṛtsamn

ābhōgam || 6-1 'niśibhṛtabala' is the reading suggested by Prof. Sarvottama Rao.

(pāḍi) - maṭhya-2

Jyāvaḷa || 2-2 Prof. Salva Krishanamurti suggested the reading 'vāraka' in place of 'pādaka'.

ābhōgam || 4-4 The reading 'śailasu' could be changed to 'jīvana' opined Sri N. Ch. Krishnamachary

(māḷavagauḷa) - rūpakam-3

ıdgrāham || 1-1 'yati' could be changed to 'mati' according to Sri N. Ch. Krishnamacharya.

1-2 '(ā)tataguṇa(jātā)ñcita' is the reading supplied by Sri N.Ch. Krishnamachary: Prof. R. Srihari filled the lacuna (as shown within the brackets) '(vyā)tataguṇ (valayā)ñcita'.

yāvaḷa || 2-2 '(śantā)raṇa'. Sri N. Ch. Krishnamacharya supplied the missing letters shown i brackets.

2-5 Sri N.Ch. Krishnamacharya opined that 'balahāraṇa' could be changed and read a 'bāhārpaṇa'

bhōgam || 4-2 Sri N. Ch. Krishnamacharya suggested the reading 'guṇānvita' in place of 'guṇārthitɛ

SYSTEM OF TRANSLITERATION

FOLLOWED IN THE ENGLISH (TEXT) FORMAT AND THE MUSICAL FORMAT OF THE TIRUMALA MUSIC INSCRIPTION

Vowels :

a	ā	i	ī	u	ū	ṛ
अ	आ	इ	ई	उ	ऊ	ऋ
e ē	ai	o ō	au	ṃ	ḥ	
ए (long)	ऐ	ओ (long)	औ	*anusvāra*	*visarga*	

Consonants :

k	kh	g	gh	ṅ
क्	ख्	ग्	घ्	ङ्
c	ch	j	jh	ñ
च्	छ्	ज्	झ्	ञ्
ṭ	ṭh	ḍ	ḍh	ṇ
ट्	ठ्	ड्	ढ्	ण्
t	th	d	dh	n
त्	थ्	द्	ध्	न्
p	ph	b	bh	m
प्	फ्	ब्	भ्	म्
y	r	l ḷ		v (w)
य्	र्	ळ् (retroflex)		व्
ś	ṣ	s	h	R
श्	ष्	स्	ह्	ఱ (Śakaṭarēpha)

Conjuncts :

kṣ	tr	jñ
क्ष्	त्र्	ज्ञ्

Music Notation :


s	r	g	m	p	d	n
स	रि	ग	म	प	द	नि
S	R	G	M	P	D	N
सा	री	गा	मा	पा	दा	नी

Dots on top/bottom of Svaras indicate Sthāyī

Due care is taken to present the English (text) Format of **The Tirumala Music** Inscription according to the key mentioned above. Diacritical marks are not used for contemporary proper names. Excerpts quoted are reproduced without change. However the Editorial Board seeks the indulgence of the reader for any inadvertant slip due to lack of suitable infrastructure and non-standard software incompatibility problems.


In view of certain conventional spelling variations in Telugu, English and Sanskrit characters (like ఎగ, ఏక, తాళ, గౌళ, ताल, गौळ syara, swara) microns over e and o are used. Retroflex lateral ळ is not used in Sanskrit. Anusvāra (ṃ) is shown along with the class consonants (Veṅka, Krauñca, Khaṇḍa, Kandala, Jhampa).

अहिंसा प्रथमं पुष्पं पुष्पमिन्द्रियनिग्रहः
क्षांतिः पुष्पं दया पुष्पं ज्ञानं पुष्पमतः परम् ।
सत्यं पुष्पं तपः पुष्पं भावपुष्पमथाष्टमम्
एवमष्टविधं पुष्पं विष्णोः प्रीतिकरम् परम् ॥



Anniyuru inscription of
Sri Krishna Devaraya
1520 AD

(Courtesy : Director Epigraphy, ASI, Mysore)



Note letter *ḷa* formation in line 4 and *ka* formation in lines 16 & 19.

Gaya Inscri
Sri Krishna De
1!





(Co
Director Ep.
ASI, I




Srisailam inscription of Avasaram Chandrasekharayya 1529 AD
Note the shape of the letter *ḷa* in lines 13 & 15.

[Courtesy : Dr. P.V. Parabrahma Sastry, Deputy Director, Epigraphy (Retd.)]

Tirumala Music Inscription ascribable to the end of the 15th century AD based on the following letter forms

Modern Shape of the Letter	Kapileswara's Srisailam Inscription 1460 AD	Tirumala Music Inscription 1460-1512 AD ?	Kemideva's Srisailam Inscription 1512 AD	Srikrishna devaraya's Anniyur Inscription 1520 AD	Srikrishna devaraya's Gaya Inscription 1522 AD	Chandrasekhar-ayya's Srisailam Inscription 1529 AD	Tallapaka Poets' copper plates 1537 AD
ళ *ḷa*							
ణ *ṇa*							
క *ka*							



Note the formation of letters


ṇ in line 5;

ḷa in line 19


and *ka* in lines 2 & 21.

Srisailam inscription of
Kapileswara
1460 AD


*(Courtesy : Director
Epigraphy, ASI, Mysore)*





Text of The Tirumala Music Inscription (Slab No. 4)
read by Dr. N.S. Ramachandra Murthy, Published in "Udayam" Daily.



The Chief Epigraphy Oficer's reading of The Tirumala Music Inscription (Slab No. 2)







Three Pages taken from the Text of Slab No. 4 read by Dr. N. Mukunda Rao, C.E.O; and his group.



Before the Inaugural Session.
(Front) Sri Venkatramaiah IFS
Prof. V. Ananda Murthy;
Sri A. Subhash Goud;
(Back) Prof. P. Narasimha Reddi;
Prof. Salva Krishnamurthy;
Vidvan Sri A.V. Srinivasacharyulu,
Prof. K. Sarvottama Rao;
Sri N.S. Srinivasan;
Sri N.Ch. Krishnamacharyulu.



Sri S. Lakshmanaiah
honouring
Prof. R. Sathyanarayana



Sri S. Lakshmanaiah
honouring
Prof. V. Ananda Murthy



Sri S. Lakshmanaiah
honouring
Prof. R. Srihari



Sri S. Lakshmanaiah
honouring
Sri N.Ch. Krishnamacharya



Sri S. Lakshmanaiah
honouring
Sri Komaraiah

EPILOGUE

The Tirumala Music Inscription

ప్రథమోపలబ్ధస్వరసహితసంకీర్తనశిలాలేఖము

(Appendices - అనుబంధములు, పరిశిష్టము)

సప్తస్వరముల మూర్ఛనలు తప్పకయుండ
గుఱుతు పట్టుటకునై గొన్నినాళ్లు
సూళాదితాళముల్ సాగియ నలంకార
గుంఫనం బొనగూర్ప గొన్నినాళ్లు
ప్రాగ్గేయకారవిరచిత గీతంబులు
గ్రుక్కపట్టుటకునై కొన్నినాళ్లు
గౌళనాటవరాళికాముఖ్యరాగము
ల్కొదలేక పలికింప గొన్నినాళ్లు

వన్నియ ప్రబంధముల మీట గొన్నినాళ్లు
గోరి తాయంబు లొదవింప గొన్నినాళ్లు
గాగ వారల కాజగరాగతపసి
నిరుపమవిపంచికాప్రౌఢి నేర్పి యపుడు.

- తరిగొప్పుల మల్లన చంద్రభానుచరిత్ర

అనుబంధము 1

1949 ఏప్రిల్ 2వ తేదీ శనివారము ఉదయము సభ

శ్రీయన్నమాచార్య విగ్రహ మంటప ప్రతిష్ఠాపనోత్సవము

ఉపన్యాసము - శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

శ్రీ వేంకటేశ్వరదేవా! తుంబురునారదాదులారా! అన్నమాచార్య తిరుమలాచార్య పురందరదాస త్యాగరాజాదులారా!
భాగవతులారా! ఈనాటినుండి యుత్సవము జరగు మూడునాళ్లదాక మీరీసభావేదికపై సుప్రతిష్ఠితులై యుండి మీదివ్యప్రజ్ఞను,
త్సంకీర్తనగానచాతుర్యమును, నేతదుత్సవ నిర్వహణమునకై విచ్చేసిన గాయకవర్యులందు ప్రసాదింపుడు. మీ సత్యజ్ఞానానందమయతను
ో వెలయింపుడు. అంతేకాదు, మా కోరిక నభిమానించి కార్యక్రమమును దేశమంతటను ప్రసాదించుటకై విచ్చేసిన విజయవాడ
ండియోరేడియోవారి మూలమున రేడియోశ్రోతలహృదయములలోగూడ మీ సత్యజ్ఞానానందమయతను వెలయింపుడు. ఇంత
లమైన ప్రదేశమున ఇంత గొప్ప సభామంటపమున నీయుత్సవము జరుగుట శ్రీ త్యాగరాజోత్సవ కార్యనిర్వాహక వర్గమువారి
ప్పాటువల్ల సాగనది. ఇది అనువర్షము త్యాగరాజోత్సవము జరిగెడి ప్రదేశము. ఈ స్థలము నందుకై శ్రీమాన్ అర్చకం వెంకటపతి
తులవారు పయి కమిటీకి సమర్పించిరి.

ఈ యుత్సవము అన్నమాచార్యుని జన్మదినమగు వైశాఖ పూర్ణిమను జరగుట సమంసజమయినను అది మండుటెండల
ము, విద్యాశాలలకు విశ్రామకాలము నగుటచే నిర్యాణదినమగు ఫాల్గున బహుళ ద్వాదశినాడు జరపుదుముగా కనుకొంటిని. ఆనాడు
డమీద స్వామిసన్నిధిని పూజా ప్రసాదసమర్పణ వినియోగాదికము జరగినిది. అన్నమాచార్యచరిత్రము ముద్రణము ముగిసెనుగాన
నాడు దానిని స్వామి కర్పించితిమి. స్వామికిని అన్నమాచార్య తిరుమలాచార్యులకును సన్నిధిని, సంకీర్తములను గ్రంథపఠనమును
పితిమి. కొన్ని యిబ్బందులచే మఱి వారము దినములయిన తర్వాత నిప్పుడీ యుత్సవము జరుగుచున్నది.

నేడిక్కడ ప్రతిష్ఠితములయిన తామ్రఫలక విగ్రహములు రెండును అన్నమాచార్యులయు తత్పుత్రుడగు తిరుమలా
ర్యులయు విగ్రహములుగా గుర్తించితిమి. తిరుమల తిరుపతి ఎపిగ్రాఫికల్ రిపోర్టు వాల్యుంలోనున్న తాళ్లపాక
కీర్తనభాండాగారపు ఫోటోలో అరద్వారమున కిరుప్రక్కలనున్న విగ్రహములు అన్నమాచార్య తిరుమలాచార్యుల వగునేమో
) తొలుత మేమనుమానించితిమి.❖ (❖అన్నమాచార్యుని విగ్రహమును గూర్చి మంగాపురమున వెదకబోయి
క్కడదాని గనుగొనలేక తిరిగివచ్చునపుడు ఏతత్పుర ప్రముఖులగు శ్రీకొచ్చి వేంకటేశ్వరరావుగారికీ యనుమానము కలిగినది.)
ని ఫోటోలు తెచ్చితిమి. పరిశీలింపగా అన్నమాచార్య చరిత్రమున వర్ణితమయిన తీరునకే విగ్రహములు సరిగా సరిపోలినవి.
న్నమాచార్యచరిత్రమున, పచ్చలకడియాలు, బంగారుప్రాతపచ్చడము, కబ్బాయికుళ్లాయి, కనకపొంగళ్లు, ఊర్ధ్వపుండ్రములు,
సుమణివడములు విష్ణుపాదపు తమ్మిపూవు, కెంబట్టుమేలుకుళ్లాయి, కంఠమాలిక, నిలువుపేరణము మొదలయిన యాభరణములు
్తితములయినవి. అవి సరిగా నీ విగ్రహముల కున్నవి. సంకీర్తనములలో వర్ణితమయిన తీరునసే యన్నమాచార్యుని చేత
ంయున్నది.

స్వామిదర్శనము చేయువారు గుడిలో బంగారువాకిటికడ నిలిచి ముందు చూచిన స్వామి దివ్యవిగ్రహమును గుడిచేతి ప్రక్కకేసి
ాచిన భాష్యకారుల విగ్రహమును గానగల్గుదురు. భాష్యకారులతోపాటు, దర్శనీయులుగా నన్నమాచార్యుల విగ్రహము సంకీర్తన
ండారము ద్వారము నెడమప్రక్కను, కుడిప్రక్కను పెదతిరుమలాచార్య విగ్రహమును గానవచ్చుచున్నవి. బంగారు వాకిలికడనుండి
క కంటస్వామిని, ఇంకొకకంట భాష్యకారులను (చిదంబరమున కనకసభాపతిని గోవిందరాజులను దర్శించునట్లే) అన్నమాచార్య
త్పుత్రులను దర్శింపనగును. ఈయర్థమును అన్నమాచార్యపౌత్రుని సంకీర్తనములు నిరూపించుచున్నవి.

దేవగాంధారి

అటిముటి జూడబోతే అజ్ఞానినేను
మఱుగు సొచ్చితి నీకు మహిలో నారాయణా ॥పల్లవి॥

నిన్ను ధ్యానము చేసీ నిచ్చ దాళ్లపాక
అన్నమయ్యగా రెదుట నదిగో వయ్యా
పన్ని యాతనినే చూచి పాతకులమైన మమ్ము
మన్నించవయ్య వో మధుసూదనా. ॥అటి॥

సంకీర్తనలు చేసీ సారె దాళ్లపాక అన్నమయ్య
అంకెల నీసన్నిధినే అదుగోవయ్యా
అంకించి నే వారివాడ నని దుష్టుడనై నా
సంకెదీర గావవయ్య సర్వేశ్వరా. ॥అటి॥

దేసాళం

ఈతడే ముక్తిదోవ యీతడే మాయాచార్యు
డీతడు గలుగబట్టి యిందఱు బ్రదికిరి. ॥పల్లవి॥

అదెవో తాళ్లపాక అన్నమాచార్యులు
యిదె వీడే శ్రీ వెంకటేశు నెదుట
వెదవెట్టి లోకములో వేదములన్నియు మంచి
పదములు చేసి పాడి పావనము చేసెను. ॥ఈతడే॥

సంకీర్తనభండారద్వారవిగ్రహములను అన్నమాచార్య తిరుమలాచార్య విగ్రహములనుగా నిర్ణయించుకొన్న పిదప పరిశోధింపగా - తాళ్లపాక వారు కట్టించిన కట్టడములన్నింటను ఈ రెండు విగ్రహముల యునికి స్పష్టముగా దెలియవచ్చెను. పెదతిరుమలాచార్యుని పుత్రుడయిన చినతిరుమలాచార్యుడు కట్టించిన మంగాపురదేవాలయమున అన్నమాచార్య పెదతిరుమలాచార్య విగ్రహములేకాక వానితో నింకొక యౌవనపు విగ్రహముగూడ గానరాగా నది యాపినతిరుమలాచార్యుల (దేవాలయ నిర్మాత) విగ్రహమనుకొంటిమి. ఈ నిర్ణయములతో గ్రంథరచన, ముద్రణము - ఉత్సవనవయమునకు ముగింపవలెనని - తొందరగా సాగించుచు నొకనాడు తాళ్లపాకవారి సంకీర్తనభండారమున నింకేవేని విశేషవస్తువులుండునేమో పరిశీలింతము గాకని తోచి నాతో పనిచేయుచుండు పరిశోధనసహాయవిద్వాంసుని చిరంజీవి ఎ.వి. శ్రీనివాసాచార్యుని కొండమీదికి పంపితిని. అతడక్కడి యుద్యోగుల తోడ్పాటున తాళములూడబెటికి సన్ననిమానిసి దూరదగినంతదిగా నేలకు నాల్గడుగుల యెత్తుననున్న సంకీర్తనభండారద్వాముగుండ లోనికి గబ్బిలము వలె దూటి యా చీకటికొట్టుబో జూడగా నేమియు గానరాదయ్యెను. క్రింద బెత్తెడెత్తు మెత్తనిమన్ను గబ్బిలాలపెంటతో గలసియుండెను. ఆ మట్టిలో నేమేని గుప్తమైయుండునేమోయని కెలకి వెదకి చూడగా నొక పెద్ద రాగిరేకు విగ్రహము చేతికి తగిలెను. దానిగయికొని బయిటివారికందిచ్చి యూపిరార్చుకొనుటకు దూకిరాగా నా విగ్రహమింతకుముందన్నమాచార్యునిదిగా గుర్తింపనగుచున్న శిలావిగ్రహమునకు సరిపోలిన, మలచిన తామ్రఫలకవిగ్రహముగుట స్పష్టపడెను. రెండవదగు పెద తిరుమలాచార్య విగ్రహముకూడ నుండునేమో యని మఱల లోనికి దూకి పరిశీలించి చూడగా నా రెండవ విగ్రహమును, తాళ్లపాక సంకీర్తనములని పేళ్లుచెక్కిన రెండు రాగిబిళ్లలును గానవచ్చెను. వానినెల్ల వెంట గయికొని శ్రీనివాసాచార్యుడు కొండనుండి దిగివచ్చి చూపగా అచ్చెరువు చెంది వానిని తోడ్తో కమీషనరు, పేష్కారు, డైరెక్టరుగార్లకు బంపి చూపితిమి. ఏతల్లాభమునకు మేమందఱము పరమానందము చెందితిమి. సంకీర్తనముల రాగిరేకుల నెన్నడో తెచ్చినవారప్పుడు మట్టిలో దాగియున్న విగ్రహములను జూడరయిరి గాబోలును.

మనదేశమున నన్నూటయేబదియేండ్లకు పైబడిన నాటి ప్రాచీనమహాకవులవిగ్రహములిట్లు సురక్షితములయి దొరకుట యపూర్వవిషయము. ఆంధ్రసారస్వతము వెలసిన నాటినుండి యీనాటిదాక నవతరించిన మహాకవులవిగ్రహము లేవిగాని యిట్లింతదాక లభింపలేదు. రాగిరేకులమీద జెక్కించినవి ప్రాచీనగేయరచనలును వీరివే! మఱియు కొండమీదనే తాళ్లపాకవారు రచించిన సంకీర్తనములు గొన్ని గొప్పశిలలమీద నానాడే స్వరవిన్యాసముతో చెక్కింపబడినవి కలవు. ఆనాటనే యట్లు శిలలమీద సస్వరముగా జెక్కింపబడిన గేయరచనములు దొరకుటగూడ చాలా నపూర్వవిషయమే. ఇవియెల్ల శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్యాస్థానికి మహావైభవాపాదకములు. దొరికిన యీ తామ్రవిగ్రహములు చాలత్రుప్పుపట్టియుండుటచే శుభ్రపఱచుట శాస్త్రీయముగా జరగవలెనుగాని చింతపంటితో నుడకబెట్టి తుప్పురాల్చినచో విగ్రహముల రూపుచెడిపోయినను పోవచ్చునని జడిసి మద్రాసు మ్యూజియం సూపరింటెండెంటును మన్మిత్రులునగు డాక్టరు శ్రీ అయ్యప్పన్, ఎం.ఏ. గారి దగ్గఱకు గొనిపోయి చక్కఁబఱచి త్వరగా నుత్సవమునాటి కిప్పింపగోరగా వారు చాలసౌహార్దముతో తమ క్రిందియుద్యోగులగు కెమిస్ట్రీ క్యూరేటరు గారి ద్వారావడిగా చక్కఁబఱిపించి బంగారు పన్ని వేయించి యిచ్చిరి. అందుకైన వ్యయమును కైకొనరయిరి. అన్నమాచార్య ప్రసక్తములగు ముప్పది ఫోటోల బ్లాకులు చేయించుట వడిగా కావలసియుండెను. నేను మదరాసు వెళ్లి కోరగా ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ శివలెంక శంభుప్రసాదు లితరకార్యము లట్టెపెట్టి వడిగా బ్లాకులు చౌకగా చేయించి యిచ్చిరి. దేవస్థానముద్రణాలయమువారు వడిగా గ్రంథ ముద్రణ నెఱవేర్చిరి. పైవారి తోడ్పాట్లీయుత్సవ నిర్వాహమునకు చాలా నుపకరించినవి. దేవస్థానము కమిటీవారు దేవస్థాన ముఖ్యోద్యోగులు నింక మేమందఱము నిందు పరికరములుగా పనిచేసితిమే కాని సర్వనిర్వాహకులు శ్రీ వేంకటేశ్వరస్వామి వారే!

కుసుమసుకుమారులు, సంగీతసాహిత్యాది సరసకలావిలాసులు, కలాపత్రికాధిపతులు, ప్రధానన్యాయమూర్తులు శ్రీ పి.వి. రాజమన్నారు గారు సభానిర్వాహకులగుట యీ యుత్సవమునకు గొప్పయలంకారము. శ్రీ వేంకటేశ్వరస్వామి తన సచ్చిదానందమయత నీ యుత్సవమున మనకు ప్రసాదించుగాకని మరల వేడుచున్నాను.

అనుబంధము 2

1949 ఏప్రిల్ 2వ తేదీ శనివారము సాయంత్రము సభ

ఉపన్యాసము - శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

శ్రీ వేంకటేశ్వరదేవా! సభాధ్యక్షా! గాయకవర్యులారా! సభ్యులారా! మన మందఱము నీయుత్సవ సందర్భమున నిండారిన నెయ్యమున లియ్యమగుదుముగాక!

కారణకారణ మయిన తనను గానరానీయక కార్యముల నెల్ల జరుపుకొనుచుండు చైతన్యమూర్తి భగవంతుడే. ఆయనయే ఈ యన్నమాచార్యోత్సవశరీరమున కంతకును నిర్వాహకుడు. ప్రాణము. ఈ యుత్సవమున పనిగొనుచున్న మన మందఱము స్వామి యవయవములము. ఇట్లు చూడగా నే నిందు పాదాంగుష్ఠస్థానీయుడ ననుకొందును. డైరెక్టరు, పేష్కారు, కమీషనరు, కమిటి ప్రెసిడెంటు గార్లు (హెడ్సు) శిరస్స్థానీయులు. ఇంక ననేకులు ననేకావయవస్థానీయులున్నారు. ప్రస్తుత సభాధిపతులు రత్నకిరీటస్థానీయులు. కార్యనిర్వాహమున నిమ్నోన్నతస్థానములం దున్నను సర్వాంతర్యామి శ్రీ వేంకటేశ్వరస్వామియే గనుక మేమందఱము నొక్కటే! కార్యనిర్వాహమున శరీరావయవములలో ఐక్యమే ఉండునుగదా!

'కందు వగుహీనాధికము లిందు లేవు
అందరికి శ్రీహరే అంతరాత్మ
తందనానా, ఆహి తందనానా, పురే
తందనానా, బలే తందనానా' (అన్నమాచార్య సంకీర్తన)

ఆరంభమున శ్రీ వెంకటేశ్వరస్వామినిగూడ చేర్చుకొని ''మిత్రులారా'' యని సంబోధించితిని. ''సుహృదం సర్వ భూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి'' అని గీతలలో భగవద్వాక్యము. భగవంతుడు సర్వభూతసుహృత్తు. ''మిత్ర మాపత్సు జానీయాత్'' అని కూడ ఆర్యోక్తి. కల్యాణాదిశుభసంరంభములలో విందులారగించుటకు, ఇంచుక కొఱత గల్గిన కోపించుటకు మిత్రులు పలువురుందురు. ఇక్కట్టు కలిగినప్పుడు సహాయపడువారే నిజముగా మిత్రులు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆపత్సహాయుడు. ఆపన్నివారకుడు శ్రీ స్వామివారిని శరణాగతులై యెవ రర్థింతురో వారియాపదల నాయన తీర్చునని కదా లోకవిఖ్యాతి!

స్వామిని దేవుడని, తండ్రియని, గురుడని, ప్రభుడని పేర్కొనుటకంటే మిత్రుడని ఇంకా ప్రాణప్రియుడని పేర్కొనుట మఱీ రుచిరమయిన ప్రశంస.

స్వామికి సేవకులకు, తండ్రిబిడ్డలకు, గురుశిష్యులకు, ప్రభుభృత్యులకు, చాలా చాటుమాటులు పొరపులు ఉండగలవు. వీరికంటె మిత్రులకు పరస్పరము పొరలు లేని చేరికయుండును. ఆమైత్రి దాంపత్య రూపమేని తెరచాటులు లేని యైక్యమే కలుగును. ఆళ్వారాచార్యులు తాము నాయికలై స్వామిని నాయకునిగా గొని యానందించి రనుట ప్రఖ్యాతవిషయము. ఆళ్వారాచార్యుల తీరువారే తాళ్లపాక వారును. తాళ్లపాక యన్నమాచార్యుల సంకీర్తనము లనేకములు తిరువాయ్‌మొళ్షి (దివ్యప్రబంధ) భాష్యరూపములు. దివ్యప్రబంధము నాల్గువేల పాటలది కాగా తాళ్లపాకవారి పాటలు నలుపదివేలదాక నున్నవి. తాళ్లపాకవారు శ్రీ వెంకటేశ్వరైక శరణ్యులు.

శంకరాభరణము

శ్రీహరి పాదతీర్థమే చెడనిమందు
మోహపాశాలు గోసి మోక్షమిచ్చేమందు. ॥పల్లవి॥

కారమై కంటగించని కడు జల్లనిమందు
నూఱని కాచని యట్టి నున్నని మందు
కోరికతో వెలవెట్టి కొనితేనల్లని మందు
వేరువెల్లంకులు కూర్చనట్టి వెందువోని మందు. ॥శ్రీహరి॥

గుఱుతైన రోగములు గుణముచేసే మందు
దురితములు పెడబాపే దొడ్డమందు
నిరతము బ్రహ్మాదులు నేరుపుతో సేవించే మందు
నరకము సొరనట్టి నయమయిన మందు. ॥శ్రీహరి॥

పొంకముతో భయములు పొందనియ్యని మందు
మంకు బుద్ధులు మాన్పి మన్నించే మందు
పంకజాక్ష వెంకటరమణ ప్రపన్నుని మందు
సెంకించక తనదాసుల జేపట్టేమందు. ॥శ్రీహరి॥

తెలియనిశరీరయంత్రములో తెలియనిమనము తెలియనిమందును తెలియనిమోతాదుతో ప్రయోగించి గ్రుడ్డియెద్దు చేనబడ్డట్టుగా ఆరోగ్యవిషయములో యాత్ర సాగించుచున్నాము. అన్నమాచార్యు లన్నట్లు మనము నిజముగా స్వామి యాజ్ఞానువర్తులమై శరణాగతులమైతే ఆయన మనలను రక్షించుటేకాక మనద్వారా లోకమునెల్లను రక్షింపగలడు. స్వామి వైభవము హిందువులలో పొరపులు తెరలు దూరస్థితులు లేకుండా సర్వానుభోగ్యమయ్యేస్థితి యిప్పటికి ఏర్పడ్డది. ''సమోహం సర్వభూతేషు నమేద్వేష్యోస్తినప్రియః'' అని గీతాభగవదుక్తి. ఇంకా ఉండే అభ్యంతరాలను గనుక మనము తొలగించుకో గలిగితే బాహ్యముగా మహమ్మదీయులు, ఆంగ్లేయులు వారు వీ రేమి సర్వప్రపంచవాసులు ''కలౌ వెంకటనాయకః'' యన్న సూక్తి సార్థకమయ్యేటట్టు స్వామిని సేవించి వాంఛితార్థములను పొందగల్గుదురు. ఇప్పుడు తిరుపతికి లభించిన ట్రంకు టెలిఫోను అప్పుడు సార్థకము కాగలదు. మనమందరము లోకరక్షణ కార్యమున పనిగొని స్వామియాజ్ఞానిర్వాహకులమై లోకవాసులు తమకష్ట నష్టములను గూర్చి ట్రంకు టెలిఫోనులో స్వామికి విన్నపము చేసికొనగా ''అడ్జెస్టెడ్'' అని స్వామి యనుగ్రహమును లోకవాసులకు తెలుపగల్గవచ్చును.

పూర్వము అనేకౌషధాలు - ఏవైద్యానికి లొంగని రోగాలకు ''అగ్ని వైద్య మతఃపరమ్'' అని అగ్నిరక్షలు-చెప్పబడినవి. వానికిప్పుడు ఇంజెక్షనులు సల్ఫనమేడ్లు పెన్సిలిన్ వగైరాలు పుట్టినవి. ఇంకాపైపై పుట్టుచున్నవి. అగ్నివైద్యమునకు పైన ఎక్సురే, రేడియం, కాస్మిక్‌రేలు వచ్చినవి. పైయన్నిటికంటె (సెల్ఫురే) ఆత్మతేజము అనుత్తరమయిన దివ్యౌషధము.

స్వామికి శరణాగతులమై దీనిని సాధించితిమా ఇక్కడ మన మందరము, మన ప్రసిడెంటుగారైన శ్రీ వెంకటస్వామి నాయుడుగారు మదరాసులో నెలకొల్పిన అప్పా అండుకోకు గాక వారే యిక్కడ వెంకటప్పా అండ్‌కోను నెలకొల్పగా సల్ఫనమేడ్ వగైరాల ద్వారా గాక సెల్ఫురేద్వారానే సర్వలోకామయసంహారము కావింపగలము!

శ్రీ వెంకటేశ్వరస్వామి తన దివ్య వైభవము నిక్కడ వెల్లివిరియించుటకును విశ్వమంతటా దానిని ప్రఖ్యాతపఱచుటకును స్వామిసేవకులందఱు ఆత్మగుణముల నలవఱచుకొని సెల్ఫురేను గుర్తించుటకును అనుగ్రహించునుగాక.

తాళ్లపాకవారు స్వామికి శరణాగతులై సుప్రఖ్యాతి గాంచిరి. వారిచరిత్రమును అన్నమాచార్య చరిత్రమున దొరకినంతవఱకు వెల్లడించితిని. దానిని మరల నేడిక్కడ చెప్పుట చర్వితచర్వణ మగును. గ్రంథ మిదిగో ప్రకటితమగుచున్నది గాన దానిని జదివి మీ రాయావిషయముల నెఱుగ గోరుచున్నాను. సంగీతమయులై వారు స్వామి నారాధించిరి. వారి రచనలు కొన్ని స, రి, గ, మాది స్వరవిన్యాసముతో కొండమీద స్వామి చంపక ప్రదక్షిణోపక్రమమున శిలాశాసనరూపమున నున్నవి. వాని నుద్ధరించి క్రమముగా ప్రకటింపగలము. సంగీతమున రాగ, తాళ, భావములు చరణాంతమున ముక్తాయింపులో నేకీభావము చెంది యానందము గొల్పునట్లు మన మనోవాక్కాయములు కూడ నేకరూపమై భగవంతునందు లీనమయి యఖండానందము గొల్పునట్లు భగవంతు డనుగ్రహించుగాక! ఇక నాదబ్రహ్మావతారము, ద్వారం వెంకటస్వామి నాయుడుగారు తమ జిలిబిలి వ్రేళ్లతో ఫిడేలు వాయించి గానామృతమును మనకు జుబ్బనంజూఱలు గావింతురు! మనమిక తన్మయుల మయ్యెదముగాక![1]

1. ఈ అనుబంధనములు 1, 2లోని ప్రసంగపాఠములు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు 1949లో జరిపించిన అన్నమాచార్యోత్సవముల సందర్భమున ముద్రితములైనవి. నేడు మాచేతికివి లభించినవి. ఈ సర్వసహిత సంకీర్తన శిలాశాసనఫలకముల యునికిని, వాని విషయమై శ్రీ శాస్త్రి గారి దృక్పథము నెరుగుటకై ఆ ప్రసంగపాఠముల నిక్కడ పొందుపరచుచున్నాము. ॥ సం ॥.

అనుబంధము 3

అక్టోబరు 26, 27, 28 తేదీలు - తిరుపతి

గోష్ఠి కార్యక్రమము - ప్రసంగములు

ప్రారంభ సభ

(26-10-1998 ఉదయం)

ప్రార్థనానంతరం ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారి స్వాగతోపన్యాసం[1]

సభకు నమస్కారములు. జగమెరిగిన విద్వాంసులందరినీ పరిచయం చేయవలసిన ఆవశ్యకం లేదు. కానీ అది ఒక విధ్యుక్తధర్మం ఆ పవిత్రకర్తవ్యాన్ని నిర్వర్తించడానికి నేనిపుడు మీ ముందున్నాను. అటునుంచి క్రమంలోనే పెద్దల్ని పరిచయం చేసుకుంటూ వస్తాను.

శ్రీ ఆకెళ్ళ మల్లికార్జున శర్మగారు ప్రభుత్వసంగీతకళాశాలలో ప్రిన్సిపల్‌గా చేసి రిటైరైనారు. చాలా గొప్ప వాయొలిన్ విద్వాంసులు సంగీతశాస్త్రంలో అపారమైనటువంటి పరిశ్రమ చేసినవారు. ప్రత్యేకించి తాళప్రస్తారవిద్యలో అనితరసాధ్యమైనటువంటి పరిశ్రమ చేసినటువంటి మిత్రులు, వారు ప్రత్యేకించి ఈ శాసనపరిశోధనలో మా సంపాదకమండలిసభ్యులలో ఒకరుగా వుండి చాలా గొప్ప కృషి చేశారు. వారి కృషి ఆంధ్రదేశమంతా కీర్తింపదగినది.

ఆ తరువాత మిత్రులు, నాతోపాటుగా మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో చదువుకొన్నవారు ఆచార్య సాళ్వ కృష్ణమూర్తి గారు. సంగీత సాహిత్యాలు రెండింటా గాఢమైన ప్రవేశం కలిగినటువంటి ఆచార్యులు. బహుకాలం మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఆచార్యవృత్తిలో వుండి ఇటీవలే విశ్రాంతి తీసుకున్నవారు. ప్రత్యేకించి తాళ్లపాక చినతిరుమలాచార్యుడు రచించిన ''సంకీర్తన లక్షణము''ను ఆంగ్లంలోని కనువదించి, దానికి తగినటువంటి ఎన్నో వివరణలూ, annotations ఆంగ్లంలో యిచ్చి తెలుగువారు సంగీతానికి చేసిన సేవను వేన్నోళ్ల పాశ్చాత్య దేశాలకు చాటినటువంటి మహావిద్వాంసులు సాళ్వ కృష్ణమూర్తి గారు. మన సాహిత్యం గురించి, మన సంగీతం గురించి నలుగురికీ తెలియాలి - దానికి తెలుగులో చేసే కృషి మాత్రం చాలదు, అది ఆంగ్ల భాషామాధ్యంలో జరగాలి. ఆ కృషికి పూనుకుని చాలా చక్కగా ఆ కార్యాన్ని నిర్వర్తించినటువంటి ఆచార్యులు - మా మిత్రులు సాళ్వ కృష్ణమూర్తి గారు. వారు ఈనాడు ''సంకీర్తన లక్షణము - లక్ష్య లక్షణ సమన్వయము'' అనేటటువంటి ప్రసంగం చెయ్యనున్నారు - శాసనవిషయాన్నీ సంకీర్తనలక్షణవిషయాన్నీ అన్వయిస్తూ సాధ్యమైనంత వరకూ.

ఆ తరువాతివారు, మా సోదరులు, మా నాయనగారు ప్రభాకర శాస్త్రిగారి ప్రియశిష్యులు శ్రీ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులవారు. ప్రత్యేకంగా ఇవాళ మనం జరుపుకుంటున్నటువంటి ఈ గోష్ఠీ కార్యకలాపాలన్నిటికీ మూలద్రవ్యమైనటువంటి ఆ రెండు శాసనాలనూ 1949లో కొండమీద వుండటం గుర్తించి, వారి గురువుగారి దృష్టికి తీసుకువచ్చి, ఆ శాసనాలను దిగువ తిరుపతికి చేర్పించి, దానిమీద కొంత పరిశోధన చేయడానికి ప్రయత్నించి, 15వ, 16వ సంపుటాలలో దీనిని గూర్చినటువంటి వివరణలతోటి, ఛాయాచిత్రాలతోటి అనేక విషయాలను ప్రకటించారు. వారు ఈ శాసనపరిశోధనలో ప్రగాఢమైన కృషి చేసినవారిలో ఒకరు. వారిని ఈనాడు మనం పిలిచి సత్కరించడం మనం చేసుకున్న అదృష్టంగా నేను భావిస్తూ వున్నాను.

తరువాతి వారు, ఇవాళ అధ్యక్షపీఠాన్ని అలంకరించినవారు డాక్టర్ పి.వి. పరబ్రహ్మశాస్త్రిగారు. వారు సంస్కృతాంధ్రాలలో అపారమైన పాండిత్యం కలవారు. ఎపిగ్రఫీలో ఇవాళ జీవించి వున్నటువంటి నిపుణులలో ప్రఖ్యాతులు, ప్రసిద్ధులు, ప్రథములు - అని మనం గర్వంగా చెప్పుకోవాలి. వారు ఈ కృషికి చెయ్యివేసిన తరువాతనే ఈ శాసనంలో వున్నటువంటి విషయం మనకి 80, 90 శాతం పైగా ఆవిష్కృతమైంది. డాక్టర్ తిరుమల రామచంద్రగారిని ఈ సందర్భంలో నేను భక్తితో స్మరించి వారి స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారు కూడా మా సంపాదకమండలిసభ్యులలో ఒకరు. డా॥ పుప్పాల పరబ్రహ్మశాస్త్రి గారు, డా॥ తిరుమల రామచంద్ర గారు - వీరిద్దరూ చెయ్యి వేసిన తర్వాతనే

---

1. 1998 అక్టోబరు 26, 27, 28 తేదీలలో తిరుపతిలో 'ప్రథమోపలబ్ధ స్వరసహిత సంకీర్తన శిలాశాసన ఫలకములు' మీద మూడు రోజులపాటు గోష్ఠి జరిగినది. ధ్వనిముద్రణను జరిగిన ఆ గోష్ఠీ కార్యక్రమాల ఆడియోటేపుల నుండి సేకరించిన ప్రసంగ సారసంగ్రహములివి. ప్రసంగాలలోని ప్రధానాంశములను వినగలిగినంతమేరకు ఈవిధంగా కూర్చి అందించిన వారు శ్రీమతి పింగళి రాజేశ్వరి గారు. - సం॥

ఈ శాసనం తిరిగి బ్రతికింది. ఆనాడెన్నడో రాముని పాదస్పర్శతో రాయి రమణిగా మారింది - అన్నారు. ఈనాడు వారి ఇద్దరి కరస్పర్శతోటి ఆ సంగీతసరస్వతి మనకి ఎదురుగా నిలిచి న్నట్లు కనిపిస్తూ వున్నది - ఆ శిలాశాసనంలో. అలాటి కృషి చేసినటువంటి డా॥ పరబ్రహ్మశాస్త్రి గారు డైరెక్టరు ఎపిగ్రాఫిగా ఆంధ్రప్రదేశ్ పురాతత్త్వ శాఖలో పనిచేసి విశ్రాంతి తీసుకున్నారు. ఆ శాఖలో బహుకాలం కృషిచేశారు. ఎన్నో శాసనాలను వారు చక్కగా పరిష్కరించి ప్రకటించి వున్నారు. ఆ అన్నిటికి తిలకాయమానమైటువంటిది ఈ స్వరశిలాశాసనపరిష్కరణవిషయం. అందులో వారు ప్రధానభూమిక నిర్వర్తించారు.

ఆ తరువాత ఇక్కడ దేవస్థానం యాజమాన్యంలో జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీ వెంకట్రామయ్య గారు. సరసులు, సహృదయులు - ఐ.ఏ.ఎస్. ఆఫీసరు. అలాంటి సరసులు, సహృదయులు ఈనాడు మనసభలో గౌరవ అతిథిగా, ముఖ్య అతిథిగా విచ్చేసి తమ ప్రసంగం చెయ్యనున్నారు. వారిని నేను సగౌరవంగా సభకు ఆహ్వానిస్తూ వున్నాను.

తర్వాత ప్రొఫెసర్ ఆర్. సత్యనారాయణగారు. మైసూరు సోదరులుగా ప్రఖ్యాతిగాంచినటువంటి వారిలో వారొకరు. మహామహోపాధ్యాయులు. ఆలిండియా మ్యూజిక్ ఎసోసియేషన్ ఫెడరేషన్‌కి అధ్యక్షులుగా భారతదేశమంతా పర్యటించి, కర్ణాటకసంగీతం గురించి, భారతీయసంగీతాన్ని గురించి ఆంగ్లభాషలో చాలా ప్రచారం చేసి, అపారమైన సేవ చేసినవారు. ఎక్కడో కనుమరుగైనటువంటి అపురూపంగా వున్నటువంటి సంగీత శాస్త్ర లక్షణ గ్రంథాలను ఎన్నింటినో చాలా సమర్థవంతంగా పరిష్కరించి ప్రకటిస్తూ వున్నవారు. ఇప్పుడు బహుకార్యనిమగ్నులై - రేపు ఒకటో తారీకు బెంగుళూరులో వారి గ్రంథమొకటి ఆవిష్కృతం కానున్నది - అలాంటి తొందరపనులు వున్నాకూడా మనమీద అభిమానం చేత ఇక్కడికి దయచేసి, ఈనాటి సభలో కీలకోపన్యాసం చేయనున్నారు. అలాటి ప్రముఖులు ఇక్కడికి దయచేయడం నిజంగా మనం చేసుకున్న అదృష్టంగా నేను భావిస్తూ వున్నాను. వారు చేసే కీలకమైన ప్రసంగం ఈ శాసన శిలాఫలకాలలో కానవచ్చే గేయసంపుటిని, ఆ గేయ సంపుటిలో వుండే మూలద్రవ్యాన్ని, అందులో వుండేటటువంటి సంగీత విశేషాల్ని గొప్పగా ఆవిష్కరించేటటువంటి విషయం వారందులో వెల్లడిస్తారు. ఆ వెల్లడింపులో మనకి ఎన్నో అమూల్యమైనటువంటి విశేషాలు తెలియనున్నాయి.

ఆ తరవాత మా సోదరులు, ఇక్కడ కార్యకర్తల్లో చాలా డైనమిక్‌గా పనిచేస్తున్న యంగ్ జంటిల్‌మన్ పి.ఆర్.ఓ. గారు సుభాష్ గౌడ్ గారిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తూ వున్నాను, ఈ కార్యభారాన్ని ఆయన తలకెత్తుకున్నందుకు.

మిత్రులు, గొప్ప అవధాని, డాక్టర్ మేడసాని మోహన్ గారు ఇప్పుడే అహోబలం నుంచి దయచేశారు. వారిక్కడకు రావడం, ఈ సభలో పాల్గొనడం ఆనందంగా వుంది - అస్మదాదులందరికీను.

ఈ స్వల్పమైన పరిచయవాక్యాల తరవాత సభాకార్యక్రమం నిర్వహించ వలసిందిగా డాక్టర్ పరబ్రహ్మ శాస్త్రి గారిని కోరుతూ వున్నాను.

అధ్యక్షోపన్యాసం : డా॥ పి.వి. పరబ్రహ్మ శాస్త్రి గారు

సభకి నమస్కారం. వేదికపై ఆసీనులైనటువంటి మహావిద్వాంసులకి పునః నమస్కారములు. ఏదో తొలిపలుకులంటూ ఇక్కడ ఒక చిన్న ఐటమ్ముంది. ఇది ఒక విచిత్రమైన సభ. సభ కాదు ఒక వర్క్‌షాప్. గోష్ఠిలాంటిదని ఇంగ్లీషులో అంటారు. అంటే దీంట్లో ఒకే విషయం మీద అనేక దృక్కోణాలతో పరిశీలించవలసినటువంటి ప్రాధాన్యం దీనికుంటుంది. ఇప్పుడు చర్చించబోయేటువంటి శిలాశాసనాలలో ఒక చిన్నభాగం ఆ శిలాశాసనాలను చదవడం అనేటువంటిది. అందిట్లో నేనున్నూ, ఇప్పుడు ఆనందమూర్తి గారు స్మరించినటువంటి తిరుమల రామచంద్ర గారు - కొంత శ్రమపడ్డమాట నిజమే. రామచంద్రగారు ఇప్పటివరకూ లేక పోవడమనేటువంటి విషయం మన దురదృష్టం. మహావిద్వాంసులు, సరసులు, నిగర్వి - అనేక లక్షణాలు కలిగినటువంటి ఆ వ్యక్తి వున్నట్లయితే ఎంతో బాగుండేది. దీనిక్కూడా ఎంతో సహకరించేవారు. అంటే జరగవలసిన కార్యక్రమం ఇంకా చాలా వున్నది. దాంట్లో కూడా వారు ఎక్కువగా సహకరించి వుండేవారు. ఇంక తరవాత - రెండో భాగమేమిటంటే ఇది కేవలం ఎపిగ్రఫీ. అంటే శాసన పాఠాన్ని తయారుచేయటమే కాదు. ఆ పాఠానికి అర్థం చెప్పగలిగేటటువంటి సాహిత్యవేత్తలు కూడా వుండాలి. సంస్కృతం తెలిసినటువంటి విద్వాంసులుంటేనే కాని అది కొరుకుడు పడదు. దాంట్లో అలాంటి పదసంపుటిని ఆ మహానుభావుడు శాసనకర్త చేర్చిపెట్టాడు. ఆ కారణం చేత ఆ సాహిత్యం, సంస్కృత సాహిత్యం బాగా తెలిసినటువంటి వ్యక్తులు వుండవలసిన అవసరం దీన్లో వుంది. ఇది రెండో భాగం.

ఇంక తరవాత మూడో భాగమేమిటంటే ఆ సాహిత్యంతోటిపాటుగా - సంస్కృతసాహిత్యంతో పాటుగా దీనికి ఆ ఛందస్సునీ దాన్నీ నిర్ణయించుకుని ఛందోబద్ధంగా వుండేటటువంటి ఆ పదాలకి ఒక సార్థకతను కల్పించాలి. కేవలం నిరర్థకంగా వుండి ఏదో చదివారంటే చదివారులే అనుకుంటే దానికి ప్రయోజనమేముంది? అందిట్లోవారు కీర్తనలు మాత్రాఛందస్సులో ఎంతో రమణీయంగా రచించారు. అటువంటి విషయం

కూడా బాగా తెలిసినటువంటి విద్వాంసులు వుండాలి. సంస్కృతసాహిత్యం వచ్చినవారందరికీ గూడాను ఈ మాత్రాఛందస్సుతో పరిచయం బాగా వుంటుంది. అందుట్లో సందేహం లేదు. అయినప్పటికిని గూడాను అందులో కవులుగా కూడా వుంటే ఇంకా చాలా సంతోషం. ఎందుకంటే ఇవన్నీ వారికి రోజూ నలుగుతూ వుంటాయి. ఇట్లాంటి ఛందస్సుతోటి ఆ పద్యాలు అల్లటం, వచనం, కీర్తనలు గాని లేకుండేట్లైతే వేరే పదములను గానీ వారు గానం చేయటమనేది సర్వసాధారణంగా వుంటుంది కనుక అటువంటి వారుంటే ఇంకా బాగుంటుంది. ఇప్పుడు మనకు ప్రస్తుతం అటువంటి వారందరూ ఈ గోష్ఠిలో పాల్గొంటున్నారు. ఆచార్య రవ్వా శ్రీహరి గారిని మేం అభ్యర్థించాం. దానికి వారంగీకరించి మాకు సహాయం చేయడానికి వచ్చారు.

ఇక తర్వాత ఇంతవరకూ శాసనపాఠాన్ని గురించినటువంటి విశేషాలు ఏవేవి అవసరమో చూశాము. ఆ తర్వాత సంగీతానికి సంబంధించినవి. సంగీతానికి సంబంధించినటువంటివి మాకు సహాయంచేసినవారిలో అక్కడ హైదరాబాదులో ఆకెళ్ళ మల్లికార్జున శర్మగారొకరు. వారిని గురించి ఆనందమూర్తి గారు పరిచయం చేశారిప్పుడు. అంతేగాకుండగాను గొప్ప విద్వాంసులు. అవసరం వస్తే వారు ఇవన్నీ గూడాను డిమాన్‌స్ట్రేట్ చేయగలిగినటువంటి వారు. మాకెన్నో పాటలక్కడ పాడి వినిపించారు గూడాను. హైదరాబాదులో ఇది చదివేటప్పుడే వినిపించారు. అట్లాగే శ్రీనివాసన్ గారున్నారు. వారు కూడా అంతటి గొప్ప విద్వాంసులు. వారికేదో ముళ్లమీద బాటలాగ వుంటుండేది. ఎంతో చక్కగా వారు వీటన్నింటిని కూడాను వివరించేవారు. మా తంటాలు మావి. అంటే ఏమిటీ - సరైన అర్థం వస్తోందా లేదా అక్కడేదో నాలుగక్షరాలు చదివాం, దానికి అర్థం వస్తోందా, భాష, పదసాహిత్యం, వాటి నిర్మాణం, ఛందస్సు, అనుప్రాసలు - మా గొడవ మాది. వారి సంగీతం వారిది. అట్లా కొంత అవస్థపడ్డాం. అందరూ చాలా సహకరించారు. ఇంకముందు గూడాను దీంట్లో వుండేవారికందరికీ స్థానం ప్రమయేం ఎక్కువ వుంటుంది. కనుక అందరి సహకారమూ కావాలి. దాన్ని ఇంకా కొంత సునిశితంగా పరిశీలించవలసిన అవసరం కలిగింది. కనుక ఇప్పుడు మైసూరు నుంచి ప్రత్యేకంగా ఆచార్య సత్యనారాయణ గారిని ఆహ్వానించాము. వారు విద్వాంసులు. మదరాసు నుంచి ఆచార్యులు సాళ్వ కృష్ణమూర్తి గారు వచ్చారు. అందిట్లో ఈ పండితులందరూ ఇట్లాగంటి ఈ శాసనాల్లోని విశేషాలు బాగా మనకు వివరించగలరనే భావం తోటి వారు మనకు సహకరిస్తారని పిలిచాము. ఇట్లా ఒక ఐదారు అంశాలతో కూడుకున్న దీనిని చక్కగా ఈ రూపానికి తీసుకురాగలగడం శ్రీ ఆనందమూర్తి గారికి ఎంతో గొప్ప శ్రమయ్యింది. అయినప్పటికీన్నీ వారు దానిని శ్రద్ధగా పరిశీలన చేస్తూ ఏవిధంగా నిర్వర్తించాలా అని ఆలోచన చేశారు. ఇంతకుముందే దీనికి సంబంధించిన కొంత పరిశోధన జరిగింది. అంటే ఏమిటన్నమాట, అసలు మొదట్లో ఈ శాసనపాఠం చదివి మూడేళ్ళయింది ఇప్పటికి. మూడేళ్లయినప్పటికి గూడాను దాన్ని అట్లా మూలపడేసి వుంచారు ఆర్కియాలజి డిపార్టుమెంటులో. కారణం ఏమిటంటే అక్కడ సరైనటువంటి స్థిరప్రభుత్వం లేకపోవటం చేత అది అలాగే వుండిపోయింది. కానీ డాక్టరు ఆనందమూర్తి గారు ఎంతో శ్రమపడి ఎవరు దీనికి సాయం చేస్తారు, ఎవరు దీని భారాన్ని నెత్తిన వేసుకుంటారా అనేసి - ఇది ముఖ్యంగాను ఒక గోష్ఠిలోనే నిర్ణయించాల్సిన విషయాలున్నాయి ఇందులో. కనుక ఇంతమంది విద్వాంసులనీ ఒకదిక్కుకు చేర్చి ఏదో కొంత - ఒక గోష్ఠిలాంటిది ఏర్పాటు చేద్దామనే పట్టుదలతోటి కృషి చేశారు. నేనన్నాను ఈ గోష్ఠులూ ఇవన్నీ పెట్టుకుంటే ఇప్పటికే మూడేళ్ల గడిచిపోయింది ఇదంతా అయేసరికి మనకి చాలా కాలం పడుతుంది. అసలు పూర్తిగా ఈ శాసనపాఠం కూడా పోతుందేమోనని నేను ఒకమారు రెండుమార్లు అన్నాను కూడా వారితోటి. ఉన్నంతవరకు మనం ప్రకటించేద్దాము తర్వాత విద్వాంసులు చూసుకుంటారు దానికి సంబంధించిన విషయాన్ని అని కూడా అన్నాను. అహ, వారట్లా వదిలిపెట్టలేదు. వదిలిపెట్టకుండా దానిని ఇంతరవకు తీసుకు వచ్చినందుకు వారికి మేమంతా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము. మా సంపాదకవర్గంలో ప్రధాన సభ్యులు వారు. ఈవిధంగా ఇంతమంది విద్వాంసులు, ఇన్ని శాఖలలోను, ఇన్ని విషయాలలోను విద్వాంసులైనటువంటి వారు తప్ప మామూలు వాళ్లెవరూ చేసేట్టుగా వుండదిది. ఇందాకను శ్రీహరి గారు చెప్పారేమిటంటే ఇదంతా కూడాను, మామూలు సంస్కృతంగా లేదండీ, ఎక్కడి పదం ఎక్కడి కన్వయిస్తుందో తెలియకుండా వుందని చెప్పారు. కనుక అంత కష్టముంది, దాన్ని అర్థం చేసుకోడంలో. అంటే మేమేదో కొంతవరకు తంటాలు పడి ఆ శాసనపాఠాన్ని తీసుకు రావడానికి శ్రమ చేశాము అది మీ ముందుంచితే విద్వాంసులందరూ కూడాను దాన్ని సరిచేస్తారనేటటువంటి ఆశతోటి చేస్తున్నాము. ఇక తర్వాత ఇంకొక మాట నేను మాట్లాడవలసి వుంటుంది. కనుక ఈ శాసనంలో వున్నటువంటి విషయాల్ని తర్వాత చెప్తాను.

ప్రారంభోపన్యాసం : శ్రీ వెంకట్రామయ్య గారు I.F.S.

తిరుమల తిరుపతి దేవస్థానంవారు మరియు ప్రభాకరపరిశోధకమండలివారు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఈ ప్రథమ స్వరసహిత సంకీర్తన శిలాశాసన ఫలకాల మీద గోష్ఠి కార్యక్రమం మూడు రోజులపాటు ఈ అన్నమాచార్య కళామందిరంలో చేస్తున్నందుకు మొట్టమొదటిసారిగా ఈనాటి కార్యక్రమానికి విచ్చేసినటువంటి పెద్దలకు ఆహూతులకు అందరకూ నమస్కారాలు సమర్పిస్తున్నాను. ఈనాటి వేదిక నలంకరించినటువంటి ప్రొఫెసరు ఆనందమూర్తి గారు, డ్శాక్టరు పి.వి. పరబ్రహ్మ శాస్త్రి గారు - ఈనాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించి వున్నారు. అదేవిధంగా

శ్రీ శ్రీనివాసాచార్యులుగారు, శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ గారు, ప్రొఫెసర్ ఆర్. సత్యనారాయణ గారు మైసూరు నుంచి వచ్చి వున్నారు. వీరందరూ కూడా ఈ మూడురోజుల గోష్ఠి కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్నో కొత్త విషయాలను మనకు, తిరుమల తిరుపతి దేవస్థానం వారికైతేనేమి తెలియచేస్తారు. తర్వాత ఈ అన్నమాచార్య కీర్తనల మీద గోష్ఠి కార్యక్రమాన్ని మూడురోజుల పాటు నిర్వహిస్తారు. మనకందరికీ కూడా ఎంతో ఉపయోగకరమైనటువంటి చర్చా కార్యక్రమము ఈ మూడురోజులు జరుగుతుంది. మనందరికి కూడా తెలుసు వేంకటేశ్వర స్వామి యొక్క తత్త్వాన్ని లోకధర్మాన్ని, న్యాయాన్ని తెలుగు మాటలతో పాటలుకట్టి ప్రచారం చేసిన తాళ్లపాక అన్నమాచార్యులు భక్తుడు, కవి, గాయకుడు కూడా. తాళ్లపాక అన్నమాచార్యుల మనవడు చిన్నన్న, తాతగారి జీవితచరిత్రలో ఎన్నో విషయాలను మనకు తెలిపినారు. స్వర్గీయ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి కృషి వల్ల మనకు అన్నమయ్య జీవితం గురించీ, రచనల గురించీ తొలుత పరిచయం ఏర్పడింది. స్వర్గీయ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారి వల్ల అన్నమయ్య పాటలు పాడుకొనేందుకు ఒకదారి కనిపించింది మనకు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు గత రెండు దశాబ్దాలుగా చేస్తున్నటువంటి ప్రచారం వల్ల అన్నమయ్య పాటలు ప్రతి యింటా కూడా వినిపిస్తున్నాయి. అది మనందరికీ కూడా తెలిసినటువంటి విషయమే. నాకు తెలిసినంతవరకూ తాళ్లపాక కవుల సాహిత్యం రాగిరేకుల మీద వున్నది. గ్రంథాల రూపంలో అందుబాటులో వుండడం కొన్ని పాటలు మధురమైన బాణీలలో ప్రచారంలో వుండడం అందరికీ తెలుసు. ముప్పై రెండువేల పాటలను అన్నమయ్య పాడినారని మనందరం కూడా చెప్పుకుంటూ వున్నాం. మనకిప్పుడు లభ్యమైనవి కేవలము పన్నెండువేలు మాత్రమే. అవికూడా వారు ఎట్లా పాడివుంటారన్నది వూహించవలసిందే కాని ఇదమిత్థంగా తేల్చి చెప్పడమనేది కష్టం. ఈ పాటలు పాడటానికి ఒక స్వర లిపి వుంటుందని సంగీత విద్వాంసులు కూడా చెప్తూ వుంటారు. ఆ లిపి రాగి రేకుల్లో మనకెక్కడా కూడా కనిపించదు. కానీ శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి ద్వారా, మిగిలిన పండితుల పరిశోధనల వల్ల సంగీత స్వరలిపితో కూడిన అన్నమయ్య సంకీర్తనలు కొన్ని శిలాఫలకాలపైన లభ్యమైనట్లు తెలుస్తున్నది. ఆ విషయాన్ని కూలంకషంగా చర్చించడం కోసమే ఇక్కడ తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రభాకర పరిశోధక మండలి హైదరాబాదు వారి సహకారంతో ఒక గోష్ఠి కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ మూడురోజులపాటు సాగే సదస్సులో పండితులు, పరిశోధకులు, సంగీత సాహిత్య విద్యార్థులు - అందరూ కూడా పాల్గొని నిర్మాణాత్మక మైనటువంటి సలహాలు, విమర్శనలు చేసి మా యొక్క ప్రయత్నాన్ని విజయవంతం చేయగలరని ఆశిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం పక్షాన సవినయంగా దీనిని ప్రారంభిస్తున్నాను.

విశిష్ట ప్రసంగం : శ్రీ ఎ.వి. శ్రీనివాసాచార్యులు గారు

శ్రీ వేంకటేశ్వర దేవా, ద్రవిడాగమ సార్వభౌముల్లారా, పదకవితా పితామహుల్లారా, పద సంకీర్తనాచార్యుల్లారా, సంకీర్తన సార్వభౌముల్లారా పంచమాగమ సార్వభౌముల్లారా, భూవలయలబ్ధప్రతిష్ఠుల్లారా, తాళ్లపాక అన్నమాచార్య, పెద తిరుమలాచార్య, చిన తిరుమలాచార్యులారా గురువర్యా శ్రీ ప్రభాకర శాస్త్రి వర్యా, అధ్యక్షా, సభాసదులారా నమస్కారాలు.

అఖిలచరాచరప్రపంచానికీ అందలి జీవులకూ, జీవాణువులకూ వారి ఉనికికీ మనకికీ ప్రభాకరస్పర్శ అవసరము. అతని కరస్పర్శ లేనిదే ఏదియూ ప్రకాశమును పొందజాలదు. యుగయుగాలుగా తరతరాలుగా శతాబ్దాలు శతాబ్దాలుగా కాలగర్భమున అణగి, వెలుగు మొగము చూడకయున్ననూ - ఏనాడు అతని కరస్పర్శ కలుగునో ఆనాటి నుండియే ఆ వస్తువు ప్రసిద్ధిని పొందగలుగుతుంది. అదేవిధంగా కొన్ని వంద యేండ్లు అంటే సుమారు ఐదువందల యేండ్లు అసూర్యంపశ్యలుగా ఆలనా పాలనా లేక కాలగర్భమున తెలియరాక మరుగునపడియుండి తాళ్లపాకవారి రచనల యోగ్యతను ముందు తాము గుర్తించి, అధికారులచేతను, లోకము చేతను గుర్తించునట్లు చేసినది శ్రీ ప్రభాకరులే. ఆయన మాగురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు. ఈ సమావేశంలో నన్ను ప్రసంగించమని శ్రీ ఆనందమూర్తి గారు కోరడంలో నాకున్న యోగ్యత ఒక్కటే. అదేమంటే మా గురుదేవులు శ్రీ ప్రభాకర శాస్త్రి గారి వద్ద విద్యాభ్యాసము, శిష్యరికము, ఉద్యోగరీత్యా వారికి అన్ని కార్యాలలో మొదటి నుండీ సహకరించడము. తాళ్లపాక వారి రేకులు వెదికితీసి చూపడము, సంగీతశిలాఫలకాలను గుర్తించి, వెలికితీసి మొట్టమొదట 1961లో కొంత ప్రకటించడము సంకీర్తన సంపుటాలను పదింటిని పరిష్కరించి ప్రకటించడము, అహోబిలములోని రేకులు, శ్రీరంగములోని రేకులను గుర్తించి తిరుపతి దేవస్థానమునకు కొనిరావడము, పరిశోధకుడను కాను - అని శ్రీ శాస్త్రిగారికి వ్రాసిన శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారికి తాళ్లపాక సంకీర్తనల పరిష్కరణమార్గమున గురువు కావడము, ''విద్వాన్ ఎ.వి. శ్రీనివాసాచార్యులు రాగి రేకుల వింగడించి, పరిశోధించి, చిక్కులు తీర్చి విషయకవిముద్రితాముద్రిత విభాగములన్నెల్ల సమకూర్చి ప్రధానముగా పరిశ్రమించి స్పష్టమైన ఎరుక నాకు సమకూర్చెను'' - అని శ్రీ ప్రభాకర శాస్త్రి గారు వ్రాయటయే నా యోగ్యత అని సవినయముగా మనవి చేస్తున్నాను. అస్మద్గురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు మద్రాసు గవర్నమెంటు ప్రాచ్యలిఖితపుస్తకశాలలోని తాళపత్ర గ్రంథములలో గల వేంకటేశ్వర వచనములను చదివి తన్మయులై ''ఇవి తాళ్లపాక వారివి కాబోలు. ఇంకా వీరి రచనలు ఎన్ని వున్నాయో'' అని తహతహ పడుతుండగా 1924 ''భారతి'' పత్రిక ప్రారంభమయ్యింది. అందులో శ్రీ అ. రంగస్వామి సరస్వతి గారు తాళ్లపాక వారి రాగిరేకులను గూర్చి వ్రాసినారు. దాని

చూచిన శ్రీ శాస్త్రి గారు మహానందభరితులై శ్రీ వేంకటేశ్వరవచనాలను గూర్చి వ్యాసం రచించినారు. శ్రీ శాస్త్రి గారి కలలు ఫలి రోజులు వచ్చినట్లున్నాయి. వారి కత్యంత మిత్రులు శ్రీ మానవల్లి రామకృష్ణ కవి గారు ప్రపంచ ప్రసిద్ధులు ఎమ్.ఆర్. కవి గారు అ తెలుస్తుంది. శ్రీ కవిగారిని తిరుమల తిరుపతి దేవస్థానములకు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కమ్ ఛీఫ్ ఎడిటరుగా నియమించినారు. రొట్టెప నేతిలోపడ్డంత సంతోషము కలిగి వెంటనే కవిగారిని కిందివిధంగా కోరినారు. ''అయ్యా, మీరు వెళ్లగానే ముందు తాళ్లపాక వారి సాహిత్యా ప్రకటించే పని ప్రారంభించండి, ఆ తర్వాతనే రెండవ పని'' అని. కవిగారు కూడా దానినే ముందుగా తాళ్లపాక వారి మైనర్ వర్క్సును f notes వ్రాసి శ్రీమాన్ వి. విజయరాఘవాచార్లు, శ్రీ ఆర్. ఆదినారాయణ నాయుడు గార్ల పేర మిగతా ఆధ్యాత్మ శృంగార సంకీర్త ఉషాపరిణయము వగైరాలు విజయరాఘవాచార్లు పేర ప్రకటింపించినారు. కొన్ని యేండ్లకు తర్వాత శ్రీ కవిగారు తిరిగి గవర్నమెంట వెళ్లిపోయినారు. అంతటితో ఆపని ఆగిపోయింది. శ్రీమాన్ కె.వి. రంగస్వామి అయ్యంగారు గారు తిరుమల తిరుపతి దేవస్థానము డైరెక్ట నియమితులైనారు. ఆయన ఆధ్వర్యంలో ఓరియంటల్ కళాశాల మొట్టమొదట 1939లో ప్రారంభమైంది. దానిలో తెలుగు పండిత పద శ్రీ శాస్త్రిగారిని ఆహ్వానించినారు. అప్పుడు శ్రీ శాస్త్రి గారు తాళ్లపాక కవుల రచనల ప్రచురణ కార్యాన్ని తిరిగి ప్రారంభించి త అప్పగించేటట్లయితే వస్తాను - అని వ్రాసినారు. ఆలాగేనని దేవస్థానము వారు ఆహ్వానిస్తే వచ్చి కాలేజీలో చేరినారు. ఇంతలో ఓరియం రీసెర్చి ఇన్స్టిట్యూట్ ప్రారంభించినారు. శ్రీ శాస్త్రిగారిని రీడరుగా మార్చినారు. సంకీర్తనల ప్రచురణ ప్రారంభించగానే అన్నీ తప్ప తడకలు తీర్చిదిద్ది సంకీర్తనలు ప్రచురించడమే కాకుండా తిరుమల తిరుపతి అధికార్లకు సంకీర్తనల మాహాత్మ్యాన్ని తెలిపి ఏటేటా జరిగేట శ్రీ తాళ్లపాక అన్నమాచార్య ఉత్సవాలను, హైస్కూలులోని విద్యార్థులకు అన్నమాచార్య కీర్తనల పోటీ పరీక్షలను నిర్వహించేటట్లు ఏర్పా ఆలిండియా రేడియో వారిని కలిసి సంగీత కచ్చేరీలు రికార్డు చేసి మరురోజు రాత్రి రేడియోలో వచ్చేటట్లు ఏర్పాటు చేసినారు. అన్నమ సాహిత్య ప్రకటనకు, కీర్తి ప్రతిష్ఠలకు, కీర్తనల ప్రచారానికీ శ్రీ శాస్త్రి గారు కనిన కలలు ఫలించాయి.

(నా ఉపన్యాసంలో సత్యముంటుంది. చాలా కటువుగా వుంటుంది. కాబట్టి మన్నించండి.)

రాగిరేకులు : విజయనగర సామ్రాజ్య పతనానంతరం పీష్వాలు మరాటీలు తిరుమల తిరుపతి దేవస్థానాలు స్వాధీనము చేసుకు పరిపాలించినారు. వారు తయారుచేసిన రికార్డులన్నీ 'మోడీ' లిపిలో వున్నాయి. ఇవన్నీ తిరుమల తిరుపతి దేవస్థానము రికార్డు ఆఫీసు వుండేవి. అందులో తాళ్లపాక పాటలు శ్రీ స్వామి వారి గుడిలో గర్భాలయమందు పాడేవారనీ, ఇది విజయనగర రాజుల కాలం ను వస్తూవుందని వ్రాసినారు. నాలాయిర దివ్య ప్రబంధము శ్రీ స్వామివారి ముందుకాక శ్రీ రామానుజుల గుడి ముందు పఠిస్తూ వున్నా వుంది. ఎ.డి. 1801లో బ్రిటిష్ వాళ్ళు మరాఠీలను తరిమికొట్టి తిరుమల తిరుపతి దేవస్థానాలను, దక్షిణ దేశంలోని దేవాలయాలను అధీనంలోనికి తెచ్చుకొన్నారు. అప్పుడు 14 ప్రశ్నలు తయారుచేసి ఆనాటి స్థానికులకు పంపి వాటికి సమాధానం వ్రాయించుకొన్నారు. అవ వ్రాయించుకొని తిరుమల తిరుపతి దేవస్థానము స్వాధీనము చేసికొన్నారు. అదే 'సవాల్ జవాబ్ పట్టి' అనే పుస్తకము. దాన్ని ఎగ్జిక్యూ ఆఫీసర్ గారైనన శ్రీ చెలికాని అన్నారావు గారి ఆజ్ఞ ప్రకారం నేను సంస్కరించి తిరుమల తిరుపతి దేవస్థానము తరఫున ప్రకటించినా అందులో తాళ్లపాక పాటలు, వారు సంకీర్తనలు గానము చేసే విషయము వున్నది. 1843 ఎ.డి.లో శ్రీ మహన్త్ సేవాదాస్ అనే ఆయన బ్రి వారికి ప్రతి సంవత్సరం కప్పం చెల్లిస్తానని తిరుమల తిరుపతి దేవస్థానాలను నార్త్ ఆర్కాట్ డిస్ట్రిక్టు కల్క్టరు ద్వారా ఉత్తర్వు సంపాదించినా కానీ జిల్లా జడ్జీ ప్రతి సంవత్సరము తనిఖీ చేసే అధికారం వుండేది. ఈ మహంతులే 1844లో తాళ్లపాక వారిని లోపల స్వామి సన్ని పాడనీయకుండా చేసినారు. ద్రావిడ పాశురాలకు లోన ఆశ్రయము కల్పించినారు. ఈనాడు నివేదనానంతరం జరిగే సాత్తుమర కూ మహంతులకు అంటే 1844కు ముందు లేదు. దక్షిణ దేశంలోని ఏ దివ్యదేశ దేవాలయంలో గాని సాత్తుమర శ్రీ స్వామి సన్నిధిని జరగడ లేదు. బ్రిటిష్ వారు తయ్యారు చేసిన జాబితా చూచే 1820లో విదేశీయుడైన A.D. Campbell తెలుగు గ్రామరనే గ్రంథంలో పేర్కొన్నా కొన్ని రేకులున్నాయని విన్నాడే కాని కన్నులార చూడలేదు. ఆ కీర్తనలన్నీ భగవంతునిపై కీర్తనలతో నిండి వున్నాయే కాని ఇంకేమీ కావన్నా తాళ్లపాక పాటలను చూడలేదు. వాటి మాహాత్మ్యాన్ని తెలుసుకోలేదు. పరమయోగి విలాసాన్ని పండితుల చేత పరిష్కరింప చేసి దానికి ఇంగ్లీ నోట్సు వ్రాసిన C.P. Brown - తాళ్లపాక తిరువేంగడనాథుడు కర్త - అన్నాడే గాని ఆద్యంతములలోని ద్విపదలలో గల అన్నమాచార్య తిరుమలాచార్యుల మాహాత్మ్యాన్ని చూడలేదు, వ్రాయలేదు. 1904లో వి. వెంకయ్య గారు M.A., Officiating Epigraphist - 'రెండుబం రేకులు వున్నాయి' - అన్నారు. మదరాసు గవర్నమెంటు ఎపిగ్రాపికల్ డిపార్టుమెంటు వారు 1900 నుండి 1910 మధ్య రెండు పర్యాయా తిరుమల వెళ్లి రాగిరేకులు చూచినామన్నారు కాని 150 రేకులు వున్నాయన్నారు. వారూ రేకులను కంటితో చూచినట్లు లేదు. చూచివుం 150 రేకులని వ్రాసివుండేవారు కాదు. వీరికి తాళ్లపాకవారిమాహాత్మ్యము, సంకీర్తనల మాహాత్మ్యము తెలియదు. శ్రీమాన్ వి. రంగాచార్యులుగా 1919లో తాళ్లపాక అరలో రాగతాళాలతో రాగిరేకులు వున్నాయన్నారే కాని చూచి వ్రాయలేదు. వాని మాహాత్మ్యమూ తెలియదు. ఇందు

ఎవరూ తాళ్లపాకవారిసాహిత్యాన్ని చూడడం కాని, వారి గొప్పతనాన్ని గుర్తించిన వాళ్లుగాని లేరు. గట్టిగా చెప్పాలంటే గుడ్డివాళ్లు ఏనుగును వర్ణించినట్టే వర్ణించినారు. సత్యం యిట్లా వుండగా పశ్యతోహరులైన శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు 1954 సంవత్సరం అన్నమాచార్యోత్సవంలో అన్నమయ్యను మొదట ప్రజల దృష్టికి తెచ్చినవారు శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారు అన్నారు. ఈయన శిష్యుడు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు, వీరి శిష్యులు అబద్ధాలకోరు పశ్యతోహరుడు అయిన శ్రీ కామిశెట్టి శ్రీనివాసులు శెట్టి గారు చారిత్రక పరిజ్ఞానము కొంచము కూడా లేకుండా అదేపనిగా పైవాక్యాన్ని దుష్ప్రచారం చేస్తున్నారు.3-4-1949 అన్నమాచార్యోత్సవంలో ఆ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారే తాళ్లపాక వారిని గూర్చి, వారి సంకీర్తనలు గూర్చి ఏమన్నారో చూడండి. ''ఎంత మహానుభావులు వీరందరూ! ఎంతటి పుణ్యపురుషులు! వీరి సంకీర్తనలు ఎంత మాహాత్మ్య వైభవములు కలవి! ఇట్టి మోక్ష మార్గదర్శకములైన ఈ సంకీర్తనలు ఇంతకాలము ఎట్లు మరుగుపడి యుండెనో!'' ఈ ఉపన్యాసం శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారి సమక్షంలో చదివినదే. ఈయన రెండు చెవులతో విన్నవారే. శర్మగారు శైవ వైష్ణవ ద్వేషంతో శాస్త్రి గారి పేరు ఉచ్చరించరాదు అని పన్నిన దుష్టపన్నాగమిది. ఇంతకాలమెట్లు మరుగుపడి యుండెనో అన్నదానర్థం ఆయన చూడలేదనీ, వాని మాహాత్మ్యము తెలియదనీ అన్నదే కదా? నిజం చెప్పాలంటే శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారు కాని వారి తండ్రిగారు గానీ పుట్టక పూర్వమునుండే తాళ్లపాక వారి రేకులు కొండమీద వున్నాయి అనే విషయము అందరికీ తెలిసినదే. ఇంతకు పూర్వము వారి వ్రాతలను చూచే ఈయనా వ్రాసినారు. ఈయన సంకీర్తనలకు గాని అన్నమయ్యకు గాని ప్రత్యేకించి చేసినది ఏమీలేదు. కాబట్టి ఇది సత్యమని ఎవరూ నమ్మవద్దని మనవి చేస్తున్నాను.

అరబ్బులకు రాగిరేకులపై వ్రాసే ఆచారము షుమారు వేయి సంవత్సరములకు ముందునుండీ వున్నది అని తెలియుచున్నది. వారు వ్రాసిన రచనలు నేటికినీ జెరూసలేం నగరమున హమీధియా పుస్తకాలయమున కలవు. చర్మముపై వ్రాసినవి కూడా కలవు. సకల జీవహింసను చేసి మాంసము వండించేటి లోహమున్ను, వేదశాస్త్ర పురాణములు వ్రాసేటి లోహమున్ను పరుసమును సోకిన శుద్ధసువర్ణము కాదా - అన్నారు కృష్ణమాచార్లు నృసింహవచనాల్లో. మనకు ప్రాచీన కాలంలో లోహాలపై వ్రాసే ఆచారం వున్నట్లు పై వాక్యం వల్ల తెలుస్తోంది. జస్టిస్ శ్రీ పత్తిపాటి సత్యనారాయణరావు గారు 11-4-1952న అన్నమయ్య యొక్కయు వారి కుటుంబమువారియొక్కయు యశఃచంద్రికలు ఇంకను భూగర్భములోని రత్నముల పగిది దాగియుండెడివి - అన్నట్లు వుండవలసినవి. అయితే శ్రీ ప్రభాకర శాస్త్రి గారు తాళ్లపాక వారి సాహిత్య మాధుర్యానికి, అందులోని భక్తితత్త్వానికి ముగ్ధులై తిరుమల తిరుపతి దేవస్థానము అధికారుల చేత సంకీర్తనలు ప్రకటించడము, పోటీ పరీక్షలు నిర్వహించడము, ప్రచారము చేయడము - చేయించకపోయి వున్నట్లయితే ఆర్థిక ఇబ్బందులలో వుండిన శ్రీమాన్ అనంతకృష్ణశర్మ గారికి శ్రీ శాస్త్రి గారి వియ్యంకులైన శ్రీ అప్పారావు గారి ద్వారా ఉద్యోగమే దొరికేది కాదు. అన్నమాచార్య ప్రాజెక్టులు వెలసేవే కావు. అన్నమాచార్య ప్రాజెక్టులో వుండే శ్రీ డా॥ మేడసాని మోహన్ గారికి, శ్రీ కామిశెట్టి శ్రీనివాసులు శెట్టి గారికి ఈ భోగభాగ్యాలు లభించేవే కావు. ఏదో కాలేజీలో లెక్చరరుగానో, రీడరుగానో, ప్రొఫెసరుగానో వుండవలసిన వాళ్లే వీళ్లు. శ్రీ శాస్త్రిగారు అన్నమయ్య తిరుమలయ్య సాహిత్యాన్ని చూపకపోయి వుంటే యోగ్యతవున్నవాళ్లూ లేనివాళ్లు కాపీలు కొట్టి తీసీసులు వ్రాసి స్కాలర్‌షిప్పులు పొంది డాక్టరేట్లు పొందివుండేవాళ్లు కారు. వీళ్లంతా శ్రీ ప్రభాకర శాస్త్రి గారి ఫోటో దగ్గర వుంచుకొని నిత్యం స్మరిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తే మంచిది.

స్వరసహిత సంగీత శిలాఫలకములు :

అన్నమాచార్య చరిత్ర పూర్తికావస్తోంది. అన్నమాచార్యోత్సవం చెయ్యాలనే సంకల్పం ప్రయత్నం సాగుతోంది. ఇంతలో 'సార్ అన్నమాచార్య చరిత్రలో ఉదాహరించిన స్థలాలన్నీ ఫోటోలు తీసివేస్తే బాగుంటుంది కదా' అన్నాను. 'ఇప్పుడు అవుతుందా ఆ పని?' అన్నారు శ్రీ శాస్త్రి గారు. వెంటనే ఆనాడు ప్రసిద్ధమైన ఫోటోస్టూడియో (hesitation) వెంకట్రామయ్యతో అతని గుమస్తాతో ఉదయమే నేనూ వెంకట్రామయ్య కొండకు వెళ్లి అన్ని ప్రదేశాలూ ఫోటోలు తీసినాము. కడపట దేవాలయములోనికి వెళ్లి నలుమూలలూ చూస్తూ ఎక్కడైనా తాళ్లపాక వారికి సంబంధించిన దేదైనా దొరుకుతుందేమోనని తిరుగుతూ వుంటే సంపంగి ప్రదక్షిణానికి ముందు గోడకు నిలువుగా నిలిపియున్న రెండు బండలు నన్ను ఆకర్షించినాయి. సమీపించి చూడగా సరిగమాదిస్వరవిన్యాసంతోను సాహిత్యంతోను ఉండడం గమనించినాను. నేను ధన్యుడను అనుకొన్నాను. శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారితో సహా ఎందరో చారిత్రక పరిశోధకులకంట పడకుండా నాకంటపడడం నా పూర్వపుణ్య విశేషమనుకున్నాను. వాటికి నమస్కరించి కన్నుల కద్దుకొన్నాను. వెంటనే దిగివచ్చి మా గురుదేవులు శ్రీ ప్రభాకర శాస్త్రి గారికి తెలిపినాను. 'నీవు అదృష్టవంతుడవు, ఇప్పుడేమి చేద్దాం?' అన్నారు. రేపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారైన శ్రీ చెలికాని అన్నారావు గారికి తెలిసి ఆ శిలాఫలకాలను మీరు ప్రారంభించిన మ్యూజియానికి చేరుస్తాను అన్నాను, సరే అన్నారు. వెంటనే శ్రీ అన్నారావు గారికి తెలిపి వలసిన ఉత్తరువులు లారీ కూలీలు తాళ్లు మోకులు అన్నీ సమకూర్చుకుని కొండకువెళ్లి నాటిన రాళ్లను పెళ్లగించి లారీకెక్కించి తిరుపతి తెచ్చి శ్రీ శాస్త్రి గారి యింటివద్ద లారీ ఆపించి వారిని ఎక్కించుకుని మ్యూజియం చేర్పితిని. శ్రీ శాస్త్రిగారి కన్నులవెంట ఆనంద

బాష్పెలురాలినాయి. 'నీవు యముడవురా' అన్నారు. మ్యూజియానికి వస్తుసేకరణలో విధివైపరీత్యం వల్ల 29-8-1950 తేదీనాడు అసువు బాసినారు. ఆ తరువాత మా వుద్యోగాలలో మార్పులూ ఎన్నో ఆటంకాలు మూలంగా రాతిబండల జోలికి పోలేదు. 1961లో ఫోటో తీసి తిరుమల తిరుపతి దేవస్థానం బుల్లెటిన్‌లో మొట్టమొదటిసారిగా కొంత తాళ్లపాక వారిని గూర్చి ప్రకటించినాను. తిరిగి రెండవ వ్యాసం తిరిగి అదే సంపుటిలో తిరుపతి బుల్లెటిన్ లోనే ప్రకటించినాను[1]. శిలాఫలకాన్ని చదివినప్పుడు తాళ్లపాక వారివిగానే తోచింది కాని మనస్సు వారివే అవునా కాదా అనే సందేహం పీడిస్తూనే వున్నది. ఇంతలో నాకు ఆప్తులు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఫిజిక్సు ప్రొఫెసరు పండితుల పరిశోధకులూ అయిన డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు నెలకు ఒకటి రెండు పర్యాయాలు నావద్దకు సాహితీ చర్చకు వచ్చేవారు. వారి ముచ్చటిస్తూ కర్తృత్వాన్ని గూర్చిన నా సందేహాలను వెలిబుచ్చినాను. ఆయనా ఆ సందేహాలు అవునేమో అన్నారు. నా సందేహం ఇంకా పెరిగింది తోడరమల్లు బిరుదాంకితుడు సదాశివరాయలు కాలంవాడైన బైకార రామయామాత్యుడు సంగీతకళానిధి రచయిత. ఈయన తిరుమల వున్నట్లు తెలుస్తోంది. అటువంటప్పుడు ఆయన రచించిన సంగీత గ్రంథానికి ఉదాహరణంగా చెక్కినాడేమోనన్నది నా మొదటి కారణము తాళ్లపాక వారి పాటల్లోని శ్రీ వేంకటేశ్వరముద్రకు ఈ శిలాఫలకములలో వున్న శ్రీ వేంకటేశ్వరముద్రకూ చాలా భేదం వుంది. ఇది రెండ కారణము. తాళ్లపాకవారిసాహిత్యంలో ఇప్పటివరకూ దొరికిన సంస్కృత సాహిత్యానికీ శిలలోని సంస్కృత సాహిత్యానికీ భేదం చాలా కనిపించడం మూడవ కారణము. పల్లవిగాని అనుపల్లవిగాని కాకుండా నాలుగు చరణాలుగల సంకీర్తనలోని మొదటి పదాన్ని పల్లవిగా వుంచడం ఇది తాళ్లపాక వారి రాగిరేకులలో లేకపోవడం నాల్గవ కారణము (Pause). భండారు లక్ష్మీ నారాయణ, విఠలేశ్వర రుక్మిణమ్మల కుమారుడు భారద్వాజస గోత్రుడు. ఇతడు సంగీతనిధి. వాగ్గేయకారుడు. A.D. 1509 నుండి 1529 వరకూ శ్రీకృష్ణదేవరాయల ఆస్థానము వున్నవాడు. అభినవ భరతాచార్య తోడరమల్లు సూక్ష్మ భరతాచార్య మొదలైన బిరుదులు కలవాడు. శ్రీకృష్ణదేవరాయలు బంగారు పల్లకి ఏనుగు ముత్యాల వింజామరలు బహూకరించెను. విష్ణుభట్టారకుని శిష్యుడు. సంగీతసూర్యోదయ రచయిత. చాలా విలువైనది. ఇతని సాహచర్య వల్లనే శ్రీకృష్ణదేవరాయలు తాళ్లపాకవారికి యిచ్చిన గ్రామాలు వ్యాసరాయలుకు దానము చేసినాడేమో! ఇతడే జాంబవతీపరిణయమనే పుస్తకా కృష్ణదేవరాయలపేర రచించినాడని నా నమ్మకము. దాన్నే మా మిత్రులు బిరుదురాజు రామరాజు గారు ప్రకటించినారు. ఇది కాకుండా ఇం చాలా సంకీర్తనలు కూడా వేంకటేశముద్రతో రచించినట్లుగా వుంది[3]. అవన్నీ రేపు మోహన్ గారు తమ వుపన్యాసంలో చెప్తారనుకుంటాన కాబట్టి ఈయనదా అనే సందేహం నాకుంది. రామయామాత్యుడు తిమ్మయామాత్యుని కుమారుడు. తోడరమల్ వంశస్థుడు. అభిన రామరాయల కాలంవాడు. 1565కు ముందున్నవాడు. చతురకల్లినాథుని మనుమడు. 5 అధ్యాయాలు (Pause/Hesitation) 72 మేళక రాగాలు అన్నాడు. ఇతన్నిగూర్చి అ. రంగస్వామిసరస్వతిగారు 1918 ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక కాళయుక్తి, పుట మూడువందలా ముప్ఫై తొమ్మిదిలో తోడరమల్లు స్వరమేళకళానిధి అనే శీర్షిక కింద వ్రాసినారు. శాండిల్యస గోత్రుడు ఇంకొక కల్లినాథుడు ఉన్నాడు. అతడు వేర అతడు ఇమ్మరాయల కాలంవాడు. చతుర దామోదరుడు. లక్ష్మీధరుని కుమారుడు. 1605 నుండి 1625 వరకూ జహంగీరు కాలముల వున్నవాడు. సంగీతదర్పణమును స్వరసాహిత్యాలతో రచించినాడు. ఇది బొంబాయిలో ముద్రితం లీలాధగుని వ్యాఖ్యతో గీతం వాద్యం నర్తనం త్రయం సంగీతముచ్యతే అన్నాడు. దీనికి అన్నమయ్య ఉదాహరణలు. ఇతడే శృంగార శేఖరంలో తత్త ద్దేశస్థయారీత్యా యస్స్యాల్లోకానురంజనః - దేశేదేశేతు సంగీతం యత దేశీయతేగతే. కాబట్టి ఇతనిదేమైనా వుంటుందా అని ఒక సందేహం వుంది.

సోమనారాధ్యుడు - అష్టావధాని. ఇతడే నాచనసోముడని శ్రీ ఎం. కృష్ణమాచార్యులు M.A.,M.L. గారు అభిప్రాయ పడ్డారు. ఇతడ 1344లో వుండి వున్నాడు. ఇతడు భరతమతానికంటే భిన్నమైన నారదమతాన్ని అనుసరించి స్వరరాగసుధారసాన్ని రచించినాడు.

---

1. చూ. తి.తి.దే. పత్రిక (బులెటిన్) నవరు 1961 Vol. II No. 11 పు. 267-278 మరియు డిసెంబరు 1961 Vol. II No. 12 పు. 299-304. శిలాఫలకములక సంబంధించి ఈ అంశములే కొంది మార్పులతో వీరి పరిష్కరణమున వెలువడిన చినతిరుమలాచార్యుల సంకీర్తనల సం॥ 15 (అక్టోబరు 1961) పీఠికలోను, అన్నమా సం॥ 16 (మార్చి 1962) పీఠికలోనూ చోటుచేసుకున్నవి. పరిశీలనార్థం మాకు వలసిన ఇట్టి వ్యాసాల జెరాక్సు కాపీలన్నింటిని మాకు దయతో అందించిన డా ముదివేడు ప్రభాకరరావు, డా॥ సింగరాజు దక్షిణామూర్తి గార్లకు కృతజ్ఞతలు. - సం॥

2. ఈ విషయమై శ్రీ శ్రీనివాసాచార్యుల వారు (బులెటిన్-నవంబరు, 1961 పు. 275లో) ఇట్లు వ్రాసిరి. "భౌతిక శాస్త్రాచార్యులై సంగీత సాహిత్యముల యం ప్రత్యేకాభిమానముగొన్నవారు, నాకు ఆప్తులునైన డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారికి ఈ సంగీతశిలల విషయము 6-7-61 తేదీ తెలుపగా వారవి తాళ్లపాకవారి కావేమో అన్న సందేహమును వెలిబుచ్చిరి. నావాదమునకు (అనగా ఇవి తాళ్లపాకవారివే అను శ్రీనివాసాచార్యుల వారి నిశ్చయమునకు) ప్రోద్బలకము లైన విషయముల వారితో చర్చించితిని. వారి ప్రోత్సాహమే నా యీ పూనికకు కారణమైనది." శ్రీ ప్రభాకరుల నిశ్చయము కూడ ఈ శిలాఫలకములలోని సంకీర్తన రచనల తాళ్లపాకవారివనియే. - సం॥

3. దీనికి వీరు ఆకరము తెలుపలేదు. రాయలవారివిగానీ ఇతరులవిగానీ వెంకటేశ్వర ముద్రగల అట్టి సంకీర్తనములను వీరెవ్వరును మచ్చునకొక్కటైన ఉదాహరింపలేదు మరునాడు డా॥ మోహన్‌గారు చెప్పలేదు. డా॥ అరళికట్టిగారి వ్యాసము నుదాహరించి డా॥ మోహన్‌గారు పేర్కొన్నవి శ్రీకృష్ణదేవరాయల వారి పాటలో సంకీర్తనల కావు. రాయలవారి పాటలున్నవన్న వ్యవహారము కడకు దోబూచులాట యైనది.

అహోబలుడు - సంగీత పారిజాతాన్ని 1700 AD ప్రాంతంలో రచించగా 1724లో పర్షియన్ భాషలోనికి అనువాదం చేసినారు. ఇడు హనుమంతుని సిద్ధాంతము ననుసరించినాడు. రామయామాత్యుని అనుయాయుడు. ఇంకా రాగతరంగిణి రాగవిబోధిని పేర్కొన్నాడు.

పోలూరు గోవిందకవి - రాగతాళ చింతామణి. 1572-1614 వరకు వున్నవాడు. ఇతను కొన్ని కీర్తనలు రచించినాడు. అడయారులో న్నాయివి.

తాళలక్షణమనేది రామచంద్రుడనేవాడు రచించినాడు. ఇతడు వీరభద్ర గజపతిని పేర్కొన్నాడు. ఆంధ్రటీకతో కూడ కలదు. ఇందు దాహరణములను ఇచ్చినాడేమో చూడాలి. గోపయతిప్పభూపాలుడు రచించిన రాగలక్షణటీక ఇతనిదేమో!

తాళదీపిక - గోపేంద్ర తిప్పభూపాలుడు. ఇతడు సాళ్వవంశీయుడు. 15వ శతాబ్దమువాడు. తాళదీపిక భట్టగోస్వామి రచించినది. నికి టీక కలదు. కోహళీయటీక అనే తాళలక్షణ టీక వున్నది. గోపతిప్పభూపాలరచితమేమో పరిశీలించాలి. ఇందు సరిగమాదులతో దాహరణములు కూడా యిచ్చివున్నారు. ఈక్రిందివి అందులోనివి. (అవి ఏవో చదువలేదు) తాళాధ్యాయమున్ను, దరువులున్ను, ం్రశితము.[1] (Short Pause)

దరువు ముఖారి రాగంలో యిచ్చినాడు. చంచత్పుటం కేదారగౌళలో యిచ్చినాడు. షట్పితాపుత్రికా సావేరిలో యిచ్చినాడు. సంపద్వేష్టిక ంకరాభరణంలో యిచ్చినాడు. దీనికి ఉదాహరణలు కూడా యిచ్చినాడు. కిందపాట కూడా. ఉద్ఘట శుద్ధ ధన్యాసి. ఆదితాళం ంకరాభరణంలో యిచ్చినాడు. ధ్రుత మధ్యమ తాళంలో యిచ్చినాడు.[2] ఇది వచ్చి రక్తాక్షినామసంవత్సరంవైశాఖశుద్ధ పద్నాలుగు శని రెండు ఘామముల వరకు ఆలవెల్లి అన్నప్ప తాళాధ్యాయం వ్రాసినాడు అన్నాడు. స్వామికణ్ణు పిళ్లె గారి ఇండియన్ ఎఫిమరీస్ ప్రకారం చూస్తే 7-5-1684లో ఇది రచితమైనట్టుగా వుంది. అది కూడా ఒక పుస్తకాన్ని చూచి కాపీ చేసినట్టుగా వుంది. కాబట్టి అంతకు పూర్వముదే అయ్యుండాలిది. ఈ కారణాలను దృష్టిలో పెట్టుకుని సూక్ష్మాతిసూక్ష్మంగా పరిశీలిస్తే కాని ఇవి తాళ్లపాకవారివేనని నిర్ధారించడం కష్టమని ఇదుపరి వ్యాసాలు వ్రాయక నిలిపినాను. పండితులు పరిశీలింతురుగాక అని ప్రార్థన (Pause). ఇక వీళ్లుకాక ఒక నూరుమంది దాక పండితులు సంగీత పండితులంతా వున్నారు. వాళ్లంతా ఇప్పుడు పెద్దపెద్ద పండితులు (Wide Pause) సంగీత విద్వాంసులు వచ్చారు. వాళ్లు చూసుకుంటారు వాని సంగతి.[3] (ఈదశలో ముఖ్యాతిథి కార్యాంతరముండి వెళుతూ తమస్థానంలో డా॥ మోహన్ గారిని వ్యవహరించుమని కోరినారు.)

అధ్యక్షులు : డా॥ పి.వి. పరబ్రహ్మ శాస్త్రిగారి మలిపలుకులు

రాగిరేకుల మీదనున్నవి కూడా శాసనాలే. అయితే అవి తామ్రశాసనాలు. ఇవేమో శిలాశాసనాలు. వీటి విశేషమేమంటే - మామూలుగా శాసనాలు చారిత్రకంగానో రాజకీయంగానో వుంటూ వుంటాయి - ఇట్లాంటివి చాలా తక్కువుంటాయి. విషయాంతరం - ఓంకారేశ్వరస్వామి గుడిలో మహిమ్నస్తవం ఒకటి - శర్వహలాయుధ స్తోత్రం ఇలాటివి కొన్ని దొరికినవి. వేరే కేవలం కవిత్వమంటూ దొరికిన శాసనాలు కూడా వున్నవి. ఇవి అట్లాగాకుండా మూడు నాలుగంశాలతో మిళితమైన సంగీతశాసనమిది. ఈ సంగీత శాసనం ఎంతో క్రమబద్ధంగానూ నియమాలతోనూ కూడుకున్నటువంటిది. దానిలోని సాహిత్యానికి ఏ అక్షరానికి ఏ స్వరం ఉపయోగించవలెనో సూచిస్తూ చాలా క్రమబద్ధంగా చేసిపెట్టారు. సాహిత్యపరులుగానీ సంగీతవిద్వాంసులు గానీ ఏదైనా పొరపాటు చేస్తారేమోనని చెప్పేసి దీంట్లో వారు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు.

శాసనం మొట్టమొదటి భాగంలో ఒక 94 పంక్తులున్నాయి. తర్వాత రెండోభాగంలో నూరు పంక్తులకు పైగా వున్నాయి. ఇలాగున రెండు శిలాఫలకముల మీద కూడాను చాలా సుదీర్ఘమైనటువంటి శాసనము ఏర్పాటు చేశారు. ఇక ఇది తెలుగుశాసనమేను అని చెప్పడానికి కొన్ని సూచనలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. మొత్తం శాసనభాగం అంతా కూడాను, రాగతాళాలతో వున్న కీర్తనలన్నీ కూడాను, సంస్కృతంలో వున్నప్పటికీ కూడా అక్కడక్కడ కొన్ని కొన్ని తెలుగు పదాలు వాడుతూ వచ్చారు. ''ఝంప ముగిసెను'' లేదా ఇంతటితో 'మఠయం ముగిసెను' ఇట్లాగున వూరికే సూచనలుగా అక్కడక్కడ ఇవి చెపుతూ వచ్చారు. దీన్ని మొట్టమొదట మా మిత్రులు డా॥ N.S. రామచంద్రమూర్తి గారు తిరుపతిలో వుండగా, వారు దీన్ని 86లో కాపీ చేసి, అంటే ఇప్పటికి 12 సంవత్సరాలు దాటింది, వారు మొదట్లో కాపీ చేసి కొంతభాగం చదివినట్లుగా చెప్తున్నారు. కానీ ఎక్కడ చదివారో ఎట్లా దీని పాఠ నిర్ణయమైందో తెలియలేదు. అంటే కొంతభాగమే వారు చేసివుంటారని

1, 2. ఈపట్టున వీనిలో ఏవో ఉన్నవని చెప్పియు చదువక దాటవేసినారు. వానిలో ఏపాటనుదాహరించియుండినను నేడు వెల్లడియైన శాసనపాఠముతో పోల్చి చూచుట కవకాశముండెడిది. కాని అట్లు జరుగలేదు - సం॥

3. వీరు తమ ప్రసంగ పత్రాన్ని ఇంతవరకే చదివి నిలిపినారు. ఆడియోటేపులో ధ్వనిముద్రితమైన విషయమిది ఇంతమాత్రమే లభ్యము. తక్కినభాగము లభ్యము కానందున ప్రకటించలేకపోతున్నందుకు సంపాదకులు చింతిస్తున్నారు.

నేను అనుకున్నాము కూడాను. అంటే ఒక టెన్ పర్సంటో ట్వెంటీ పర్సంటో ఏదో కొద్దిగా చేసివుంటారు. కానీ అది అం
వుపయోగించలేదు. ఆ శాసనఫలకం మీద వున్నటువంటి ఆరాళ్లమీద వున్నటువంటి విశేషమేమిటంటే ఆ రాళ్లని ముందు నునుపుగా చేయలే
సాధారణంగా శిలాశాసనాలు రచించేటప్పుడు ఆ రాతిని రాతిబండను ముందుగా నునుపు చేస్తారు. వేరే శాసనాలన్నీ కూడా అ
వుంటుంటాయి. నునుపుచేసి తర్వాత రాస్తారు, లేదా కొంతమంది అంతకంటే పూర్వం గూడాను ముందర అక్షరములను రాసి తర్వాత నున
చేసే విధానం కూడా కొంత వుందనుకోండి. ఏదైనప్పటికీ గూడాన్ను ఇక్కడున్నటువంటి ఈ రాతి శిలాఫలకాలున్నయ్యే - ఇవి బాగా నున
చేయలేదు. అదొక పెద్ద కారణం. అంతటితోటి పోకుండా కొన్ని అక్షరాలేమో లోతుగా వున్నాయి. అంటే దాల్లెక్కువగా వున్నాయన్నమా
అటువంటివి సులభంగానే వుంటాయి. అదికాకుండా ఎగుడుదిగుడుగా వున్న ప్రదేశంలో చాలా లైట్‌గా వున్నాయి అక్షరాలు. ఆ చెక్కినటువ
ఆయనెవరో. కనుక అందులో కొన్ని లోపాలు ఇట్లాంటివి కొన్ని జరిగినాయి. సరే ఇది కాకుండాను సాధారణంగా శాసనాలు రచించేటప్ప
గ్రంథకర్త ముందరే ఏదో ఒక నుసి తోటిగాని లేకుండా మరేదన్నా పసరుతోగాని ముందర అక్షరాలు రాసి చెక్కితే అప్పుడు శి
తొలిచేటటువంటి వారు - సాధారణంగాను ఈ విశ్వబ్రాహ్మలే చేస్తుంటారు - వాళ్లు దాన్నిబట్టి ఆ అక్షరాలనే చెక్కుకుపోతుంటుంటా
దీంట్లో అట్లాంటిది కూడా కనిపించదు. ఈవిధంగా కొన్ని దీర్ఘాలు హ్రస్వాలు అనవసరంగా కొన్ని హ్రస్వాలు అనవసరంగా కొన్ని దీర్ఘ
వుండిపోయినయి. కొన్ని అక్షరాలు వుండవలసినవి లేకపోడం ఇట్లాంటి లోపాలు కూడా కొన్ని వున్నాయి. ఇవన్నీ కూడాను జాగ్రత్తగా పరిశీలి
పరిశోధించడానికి దాదాపు ఒక నాలుగు నెల్లు గట్టిగా పట్టింది. ఆ నాలుగు నెల్లూ గూడాను మన తిరుమల రామచంద్రగారున్నారే వారిదే ఎక్కు
పరిశ్రమని నేననుకుంటున్నాను కూడా. నాయీ మేమిద్దరం కలిసి ఒక శాసన పాఠం తీసుకొచ్చాం, ఆ శాసనపాఠాన్ని అటు సంగీతవిద్వాంస
దగ్గర ముఖ్యంగా దాన్ని రూఢి చేసుకోవాల్సుంది. అంతేకాకుండా సాహిత్యవిద్వాంసుల దగ్గర కూడాను కొంత రూఢి చేసుకోవాల్సిన అవస
వుంది. ఎందుకంటే సాధారణంగా అర్థం కావటం లేదు. చాలామటుకు చూశాము వేరే విద్వాంసుల దగ్గర కూడా నేను సంప్రదించా
వారు కూడాను కొన్ని పదాలనిటూ కొన్ని పదాలనటూ చేర్చవలసిన అవసరం కనిపిస్తున్నది అని చెప్పి ఆ తరవాత వారుపయోగించినటువ
పదాల్లో ఆ కీర్తన రచయిత వుపయోగించినటువంటి పదములలో ఇప్పుడు 'పూర్ణ' అనే చోట 'పూరణ' అని - కొన్నిచోట్ల అట్లాం
కొన్ని చేశారు. ఇట్లాంటివి మామూలుగా సంస్కృతంలో వచ్చేటటువంటి చిన్న భేదాలుంటాయి. 'నూతన' అన్నప్పుడు 'నూత్న' వాడ
ఇట్లాంటివి అనేకం వస్తూవుంటాయి. రత్న అన్నప్పుడు రేతన అని వున్నప్పటికి గూడాను వాట్ని సర్దుకోడము జరుగుతుంది. ఇంకా ముఖ్య
మధ్య ఒక పదాన్ని వదిలేసేసి తర్వాత పదానికి దీన్ని అన్వయించడము అనేది కొంచం కష్టమైనటువంటి సమస్య. ఇట్లాగున కొన్ని కొ
దీంట్లో ఆ కష్టములుండటం చేత ఏదో కొంత ఎక్కువ శ్రమపడవలసి వచ్చింది. కాలం కూడా పట్టింది. అది సరే, అసలింతకు ముఖ్యమై
దేమిటంటే అక్కడ కనిపించే అక్షరాలు స్పష్టంగా లేకపోవడం. ఇప్పుడు కూడాను కొన్ని ఫోటోలు తీసుకువచ్చారు, ఆ ఫోటోలు చూస్తే మీ
తెలుస్తుంది. అది, కొన్ని కొన్ని అక్షరాలు కనిపించడం చేత మనకు బాగా తెలుసుననుకుంటాం. గాని ఏ పదము కూడాను పదక్షరా
మనం గట్టిగా చూడడానికి వుండవు. వరుసగా పదక్షరములు గట్టిగా చదివి ఒక పాదాన్ని పూర్తి చేయడానికి వీలుగా వుండదు. వీటికితో
కవిత్వానికి సంబంధించినటువంటి విషయాలు వుంటుంటాయి. అంటే ప్రాస నియమం, యతిస్థానంలో కొన్ని కొన్ని అక్షరాలు కొన్ని కొ
భేదాలుండడం తర్వాత స్త న్త - అనేటటువంటి అక్షరాలు ఇట్లాంటి అక్షరాలు కొన్ని కొన్నింటికి తలకట్టు సరిగ్గా తగలకపోవడం, తగల
- లాంటి కొన్ని భేదాలుంటుంటాయి. ఇది ఈవిధంగాను చాలా చిక్కు సమస్యగా ఏర్పడి ఎక్కువ కాలం తీసుకోవాల్సి వచ్చింది. ఆకా
అంతా కూడాను సహించి డా॥ తిరుమల రామచంద్ర గారు చాలా తోడ్పడ్డారు. వారికి కృతజ్ఞులమై యుండి దీంట్లో వుండే శాసన విషయా
అంటే శాసనపాఠాన్ని ఈవిధంగా కనీసం మేమందరం కలిసి తొంభై పర్సెంటన్నా గాని తీసుకురాగలిగామనేటటువంటి దీనితోటి మీ
విన్నవిస్తున్నాను. అంటే ఇంకా కొద్దిగా కొన్ని తప్పులక్కడక్కడ వుండవచ్చు. ఏమైనా చిన్న చిన్న అక్షరభేదాలు కాని ఏవైనా కానివ్వం
కొన్ని పూరణాలు అక్కడక్కడ వున్నాయి. బొత్తిగా తెలియని అక్షరాలు కొన్ని వున్నప్పుడు కొన్నేమైనా blank blank పెట్టేసేసి డాష్ డా
గాను అటువంటివి ఇంకా కొన్ని పూరణ చేయవలసి వున్నవి. ఇంకా సమర్థులైనటువంటి వారు వాటిని పూరణ చేయగలిగితే సంతోష
ఇంక సంగీతవిషయంలో మా మిత్రులు మల్లికార్జున శర్మగారు మాట్లాడతారు.

విద్వాన్ శ్రీ ఆకెళ్ల మల్లికార్జున శర్మ గారు

వేదికనలంకరించిన పెద్దలకు నమస్కారం. సభకు నమస్కారం. వేటూరి ప్రభాకర శాస్త్రిగారి చేత బయటకు తీసుకురాబడిన రెం
బండల్లోను రమారమి 21 రచనల వరకూ బయటపడ్డాయి. మొదటిబండలోనేమో అంటే దాన్ని రెండో బండ అంటారు. 'రెండు' 'నాలుగ
బండలు బయటకొచ్చాయి. ఆ రెండో బండలో 11 కీర్తనలున్నాయి. ఈ రెండోబండలో చివరనున్న మూడు కీర్తనలలో ఒకచోట మాత్ర
రాగం వ్రాసికనిపిస్తున్నాది. అట్లాగే తర్వాత బండ, నాలుగో బండలో చివరి మూడు కీర్తనలకి ముందుగా ఒకచోట రాగం రాసి వున్నది. మిగ

వాటికి వేటికీ రాగాలపేర్లు వ్రాసిలేవు. కాని తాళాల పేర్లు మాత్రం వ్రాయబడ్డాయి. ముఖ్యంగా వీటి విశేషమేమిటంటే ప్రపంచసంగీతచరిత్రలో అంటే మన భారతీయసంగీతమే కాదు, విశ్వసంగీతచరిత్రలోనే స్వరపరచినసాహిత్యరచనలు గల శిలలు ఇవే అనడంలో మాత్రం ఏమీ సందేహం లేదు. నాకు తెలిసినంత వరకూ ఇటువంటివి బైటపడలేదన్నమాట. ఇది విశేషం. ముఖ్యంగా ఆ కాలం అంటే రమారమి 15వ శతాబ్దంలో రాగాలు ఏ రూపంలో వున్నాయో ఆ రూపం వీటిలో కనిపిస్తూ వుంటుంది. ఉదాహరణకి 5వేల సంవత్సరాల క్రితం మనకి నాణాలే బయటపడ్డాయనుకోండి వాటికి - వాటి విలువేం ఉండకపోవచ్చునిప్పుడు - ఎందుకోసమంటే బజార్లోకి తీసుకుపోతే అవి చెల్లవు. కానీ వాటికి చారిత్రకంగా చాలా వేల్యూ వుంటుంది. ఆ రోజుల్లో నాణాలెల్లా వుండేవి, తర్వాత వాటిమీద లిపి ఎటువంటిది - అనేవి వుంటాయన్నమాట. అదేవిధంగా ఈ లిపుల్లో కూడా. ఉదాహరణకి అటతాళం వుంది. అటతాళం అంటే వేరుగా మనం పాడుకుంటాం. గీతాలు, వర్ణాలు అటతాళం వర్ణం పాడుతుంటాం. అది 14 క్రియలు. దీంట్లో ఇది 16 క్రియలు వచ్చింది. అంటే ఏమిటయ్యింది? ఆరోజుల్లో వున్నది వేరేజాతి. ఇప్పుడు త్రిశ్రజాతి 3 అనుకుంటాం. అప్పుడు త్రిశ్రజాతి ఆరనుకుంటే అటతాళానికి అన్వయిస్తుందన్నమాట. ఆవిధంగా పరిష్కరించి పాడుకోవాలి. గౌళరాగం వుంది. గౌళరాగంలో ఆరోజుల్లో ధైవత ప్రయోగం కూడా వుంది. ఈరోజుల్లో గౌడ ధైవత ప్రయోగంతో మనం పాడం. కానీ ఆరోజుల్లో ధైవత ప్రయోగం రెండుమూడు చోట్ల వచ్చిందన్నమాట. ఉదాహరణకి ఒక రచన నే పాడతాను. ఇది నాలుగో బండలోది ''క్రమ గతి విరహిత కంస విదూషణ'' అని. ముఖ్యంగా ఈ రచనలన్నీ కూడాను ఆవర్తానికి ఎన్ని అక్షరాలుంటాయో అన్ని సాహిత్యాక్షరాలూ వుంటాయి. అందుకోసం పాడ్డం చాలా కష్టం అవుతుంది. చాలా స్లోగా పాడుకోవాలి. ఇప్పుడున్న కీర్తనకి సాహిత్యాక్షరాలు తక్కువగా వుంటాయి. అంచేత పాడుకోడం సులువు. ఇది పాడుకోడం చాలా కష్టం. ఐనాగాని స్లోగా పాడ్డానికి ట్రై చేస్తాను. (ఉద్గ్రాహం, జ్యావళ, అభోగం భాగాలు పాడివినిపించినారు.) ఈ మొత్తం రచనలో రెండుసార్లు ధైవత ప్రయోగం వచ్చింది. అంటే ఏమిటన్నమాట ఆ రోజుల్లో సంగీతం ఎల్లావుంది? ఆ రోజుల్లో రాగంగాని తాళంగాని ఏవిధంగా ఉపయోగింపబడ్డాయి? అని తెలుసుకుని వాళ్లు ఎంతవరకూ డెవలప్ అయ్యారు అనేది మనం తెలుసుకోవడానికి ఒకటి. దీనికంటే ముఖ్యంగా ఏమిటంటే మరో ముఖ్యమైన పాయింట్ చెప్పాలి. నేనొక గ్రంథం రాశాను. ఆ గ్రంథంలో ఒక నూతన ప్రక్రియను కనుక్కుని ఒక పేరు పెట్టాను దానికి, పెట్టి అది నేనే కనిపెట్టినట్టుగా చాలా పొంగిపోయాను. కాని అది 13వ శతాబ్దంలోనే ఒక మహానుభావుడా ప్రక్రియను కనిపెట్టి ఇంకో వేరుపేరు పెట్టాడు. అంటే ఏమిటన్నమాట, నేను పొంగిపోనక్కర్లేదన్నమాట. అదేరకంగా ఇప్పుడు మనమేదో నొటేషను రాశేసుకున్నాం, కీర్తన రాసేస్తున్నామని పొంగిపోనక్కరలేదు. అప్పుడే నొటేషను వుంది. అందుకోసమని - కొందరేమంటారంటే నొటేషను తో పాడకూడదు, రాగభావం సరిగ్గా రాదు - అని చెప్పేసి notation రాయడం అనే దాన్ని చాలా డిస్కరేజి చేస్తుంటారు. అల్లాకాదు అని వాళ్లే అప్పుడే రుజూ చేశారు. అంచేత దీని ప్రాముఖ్యం ప్రపంచసంగీత చరిత్రలోనే చాలా గొప్పది. ఈ అవకాశం నాకిచ్చినందుకు నేను అందరికీ కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. నమస్కారాలు.

సంకీర్తన లక్షణము - లక్ష్య లక్షణ సమన్వయము

ఆచార్య సాళ్వ కృష్ణమూర్తి గారు

అధ్యక్షులు శ్రీ పరబ్రహ్మ శాస్త్రి గారికి ఇక్కడ సదస్సులో వున్న పెద్దలందరికీ శ్రోతలకు నా నమస్కారములు. నేను కొంతకాలం క్రితం తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు గారు తెలుగులో వ్రాసిన సంకీర్తన లక్షణం అనే గ్రంథాన్ని ఇక్కడ దేవస్థానంలో వున్న మ్యూజియంలోని రాగిరేకులను ఆధారంగా చేసుకొని దాన్ని పరిష్కరించి దానికి తెలుగులో ఒక చిన్న వ్యాఖ్యానం, ఇంగ్లీషులోనూ translation వ్యాఖ్యానం వ్రాసి పబ్లిష్ చేయడం కారణంగా ఈ సదస్సులో పాల్గొనడానికి ఆనందమూర్తి గారు నన్ను ఆహ్వానించారు.

సంకీర్తనలక్షణము ఎడిట్ చేస్తున్నప్పుడు నేను శ్రీనివాసాచార్యులు గారి పుస్తకం చూడడం తటస్థించింది. ఆ పదహారవ వాల్యూములో ఈ శాసనాలు వారు కనుక్కోవడము తరువాత వాటిని భద్రపరచడం, అందులోనే కొన్ని ఫోటోస్టాట్ కాపీస్ పబ్లిష్ చేయడం చూశాను. అంతకుముందు మదరాసులో ప్రొఫెసరు సాంబమూర్తి గారు తాను వ్రాసిన ఒక గ్రంథంలో మనకు కర్ణాటక సంగీతంలో నొటేషన్ స్టాఫ్ నొటేషన్ తోటి వ్రాసే అభ్యాసం లేదు - అంటూ ఒక వాక్యం వ్రాసి వున్నారు. 16వ శతాబ్దం నాటికే స్వరం నొటేషన్ వ్రాయడం అన్నది ఇక్కడ వున్నదని మనకు కనబడుతుండగా ఆయన వ్రాసింది సరికాదు అని ఒక అభిప్రాయముంది. అదికూడా నేను నా ఉపోద్ఘాతంలో mention చేశాను.

ఆనందమూర్తి గారు నాకు అస్సైన్‌మెంట్ వ్రాస్తూ సంకీర్తన లక్షణము Lakshya with Lakshana - Endeavour of Tallapaka poets). తాళ్లపాక కవుల కృషి - అని యిచ్చారు. ఇందువల్ల నేను చాలా ఇరకాటంలో పడ్డానన్నమాట. ఈ శిలాశాసనానికి దాన్ని గురించిన

చర్చ ఇంకా ఇప్పుడు జరుగుతున్నది. శాసనపాఠం అయితే వున్నది కాని దానిని నిర్ధారించడం వగైరా విషయాలన్నీ ఏవో కొన్ని చర్చలకు కారణం వున్నదన్నమాట. అంచేత చినతిరుమలాచార్యులు వ్రాసినటువంటి సంకీర్తన లక్షణాన్ని ఈ శాసనంలో వున్న text కు అప్లై చేసి చెప్పడం అనేది సంగతిగా వుండనే వుండదు. ఇవన్నీ నిర్ధారణ అయితే ఆ తర్వాత నిర్ధరించడము. ఇంతకూ సంకీర్తన లక్షణములో సంగీత శాస్త్ర సంబంధించినటువంటి లోతైన విషయాలు - ఇప్పుడు ప్రొఫెసర్ సత్యనారాయణ గారు, he has put the whole thing in perspective His speech has been enlightening and is very useful. ఆ చిన తిరుమలాచార్యులు గారు వ్రాసినటువంటి గ్రంథం అచ్చు పుస్తకంలో లేకపోయినా సుమారు 1935లో "Minor Works of Tallapaka Poets" అని వేశారు. ఆ గ్రంథంలో ఈ సంకీర్తన లక్షణ ఆదిలో బహుశా పదచ్ఛందమనే మాట mention చేసినట్లు లేదు. రాగిరేకుల్లో ఆమాట వున్నది. ఈ గ్రంథం - ఇది semi-technical గా వ్రాసినటువంటి గ్రంథం. సంగీతానికి కావలసినటువంటి ఛందస్సు, ప్రాసడీ వగైరాలు చెప్పడం ప్రధానోద్దేశం. అందులో ధాతువుల్ని గురించి కూడాను కొంత ప్రసంగం వుంది. అయితే లోతుగా వున్నది - అని చెప్పడానికి మాత్రం వీల్లేదు. నేను నా వ్యాసంలో పాఠకులకు తెలియడ కోసం ప్రతి చిన్న విషయాన్నీ కూడాను ఆ ప్రారంభం నుండి చెపితే కాని అర్థం కాదు కాబట్టి కొన్ని మాటలు చెప్పాను. అంచేత సంకీర్తనలక్షణ - లక్ష్యలక్షణ సమన్వయం - అంటున్నప్పుడు అందులో వాళ్ల mention చేసినటువంటి కొన్ని అంశాలు, అన్నమాచార్య కృతుల్లో అక్కడక్కడ మనకు కనబడేటటువంటి వాటిని వాటికి రెఫర్ చేయడం మాత్రమే చేయటానికి అవకాశం వుంది, నేనాపనే చేశాను. ఇదికూడా ఒక విధమై కైంకర్యంగా భావించి నేను ఈ వ్యాసం తయారు చేశాను. దాన్ని ఇంగ్లీషులో వ్రాయమన్నారు. కానీ ఇప్పుడు ఈ వ్యాసాన్నంతటినీ నేను చదివి మిమ్మల్ని విసిగించడము భావ్యంగా వుండదని అక్కడక్కడ కొన్ని excerpts చదివి అయిందనిపిస్తాను. (కాలాతీతమైన కారణంగా ఆనాడు తమ ప్రసంగంలో వారు అక్కడక్కడ కొన్ని కొన్ని అంశాలు మాత్రమే ఉటంకించారు. దయతో వారు మాకందించిన ప్రసంగ పాఠాన్ని పూర్తిగా పాఠకుల సౌకర్యార్థం చివరన ప్రచురిస్తున్నాము - సం॥)

డా॥ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారి ప్రసంగం

ఈ ప్రథమ స్వరసహిత సంగీత శిలా ఫలక చర్చలో పాల్గొనడానికి నాక్కూడా అవకాశం కలిగించినటువంటి, నన్ను ఆహ్వానించినటువంటి సోదరుడు ఆనందమూర్తి గారికి నా హృదయపూర్వక అభినందనలు. ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు ఈ సభలో ఉన్నారా? వారికి నమస్కారములు. ఎందుకంటే ఆ చంపక ప్రదక్షిణలో ఏడడుగుల ఎత్తు, నాల్గడుగుల వెడల్పువున్నటువంటి శిలాఫలకాన్ని ''నేను చూశాను వాటి మీద ఉద్గ్రాహము, మేలాపకము - ఇలాంటి మాటలతోటి, స్వరాలతోటి రెండు శిలాఫలకాలవి, వీటిలో స్వరాలేవో వుండుండాలి - అని అనుకున్నా''నని వ్రాసి, వీటి ఫొటోగ్రాఫు 1961లో ప్రింటయిన ఒకదాని పీఠికలోనూ, రెండో పుస్తకంలోనూ రాశారు. ఆనందమూర్తి గారి పుస్తకంలోనూ, రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర నుంచి ఒక ఐదారు పంక్తుల ఉధృతం వుంది. అంటే ''ఉక్తమయ్యే పదము'' అని చెప్పి అన్నమాచార్యుల వారు చెప్పినట్లు తాళ్లపాక చిన తిరుమలాచార్యులు సంగీత లక్షణానువాదంలో చెప్పిన పదాలను గురించి చెప్పిన పద్యంలో ప్రాచీన లక్షణకర్తల పేర్లవి. అది ఒకటి.

ఇదేమో ఒకటి. పాడాలి. పాడితేనే గాని నాకు తృప్తి వుండదు. ''భాను వంశమున పుట్టి దానవకామినిగొట్టి పూనిమఖము నిర్వహింపవా.'' - ఇది సుగ్రీవ విజయంలో ''యాల''.

''మేడలెక్కి నిన్ను జూచి,
జోడుకూడే యాశ తోడ
వాడు దేరి వుస్సురంటిరా ఓ

వెంకటేశా యాడనుంటివిందాకానురా'' - ఇది జానపద గేయాల తాళంలో - ఇలా త్రిశ్రంలో పాడచ్చు. నేను పాడించాను - ఈ మాసపు పాటక్రింద వైశాఖమాసంలో అన్నమాచార్య జయంతి వస్తుంది కనక మాఘమాసంలో ఈపాట పాడించాను ఒక అమ్మాయి చేత. ఇది పాడించడానికి చాలా రకాలున్నాయి. యాలలు పాడించే పద్ధతి ఏమిటి? అని చెప్పి ఈయన (ఆనందమూర్తి) తన పుస్తకంలో రాశారు రెండోభాగంలో

''భాను వంశమున బుట్టి
దానవ కామిని గొట్టి
మౌనివరులు సమ్మతింపగా
ఓ రామచంద్రా!

పూని మఘుము నిర్వహింపవా, నిర్వహింపవా
ఓ రామచంద్రా! పూనిముఖము నిర్వహింపవా''

నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారికి జ్ఞాపకం వుండి వుంటుంది. వాళ్ల తమ్ముడు వాలిసుగ్రీవులలో ఒక వేషం వేశాడు. ఈ సుగ్రీవ విజయం యక్షగానం నేను బ్రాడ్‌కాస్ట్ చేశాను విజయవాడలో 1956-60ల మధ్య. అప్పుడేమో విద్యామంత్రి మన పట్టాభిరామారావు గారీ పుస్తకం పునర్ముద్రణ చేశారు - ఈ సుగ్రీవవిజయం. అందులో -

''భానువంశమున బుట్టి
దానవ కామిని గొట్టి
మౌనివరులు సమ్మతింపగా
ఓ రామచంద్ర! పుని ముఖము నిర్వహింపవా''

ఇదొక పద్యము. రకరకాలుగా గతులు మార్చుకుంటూ ఎన్ని రకాలుగానైనా పాడవచ్చు. అది దాంట్లో వున్న రహస్యం.

నేను మిగతా అంతా చెప్పకపోయినా ఈకాస్త చెప్పేటటువంటి అవకాశం నాకిచ్చినటువంటి వారికి ధన్యవాదాలు.

డా॥ శ్రీ మేడసాని మోహన్ గారు

సభకు నమస్కారములు. పరిశోధనా సామ్రాజ్యంలో గడితేరినటువంటి మహానుభావులు, ఆచార్యులు ఇంతమంది పెద్దలున్నటువంటి ఈ సదస్సులో నిజానికి నేను అర్భకుణ్ణి. అయినా మా Joint E.O. గారు వెళుతూ వెళుతూ నాకు ఈ బాధ్యత అప్పగించారు కాబట్టి కేవలం స్థానవిశేషమాత్రంచేత ఒకటి రెండు మాటలు చెప్పడం నా కర్తవ్యంగా భావించాను. చెప్పడం జరుగుతోంది.

ఈ యొక్క సదస్సు కలియుగ ప్రత్యక్షదైవమైనటువంటి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి యొక్క సమక్షంలో లభించినటువంటి శిలా శాసనాలు, సంకీర్తనలున్నటువంటి శిలాశాసనాలు - ఆ శిలాశాసనాలను గురించి జరుగుతున్నటువంటి ఈ సదస్సు, తిరుమల తిరుపతి దేవస్థానం ఈ సదస్సును నిర్వహించడం చాలా సముచితంగా నేను కూడా E.O. గారికి ప్రతిపాదించడం జరిగింది. అయితే మొట్టమొదటే ఈ సంకీర్తనలు తాళ్లపాకవారివని గాని, అన్నమాచార్యుల వనిగాని ఒక నిర్ణయానికి వచ్చి సదస్సు నిర్వహించడం మాత్రం సముచితం కాదని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే అలాంటి నిర్ణయానికి ప్రభాకర శాస్త్రి గారు,[1] రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారే రాలేకపోవడం జరిగింది. ఆ విషయాన్ని శ్రీనివాసాచార్యుల వారు కూడా వారి వ్యాసంలో స్పష్టంగా చెప్పారు. వారు పూర్తిగా తమ ఉపన్యాసంలో పేర్కొని వుంటే సముచితంగా వుండేది అని నేను భావిస్తూ వున్నాను. వారింకా ఎన్నో అమూల్యమైనటువంటి అంశాలు వారి వ్యాసంలో వుండగానే అర్థంతరంగా వారి వ్యాసాన్ని ముగించడం జరిగింది. కనీసం ఈ రెండు మూడు రోజుల సదస్సులోనైనా వారు ఎప్పుడో ఒకప్పుడు వారి యొక్క అభిప్రాయాలన్నీ సంపూర్ణంగా వివరించి, ఈ పరిశోధనకు సహకరిస్తారని నేను వారిని ప్రార్థిస్తూ వున్నాను. పరిశోధన అంటే ముందే మనం ఒక నిర్ణయానికి వచ్చి, వచ్చింతర్వాత చేయగలిగింది ఏముంది ఇక? ఇవి తాళ్లపాక వారివో, అన్నమాచార్యుల వారివో అని ముందే మనం భావించినట్లయితే ఈసదస్సు అవసరంలేదు, ఈ గోష్ఠి అవసరం లేదు. కానీ తాళ్లపాక వారివీ, అన్నమాచార్యుల వారివీ అని చెప్పదలచుకున్నప్పుడు ఒక వెంకటేశ్వరుని ముద్ర మాత్రమే చాలదు అని నా భావన. ఎందుకంటే 15వ శతాబ్దంలో పదకవితా పితామహులైనటువంటి అన్నమాచార్యులవారు సంకీర్తనారచనలకు పూనుకున్న తర్వాత వారిచేత ప్రభావితులై ఎందరు ఈ పదసాహిత్యానికి సేవ చేశారో - అవి కొన్ని జనపదంలో కూడా మిగిలిపోయినట్లుగా నేను చాలాచోట్ల చదువుకోవడం జరిగింది. కాబట్టి ఈ విషయంగా నా యొక్క అభిప్రాయాలను వివరించేందుకు రేపు ఎటూ శ్రీ ఆనందమూర్తిగారు నాకు అవకాశం యిచ్చారు. రేపు జరిగే సదస్సులో నేను పాల్గొనే అవకాశం వుంది కాబట్టి అప్పుడు నా యొక్క భావాలను పూర్తిగా చెప్పడం జరుగుతుంది. ఇది కేవలం నాయొక్క విన్నపం మాత్రమే. ఎందుకంటే ముందే మనం ఒక నిర్ణయానికి వచ్చి ఇలా వుండచ్చు అలా వుండచ్చు అనుకోవడం సముచితం కాదు. అందులోనూ ఒక శ్రీనాథుని సమాసాలు వున్నాయనుకోండి, నన్నయ గారి సమాసాలు వున్నాయి. సహజంగా చాలామంది కవుల యొక్క సమాసాలావిధంగా వుంటాయి. తిక్కన గారి యొక్క అచ్చికమైన పలుకుబడి వివరించడానికి వీలుకాదు. ఒక్కొక్కసారి పద్యంలో తిక్కన గారి యొక్క ప్రాగల్భ్యం ఎటువంటిదో అచ్చికమైన పలుకుబడిలో, పదములో సంకీర్తన వ్రాయడంలో అన్నమాచార్యులవారు ఆ పదజాలాన్ని అంతకంటే ఎక్కువగా ఆవిష్కరించినటువంటి మహాకవిగా నేను భావిస్తుంటాను. నేను ఈ అన్నమాచార్యుల వారిపైన పరిశోధనలు ప్రారంభించినప్పటి నుండి కూడా నాకు వెంటనే ఈ పూళ్లో అందుబాటులో వున్న రిఫరెన

1. ఈ అభిప్రాయములు సరికావు. చూ. అనుబంధములు 1,2లోని వ్యాసములు. శ్రీ ప్రభాకరశాస్త్రి గారు (1949లోనే) ఇవి తాళ్లపాకవారివే అను అభిప్రాయము మొట్టమొదటగా ప్రకటించియుండుటను నేడు పలువురు స్మరింపకున్నను పెద్దలెరిగిన సత్యమే. - సం॥

యిస్తూ ఆచార్య సర్వోత్తమరావు గారు, పూజ్యులు మా గురువుగారు సచ్చిదానందం గారు, ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారు
చెప్పిన అంశాలన్నీ కూడా నేను శిరోధార్యంగా భావిస్తాను. అంటే ఆనాడు శ్రీ ప్రభాకర శాస్త్రి గారు మొదలైనటువంటి వా
చేయకపోయినట్లయితే ఈ వాఙ్మయానికి మాలాంటి వాళ్ల ఇంతటి ఉన్నతస్థితిని అనుభవించే అవకాశం లేదేమో! అని సభాపూ
అంగీకరిస్తున్నాను. నాకంటే ముందు ఈ Project Director అయినటువంటి కామిశెట్టి శ్రీనివాసులు శెట్టిగారు అప్పటికే లెక్చరరు
అప్పటికే రీడరయ్యే అవకాశం వుందిగాని నాకా అవకాశం కూడా నిజానికి లేదని భావిస్తాను. ఎందుకంటే అటువంటి మహనీయమైన య
పాలుపంచుకునే అవకాశం నాకుకూడా లభించడం ఎంతో ఆనందిస్తుంటాను. వేటూరి ఆనందమూర్తి గారు మాకు చాలా ప్రామా
పరిశోధనలో కూడాను. అయితే వారెక్కడో భాగ్యనగరంలో అలవైకుంఠపురంబులో నగరిలో ఆమూల సౌధంబు దాపల అన్నట్లు -
తిరుపతిలో వున్నటువంటి మాకందుబాటులో వుండరు. అందుకని మాకందుబాటులో ఎవరు వున్నారో వారియొక్క సలహాలు సంప్రద
- ఎందుకంటే వారు కూడా ఆరంగములో గణనీయమైనటువంటి కృషిచేసి వున్నారు. ఆనాడు ప్రభాకరశాస్త్రి గారితో సాక్షాత్తు కలిసి ప
మహానుభావులు - ఉదయగిరి శ్రీనివాసాచార్యులవారు. వారు ఆ వ్యాసం పూర్తిగా చదవకుండా, ఎందుకో వారు ఆపారు. మావల్ల
పొరపొచ్చాలుంటే కూడా క్షమించవలసిందని కోరుతున్నాను. ఎందుకంటే అమూల్యమైనటువంటి అంశాలు ఎన్నో వారు చెప్పవలసి
కనీసం ఈరోజు కాకపోయినా రేపో ఎప్పుడో వారు అవన్నీ పూర్తిగా చెప్తే బాగుంటుందని నా మనవి. వారు చెప్తే బాగుంటుంది. ఎంద
తిరుమల తిరుపతి దేవస్థానంతో అన్నమాచార్య ప్రాజెక్టుతో ఇతోధికమైన అనుబంధం కలిగినటువంటి ఉదయగిరి శ్రీనివాసాచార్యులవార
వాఙ్మయంతోను ఈ వాఙ్మయం గురించి తపస్సు చేసినటువంటి వారితోను అనుబంధం వున్నటువంటివారు. వారి అభిప్రాయాలు ష
వెలువరిస్తేనే ఈ సదస్సుకు ఒక సమగ్రత కూడా వుంటుందని నా భావనగా నేను మనవి చేస్తున్నాను. ఇది నా సూచన మాత్రమే.
అవకాశం నాకిచ్చిన ఈ సభాధ్యక్షులకు ఎంతో కృతజ్ఞుణ్ణి.

అనుబంధము 4

సంగీత విభావరి

27-10-98 సాయంకాలం సభ

స్వాగతోపన్యాసం : శ్రీ సింగరాజు సచ్చిదానందం గారు

ఈదినం నా జీవితంలో మరువరాని సన్నివేశం. నన్నీ వూరికి తీసుకొని వచ్చి విద్యాభ్యాసాదులను గరిపినటువంటి నా పితృతుల్యులు అయినటువంటి శ్రీ అన్నారావు గారు, వారి సతీమణి అనసూయాదేవి గారు, వారి సోదరీమణులు - వారిక్కడికి రావడం నిజంగా నా మనస్సునుప్పొంగజేస్తోంది. వారికి నాయెడగల వాత్సల్యం ఎటువంటిదో అది స్వానుభవం నాకు. అక్షరభిక్షను అనుగ్రహించి, నన్నొక వ్యక్తిగా తీర్చిదిద్దినటువంటి గురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారిని జన్మజన్మలకు కూడా మరచిపోవడం మాకు సాధ్యం కాదు. అనేక జన్మల తపఃఫలం ప్రభాకరశాస్త్రి గారి అంతేవాసులం కావడం. జీవితంలో, లక్ష్యసిద్ధిలో, జీవితగమనంలో, సత్యపథంలో - తానూ తన శిష్యులూ, తన కుటుంబమూ నడవవలెనన్నటువంటి మహాతపస్వి ఆయన. వారి ఉపదేశంతో నాలుగక్షరాలు నేర్చుకోగలిగిన నేను శ్రీ వేంకటేశ్వరస్వామినీ, వారినీ ఏనాటికీ మరచిపోలేను. ఆనాడు విద్యార్థిగా ఆయన భోజనం పెట్టి, ఉద్యోగిగా భోజనము ననుగ్రహించి, జీవితాంతమూ కూడా భోజనాని కవసరమైనటువంటి అనుగ్రహం శ్రీ వేంకటేశ్వరస్వామి దయావిశేషంచేత కలిగినటువంటి వాడిని నేను. ఇది - ఈ అనుభూతిని అనుభవించినటువంటి వారికి అందరికీ తెలుసు.

1948లోనూ, అంతకుముందిక్కడకు శ్రీ ప్రభాకరశాస్త్రి గారు వచ్చినప్పుడు అన్నమయ్యసారస్వతాన్ని పరిష్కరించవలెనన్న పట్టుదలతో, అన్నమయ్య సారస్వతపరిష్కరణపద్ధతిలో చేదోడువాదోడుగా అడుగడుగునా వున్నటువంటి నా సహాధ్యాయి శ్రీనివాసాచార్యులుగారితోటి స్నేహం - ఇది అనేక జన్మల స్నేహం. ఇది ఈనాటి స్నేహం కాదు. పైగా ఈ వేదికకు ప్రక్కనే త్యాగరాజస్వామి ప్రాంగణంలో అన్నమాచార్య వర్ధంతి ప్రారంభింపజేసి అన్నామాచార్య సాహిత్యాన్ని విశ్వవిశ్వాంతరాళాల్లో ప్రచారం కావడానికి తపస్సు చేసినటువంటివారే మా గురుదేవులు. ఆయనని కలిసినప్పుడు ఒక సందర్భంలో భావరాజు వెంకట కృష్ణారావు గారు అహోబలంలో 370 రేకులున్నాయని చెప్పగా, వెంటనే అన్నారావు గారి దగ్గరికి పరుగెత్తుకుంటూ వెళ్లి - ఈ రేకులను తెప్పించవలెనని చెప్పి, శ్రీనివాసాచారి గారినీ, నన్ను - ఇరువురినీ కూడాను - అహోబిలం పంపినటువంటి మహనీయులాయన. అందువల్ల - ఆ రేకులను మోయగలిగినటువంటి అదృష్టం కలిగిన కూలీలలో నేనూ ఒకణ్ణి కాబట్టి. ప్రాయశః సోదరుడు ఆనందమూర్తి అప్పుడు, అప్పుడే S.S.L.C. చదివి ఇంటర్మీడియట్ స్టేజికి వస్తున్నాడు. ఆ ఉద్దేశ్యంతోనే ఈనాటి ఈ సమావేశంలో స్వాగతవచనాలు పలకమని నన్ను కోరాడేమోనని అనుకుంటున్నాను. ఆ కుటుంబంతోటి అవినాభావసంబంధం శాస్త్రి గారి శిష్యులమైన అందరికిన్నీ ఎప్పుడూ ఆవిధంగా వుంటుంది.

మరి ఈనాడు ఈ కార్యక్రమం ఒక సముత్సాహ భరితమైనటువంటి స్థితిలో సాగుతూ వుంది. తిరుమలలో చంపకప్రదక్షిణంలో దొరికినటువంటి శాసనాలను, వాటిని పరిశీలించి పరిష్కరించవలెననే పద్ధతినేదో పెట్టుకున్నారు. తొట్టతొలుత దానిని గురువర్యుల ఆదేశంతో, గురువర్యులకు తెలియచేసి, వారి ఆదేశంతో తిరుపతికి తీసుకువచ్చినటువంటి ఘనత శ్రీనివాసాచార్యులది. ఆయనతో కలిసి దానిని నమ్మాళ్వారు దేవాలయంలో నిలిపేటటువంటి అదృష్టం నాకూ దక్కిందానాడు. అయితే అన్నమాచార్యసాహితీపరిష్కరణలో శాస్త్రిగారికి, శ్రీనివాసాచార్యులు సహకరిస్తూ వున్న సందర్భంలో ఈ శాసనాలను అప్పుడు అన్నమాచార్య సాహిత్యంలో 15, 16 - వాల్యూములలో ప్రకటించడం జరిగింది. ఒక వాల్యూములో దానిని ప్రకటించారు. తరువాత దానిని ఆయన విశ్లేషించారు కూడా.

అయితే ఇన్నాళ్లకు ఆ సాహిత్యాన్ని గూర్చినటువంటి విశ్లేషణ, తీవ్రమయినటువంటి పరిశోధన చేయవలెనన్నటువంటి పట్టుదలతో ప్రయత్నిస్తున్నటువంటి ఆనందమూర్తిని నేను సంభావిస్తూ వున్నాను. ఎందుకంటే ఒక కార్యాన్ని ప్రారంభించినప్పుడు జరిగిన చరిత్రను కూడా జ్ఞాపకం చేసుకోవడం చాలా అవసరం. మరి ఈనాటి ఈ కార్యక్రమానికి నిజంగా నా ఆత్మీయమిత్రులు శ్రీ సుభాష్ గౌడు గారు నన్నాహ్వానించడం, నాకిక్కడ ఈ నాలుగుమాటలు మాట్లాడే అవకాశం కలిగించడం, నిజంగా ధన్యంగా నేను భావిస్తున్నాను.

ఈ సదస్సుకు విచ్చేసినటువంటి పెద్దలు - సంగీతసాహితీపరిశోధకమూర్తులయినటువంటి వారికీ సహృదయులైనటువంటి మీకూ అందరికీ నా నమస్కారాలు, స్వాగతం. పూజ్యులు శ్రీ అన్నారావు గారు దంపతులకు, వారి కుటుంబానికిన్నీ ఆర్ద్రమైనటువంటి స్వాగతం. ఈనాడు ముఖ్య అతిథిగా రావలసినటువంటి శ్రీ రాంబాబుగారు కార్యాంతరంచేత రాలేకపోయారు. ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి

సహృదయులు, పండితులు, విమర్శకులు అయినటువంటి మిత్రులు శ్రీ రఘునాథాచార్యులవారిని వేదిక నలంకరించమని కోరడం సముచితంగా వున్నదనే అనుకుంటూ వున్నాను. వారికి ఈ కమిటీ పక్షాన ఆర్ద్రమైన స్వాగతం. శ్రీ లక్ష్మయ్య నాయుడు ఆత్మీయుడు. నేను అధ్యాపకుడిగా వున్నకాలంలో ఓరియంటల్ కళాశాలలో విద్యార్థి, సంస్కృతాంధ్రాలలో చక్కని పండితుడు - అయినటువంటి లక్ష్మయ్యనాయుడికి కూడా ఈనాడు ఆర్ద్రమైన స్వాగతం పలుకుతూ వున్నాను.

అయితే ఆఖరులో అంటున్నానుకోవద్దు - మా చిరంజీవి మేడసాని మోహన్‌ని ఆహ్వానించడమంటే మా బిడ్డను నేనే ఆహ్వానించినట్లు. ఎందుకంటున్నానంటే అతడికి కొన్నాళ్లు కళాశాలలో అధ్యాపకుడిగా వుండగలగడం అదృష్టవిశేషంగా భావిస్తూ వుంటాను. అతనితో నాకున్న ఆత్మీయమైనటువంటి అనుబంధ మటువంటిది. నిర్విరామంగా అన్నమాచార్యసాహిత్యాన్ని, అన్నమాచార్యసంగీతాన్ని ప్రచారం చేయడానికి ఆయన చేస్తున్నటువంటి కృషి శాశ్వతంగా చరిత్రలో నిలుస్తుందని నా విశ్వాసం. ఈ సందర్భంలో ఈ సదస్సుకు విచ్చేసినటువంటి పెద్దలు అనేకులున్నారు. అందరినీ పేరుపేరు వరుసనా పిలవడం, చెప్పడం సాధ్యం కాదు. ఎందుకంటే అందరూ అంతో ఇంతో సేవ చేసినటువంటి మహనీయులే. హార్దమైనటువంటి స్వాగతంతో మిత్రులు శ్రీ గౌడ్ గారికి స్వాగతం పలుకుతూ ఈ అవకాశం నాకు కలిగించినందుకు మరొక్కమారు గురుదేవులను స్మరించుకుంటూ శ్రీ వేంకటేశ్వరస్వామికి నమస్కారం చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(ఈనాటి సభలో పూజ్యులు తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మకర్తృత్వ మండలి అధ్యక్షులుగానూ శ్రీ కార్యనిర్వాహకులుగానూ ఎన్నో విధాలుగా సేవచేసిన మహనీయులు శ్రీ చెలికాని అన్నారావు గారు సకుటుంబంగా విచ్చేసి వేదిక నలంకరించడం విశేషము.)

అధ్యక్షోపన్యాసము : డా॥ మేడసాని మోహన్ గారు

ఈ స్వరసహితసంకీర్తనలపై జరుగుతున్నటువంటి ఈ సదస్సులో నాక్కూడా మాట్లాడే అవకాశం కలిగించినటువంటి పూజ్యులు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారికి ప్రత్యేకించి నా యొక్క కృతజ్ఞతాంజలి సమర్పిస్తున్నాను. ఈ స్వరసహితసంకీర్తనల గురించి నాయొక్క పరిశీలనలను వ్యాసరూపంలో నేను వ్రాసుకురావడం జరిగింది. అది నేను సభముందు వుంచుతున్నాను. ఒక విద్యార్థిగా కొంతలో కొంత పరిశ్రమించి ఇది నేను చేసిన పరిశీలన. సమగ్రమైన పరిశోధన అనే భావం నేను ఎంతమాత్రం కలిగి వుండటం లేదు. ఈ పరిశీలనపైన భవిష్యత్తులో ఇంకా కూడా మార్పులు జరిగే అవకాశం వుండచ్చు. ఎందుకంటే కాలప్రవాహంలో ఎప్పటికప్పుడు ఎన్నో కొంగ్రొత్త విషయాలు వెలుగులోకి వస్తూ వుంటాయి. అందువల్ల ఈ పరిశీలనలన్నీ ఒక విద్యార్థి చేసిన పరిశీలనలుగానే భావించవలసిందిగా మనవి చేస్తున్నాను.

పదకవితా పితామహుడు, ద్రవిడాగమసార్వభౌముడు - అయినటువంటి తాళ్లపాక అన్నమాచార్యుల వారు శ్రీ వేంకటేశ్వరస్వామిని 32 వేల సంకీర్తనాకుసుమాలతో అర్చించిన మహాభక్తుడు. అన్నమయ్య సంకీర్తనాసృష్టి తర్వాత ఎందరో పదకవులకు ప్రబంధకవులకూ కూడా మార్గదర్శకమైంది. పూజ్యులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు, శ్రీ పి.టి. జగన్నాధరావు, పండిత విజయరాఘవాచార్యులు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ వంటి మహనీయుల సేవలను వినియోగించుకొనుచు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం అన్నమయ్య మరియు ఇతర తాళ్లపాక కవుల వాఙ్మయమును ఒక ఉద్యమస్ఫూర్తితో ప్రచారము చేయుచుండుట ఎల్లరకునూ తెలిసినదే. కలియుగ ప్రత్యక్షదైవము శ్రీ తిరుమల వేంకటేశ్వరస్వామివారి ప్రధానాలయ చంపకప్రదక్షిణ పథమున లభించిన స్వరసహిత శిలాఫలకములు విషయమై నా దృష్టికందిన విషయములను సదస్యులకు మనవి చేయుచున్నాను.

1979 - 1982 మధ్యకాలమున నేను మదరాసు విశ్వవిద్యాలయమున ''అన్నమయ్యభాషావిశేషము'' అన్న అంశముపై Ph.D. పట్టమునకై పరిశోధన చేయుచున్న రోజులవి. నా పరిశోధన 12వ సంపుటమునకే పరిమితమైనను విషయ సేకరణ నిమిత్తమై సంపుటములన్నియు చదివితిని. ప్రత్యేకించి శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు మొదలుకొని గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు వరకు వారు రచించిన పీఠికలు, వ్యాసములు శ్రద్ధాసక్తులతో పఠించితిని. ఆ సమయమునందే నేనీ శిలాఫలకములను గూర్చి తెలుసుకొంటిని. 1961వ సంవత్సరములో పరిష్కరింపబడి శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులవారి పీఠికతో వెలువడిన ఆ ప్రత్యేకసంపుటమును ఇప్పటికిని అప్పుడప్పుడు చదువుకొనుచుండుట నా అలవాటు.

7-4-1994 'ఉదయం' దినపత్రికలో ఈ శిలాఫలకములోని కీర్తనలను గూర్చి శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు వ్యాసమును వెలువరించిరి. ఆ వ్యాసమున ఈ శిలాఫలకములను ప్రప్రథమముగా కనుగొన్నవారు శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులన్న అంశము వారు ప్రస్తావించి యుండలేదు. తర్వాత 25-1-1996న శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు అప్పటి T.T.D. Chairman గారికి ఈ శిలాఫలకముల విషయమై ఒక లేఖ వ్రాసి యుండిరి. ఆ లేఖలో కూడా శ్రీ ఉదయగిరివారి ప్రస్తావన లేదు. ఆయా లేఖలందలి అంశములనుబట్టి

ములల అవగాహన లేనివారికి ఈ శిలాఫలకములను శ్రీ వేటూరి ఆనందమూర్తి గారే ప్రప్రథమముగా కనుగొని యుండవచ్చునేమో
ు కలుగుట సహజము[1]. అందులకే ఈ శిలాఫలకములకర్తృత్వ విషయమై నేను పలు పర్యాయములు శ్రీ ఉదయగిరి
చార్యులు, శ్రీ సింగరాజు సచ్చిదానందం, ఆచార్య కె. సర్వోత్తమరావు, మిత్రులు శ్రీ ముదివేడు ప్రభాకరరావు గారు మొదలగు
ర్చించుట, సంభాషించుట జరిగినది. ఈ చర్చల ఫలితముగాను, నేను సాగించిన అధ్యయనము చేతను ఈ క్రింది కారణముల
సంకీర్తనలు తాళ్లపాకవారివే అను నిర్ధారణకు రాలేకపోతిని.

కటి అసంఖ్యాకములైన ఎన్నియో శాసనములను పరిశీలించి, ఎక్కడెక్కడి చాటుపద్యములను కూడా సేకరించి, ఆయా కర్తల
ము చేయుట యందును, పరిష్కరణములు, పాఠ నిర్ణయములందును యెనలేని కృషి సల్పిన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు
ముగా తాళ్లపాకవారివే అయ్యుండినచో ఉపేక్షించి యుందురా?[2] సంగీత సాహిత్యములలో నిష్ణాతులని ప్రసిద్ధి గాంచిన శ్రీ రాళ్లపల్లి
్ణశర్మ గారు ఈ స్వరసహితసంకీర్తనము లందలి సంగీతవిషయములను పరిశీలించియు, ఇవి తాళ్లపాకవారివని పేర్కొనలేదు. పైగా
ంగా తాళ్లపాకవారివై యుండినచో కొన్నివేల సంకీర్తనములను రాగిరేకులపై చెక్కించిన తాళ్లపాక పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్యలు
కీర్తనలను[3] మాత్రమేల శిలాఫలకములపైకి ఎక్కించి యుందురో! అని స్పష్టముగా సందేహము వెలిబుచ్చి యున్నారు[4]. ఈ
ులను ప్రప్రథమముగా లోకమున కందించిన ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారు కూడా కర్తృత్వ విషయమై ఒక నిర్ణయమునకు
 రి. ఈ కర్తృత్వవిషయమై ఇంకను సమగ్రపరిశోధన జరగవలసి యున్నది - అని మాత్రమే వారు శలవిచ్చినారు.

ళ్లపాక కవుల రాగిరేకులలో వున్నట్లుగా అన్నమాచార్యులు విజ్ఞాపనము చేసిన అధ్యాత్మ కీర్తనలు లేక శృంగార కీర్తనలు అన్నమాచార్యుల
పెద తిరుమలాచార్యుల వారుగానీ, చిన తిరుమలాచార్యుల వారుగానీ స్పష్టంగా ఆయా రాగిరేకుల్లో ఎవరు విన్నపం చేశారో
ది. అటువంటి సూచన ఈ శిలాఫలకములందు లేదు. బహుశః మొదటి శిలాఫలకము లభింపలేదు కావున అందేమైనా ఇటువంటి
ండవచ్చునేమో. ఇది కాలము నిర్ణయింపవలసిన అంశము. ఈ సంకీర్తనములందలి వేంకటగిరిముద్రను బట్టి తాళ్లపాక వారివై
ని ఊహించుట కవకాశమున్నను కర్తృత్వ నిర్ణయమునకు ఈ ఒక్క అంశమే చాలదు. అన్నమయ్య సంస్కృతసంకీర్తనములను గూర్చి
ందర్భమున నేను తిరుపతి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమున ప్రముఖ విద్వద్వరేణ్యులైన శ్రీ అరళికట్టి గారితో సంభాషించుట
ఎందుకంటే అన్నమయ్య సంస్కృత సంకీర్తనలకు అర్థ తాత్పర్యములు తెలుసుకోవాలంటే సంస్కృతములో బాగా పరిశ్రమ
ంటి వారిని, అప్పుడప్పుడు వారిని కలిసి మాట్లాడటము కూడా నాకలవాటు. అసలు ప్రప్రథమంగా సంస్కృత సాహిత్యమంటే
సక్తి కలిగించినటువంటివారు ప్రక్కనే వున్న రఘునాథాచార్యులవారు. కానీ వారు పదవిరీత్యా సహజంగా అందుబాటులో వుండడం
. అందువల్ల అందుబాటులో వున్నటువంటి అరళికట్టి గారితోను, ఇంకా ఒకరిద్దరితో ఇక్కడ నాకు పరిచయమేర్పడింది. వారితో
ం జరుగుతుంటుంది అప్పుడప్పుడు. వారు మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున వేంకటేశ్వరముద్రతో నున్న కొన్ని
లను చదివినట్లుగాను, అవి శ్రీకృష్ణదేవరాయ విరచితములైనట్లును నాతో చెప్పిరి.[5]

్త్రఘచ్ఛటలు విచ్చుగ రచించితి సూక్తి నైపుణిజ్ఞాన చింతామణి కృతి' అన్న పద్యము స్ఫురణకుదాకి ఆ రాయలవారు తన
న శ్రీ వేంకటేశ్వర స్వామిని స్తుతించుచు 'జ్ఞాన చింతామణి' అన్న పేరుతో రచించిరేమో అని భావించితిని.[6] ఆముక్తమాల్యదలో
లో వుంది. అల్లసాని పెద్దనగారు కూడా ''కరుణాకర వేంకటవిభుచరణస్మరణప్రసంగసంగతమతి'' అనీ, ''కుండలిపతి శయన
త రసాఖండ కవికావ్య'' అని వేంకటేశ్వర స్వామి యొక్క శ్రవణానందం కలిగించేట్లుగా రాయలవారు ప్రార్థిస్తూ వుంటారనే అర్థం
వారివి కొన్ని సంబోధనలు కూడా వున్నాయి[7]. దాన్నిబట్టి, అయితే అవి నేను చూడలేదు గానీ, వారు ఇంగ్లీషు సప్తగిరిలో ఆ

క్షస్యము నందలి ఔచిత్యానౌచిత్యముల నరయగోరువారు అనుబంధము లందలి వ్యాసములు, లేఖాంశములు చూడదగుదురు - సం॥
ఫలకములందు 11 + 10 = 21 కీర్తనములున్నవను విషయమిప్పుడే వెల్లడియైనది. శ్రీ అనంతకృష్ణశర్మ గారి విషయము నిట్లు పేర్కొని యుందురని
లు భావించుట లేదు - సం॥
కవులు తమ కీర్తనలను ఎన్నిటిని ఎట్లెట్లు భద్రపరచిరో నేటికైనా మనము సమగ్రముగా గుర్తించగలిగితిమా? పెద తిరుమలాచార్యుని రెండు ఝాంబడ
ులు సర్వసహితములుగా తాళపత్రముల కెక్కి మనకిటీవల తంజావూరులో లభింపలేదా? (చూ. అనుబంధము 10)
సెప్టెంబర్ 1996) ఆంగ్ల వ్యాసములో డా॥ అరళికట్టిగారు చెప్పినవానికన్న భిన్నములైనవీ, లోకముదృష్టికిరానివీ అపూర్వవిషయము లిట్టివి వుండెనేని వానిని
ి ఉద్ధరించి చూపుట న్యాయ్యమగును.
గు 'జ్ఞానచింతామణికృతి'ని సంకీర్తనల సంచయముగా భావించుట తగదు. కృష్ణదేవరాయలు 'వాగ్గేయకారు'డనిగాని, ఇందలి 'కృతి' త్యాగరాజాదుల 'కృతి'
గాని లోకము విన్న విషయము కాదు.
ససన! స్రూజితకుండలిపతి శయన! కర్ణకుండలిత రసాఖండకవికావ్య! దిగ్వేదండ శ్రుతిదళన కలహతాడితపటహా! ''రసాఖండములగు కవుల కావ్యములను
యలే కర్ణకుండలములుగా జేసికొనుచుండువాడని యర్థమగును''. చూ. వేటూరి ప్రభాకరశాస్త్రి గారి తెలుగు మెఱుగులు పుట 129'(1945, 1960).

సంకీర్తనల గురించి ఒక వ్యాసం కూడా వ్రాశారు.[1]

క్రీస్తుశకము 15, 16 శతాబ్దముల యందు విజయనగరప్రభువుల కాలమునందు ఎందరో పండితులు, కవులు, బైకారులు విలసిల్లి యున్నారు. వారిలో పెక్కురు శ్రీవారి ఆలయముతో ఎంతయో అనుబంధమును కలిగియున్నట్లు కూడా తెలియుచున్నది. శ్రీకృష్ణదేవరాయల వారి ఆస్థానమున బండారు లక్ష్మీనారాయణపండితులు; సదాశివరాయల కాలమువాడై, తిరుమలలోనే చాలాకాలము నివసించిన బైకార రామయామాత్యుడు మున్నగు ఎందరో సంగీతజ్ఞులు ఆకాలమున నున్నట్లుగా తెలియుచున్నది. పూజ్యులు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారితో కూడా ఈ సంకీర్తనములు గురించి నేనొకరోజు చర్చించడము జరిగింది. అప్పుడు వారు చెప్పిన అంశమేమిటంటే శ్రీరంగములోను, అహోబిలములోనూ, తిరుమలలోనూ తాళ్లపాకవారివాఙ్మయము, సంకీర్తనలను వారు భద్రపరచిన తీరు ఒకేవిధంగా వున్నాయి. కాని ఈ శిలాఫలకాలు మాత్రం వీటి పద్ధతి పట్టి చూస్తే ఇవి తాళ్లపాకవారివే అనే నిర్ధారణకు స్వరసహితంగా వున్నా గానీ రాళ్లపల్లి వారుకూడా రాలేకపోయ్యారని చెప్పారు.

మరియొక అంశమును నేను మనవి చేయవలసి యున్నది. ఇటువంటి స్వరసహితశిలాశాసనములు ప్రపంచములోనే ప్రప్రథములు - అని పేర్కొనుట కూడా నేను విభేదించుచున్నాను. ఎందులకనగా క్రీస్తుశకము 7వ శతాబ్దమునకు చెందిన రాజుగా కీర్తింపబడుచున్న మొదటి మహేంద్రవర్మచే నిర్మింపబడిన ఒకానొక దేవాలయమున శిలాఫలకములపై సరిగమాదివిన్యాసములతో సాహిత్యము[2] చెక్కబడి వున్నట్లుగా The Journal of Oriental Research Madras, Volume 7-4 1933 October/December లో శ్రీ టి.ఎన్. రామచంద్రన్ గారు "The Royal Artist - Mahendra Varma I" అను శీర్షికతో ప్రకటించి యున్నారు.[3] 1928లో ఆర్. గోపాలన్ గారు ప్రకటించిన "History of the Pallavas of Kanchi" అన్న గ్రంథములో కూడా ఈ స్వరవిన్యాసప్రసక్తి కలదు. ఈ అంశమై సమగ్రమైన క్షోదక్షమమైన పరిశీలనము నిర్వహింప వలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తూ వున్నాను. ఎందుకంటే తిరుమలలో లభించినటువంటి స్వరసహిత శాసనాలు ప్రపంచములోనే ప్రప్రథమమైతే మనం సంతోషించేవాళ్లమే. కాని మన తిరుమలలో లభించినాయి గదా అని మనం చారిత్రక సత్యాలని వక్రీకరించడానికి నేను పూనుకోలేను.[4] అందువల్ల ఆ శాసనాలను కూడా చూసి, అందులో స్వరసహితంగా వున్నటువంటి తమిళలిపిలో వున్నటువంటి ఆ సాహిత్యాన్ని కూడా మనం ఒకసారి observe చేసినట్టయితే, అయితే మద్రాసు Oriental Manuscript Library లోని రెఫరెన్సును చూచాను నేను. ఈ విషయం కూడా నేను ఉదయగిరి శ్రీనివాసాచార్యులవారితో మాట్లాడాను, వారు కూడా ఇది ధృవీకరించినారు. కాబట్టి ఆ దేవాలయాన్ని కూడా పరిశీలించి ఆ దేవాలయం గోడపై వుండే ఆ శిలాఫలకంపై వుండే సాహిత్యం కూడా చూస్తే తప్ప ఇవి ప్రపంచంలోనే ప్రప్రథమ సంకీర్తనలని మనం భావించడం సముచితం కాదని నేను భావిస్తాను. ఈ విషయాన్ని నేను తిరుమల రామచంద్రగారున్నపుడు కూడా Publications Committee లో కూడా చాలాసార్లు నా వాదన నేను చెప్పడం జరిగింది. ఈ అంశాలన్నీ కూడా అప్పుడు నేను వారికి చెప్పినవే.

తరువాత ఇటీవల కూడా హైదరాబాదులో జరిగిన సమావేశంలో కూడా నేను చెప్పినాను. పుల్లెల శ్రీరామచంద్రుడు గారు వారంతా సంయమనంతో విని అవన్నీ ఆలోచించ వలసిన అంశాలేనని చెప్పారు. కానీ వాకాటి పాండురంగారావు గారు మాత్రం ఇవి ప్రథమ స్వరసహిత కీర్తనలే - అని వారు చాలా బల్లగుద్ది మాట్లాడ్డం. సరే మరి చారిత్రక సత్యాలని వక్రీకరించడం తప్పని నేను చెప్పాను తప్ప, ఎవరి - వారి

1. డా॥ ఆర్. ఎన్. అరళికట్టిగారి సప్తగిరి ఆంగ్లవ్యాసమును (సెప్టెంబరు, 1996) డా॥ మోహన్‌గారు చూచియేయుందురు! అందు వ్యాసకర్త కృష్ణరాయల సంకీర్తన మొక్కటేని ఉదాహరించియుండలేదు. అందు రాయల సంస్కృత కృతిని (= కావ్యమును) మాత్రమే ప్రస్తావించి అందలి శ్లోకముల నుదాహరించిరి. 'కృష్ణదేవరాయకృతి' అనియు, 'విష్ణుం కీర్తయ' అనియు వున్నమాటలను బట్టి కాబోలు వారు 'Songs' అని పేర్కొనుటతో మన పరిశోధకులకీ చిక్కు దాపురించినట్లున్నది. ఇంతకూ కృష్ణదేవరాయని 'సకల కథాసార సంగ్రహ'మను ఈ కావ్యమును గూర్చి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 1939 (J.O.R. Madras, Vol. 13, Part 3 - pp 194-195) లో A new Sanskrit work of Krishnadevaraya అను పేర ప్రకటించిన ఆంగ్ల వ్యాసమున పేర్కొన్నారు. చూ. మరియు ''తెలుగు మెఱుగులు'' (1948) అవీ - ఇవీ పుటలు 143-147). వివరములకు పరిశిష్టము 3;5 అంశాలు చూచునది. పది శ్లోకములు మాత్రమే లభ్యమగుచున్న ఆ అసమగ్ర రచన (కావ్య=) 'కృతి' యేగాని (Song=) 'కృతి' నామక గేయ సంకీర్తన సంచయము కాదు.

2. ఈ యభిప్రాయములు సరికావని ఆచార్య ఆర్. సత్యనారాయణ గారు కావించిన క్షోదక్షమమైన పరిశీలనము వెల్లడించుచున్నది. చూ. The Kudimiyamalai inscription on Music Ed. R. Sathyanarayana Pub, Sri Varalakshmi Acadamies of Fine Arts, Mysore 1957. మరియు పాఠకులు వారి ప్రసంగాంశములను పరిశిష్టమునందు చూడదగుదురు. - సం॥

3,4,5. కుడిమియామలై శాసనము ''ధాతుమాతు ప్రయుక్త''మైనది కాదనుట ఎంత నిశ్చయమో, మన యీ సంకీర్తన స్వరశాసనము ''ప్రథమోపలబ్ధ స్వరసహిత, సంకీర్తన శిలాలేఖ'' మనుటకూడ అంతే నిశ్చయము. ఇందు చారిత్రిక సత్య వక్రీకరణ మిసుమంతయు లేదు. ఈ విషయమును విజ్ఞులెరుగగలరు. సత్యదృష్టిగల పరిశోధకులు గ్రహింపగలరు. ఇంతకూ డా॥ టి.యన్. రామచంద్రన్ గారు 7-3,4 భాగములలోని 54 పుటల తమ ఆంగ్ల వ్యాసమున కుడిమియామలై శాసనము ధాతుమాతు ప్రయుక్తమైనదని ధ్వనించు వాక్యమొక్కటియైన వ్రాసి యుండలేదే! అతి విస్తరమెందులకు? (రామచంద్రన్ గారి వ్యాసాంశములకు చూ. 1- పరిశిష్టము)

వారి అభీష్టం వారిదీ విషయంలో. అందువల్ల నాకు తెలిసినటువంటి ఈ కొన్ని అంశాలను నేను సదస్యులముందు వుంచాను. కాలక్రమములో ఇంకా కొంగ్రొత్తగా వెలుగుచూచే అంశాలతో ఇందులో modifications జరిగే అవకాశాలు కూడా వుండచ్చని నేను తప్పనిసరిగా భావిస్తాను. ఎందుకంటే rigidగా ఒక అంశానికే పరిమితమై వుండాలంటే అది వీలుగానటువంటి పని. నాకు ఈ అవకాశమిచ్చినటువంటి పూజ్యులు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారికి, ఆత్మీయులు శ్రీ సుభాష్ గౌడ్ గారికి మరొక్కసారి నా కృతజ్ఞతాంజలులు సమర్పిస్తూ నేను శలవు తీసుకుంటూ వున్నాను.

విశిష్ట అతిథి : శ్రీ సముద్రాల లక్ష్మయ్య నాయుడు గారి ప్రసంగం

''సకల వేదములను సంకీర్తనములుగా
సంఘటించి హరిని సన్నుతించి
ముక్తి చూరగొన్న మునివర్య నన్నమా
చార్య భక్తితోడ సంస్మరింతు''

వేదిక నధిష్ఠించిన మాన్యమహాశయులకు, సభలో సముపస్థితులైనటువంటి భక్తులకు, సహృదయులకు - అందరకూ వందనాలు.

ఒక చక్కని విషయం, తెలుసుకోదగినటువంటి అంశము - దానికి సంబంధించినటువంటి జిజ్ఞాసతో మూడురోజుల కార్యక్రమము మన ఈ పవిత్ర క్షేత్రములో ఏర్పాటు కావడం, ముఖ్యంగా దానిని గూర్చినటువంటి చర్చలు అన్నమాచార్యుని పేరుతో వెలసి నిత్యమూ అనేక ఆధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయమైనటువంటి అన్నమాచార్యకళామందిరములోనే జరగడము, పెద్దల యొక్క సందేశాలను మనం వినేటువంటి, పరిశోధకులయొక్క అభిప్రాయాలను తెలుసుకోనేటువంటి సదవకాశం కలగడమూ అనేటటువంటిది చాలా విశేషమైనటువంటి సంతోషకరమైనటువంటి విషయము.

ఇప్పుడే మన మోహన్ గారు చెప్పినటువంటి అంశాలను మనం విన్నప్పుడు, ఏ విషయాన్ని చర్చించడానికి మనం ఇక్కడికి చేరినామో ఆ విషయములో ఇంకా తుది నిర్ణయం జరగలేదనీ, పరిశోధన వల్ల తెలుసుకోవలసినటువంటి అంశాలు ఇంకా వున్నాయనీ మనకు అవగతమైంది.

భారతదేశ చరిత్ర మనం చూస్తే భారతీయుల దృష్టి ఎప్పుడూ కూడా కేవలం ఆధ్యాత్మికంగానే, పారలౌకికంగానే, ఆత్మపరంగానే వెళ్లింది.

'ఏదియును లేనిది ఏమి జన్మము?
వేదాంతవిద్యావివేకి కావలెను' - అంటాడు అన్నమయ్య.

వేదాంతములో ఏమి వున్నది? ఆత్మతత్త్వవిచారం తప్ప!

అందుకనే భౌతికదృష్టి ప్రధానంగా లేకపోవడంచేత సంస్కృతవాఙ్మయములో ఏకవి ఎప్పుడు ఎక్కడ వుండినాడు, ఏరాజు ఆశ్రయములులో వర్ధిల్లినాడు, ఏ కావ్యాన్ని ఎప్పుడు రచించినాడు - అన్నటువంటి విషయములలో ఈనాడు అనేకాంశములు విచికిత్సా పూరితములై వున్నవి గాని, పరిశోధకులు ఇంతవరకూ అనేకవిషయాలకు ఫుల్‌స్టాప్ పెట్టలేకనే వున్నారు. ఆ పరిస్థితే సంస్కృతంలో సమ్మిశ్రితమై వ్రాయడమైనటువంటి సంకీర్తనలవిషయంలోకూడా చొచ్చుకొని వచ్చినట్లుగా మనకిప్పుడు గోచరిస్తూ వున్నది.

కాళిదాసువిషయంలోనే ఎన్ని చర్చలు జరిగినాయి చూడండి? ఎప్పటివాడు కాళిదాసు - అనేటటువంటిది అనేకవిధాలుగా చర్చింపబడింది, అంత సుప్రసిద్ధుడైనటువంటి కవి విషయంలోనే. కాబట్టి మన ఆధ్యాత్మికదృష్టి చారిత్రకదృష్టిని వెనక వేసింది. పరిశోధక దృష్టిని కూడా కొంత ప్రక్కన పెట్టింది. ఐతే శాస్త్రరంగంలో పూర్వం పరిశోధన జరగలేదని కాదు. ఈనాడు శార్మణ్యులు - అంటే జర్మనీ దేశీయులు సంస్కృతాన్ని తెలుసుకొని మరి ఆనాడు పాణిని మొదలైనవారు వ్రాసినటువంటి సూత్రాలను పరిశీలించి, పరిశోధించి మూడువేల సంవత్సరాలనాడు భారతదేశములో వున్న ఆ పరిశోధనాదృష్టి ఇప్పుడు మరి జర్మనీకి సంప్రాప్తమైంది, ఆ వారసత్వం ఇక్కడికి వచ్చేసింది. ఆ దృష్టి ఆ పరిశోధన ఇప్పుడు భారతీయులలో లేదు - అని ఒకచోట వాళ్లు వ్రాయటం జరిగింది. అంటే 3వేల సంవత్సరాలకు పూర్వము - ఈ సూత్రరచనాకారు లేమీ, శాస్త్రపరిశోధకులేమీ, శాస్త్రనిర్మాతలేమీ - ఈ పరిశోధనారంగంలో శిఖరాగ్రస్థితి నందుకొని వుండినారన్నమాట. ఆ వారసత్వం ఇప్పుడు మాకూ వచ్చిందని వాళ్లు సగర్వంగా చెప్పుకోగలిగినారు. ఆ పరిస్థితిలో తిరుమల తిరుపతి దేవస్థానం అండదండలతో, విశ్వవ్యాప్తంగా అన్నమయ్యను గుర్తించిన ఈరోజుల్లో ఈ సంకీర్తన వాఙ్మయము ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నటువంటి ఈ పరిస్థితిలో ఈ కీర్తనలు అన్నమయ్యవా కావా అనేటువంటి విషయం అట్లావుంచినా - అది ఒకనాటికి తేలుతుందనుకోండి - ఈ విషయాన్ని మనమీనాడు

చర్చించడానికి ప్రధానమైనటువంటి కారణభూతులు మాత్రము మన వేటూరి ఆనందమూర్తి గారు - అని నిస్సందేహంగా నేను చెప్పగలను. ఎందుకంటే, పబ్లికేషన్స్ కమిటీ సభ్యుడుగా నేను సమావేశాలకు హాజరవుతూ వుంటాను. మూడుసార్లు వారు ఆ సమావేశాలకు హాజరు కావడం, ఈ విషయాన్ని ప్రస్తావించడం, తిరుపతి దేవస్థానం వారు దీనికి చేయూతనివ్వాలని, ఇవ్వండని అర్థించడం, దానిమీద తర్జన భర్జనలు జరగడం - దాని ఫలితంగా ఈ మూడురోజుల కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు కావడము జరిగింది.

తెలుసుకోదగినటువంటి అంశమే. అన్నమయ్యకు మనం హారతిపట్టినాం. అన్నమయ్య లేకపోతే ''నేనొక్కండ లేకుండితే నీ కృపకు పాత్రమేది? పూని నావల్లనే కీర్తిపొందేవు నీవు'' అని, మరి రెండర్థాలు వచ్చేటట్లుగా - అన్నమయ్య వల్ల భగవంతునికి ఖ్యాతి వచ్చింది. తిరుమల దేవస్థానం ప్రపంచంలోనే అగ్రగణ్యమైన ఆధ్యాత్మికకేంద్రంగా ధర్మక్షేత్రమై ప్రసిద్ధి కెక్కింది. ఆ స్థితిలో అన్నమయ్య రచనలే అయివుంటే, ఒకవేళ దేవస్థానమే దానికి అశ్రద్ధ చూపితే - అంతకంటే అపరాధ మేముంటుంది. కాబట్టి అన్నమయ్య రచనలా - కావా - అన్న సందేహం వచ్చినప్పుడు చక్కగా పరిశోధన జరగవలసిందే, జరగవలసిందే. దీనికి దేవస్థానం పూర్తి సహకారం ఇవ్వవలసిందే. ఈ పరిస్థితిలో వారు, ఇప్పుడు ఆహ్వానించిన పండితులే కాకుండా ఈ విషయములో ఇంతకుముందు చొరవ చేసుకొనివారు వుండివుంటే, వారు కూడా పరిశోధనరంగంలో నిష్ణాతులైనటువంటివారికి ఈ విషయాన్నందించి, మరి మీ అభిప్రాయాన్ని కూడా చెప్పండి అనడగడం సబబే. నిజానికి ఈరంగంలో ఎప్పుడూ నేను కృషి చేయలే. గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు ఆ రాగిరేకులు చూచి వ్రాస్తూవుంటే, సంపుటాలు వ్రాస్తూవుంటే టేబులు కివతల కూర్చొని రెండు సంవత్సరాలు ఆధ్యాత్మిక కీర్తనలు ఉదయగిరి శ్రీనివాసాచార్యుల సంపుటాలు తిరగేసి, అటూ ఇటూ చదివి నాకు నచ్చినవీ, నాకు అర్థమైనవీ 150 పాటలెన్నుకొని రెండు సంపుటాలుగా ''అన్నమాచార్య సంకీర్తనామృతము'' వ్యాఖ్యా ప్రధానమైన, కేవలం ఆధ్యాత్మిక పరమైనవే రెండు సంవత్సరములు కృషి చేసినాను, ఆ పుస్తకాలు కూడా వెలువడ్డాయి. ఆ తర్వాత ఎక్కడైనా ఆధ్యాత్మికప్రసంగాలకు వెళ్లితే ఈ సంకీర్తనలు ఉపయోగించడము, ప్రజల్లో మంచి స్పందన రావడము చూచి, ''ఓహో! ఇంకా ఆధ్యాత్మికముగా మనము కృషి చేస్తే మంచిదే! ఈ సంకీర్తనల అండ చూచుకొని'' అన్నటువంటి ఆత్మతృప్తిని పొందిన ఆనందము విశ్వాసము నాకు కలిగినది.

సరే శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారు చేసినటువంటి కృషి అనన్య సామాన్యమైనది. మరి వారి పుత్రులే వారు. వారికీ విషయములో చొరవ కలిగింది. ఇంతకుముందే కృషి చేసినటువంటి శ్రీనివాసాచార్యుల వంటివారు వుండవచ్చు. వారికి కలిగినటువంటి ఈ అభిప్రాయాన్ని, వారు చేపట్టినటువంటి ఉద్యమాన్ని సఫలం చేయాల్సిన బాధ్యత మన అందరిమీదా వున్నది. కాబట్టి అందరం కృషి చేద్దాం. ఇంకా తెలుసుకుందాం తత్త్వం. దాని వివరణలు సంపుటాలుగా వచ్చిం తర్వాత మరి ఇంగ్లీషు లిపిలోనూ, సంస్కృత లిపిలోనూ, తెలుగు లిపిలోనూ ప్రచురించాలని Publication Committeeలో తీర్మానం జరిగింది. దానికి వివరణలు కూడా వస్తాయి. స్వరాలు, సంగీతములోను కృషిచేసిన మహానుభావులుంటారు. వారు పాడి వినిపిస్తారు. వివరిస్తారు. దాని అర్థం కూడా గ్రహిస్తాము. ఆ అర్థాన్ని అన్నమయ్య పాటల్లో ఎక్కడైనా ఎక్కడైనా, దీనికి సంవదించేటటువంటి అర్థాలు కలిగిన పాట లెక్కడైనా వున్నయ్యా అని గమనిద్దాం. ఎందుకంటే అన్నమయ్య పాటలు చదివినప్పుడు ఎన్నో భావాలు, ఎన్నో పదప్రయోగాలు సంబంధించినటువంటి పదప్రయోగాలు భావాలు లేకుండా పోలేదు. అటువంటి సంవాదమే ఈ పాటల్లో ఒకవేళ చక్కగా మనకు ప్రతిఫలిస్తే బాగా వ్యక్తమైతే అప్పుడు ఆరంగంలో కూడా ప్రసిద్ధుడైన ఏ పండితుడికైనా నిశ్చయించి చెప్పడానికి తప్పకుండా అవకాశం వుంటుంది. అందులో సంస్కృతసంకీర్తనలు కూడా దానిలో వుండడం చాలా విశేషం. సంస్కృతంలో కృషిచేసిన పండితులకు కూడా ఇదొక మంచి అవకాశం. కాబట్టి ఈ కృషి సఫలమగునట్లు వేంకటేశ్వరుడూ, అన్నమాచార్యులవారు అనుగ్రహింతురు గాక! దేవస్థానం అండదండలు ఎప్పుడూ వుంటయ్యి. మా E.O. గారు ఈవిషయంలో మంచి శ్రద్ధగానే వున్నారు. సరే, ఈ అవధాని దీనికి డైరెక్టరుగా వుండి నిర్వహిస్తున్నారు కాబట్టి, ఆయన ఇంకా మంచి వయస్సులో వున్నాడు చేయవలసింది చాలావుంది కాబట్టి తమ అభిప్రాయాన్ని మార్చుకోడానికి నేనెప్పుడూ జంకను. ఒకవేళ ఇది తేలితే అని ఇప్పుడే చెప్పారు కాబట్టి దానికి కూడా మనకి సంతోషమే. నేను అప్రస్తుత ప్రసంగం చేసినానేమో ఒకవిధంగా. నేను సభలో ఉపన్యాసకుణ్ణి కాదు. వారాహ్వానించిన పెద్దలేమో రాలేదు. అందువల్ల నేనిక్కడ కనపడితే 'నువు కూడా కూర్చోవయ్యా' అని మా సుభాష్ గారు నన్ను ఆదేశించినారు. మంచిదే, ఈ నాలుగు మాటలు చెప్పినాను. ఇంకా పెద్దలు మాట్లాడవలసిన వారున్నారు. విందాము. అవసరమైతే దీనిమీద ఇంకా చర్చలు ఇక్కడ పెట్టుకొందాము. ఎందుకంటే ఇది చర్చావేదిక. అన్నమయ్యను గురించి కాక ఇంకెవరిమీద చర్చిస్తాము అన్నమాచార్య కళామందిరంలో? ఎన్ని సభలైనా పెడదాము. ఆ నిగ్గేదో తేల్చుకుందాము. ఆ తత్త్వం కొరకు కృషి చేద్దాము.

ముఖ్య అతిథి శ్రీ రఘునాథాచార్యులుగారి ప్రసంగము

పూజ్యులు, తిరుమల తిరుపతి దేవస్థాన రూపశిల్పి, ఈ తిరుపతి పట్టణంలోను, తిరుమలలోను ఈనాడు మనం చూస్తున్నటువంటి యొక్క సుందరమైనటువంటి ఈ స్వరూపాన్ని తీర్చిదిద్దటంలో ప్రధానమైనటువంటి డాక్టర్ అన్నారావు గారు, వారి సతీమణిగారు, తిరుమల తిరుపతి దేవస్థానము వారి అధ్వర్యవంలో అన్నమాచార్య సాహిత్యాన్ని గురించి ఒక కేంద్రాన్ని స్థాపించి ఆ కేంద్రం ద్వారా అనేక రకాలైనటువంటి తాళ్లపాకవారి సాహిత్యాన్ని ప్రకాశింప జేయడానికి, తాళ్లపాక కవుల యొక్క సాహిత్యంలో పరిశోధనలు చేసి, తిరుమల తిరుపతి దేవస్థానము యొక్క బాధ్యతను నిర్వహించడానికి ఏర్పాటైనటువంటి కేంద్రానికి, డైరెక్టరుగా పనిచేస్తున్నటువంటి చిరంజీవి మేడసాని మోహన్ గారు, ధర్మప్రచారసభ ద్వారా కార్యదర్శిగా సంస్కృతాంధ్రసాహిత్యాల్లో ఎంతో కృషిచేసి పేరు ప్రఖ్యాతులు సంపాదించినటువంటి మిత్రులు శ్రీ లక్ష్మయ్య నాయుడు గారు, వేటూరి ప్రభాకర శాస్త్రి గారి సన్నిధిలో వుండి, అధ్యయనం చేసి, పరిశోధన చేసి, ఎంతో ప్రశస్తమైనటువంటి సేవను తాళ్లపాకవారి సాహిత్యానికి అందించినటువంటి మిత్రులు శ్రీ సచ్చిదానందం గారు, తిరుమల తిరుపతి దేవస్థానం పౌరసంబంధ నిర్వహణాధికారి శ్రీ సుభాష్ గౌడ్ గారు, ఈ మూడురోజుల కార్యక్రమాన్ని నిర్వహించడానికి, తిరుపతిలో నిర్వహించడానికి సంకల్పం చేసి, ఎందరినో పెద్దలనిక్కడికి రానించి, వారందరితో కూర్చొని చర్చించి ఈ అంశంపై ఒక అభిప్రాయాన్ని ఏర్పాటు చేసుకోడానికి కృషి చేస్తున్నటువంటి శ్రీ ప్రభాకరశాస్త్రిగారి కుమారులు ప్రొఫెసర్ వేటూరి ఆనందమూర్తి గారు, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సహృదయతతో ఇక్కడికి విచ్చేసినటువంటి పెద్దలెందరో అందరికి, ఆహూతులైనటువంటి పండితులు - అందరికీ నా హృదయపూర్వకమైనటువంటి నమస్సుమాంజలులు.

కొందరు రావటం కొంతమందికి సంతోషమైతే కొందరు రాకపోవడం కొందరికి సంతోషదాయకమౌతుంది. నిజానికి ఇవ్వాళ్టి ఉదయం వరకూ కార్యక్రమంలో నేను మీతోపాటు ఇక్కడ కూర్చుంటానని అనుకోలేదు. ఐతే ఈ కార్యక్రమాన్ని ఇలా చేస్తున్నారనే విషయం మాత్రం క్రిందటిసారి Publications Committee లో నిర్ణయించినప్పుడు నాకు తెలుసు. కానీ ఇంకా ఇతరమైనటువంటి బాధ్యతల వల్ల నేను బహుశః ఇక్కడికి ఎక్కువ సమయం రాలేకపోతానేమోనని చెప్పి అనుకున్నాను. శ్రీ ఆనందమూర్తి గారు ఇవాళ ఉదయం మీరు తప్పకుండా ఈనాటి సాయంత్రం సభలో పాల్గొనాలి, నిన్న ప్రారంభించిన చర్చా సదస్సు చక్కగా సాగుతున్నది, ఈనాడు, రేపు కూడా చర్చ కొనసాగుతుంది - అనని చెప్పినపుడు ఇది స్వామివారి ఆదేశంగా నేను భావించాను. ఎందుకనంటే అన్నమాచార్యసాహిత్యాన్ని గురించి ఎంతమందో మహానుభావులు, కృషిచేసినటువంటి వారు, ప్రభాకర శాస్త్రి గారి నుంచి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారు - ఎంతమందో దీనికి, శ్రీనివాసాచార్యులు గారు - ఎంతమందో దీనికి కృషిచేసినటువంటి వారు, ఎంతో సాహిత్యాన్ని పరిశోధన చేసి సంపుటాలుగా పరిష్కరించి ప్రజల ముందుకు తీసుకువచ్చిన వారు ఎంతమందో మహనీయులున్నారు.

తర్వాత కొద్దో గొప్పో తిరుపతిలో వుండడం వల్ల, తెలుగువాడై యుండడం వల్ల, అన్నమాచార్యుల యొక్క కృషి అద్వితీయమైనటువంటిది - అనితర సాధ్యమైనటువంటిది అనేటటువంటి అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పుడప్పుడు ఏదో ఒక అవకాశం లభించినప్పుడు వారి యొక్క సాహిత్యాన్ని చదవడం, సాహిత్యం కంటే ''ద్రవిడాగమ సార్వభౌమ'' అనేటువంటి బిరుదు వారికి వుంది. నిజానికి మనం ఒక కీర్తనగాను, ఆయన సాహిత్యాన్ని ఒక మామూలు పాటగాను భావిస్తే మనం పొరపాటు చేసినట్లే అవుతుంది. దాంట్లో వుండేటువంటిదానికి దానికి మూలభూతమైనటువంటి మనవాఙ్మయం, తమిళవాఙ్మయం గాని, నాలాయిరదివ్యప్రబంధం గాని, సంస్కృతవాఙ్మయంలో ఉపనిషత్తులు కాని, లేకపోతే విశిష్టాద్వైతవేదాంతం గాని, లేకపోతే భక్తిసాహిత్యం గాని - ఎక్కడైనా ఒక కీర్తన మనం చూచినట్లయితే దానికి వెనక వుండేటటువంటి యొక్క వాఙ్మయాన్నీ, ఆ వాఙ్మయం యొక్క ప్రభావాన్నీ మనం చూచినట్లయితే అన్నమాచార్యులను ఒక మామూలు వ్యక్తిగా మనం భావించడం పొరపాటని వ్యక్తమౌతుంది. ఆయన ఒక కవి, మామూలు కవి, లేకపోతే పదకవితలు చెప్పినటువంటి వారు, లేకపోతే ఒక మామూలు వ్యక్తి, మామూలు భక్తుడు అనుకోడంకంటే ఆయనలో ఆ నందకాంశ వుండడంవల్ల ఆయనలో వుండేటటువంటి ఒక దివ్యమైనటువంటి శక్తి భగవంతుని యొక్క సంకల్పంవల్ల ఆరకంగా ఆయన ఇంత సాహిత్యాన్ని, 32 వేల సంకీర్తనలను ఆంధ్రజాతికి అందించి, యావద్భారత జాతికి కూడా అనేక రకాలైనటువంటి మంచి సందేశాన్ని యిచ్చినటువంటి మహనీయునిగా కీర్తింపబడుతూ వున్నారు.

ప్రస్తుతం ఈ చర్చావేదిక దేనికోసమైతే ఏర్పడిందో దానిని గురించి నాకు ఏమీ తెలియదు. ఏమీ తెలియకుండా దానిని గురించి మాట్లాడితే అది కేవలం పొరపాటవుతుంది. కానీ ఇక్కడికొచ్చింతర్వాత ఈ కీర్తనలకు సంబంధించిన స్వరూపాన్ని ఇక్కడ ఈ వేదిక మీద కూర్చొని చూడడం సంభవించింది. అన్నమాచార్య సంస్కృతసంకీర్తనలను ఒకప్పుడు కొన్నింటిని collect చేసి, రెండువందల సంకీర్తనలను షుమారు ఒకసారి ఇదే వేదికపైన నేను అన్నమాచార్యసంస్కృతసంకీర్తనములను గురించి ఒక ప్రసంగం చేశాను. అన్నమాచార్య సంస్కృత సంకీర్తనములపైన ఎవరి ప్రభావముంటుందీ, ఎవరి ప్రభావముంది, ఆ సంస్కృతసంకీర్తనలలో దొరికేటటువంటి సాహిత్యంగాని, భక్తి గాని,

ఆ భక్త్యావేశం గాని, ప్రపత్తి గాని ఎటువంటిదై యుంటుంది - అనేటటువంటి అంశాన్ని అప్పుడు చదవటం జరిగింది. తర్వాత మళ్లా ఇప్పుడు చూస్తున్నాను. దీంట్లో కొన్ని రకాలైనటువంటి పదజాలం కనబడుతుంది. కొన్ని సమాసాలు కనబడుతున్నాయి, కొన్ని రకాలైన భావనలు కనబడుతున్నాయి.

''దశరథభూధరద్నష్టఘనోదయ'' అని ఒక వాక్యం చదివాను. చాలా వున్నాయి. ఏదో ఒక వాక్యం మాత్రం నేను చెప్తున్నాను.

''దశరథభూధరద్నష్టఘనోదయ'' అనే ఒక చక్కని కూర్పు, దాని వెనుక వున్నటువంటి భావాన్ని కనుక పరిశీలించినట్లయితే ఏదో ఒక వాల్మీకి, లేక పోతే ఏదో ఒక వేదవ్యాసుడు - ఇది వాళ్ల చేసేటటువంటి భావనలకు దీటుగా వుండేటటువంటి యొక్క భావన యిక్కడ కనబడుతుంది. మిత్రులు మేడసాని మోహన్ గారు దీనిపైన వారికున్నటువంటి అభిప్రాయాన్ని చెప్పారు. లక్ష్మయ్య నాయుడు గారు చెప్పారు. ఇప్పుడు మన సంస్కృతసాహిత్యం గాని, మన భారతీయసాహిత్యంలో పరిశోధన అనేటటువంటి దృష్టి ఒకటి ఏర్పడింది ఈమధ్య కాలంలోనే. అంతకుపూర్వం పరిశోధన లేదని కాదు. ఈనాటికంటే మించిన పరిశోధన ఒకనాడు ఈదేశంలో జరిగింది. ఉదాహరణకు మీరు పాణినీయం తీసుకోవచ్చు. వ్యాకరణశాస్త్రం తీసుకోవచ్చు. కేవలం మాహేశ్వరసూత్రాలతో కేవలం సామాన్యమైనటువంటి చిన్న చిన్న ఆ శబ్దాలను కూర్చి ఒక మహావ్యాకరణాన్ని, ఏదో ఒకనాడు సృష్టించినటువంటి ఒక మహాస్రష్ట పాణిని మహర్షి. అట్లనే ఇతర శాస్త్రాలను తీసుకొన్నట్లయితే ఈనాటి పరిశోధనలు వాటికి ఎన్నిమైళ్ళ దూరంలో పెట్టాలో మనం ఆలోచించుకోవాలి. ఈనాడు చాలామంది పరిశోధనలు చేస్తున్నారు. ఈనాడు చాలామంది Ph.D.లు చేస్తున్నారు. పరిశోధకగ్రంథాలను వ్రాస్తున్నారు. చాలామంది నేనిది కనిపెట్టానని చెప్పి చెప్తున్నారు. కానీ మన ప్రాచీనపండితుల యొక్క ఆ పరిశోధనా దృష్టికాని, వారికుండేటటువంటి ఒక నిష్ఠగాని, వారికున్నటువంటి యొక్క సరైనటువంటి అవగాహన గాని ఈనాడు చాలా కొద్దిలో కనబడుతుంది, చాలా కొద్దిమందిలో మాత్రమే. అయితే ఎప్పుడూ జిజ్ఞాస అనేది భారతీయ మస్తిష్కంలో వున్నది. జిజ్ఞాస లేకపోలేదు. అథాతో ధర్మ జిజ్ఞాసా - అని చెప్పి మీమాంసదర్శనం ప్రారంభమౌతుంది. అథాతో బ్రహ్మ జిజ్ఞాసా - అని చెప్పి వేదాంతదర్శనం ప్రారంభమౌతుంది. అట్లనే మహర్షులెప్పుడూ కూడా జిజ్ఞాసతోనే ఇంతగొప్ప జ్ఞానాన్ని మనకు అనుగ్రహించారు. అందువల్ల జిజ్ఞాస చేయడం తప్పుకాదు. జిజ్ఞాస కలిగి వుండడం తప్పు కాదు. పరిశోధన చేయడం తప్పుకాదు. ఐతే ఆ పరిశోధనలో ఒకవిధమైనటువంటి సంప్రదాయం, ఆ సంప్రదాయంలో ఒక నిబద్ధత - అవి తప్పనిసరిగా వుండాలి. ఐతే, అటువంటి పరిశోధనకి ఎవరో ఒకరు ఉపక్రమించకపోతే కనీసం కొన్ని విషయాలైనా బయటికి రావు.

ఈనాడు జరుగుతున్నటువంటి ఈయొక్క ప్రయత్నం బహుశః మొదటి మెట్టుకావచ్చు. ఈ చేసేటటువంటి ప్రయత్నానికి ఇంకా ఎన్నో మెట్లు ఎక్కవలసి రావచ్చు. అయినప్పటికీ ఈ ప్రయత్నాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు చేస్తున్నటువంటి యొక్క ప్రయత్నం వల్ల ముందు ముందు ఇప్పుడు కాకపోతే ఇంకొకసారైనా ఇంకొకసారైనా కొత్త విషయాలు బయటికి వస్తాయనేటటువంటి భావనతో ఈ ప్రయత్నాన్ని మనం తప్పక అభినందించ వలసింది. తరువాత ఇది తాళ్లపాకవంశీయులు వ్రాసినటువంటి సాహిత్యమా కాదా, ఇందులో వున్నటువంటి యొక్క అనేకకోణాలలో చేసినటువంటి ఇందులోని సాహిత్యాన్ని గురించి, ఇందులో వున్న ముద్రను గురించి అనేకకోణాల గురించి, సంగీతం గురించి అనేకవిధాలైనటువంటి అంశాల గురించి - ఇంకా ఎంతో చర్చ చేయవలసి వుంది. అటువంటి చర్చలను చేసి, నిగ్గుతేల్చి, కొన్ని అభిప్రాయాలను వారు వెలువరిస్తారు. ఆ వ్యక్తీకరించినటువంటి అభిప్రాయాలను పండిత సమాజం ముందుంచుతారు. ఆ పండిత సమాజంలో వుండేటటువంటి అనేక విమర్శకులు, ఇతరమైనటువంటి పాండిత్యం కలవారు, అనేక అనుభవాలను సంపాదించినవారు - వారు వారివారి అభిప్రాయాలను ఆవిష్కరిస్తారు. తర్వాత దీనికొక స్వరూప మేర్పడుతుంది.

అయితే ఈ అన్నమాచార్య సాహిత్యాన్ని గూర్చి ఈ చేస్తున్నటువంటి యొక్క పరిశోధన, ఇప్పుడు దొరికినటువంటి శిలాఫలకాలు రెండే వున్నవని, బహుశః వీనికి ముందున్నటువంటివీ కూడా వుండాలని వూహిస్తున్నారు. ఆ వూహను గురించి తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇంకా కూడా బాధ్యతను తీసుకొని ఇప్పటికి చేసినటువంటి అనేకరకాలైన కార్యక్రమాలు - అన్నమాచార్య సాహిత్యంపై వున్నప్పటికీ కూడా నూతనమైనటువంటి ఆలోచనలు వున్నట్లయితే ఆ ఆలోచనలను నిగ్గుతేల్చి, దీంట్లో వుండేటటువంటి తత్త్వమేమిటని చెప్పి పరిశోధనలు చేయించవలసిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానం వారిపై వున్నది. ఇప్పటికే T.T.D. ద్వారా వెలువడినటువంటి సంపుటాలు, అనేక రకాలైనటువంటి విమర్శ గ్రంథాలు, అనేక రకాలైనటువంటి ఆ cassets, అన్నమాచార్య కీర్తనలకిస్తున్నటువంటి ప్రాచుర్యము - ఇవన్నీ కూడా నిజంగా అభినందించ వలసిన విషయాలు. మేడసాని మోహన్ గారు ఈ అన్నమాచార్య ప్రాజెక్టుకు డైరెక్టరుగా అయిన తరువాత ఈ దీనికి జరిగినటువంటి కృషి ఎంతో గొప్పగా జరిగింది. Cassets తయారు చేశారు. అనేక చోట్లకి తీసుకువెళ్లి యావత్ భారతదేశంలో అనేకచోట్ల అన్నమాచార్య సాహిత్యాన్ని అందరికీ వినిపించారు. అనేక రకాలైనటువంటి యొక్క కార్యక్రమాలను ఏర్పాటు చేసి, పండితులను రప్పించి,

పండితులచేత అనేక ఉపన్యాసాలను అన్నమయ్య సాహిత్యం పైన చేశారు. కానీ నేననుకుంటాను ఇంకా ఈ సాహిత్యాన్ని గురించి ఎంతో కృషి జరగవలసి వుంది. ఈ జరగవలసినటువంటి కృషిని చేయవలసింది TTD వారు. TTD వారి ప్రథమ బాధ్యతగా నేననుకుంటాను. ఎందుకంటే ప్రపంచంలో వున్నటువంటి సాహిత్యాల్ని అన్నింటినీ పరిశీలిస్తే అన్నమాచార్యులు చేసినటువంటి ఈ 32 వేల కీర్తనల యొక్క ఆ ప్రయత్నము ఒక్క మానవజీవితములో సాధ్యమయే విషయం కాదు. అది మానవేతరమైనటువంటి మానవాతీతమైనటువంటి, ఒక శక్తి కలిగినటువంటి వ్యక్తి చేయవలసిందే కాని అందులో ఏమీ సందేహము లేదు. మన దురదృష్టవశాత్తూ బహుశః 20 వేల కీర్తనలు పోగొట్టుకున్నాము. 12 వేల కీర్తనలు మాత్రమే ఇప్పటికి దొరుకుతున్నాయి అని అంటున్నారు. దొరుకుతున్న కీర్తనలలో వున్నటువంటి పలుకుబడులు, అందులో వుండేటటువంటి ఆనాటి భాష, ఆనాటి సమాజము, ఆనాడుంటేటటువంటి సంప్రదాయము, ఆనాటి అనేక రకాలైనటువంటి సాహితీ రసికులు వాడినటువంటి అనేక ప్రయోగాలు - ఇవన్నీ చూస్తే ఎంతో గొప్ప వ్యక్తి, గొప్ప అనుభూతి కలిగినటువంటి వ్యక్తి, భగవంతునికి సమస్తమూ అంకితము చేసినటువంటి మహాపురుషుడు, లేకపోతే ఒక మహనీయుడు చేసినటువంటి కృషిగా మనకు కనపడుతుంది. అందులో కొన్ని కీర్తనలు వింటేనే, ఎన్నో రకాలైనటువంటి భావనలు, సమాజ భావన - ఈ సమాజంలో వుండేటటువంటి ప్రతి వ్యక్తికిన్నీ వుండేటటువంటి అనేకరకాల దశలనూ, అనేక రకాలైనటువంటి విశేషాలనన్నింటినీ కూడా ఆయన దీంట్లో క్రోడీకరించి చెప్పినటువంటి సాహిత్యమెంతో కనబడుతుంది.

సాహిత్యాన్ని సాహిత్యపు దృష్టితో చూస్తే, సంగీతపు దృష్టితో వింటూ వుంటే శ్రావ్యంగా వుండడం కాకుండా ఆలోచనామృతమైనటువంటి పద్ధతిలో మరి సాహిత్యాన్ని ఒక్కసారి అనుభవించినట్లయితే experience చేసినట్లయితే ఆ మహనీయుని యొక్క హృదయం, ఆ హృదయంలో పెల్లుబుకుతున్నటువంటి భక్త్యమృతఝురి - మనకు స్పష్టంగా తెలుస్తుంది. అటువంటి కోవకు చెందినటువంటివాడు, ఇంకొకరెవరూ కూడా ఆయన చెంతన చెప్పడానికి వీల్లేనంతటి మహనీయుడైనటువంటి వాడు - అటువంటివాడు అన్నమాచార్యుడు. ఆయన చేసినటువంటి, మరి ఈనాడు చాలామంది అన్నమాచార్యులు అనటానికి కూడా చాలా సంకోచపడుతూ అన్నమయ్య, అన్నమయ్య అంటున్నారు. అన్నమయ్య అని ముద్దుగా పిలుచుకోవచ్చుగాని అన్నమాచార్యులు అంటే పొసంగరాదు. అన్నమాచార్యులు అనంటే - నిజంగా అన్నమాచార్యులు గానే బ్రతికాడాయన. అన్నమయ్యగా బ్రతికాడో, అన్నమాచార్యులుగా బ్రతికాడో గాని నిజంగా అన్నమాచార్యులు అనే వుంది. ఇటువంటివి, మనలో వుండేటటువంటి వాటిని ఆయన నెత్తిపైన రుద్దకుండా ఆయన సాహిత్యాన్ని ఉన్నదున్నట్లుగా, ఆయన సాహిత్యంలో వున్నటువంటి విలువలను, ఆయన భావనతో - మన భావనతో కాదు, ఆయన భావనతో సమాజం లోనికి తీసుకెళ్ళ వలసిన బాధ్యత తప్పకుండా వుంది. ఇప్పటికీ కూడా నేననుకుంటాను అన్నమాచార్యుల సాహిత్యం పైన ఎంతో ఇంకా విమర్శన జరగవలసిన అవసరం వుంది. సంస్కృత సాహిత్యంలో, అన్నమాచార్య సంస్కృతసాహిత్యంలో కొన్ని కీర్తనలు చూచిం తర్వాత నాకనిపించింది, ఈ కీర్తనలను analyse చేసి చూపించడానికి మనకున్న knowledge చాలదు. మన జ్ఞానం చాలా పరిమితమైనది అని నాకనిపిస్తుంది. అంటే కీర్తనలను, అచ్చులో వున్నటువంటి కీర్తనలను చూచినట్లయితే కొన్ని తప్పులు కనపడతాయి. ఇదేమిటిట్లా రాశాడు? ఈ ప్రయోగమిట్లా వుందేమిటి? ఇది అవ్యాకరణప్రయోగమే? అనిపించేటటువంటి సందర్భాలున్నాయి. కానీ అది ఆయన ప్రయోగం కాకపోవచ్చు. ఆ ప్రయోగం మీద చర్చ గనుక చేసినట్లయితే ఆయన ఇంకొకచోట ఇంకొకచోట తెలుగు కీర్తనలలో ఇటువంటి ప్రయోగాలు చేశాడా లేదా అనేటటువంటి విషయాన్ని నిగ్గు తేల్చవలసిన అవసరం కూడా వుంది. ఆ సంస్కృతసంకీర్తనలలో వున్నటువంటి భావనను చూచినట్లయితే ఈ వ్యక్తి సామాన్యమైన వ్యక్తి కాదు, ఇందులో వుండేటటువంటి ఆ రసహృదయం, భక్తితో నిండియున్నటువంటి భావన, తాదాత్మ్యభావన - చూచినట్లయితే నిజమైన ఒక మహావ్యక్తి యొక్క హృదయం అందులో కనబడుతుంది. ఇంకా కూడా దానిపైన ఎంతో పరిశోధన చేయవలసిన అవసరం వున్నది. అయితే దురదృష్టవశాత్తూ ఈ అన్నమాచార్య కీర్తనలనేటటువంటివి వచ్చినటువంటి సంపుటాలలో తెలుగులిపిలోనే ఈ కీర్తనలు publish కావడం, తరువాత ఈమధ్య మిత్రులు ఎన్.సి. నరసింహాచార్యులవారు అన్నమాచార్యుల సంస్కృతసంకీర్తనలను ఒక చిన్న సంకలనంగా చేసి, దేవస్థానం దాన్ని ప్రచురించడం జరిగింది.

అట్లనే సంస్కృతసంకీర్తన లన్నింటినీ కూడా విడిగా దేవనాగరిలిపిలో కనక పరిష్కరించి publish చేసినట్లయితే అప్పుడు భారతదేశంలోనూ ఇతర దేశాల్లో వుండేటటువంటి సంస్కృతజ్ఞులు కూడా వాటిని గమనించి, ఇటువంటి భావనలు కలిగినటువంటి వ్యక్తి వున్నాడు అనేటటువంటి విషయాన్ని తెలుసుకుంటారు. జయదేవుడి యొక్క గీతగోవిందాన్ని గూర్చి మరి ఎంత ప్రసిద్ధి వుందో, ఎన్ని రకాలైనటువంటి ఆ రసికహృదయుల్ని రంజింప చేసేటటువంటి సరసమైనటువంటి పదజాలంతో, సరసమైన కల్పనలతో - మనస్సెప్పుడైనా ఖేదంతో వుంటే ఒక అష్టపది కనక విన్నట్లయితే - ఆ మనస్సులో వుండేటటువంటి ఖేదమూ, మన మనస్సులో వుండే బాధ పోతుంది - అటువంటి ''యది హరిస్మరణే సరసం మనో, యది విలాసకళాసుకుతూహలం, మధురకోమలకాంత పదావళీం శ్రుణు తదా జయదేవ సరస్వతీం'' అని చెప్పి

చెప్పినటువంటి ప్రసిద్ధమైనటువంటి కవిత్వానికి తగ్గనటువంటి, ఆ కవిత్వంలో వుండేటటువంటి భక్తిభావాన్నీ, ఆ కవిత్వంలో వుండేటటువంటి రమ్యతనూ సంతరించుకొని వున్నటువంటి కవిత్వము అన్నమాచార్యుల వారి యొక్క సంకీర్తనలలో వుండేటివంటి కవిత్వము పదకవితాపితామహుడాయన. నూతనమైనటువంటి ఒరవడులను ఏర్పరచినటువంటి వాడు. అటువంటి మహనీయుని యొక్క సాహిత్యంపై ఇంకా ఇంకా కూడా తెలుగుజాతి తెలుసుకొనేటట్లుగా, ఆయనలో వుండేటట్టి విశేషాలను అన్నింటినీ కూడా అర్థం చేసుకొనేటట్లుగా కృషి చేయవలసినటువంటి బాధ్యత, ప్రత్యేకంగా అన్నమాచార్య సాహిత్యం పైన కృషి చేస్తున్నటువంటి పండితులకూ విమర్శకులకూ అందరికీ వుంది

కానీ ఇదే సందర్భంలో అన్నమాచార్యుల పేరుతో అనేకమంది అనేక రకాలైనటువంటి రచనలు చేస్తున్నారు. దాంతో అనేక రకాలైన సమస్యలు కూడా వచ్చి పడుతున్నాయి. ఆ చేస్తున్నటువంటి సమస్యలకు కంట్రోలెక్కడా లేదు. ఆ రచనలకూ ఏవిధమైనటువంటి కంట్రోలు కూడా లేదు. ఈ దేవస్థానానికి సంబంధించినవాడు, తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యంలో వుండేటటువంటి యొక్క ఆ సాహిత్యం వారి సంరక్షణలో వుండే సాహిత్యం కాబట్టి తిరుమల తిరుపతి దేవస్థానం దాన్ని గురించి కూడా కొంత శ్రద్ధ తీసుకోవాలని దాన్ని వీలున్నంతవరకూ ఆ చెడుత్రోవల్లోకి పోకుండా, సరైనటువంటి మార్గంలో సాహిత్యం పైన విమర్శలు జరుగుతున్నాయా అనే విషయాన్ని కూడా మనం గమనించ వలసిన అవసరం ఎంతయినా వున్నది. మళ్లా ఒకసారి ప్రారంభ ప్రయత్నంగా ముఖ్యంగా ఈ మూడు రోజుల సమావేశం ఇక్కడ ఏర్పాటు చేసిన శ్రీ వేటూరి ఆనందమూర్తిని, తర్వాత ఈ సమావేశంలో పాల్గొని చర్చలు చేయడానికి వచ్చినటువంటి, దూరప్రాంతాల నుండి ఇక్కడకి వచ్చినటువంటి పండితవరేణ్యులందరినీ కూడా మనసారా అభినందిస్తూ, ఇది ప్రథమ ప్రయత్నమూ, ఇది తప్పనిసరిగా ఫలగ్రాహి అవుతుంది అనే విశ్వాసంతోనే దీనికోసం కృషి చేయాలి. చేసింతర్వాత అనేకమంది పండితుల అభిప్రాయాలను సేకరించిం తర్వాత ఇది కీలకమైనటువంటి ఫలితాన్నిస్తుందని నిర్ణయించవచ్చు. ప్రస్తుతం ఈ చేస్తున్నటువంటి కృషిని నేను హృదయపూర్వకంగా అభినందిస్తూ రాంబాబు గారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తర్వాత వేటూరి ఆనందమూర్తి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అనుబంధము 5

ముగింపు సమావేశము

28-10-1998 సాయంత్రము

అధ్యక్షోపన్యాసము : డా॥ మేడసాని మోహన్ గారు

వేదిక నలంకరించిన పూజ్యులు, గురుతుల్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి శ్రీ సముద్రాల క్ష్మయ్య గారికి, పూజ్యులు శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారికి, శ్రీ మల్లికార్జున శర్మ గారికి, శ్రీ పద్మనాభ శాస్త్రి గారికి, సభ్యులందరికీ సోదర సోదరీమణులందరికీ నాయొక్క నమస్సుమాంజలులు సమర్పిస్తున్నాను. ఆత్మీయులు శ్రీ సుభాష్ గౌడ్ గారికి కూడా.

కలియుగంలో ప్రత్యక్ష దైవమైనటువంటి శ్రీ వేంకటేశ్వరస్వామివారియొక్క సన్నిధిలో లభించినటువంటి శిలాఫలకాలపై వున్నటువంటి చనలపై ఎన్నో సారభూతమైనటువంటి అంశాలను చర్చించి ఈ పరమ పవిత్ర కైంకర్యంలో సంగీత సామ్రాజ్య సింహాసనాధీశ్వరులన గినటువంటి ఎందరో పెద్దలు, ఆచార్యులు పాల్గొని ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశారు. ప్రభాకరపరిశోధనామండలి సభ్యులు, విధ విశ్వవిద్యాలయాలలో పనిచేసిన ఆచార్యులు - అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఈ న్నమాచార్యకళారంగప్రాంగణంలో ఈ గోష్ఠులు - ఇవన్నీ జరగడం అందరికీ ఆనందదాయకమైన అంశంగా నేను భావిస్తున్నాను. ఈ సదస్సులో త్మీయులు శ్రీ సుభాష్ గౌడ్ గారు నన్ను అధ్యక్షస్థానంలో కూర్చోపెట్టారు. నేను ప్రత్యేకించి అధ్యక్షోపన్యాసం చేయవలసిన అవసరం ఏమీ ఈరోజు లేదు. అయితే నేను పెద్దల అనుమతితో ఒక చిన్న సాహసం చేస్తున్నాను. ఏమిటంటే ఈరోజు పూజ్యులు, ఈ పరమ పవిత్ర ర్యానికి ప్రధానప్రేరకులు, కారకులు అయినటువంటి పెద్దలు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారి యొక్క జన్మదినం అని నాకు తెలిసింది. రి జన్మదిన సందర్భంగా ఈ అన్నమాచార్య కళామందిరంలో వారుండటం, ఈ కార్యక్రమం జరగటం - ఇది కేవలం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ంకల్పంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, మొన్ననే శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యుల వారు పేర్కొన్నట్లుగా ప్రభాకరస్పర్శ లేకపోతే వస్తువూ వెలుగుచూడదు. తాళ్లపాకకవుల యొక్క వాఙ్మయానికి ఎనలేని సేవచేసినటువంటి పూజ్యులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు రికి గురుదేవులు. శ్రీ ఆనందమూర్తి గారు కూడా వారి యొక్క సిద్ధాంతవ్యాసంలో తాళ్లపాకకవుల యొక్క వాఙ్మయంపై జరిగే పరిశోధనకు ప్ప సంప్రదాయాన్ని ఏర్పరచినటువంటి జగత్ప్రఖ్యాతులు. శ్రీ ఆనందమూర్తి గారు ఈ సమయానికి ఇక్కడ వుండటం, అన్నమాచార్య జెక్టు వారు చాలా ఆనందిస్తూ, వారిని అంగీకరించి ఈ ప్రాజెక్టు తరపున శ్రీ వేంకటేశ్వరస్వామిప్రసాదం స్వీకరించవలసిందిగా నేను, వారి న్మదిన సందర్భంగా, వారిని కోరుతున్నాను. నాకొక చాపల్యం కూడా వుంది కాబట్టి ఆశువులో ఒక పద్యం వారిని గురించి చెప్పి వారిని దికపైకి ఆహ్వానిస్తాను.

అసమానంబగు పాండితీగరిమతో ఆహ్లాదసంధాయక
ప్రసరద్వాగ్విలసత్ప్రభాబలముతో భవ్యాత్ములై ధీప్రదీ
ప్తిసమారూఢత తాళ్లపాకకవితావిన్యాసగూఢార్థముల్
విసుమానంబుగ దెల్పగా గలుగు శ్రీ వేటూరి ఆనందమూ
ర్తి సుధీవర్యులబ్రోవ సప్త ధరణీభృద్దేవు నర్చించెదన్!

కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామిని నేను ప్రార్థిస్తున్నాను వారికి అభ్యుదయ పరంపరాభివృద్ధి ప్రసాదించవలసిందిగా. రిని వేదిక నలంకరించవలసిందిగా నేను ప్రార్థిస్తూ వున్నాను. వారిని అన్నమాచార్య ప్రాజెక్టు తరపున శ్రీవారి ప్రసాదసత్కారాలతో శీర్వదించవలసిందిగా పెద్దలు, అన్నమాచార్య ప్రాజెక్టుకు పెద్దదిక్కుగా వున్నటువంటి వారు మాన్యులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి ష్యులు ఐన శ్రీమాన్ శ్రీనివాసాచార్యుల వారిని ప్రార్థిస్తూ వున్నాను.

ఆచార్య వేటూరి ఆనందమూర్తి గారి 69వ జన్మదినం సందర్భంగా శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు వారి సత్కారము

విద్వాన్ శ్రీ శ్రీనివాసాచార్యులవారి ప్రసంగం

ఈ సందర్భంలో నేనొక రెండు ముక్కలు చెప్పదలచుకొన్నాను. మొట్టమొదట మోహన్ గారు మీరు మధ్యాహ్నం సమావేశానికి వస్తున్నారా అన్నారు. నేను రావడం లేదు, నిన్ననే సాళ్వ కృష్ణమూర్తి గారికి చెప్పినాను అని చెప్పాను.

సూళాది సూళాది అనడమే గానీ అక్కడ సంకీర్తన లక్షణాన్ని గురించి చర్చించే అవకాశమే కనిపించలేదు. అందుకని నేను రావడం దండగ అని. మా గురుదేవులు ఏమైనా ఒక నిర్ణయం చేయాలంటే, అదికాదు అని మొదట ఆరంభించి నాలుగురకాలుగా ఆలోచించి ఆ తరువాత తుదినిర్ణయం చేసేవారు. అటువంటిది దీనికోసమే మనం అన్ని సలహాలిద్దామంటే నిరాకరించినారు[1], అయినా మీరు చెప్పినారు కనుక వస్తాను అని వచ్చినాను. అయితే ఆనందమూర్తి గారి పుట్టిన పండుగ, వారిని సన్మానం చేయాలని ఆహ్వానిస్తున్నామంటే సంతోషం అన్నాను. నేను మా మాష్టరుగారిని ప్రార్థించేదేమంటే శ్రీ ఆనందమూర్తి గారికి ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు అనుగ్రహించి ఇంకా పదికాలాలపాటు సాహిత్యసేవ చేస్తూ ప్రపంచానికీ, సాహిత్యానికీ, అన్నమాచార్యులకూ, ప్రభాకర శాస్త్రి గారికీ న్యాయం చేయాలని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.[2]

డా॥ చివుకుల అనంత పద్మనాభ శాస్త్రి గారి ప్రసంగం

ఇక్కడున్న అందరిలోనూ బహుశః నేను చిన్నవాడిని. కానీ నేను ఉద్యోగం చేస్తున్నటువంటి ఆఫీసు కారణంగా బహుశః నేనిక్కడికి రావటానికి ఆలస్యపడి వుంటుంది. నేను epigraphy office మైసూరులో పనిచేస్తున్నాను. నా నిత్య కార్యక్రమం అక్కడ శాసనాలు చదవడం. ప్రతిరోజూ శాసనం చదివేటప్పుడు ఒక శ్లోకం నేనెప్పుడూ గుర్తు తెచ్చుకుంటూ వుంటాను.

'ధ్వనిర్వర్ణాః పదం వాక్యం - ఇత్యాస్పద చతుష్టయమ్
యస్యా సూక్ష్మాదిభేదేన వాగ్దేవీం తముపాస్మహే''

ఈ శ్లోకాన్ని గుర్తు తెచ్చుకొని మననం చేసుకొని నేను శాసనం చదటం గాని, దాన్ని విశదీకరించడం గాని చేస్తూవుంటాను. అదే దృష్టితో గత మూడురోజులుగాను ఇక్కడవుండి పండితులు, నిపుణులు వారు చేసినటువంటి విచారణ గానివ్వండి, వాళ్ల వుద్దేశాలు గానివ్వండి వింటూ శాసనాన్ని చదవడంలో కొంత అనుభవం సంపాదించానని నా వుద్దేశ్యం. ఎక్కువ time తీసుకోను.

అన్నమాచార్యుల వారు తెలుగులో వ్రాశారని మీకూ తెలుసు. సంస్కృతంలో కూడా వ్రాశారని మనకూ తెలుసు. ఉదయం శాసనం చదువుతున్నప్పుడు, తర్వాత ఆనందమూర్తి గారు ఇచ్చిన శాసనపాఠాన్ని చదువుతుండంగా నాకు ఒకటి తోచింది. ప్రతిపదం, ప్రతి వాక్యం కానివ్వండి అది తోటకవృత్తంలో వుందా అని అనుమానం వచ్చింది. బహుశః అన్నమాచార్యుల వారు సంస్కృతంలో దాన్ని తోటకవృత్తంలో వ్రాసి వుంటారు. బహుశః జనపదానికయ్యుంటుందది. అంటే రెండు విధాలుగా మనం తీసుకోవచ్చు.

ఒకటి - జానపదుల కోసం, రెండు - పండితుల కోసం. పండితులు సాధారణంగా ఇవన్నీ చేస్తూ వుంటారు. కానీ జానపదులు, ఎలా పడితే అలా పాడుకోవచ్చు. ఆ వుద్దేశంతోనే సంస్కృత భాషలోనే వాటిని తోటకవృత్తంలో వ్రాసి వుంటారని నా భావన. ఈ రెండు మాటలూ చెప్పడానికి నాకు సమయాన్ని సదవకాశాన్ని యిచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు.

---

1. ఈ అభియోగము సరికాదు. ఆనాటి సభాధ్యక్షులు డా॥ పి.వి. పరబ్రహ్మశాస్త్రి గారు, డా॥ మేడసాని మోహన్ గారు, తదితర కార్యకర్తలు పలు విధాల అర్థించినను ప్రయోజనము లేకపోయినది. కడకు వారి ప్రసంగవ్యాసము కూడ సంపాదకుల కందిరాలేదు.
2. ఎదురుచూడని భాగ్యంగా సమకూడిన ఈ అభినందన సత్కారాన్ని ఆనందమూర్తి గారు స్వామివారి అనుగ్రహంగా కృతజ్ఞతతో వినమ్రంగా స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు వారినీ ప్రాజెక్టు డైరెక్టరు డా॥ మేడసాని మోహన్ గారి సౌజన్యాన్ని ఔదార్యాన్ని కీర్తించి మనసారా ధన్యవాదాలర్పిస్తున్నారు. శ్రీ శ్రీనివాసాచార్యుల వారి ప్రేమపూర్వకమైన అభిభాషణాన్ని శుభాశంసనమును సాదరంగా స్వీకరిస్తున్నారు. ఇప్పుడు నిర్వహింపబడుతున్న కార్యక్రమమంతా కూడా వారు ప్రకటించిన ఆశయమున కనుగుణముగా జరుగుచున్నదే అని విశ్వసిస్తున్నారు.

డా॥ ఎన్. ఎస్. రామచంద్రమూర్తి గారు

అధ్యక్షులు శ్రీ మోహన్ గారికి, సభనలంకరించిన పెద్దలకు, విద్వాంసులకు అందరికీ కూడా నా నమస్సుమాంజలులు. ఈ క్రమంలో పాల్గొనడానికి ఎటువంటి అర్హతా నాకులేదు. కాకపోతే సుమారు 1974 నుండి 1981 వరకు తిరుపతిలో ఉద్యోగం చేయడమనే ష్టం ఒక భాగ్యం నాకు కలగడం వల్ల ఆర్కియాలజీ డిపార్టుమెంటులో ఆఫీసరుగా వుండి ఈ ప్రస్తుతం మనం పరిశీలిస్తున్నటువంటి సంస్కృతశాసనఫలకాలను నేను ఆరోజుల్లో అంటే నమ్మాళ్వార్ టెంపుల్లో ప్రస్తుతం TTD మ్యూజియం అని వుందిక్కడ, గోవిందరాజస్వామి దగ్గర, ఆ మ్యూజియం కాంపౌండులో చూసి వాటిని మొట్టమొదటగా కాపీ చేశాను. అయితే అక్కడ అప్పుడు కాపీచేసి ట్రాన్స్క్రిప్ట హారుచేసే సమయంలో ఇవి పూర్తిగా సంగీతానికి సంబంధించినవి, ఇందులో మనకి చారిత్రాత్మక అంశాలేమీ లేవు, దీనితో మనము ంచగలిగిందేమీ లేదనే దృష్టితోటి వాటిని పక్కనపెట్టడం జరిగింది. అయితే తర్వాత నేను మళ్లీ హైదరాబాదు ట్రాన్స్ఫర్ అయి దరాబాదులో వున్నప్పుడు ఆనందమూర్తి గారు మా డైరెక్టరు శ్రీ కృష్ణశాస్త్రి గారిని కలిసి పాఠాలు తయారు చేయాలని చెప్తే అప్పుడు మా కొమరయ్యని అక్కడికి పంపించి మళ్లీ fresh estampages, చాలా నీట్ estampages తెప్పించుకొని వాటిని మళ్లా నేను ం తోచినంతవరకూ, నేను ఒక్కడినీ కొంత transcript వ్రాయగలిగాను.[1] ఆ transcriptని బేస్ చేసుకొని శ్రీ ఆనందమూర్తి గారు ్గా detailed గా స్టడీ చేయవలసి వున్నది - అని చెప్పేసి, దీనికొక Workshop organise చేయాలనే వుద్దేశంతో వారు కొంత ప్రోగ్రాం హారుచేసి మా డిపార్టుమెంటు తరపున ఈ ప్రోగ్రాం తయారుచేయాలనే వుద్దేశ్యంతోటి గవర్నమెంటుని అప్రోచ్ కావటం - వారు కొంత డ్ మాకు శాంక్షన్ చేయటం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు ఆ సందర్భంలో ప్రభుత్వం మారిపోడం, అనివార్య పరిస్థితులు కలగడం ఇది కంటిన్యూ కాలేదు. For about three years the matter remained pending. ఆ సందర్భంలో మళ్లాను మా ఆనందమూర్తి ం మా డిపార్టుమెంటును pressurise చేసి, మీరు చేయలేకపోతే నేను TTD వారి చేత చేయిస్తాను అని, TTD వారిని ఎప్రోచ్ అయిచేయడం, ండంలో వారు కృతకృత్యులు కావడం, అది ఈవిధంగా materialise అయినందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఎందుకంటే ఇది డిపార్టుమెంటు ప్రాపర్టీ, ఇది మేమే సాధించాలి అని- ఏది ఏమైనా ఎవరు సాధించినప్పటికి కూడా మొత్తానికి విషయం వెలుగులోనికి రావడంకి ాన్యత వుంది. దీనిలో participate చేయాల్సిందిగా శ్రీ ఆనందమూర్తి గారు మా డైరెక్టరు గారికి చెప్పినప్పుడు వారు నాకీ అవకాశం ించినందుకు, ముఖ్యంగా శ్రీ ఆనందమూర్తి గారికి, వారికి నేను చేసింది చాలా తక్కువైనప్పటికీ - వారికీ, తర్వాత నన్నీ విషయంలో ్వగా నా జీవితంలో మొట్టమొదటి నుంచి కూడా ఈ శాసనపరిశోధనలో ఎంతో ప్రోత్సాహాన్నిచ్చి నాకు గైడెన్సు నిస్తున్న శ్రీ పరబ్రహ్మ స్త్రి గారికి, తర్వాత neat estampages సప్లై చేసి ఈరోజు ఇది డిసైఫర్ చేయడానికి మాకు సహకరించినటువంటి మా కొమరయ్య, తర మిత్రులందరికీ నాకు చాలామంది స్నేహితులున్నారిక్కడ యూనివర్సిటీ ఫ్రెండ్స్, మ్యూజియంలోను - అంటే అప్పటికి మేడసాని హన్ గారితో నాకు పరిచయం లేదు. ఏదో ఈరోజు ప్రొద్దున్నే వాకింగ్కి వెళ్తూ మాట్లాడ్డం జరిగింది, వారికీ శ్రీ వేంకటేశ్వర స్వామి వల్ల నాకీ అవకాశం కలిగిన ఈ సందర్భంలో మీ ఎదురుగా కూర్చుని మాట్లాడి నాకుండే అనుభవం డైరెక్టుగా, ఇండైరెక్టుగా ఏదోరకంగా కృషిలో నాక్కూడా కొంత భాగం వుంది, నేనుకూడా ఏదో కొద్దోగొప్పో సేవ చేయగలిగాను అనేటటువంటి తృప్తితోటి మాట్లాడుతున్నాను. తవరకూ నేను చేసింది చాలా తక్కువ. నాకీ అవకాశం యిచ్చిన పెద్దలందరికీ కూడా నేను కృతజ్ఞతలు తెలియచెప్పుకుంటున్నాను.

ఈ వక్తవ్యములో కొంత వ్యత్యయమున్నది. చారిత్రికదృష్టితో కాల ప్రక్రమ భంగం లేకుండుటకే ఈ లఘువివరణం ఆవశ్యకమైనది. 1988-89లో ఆచార్య ఆనందమూర్తి గారు తెచ్చిన ఎస్టాంపేజిని వారి కోరికపై డా॥ రామచంద్రమూర్తి గారు చదివి కాపీ చేశారు. అదీ అప్పటి డైరెక్టరు డా॥ కృష్ణశాస్త్రి గారి సహకారం వలన సాగింది. దానినే 7-4-1994 నాటి 'ఉదయం' పత్రికలో ఆనందమూర్తి గారు ప్రకటించి పాఠకుల అభిప్రాయాన్ని కోరినారు. కానీ ఆ ప్రయత్నమంత ఫలప్రదం కాలేదు. శాసన ప్రతిబింబం డిపార్టుమెంటులోనే ఉండిపోయినది.

'ఉదయం'' పత్రికలో ప్రకటిస్తున్న సందర్భంలోనే ఆనందమూర్తి గారు తెచ్చిన ఆ (4వ బండ) శాసనం ప్రతిబింబం డిపార్టుమెంటులో కానరాకపోతే అప్పటి డైరెక్టరైన శ్రీ ఎన్.ఆర్.వి. ప్రసాద్ గారు ఏప్రిల్ 1994లోనే శ్రీ కొమరయ్యను పంపి తిరుపతి నుండి శాసన శిలాఫలకాలు రెండింటికీ నేరు ఎస్టాంపేంజీలు తెప్పించడం జరిగింది. వాటిల్లో ఒకదానిని శ్రీ ప్రసాదు గారు కొత్త ప్రయత్నంగా డా॥ ఎన్. ముకుందరావు CEO బృందం వారిమూలంగా చదివించారు. ఆ యత్నమూ ఫలప్రదం కాలేదు. ఆపిదప మూడవ యత్నంగా సరిక్రొత్తగా సాగిందే ఈ సంపాదకమండలివారి కృషి. మొదటి రెండు యత్నాలలోనూ శాసనవిషయం ఒక 20-30 శాతంకన్నా వెల్లడి కాలేదు. డా॥ తిరుమల రామచంద్ర గారు, డా॥ పరబ్రహ్మ శాస్త్రి గారు మూడవ ప్రయత్నంగా దీనికి చేయివేసిన తర్వాతనే - సంపాదక మండలి వారి సమిష్టి కృషి వల్లనే - ఈ శాసనాలలోని విషయం దాదాపు 80 శాతానికి పైగా ఆవిష్కృతం కావడం మొదలుపెట్టింది. ఇందు పేర్కొన్న మొదటి రెండు ప్రయత్నాల పాఠాల స్వరూపము అనుబంధములందును చిత్రపటములందును పాఠకులు చూడగలరు.

వ్యష్టి ప్రయత్నంగా వెనుక చదివినవారందరూ ఆరంగంలో ఆరితేరిన నిపుణులే అయినా శాసనపాఠం తిన్నగా వ్యక్తం కాకపోవడానికి శాసనస్థసంక్లిష్టతతోపాటు సమిష్టి ప్రయత్నం లేకపోవడం కూడా కారణమని సంపాదకమండలివారు భావిస్తున్నారు. - సం॥

సంగీతగోష్ఠి - నివేదిక

విద్వాన్ ఆకెళ్ల మల్లికార్జునశర్మ గారు

వేదికమీద ఆసీనులైన పెద్దలందరికీ సభాసదులకు నా నమస్కారం. మిత్రులు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు ఈ మహత్తర కార్యాన్ని ప్రారంభించే ముందు సంగీతంలో నచ్చి కాస్త సహకరించండి, చాలా పవిత్రమైన కార్యము - అంటే చాలా ఆనందంతో - నాకు ఎంత అర్థమౌతుందో తెలియదు కాని - దీంట్లో పాల్గొనడానికి మాత్రం సాహసం చేశాను. దీంట్లో జరిగిందంతా శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహం వల్లే ఇదంతా జరుగుతోందని నా నమ్మకం. ఈ శిలాశాసనాల ద్వారా తాళ్లపాకవారిరచనలలో రెండోబండలో పదకొండు రచనలూ, నాలుగో బండలో పది రచనలూ బయటపడ్డాయి. నీటిలో రెండో బండలో గల పదకొండు రచనలలో దశావతారాలకి సంబంధించిన మొదటి ఎనిమిది రచనలకూ రాగం యివ్వబడలేదు.[1] కాని నాటి స్వరాలు సంచారం అంతా మాయామాళవగౌళకి దగ్గరగా - అంటే ఆరోజుల్లో మాయామాళవగౌళ - అనే పేరులేదు, తర్వాత వచ్చింది. మాళవగౌళ అనేవారు. దానికి దగ్గరగా వుండడం చేత ఈ దశావతారానికి సంబంధించిన మొదటి రెండు రచనలూ (పూరణలు) కూడా సాహిత్యంతో పాటుగా స్వరభాగాన్ని రచించినప్పుడు మాళవగౌళ లోనే స్వరభాగాన్ని కూడా రచించడం జరిగింది. చివరి మూడు రచనలు వరాళి రాగంలో వున్నాయి.[2]

తర్వాత నాలుగో బండలోని మొదటి ఏడు రచనలకూ రాగం ఏమీ యివ్వబడకపోయినా స్వరసంచారం ఎక్కువగా గౌళ రాగానికే సంబంధించి వుండడం చేత - వాటిలోనే మొత్తం అవన్నీ కూడా గౌళ లోనే వున్నాయి. ఎనిమిదో రచనలో శయనాట అని శాసనంలో కనబడినా ఇవి ఎక్కువగా నాట రాగంలోనే వుండడం జరిగింది. తరువాత తొమ్మిదో రచన పాడి రాగంలోను, పదోరచన మాళవగౌళ లోను వున్నాయని గుర్తించాము.

అట్లాగే తాళం విషయంలో కూడా మనకి తెలియని పేర్లు కొన్ని దీంట్లో వున్నాయి. చౌపదదోళము, రచం - ఇట్లాగ ఆరోజుల్లో వాడుకలో వున్నవన్నీ వాట్లో వున్నాయన్నమాట. వీటిని పరిష్కరించడంలో ఎక్కువగా శిలాశాసనంలో ఏముందో దాన్నే 99% బైటికి తీసుకువచ్చాం. As it is గా తీసుకువచ్చాము - ఏం మార్పులు లేకుండాను. తప్పునిచోట మాత్రమే దానికి తగినట్లుగా వుండేట్లుగా మన మిత్రులు, విద్వాంసులు వారి యొక్క సలహాల మేరకు అందరం కలసి ఈ పరిష్కారం చేశాము.

ఇక్కడ ఈ మూడురోజుల్లోనూ జరిగిన శిలాశాసనాల విషయ పరిష్కార తుది సమావేశంలో ఈ రచన వెలువరించడంలో నాతో దయతో సహకరించిన మహాపండితులు, సహృదయులు అయిన శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారికి, శ్రీ పుదుక్కోట్టై కృష్ణమూర్తి గారికి, ఎన్.ఎస్. శ్రీనివాసన్ గారికి, చిరంజీవి గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాదుకు, తర్వాత ఈ సమావేశాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లూ చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకూ నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. శలవు.

సాహిత్యగోష్ఠి - నివేదిక

శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులుగారు

వేదికను అలంకరించిన పూజ్యమిత్రులకు సభాస్తారులకు నమస్కరించి రెండు విషయాలు మాట్లాడుతాను.

ప్రథమ స్వరసహిత పత్రములు - అన్నమాచార్యుల వారి యొక్క కీర్తనలు - మొట్టమొదటగా స్వరముతో వ్రాయబడినవి. మల్లికార్జునశర్మ గారు క్షమించాలి నన్ను, ఈ స్వరలిపితో సంగీతం వ్రాయడం స్వరలిపి ఎప్పటినుంచి వున్నదో నాకు తెలియదు. చాలా మందికి తెలియదనుకుంటాను. శర్మగారికి తెలిసివుంటే తెలిసి వుండవచ్చును. ఇదే మొదలుగా ఇప్పుడు విన్నాను. ఈ అన్నమాచార్యుల వారి యొక్క విషయంగా హనుమత్, జాంబవత్, అంగద, సుగ్రీవ సమానులైనటువంటి మహామహులు ఎందరో ఈ సముద్రానికి వారధిగట్టి ప్రభాకర శాస్త్రి గారు, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు, మహత్తరమైనటువంటి సేతుబంధనం చేశారు. చేసి అన్నమాచార్యుల వారి యొక్క సాహిత్యమునకు అక్షరత్వమును కల్పించారు.

. ఈ గేయాలన్నీ అధికంగా ఏకరాగ తాళమాలికలోని భాగాలే కనుక రచన మొదటలో మాత్రమే రాగం పేరు పేర్కొనడం జరిగి వుండునని, సూళాది రచన పూర్తిఅయేదాకా అదే రాగం కొనసాగును గనుక నేరుగా రాగంపేరు చెప్పివుండరని సంపాదకమండలివారు భావిస్తున్నారు.

. ఇక్కడ కూడా మొదటి ధ్రువతాళ రచనలోనే వరాళిరాగం పేరున్నది. తర్వాతి మఠ్య, రూపకతాళాల రచనల్లో వరాళిరాగ సంకేతం విడిగా లేదు.

కాలక్రమంలో ఒక యాభై యేళ్లయింతర్వాత ఈ ప్రథమస్వరసంగీతప్రతులు కనబడడం, ఇందులో నన్ను కూడా ఆనందమూర్తి గారు సమించారు. అంటే అలనాడు సేతుబంధనానికి ఒక ఉడుత ఇసకరేణువులను వేసింది. అలాగా ఉడతవలె నాకొక చిన్న కైంకర్యం లభించింది. అభింపజేసినందుకు నేను ముందుగా ఆనందమూర్తి గారికి కృతజ్ఞతాభివందనం చేస్తున్నాను.

తరువాత ఆ scripts చూడాలి నేను. ఒక తమాషా జరిగింది, మూడురోజుల క్రితం. లైబ్రరీ హాలులో కెళ్లాను. మొట్టమొదట ర్చున్నారు ఆకెళ్ల మల్లికార్జున శర్మగారు, ఆర్. సత్యనారాయణ గారు, శ్రీనివాసన్ గారు సంగీత విద్వాంసులంతా కూర్చున్నారు. వాళ్ల దగ్గరికి ను నేను. వెళ్లితే అటు గదిలో కెళ్లవయ్యా అన్నారు. నువ్వుంటే మా పని సాగనివ్వవ్. ఆc. సంగీత పరిష్కారం వారు చేసేది. నువ్వుంటే పడుతుంటావ్ తేపతేపకు. దిగదు పానకం మాకు. అందుకని అలా వెళ్లామన్నారు. నేను సంగీతవిద్వాంసుల్లో కూర్చుందామనుకున్నాను. కుంటే వారు నన్నందులోకి నెట్టేశారు. వారికి కృతజ్ఞుడిని నేను. అందులోకి వెళ్లవయ్యా అని వారు పంపలేదు నన్ను. సాహిత్యశాఖలోకి ను. వెళ్లి నాకు చేతనైన పద్ధతిలో నేనేదో కొంత, చిత్రమేమిటంటే అన్నమాచార్యులవారు తెలుగు కీర్తనలు చాలావరకు ఎంత లలితంగా టాయో కొన్ని కొన్ని గడ్డు కీర్తనలు తెలుగులో కూడా వున్నాయి. అర్థంకాకుండా వుంటాయవి.

'ఆకసాన బారె వూరి అతివల మానములను కాకుసేసినవాడు' - అంటే సాధారణంగా ఎవరికి తెలుస్తుంది? ''ఆకసాన బారె వూరి వల మానములను కొల్లగొట్టిన వాడు'' అని త్రిపురాసుర సంహారం అది. అలాగే తెనుగులో కూడా కొన్ని ఆలోచించి అర్థం చేసుకోవలసినవి టాయి. ఇవి సంస్కృతంలో దశావతారాన్ని స్తోత్రం చేస్తూ వ్రాసినటువంటి పది పాటలు. ఈ పది పాటలు కూడా చిత్రమేమిటంటే క్రమంలో ఈ పరిభాష పదాలు మారుతూ వుంటాయి. ఈనాడు మనం పల్లవి అంటున్నాం. ఆనాడది ఉద్గ్రాహం. ఈనాడు అనుపల్లవి ది నాడు మేళాపకము. ఈనాడు చరణమన్నది ఆనాడు ఆభోగము. ఈ పరిభాష పదాలు ఒకటి. ముందు మేం వెనక్కి వెళ్లాలిచాలా. నాడు పరిభాషా పదజ్ఞానంతో మేం ఆలోచిస్తే ఉద్గ్రాహం అంటే ఏమిటి? మేళాపకం ఏమిటి? ఆభోగం అంటే ఏమిటి? కొంచం దో శబ్దజ్ఞానం వుంది కాబట్టి నేను వూహించుకుంటాను. పల్లవిని ఉద్గ్రాహం అన్నారేమిటి? అని అనుమానం వస్తుంది సాధారణంగా. వి అంటే మొట్టమొదట పాట ఎత్తుకునేది. ఉద్గ్రాహం అంటే - ఉద్గృహ్యతే అనేనేతి ఉద్గ్రాహం. దీనితోపాట ఎత్తుకుంటారు కనుక గ్రాహం. మేళాపకం - అంటే రెండు - ఆ గేయములో వుండేటటువంటి రెండు భాగములు కలుపుతుంది కనుక మేళాపకము. అంటే ఇప్పుడు పల్లవి అనేదొకటుంది, చరణమనే దొకటుంటుంది. ఈ రెండిటినీ సమన్వయం చేస్తుంది. దాన్నిప్పుడు అనుపల్లవి అంటున్నాము. టే పల్లవిని అనుసరించి వుండేది కనుక అనుపల్లవి అని. ఆనాడు ఇది మేళాపకం. అంటే రెండు భాగములను మేళనం చేస్తోంది కనుక పకం. మరి ఈ చిట్టచివరి దేమిటి? ఇప్పుడు చరణం - అంటున్నాము. పాటలో చివరిభాగం కనుక చరణం అంటున్నాము ఆనాడు ఆభోగం అన్నారు దాన్ని. ఆభోగం అంటే పరిపూర్ణమైనది - అని అర్థం. పరిపూర్ణమైన దాని యొక్క భావము. ఆభాగంతోటి పూర్ణమవుతోంది కనుక ఆ గేయానికి పరిపూర్తి కలుగుతోంది కనుక దానికి ఆభోగ ఖండము అని పేరుపెట్టారు.

ఇలా అన్నమాచార్యుల వారి యొక్క సంస్కృతం తీసుకుందామంటే శిలాశాసనాలలో ముందు ఓ తెరల్లాంటివి కనిపించాయి నాకు. మీద చేర్చారు. అవి ఆకులో తెలియలేదు, వస్త్రమో తెలియలేదు నాకు. మరి దానిమీద కొన్ని అక్షరాలు ఎక్కించారు. దాని మీంచి పరిశ్రమ చేశారో! ఎట్లాగో లాగి మళ్లీ కొన్ని కాపీలు తయారు చేసి పంపించారు. రెండు మూడు వడపోతలు ఇదివరకే అయ్యాయి. చిట్టచివర నాకొచ్చినటువంటి వడపోతను చూసుకుంటే సాధారణమైన రూలొకటుంది. ''అందులో వున్నది మార్చవద్దు''. చచ్చినట్టు ర్చవలసిన పరిస్థితులేర్పడ్డాయి ఒక్కొక్కచోట. ఎందుచేతనంటే మార్చమండి. దానికర్థం? దానితోటి అనేకంగా ఆలోచించి ఆవున్న రాలకి సరిపడేటటువంటి ఎక్కువ భేదం లేకుండా సరిపడేటటువంటి ఒక మాటను పెట్టుకోటం. చిత్రమేమిటంటే చాలా నిబంధనలున్నాయి ట్లో. ఈనాడు గేయరచయితలు సాధారణంగా పాటించడం లేదేమో అనుకుంటాను. యతి ప్రాస ఉండదు. పాటలు రాస్తూవుంటారు, యతిప్రాస వుండదు. ప్రబంధ కవిత్వంలో యతిప్రాసలెట్లా ఆవశ్యకములో ఈ పాటల్లో కూడా యతిప్రాసలు అట్లా పరిగణింపబడతాయి. నిని చూసుకోవాలి. పదముల యొక్క అర్థం చూసుకోవాలి. పద పద సంబంధం, సమాస ఘటితంగా వుంటాయి. నాలుగులైన్లు చతురస్ర ధ్రువతాళంలో, ఎనిమిది ఆవృత్తాలు కలిగినటువంటి ఎనిమిది లైన్లకు ఒక్కటే సమాసం వుంది ఒకదాంట్లో. అది ముందు చూడగానే టే సమాసమని తెలియదు. నేను వెనక ఒకసారి ఆముక్తమాల్యద మీద కొంత పరిశోధన చేయవలసి వచ్చింది. ముందునుంచి వెనక్కి వితే పద్యం అర్థం కాలేదు. అట్లా కొంత చదివిన తర్వాత వెనకనుంచి చదువుకుంటూపోతే కొంత అర్థమయింది. ముందునుంచి ఇలా వుతే అర్థం కాలేదు. ఇంకొక పద్ధతి ప్రకారంగా వెనకనుంచి చదువుకుంటూ వెళితే కొంతర్థం అయ్యేది. అలాగే ఇటువంటి కొన్ని లుంటాయి. ఇలా నాలుగు పదాలతో సమాసం తెగిపోయేది ఒకటి. ఎనిమిది పదాలతో అర్థం సమాసం తెగిపోయేది ఒకటి. ఎనిమిది ల వరకూ ఒకటుంది, ఇది మధ్యలో ఆగిపోతే? అర్థంకాదు, అందుచేతను అలా కలుపుకుంటూ పోవాలి. ఇటువంటి పరిశ్రమలు

ఈ పరిశోధకులకు వుంటాయి. అలా భాష, జటిలమైనటువంటి భాష.

తరువాతను ఒక స్వతంత్రుడైనటువంటి కవి స్వతంత్రప్రయోగాలు చేస్తాడు. నిరంకుశాః కవయః - వాళ్లకడ్డులేదట. అ నిరంకుశత్వంతో చేసేటటువంటి ప్రయోగాలున్నాయి. అని నిరంకుశప్రయోగాలని మేం అర్థం చేసుకోవాలి. తరువాత వాట్లో వుండేటటువ సాధకబాధకాలు చాలా వున్నాయి. అవి జాగ్రత్తగా చూడాలి. పదిమంది అంతాను సాహిత్యాన్ని చూసేటటువంటి పరిశోధకులం పదిమ దాదాపు వున్నాము. ఈ పదిమందిమీ ఒక మూడురోజులు కురళికావిధి చేశాము. అంటే కుస్తీ పట్లు. కుస్తీ పట్లు - బాహాబాహి అ కుస్తీపట్లు. బాహాబాహితో కుస్తీపట్లు కాకపోతే కచాకచి, తలపట్లు. బాహాబాహి ముష్టాముష్టి. కచాకచి. అంటే ఏమిటి? యుద్ధం. ఒకరన్న ఒకరు కాదంటం, ఒకరు చెప్పింది ఇంకొకరు కాదంటం. యుక్తిమీద ఇంకొక యుక్తి. వ్యాకరణం, ఛందస్సు, తాళం - అలా ఒకటా ఇన్నిటినీ సమన్వయం చేసుకుంటూ ఆనందమూర్తి గారు ఒక ప్రధానమైనటువంటి సూచన నిచ్చారు. ఒరిజినల్‌లో మనకు లబ్ధమయినదానిక ఎక్కువ మార్చనద్దు. చాలా అనివార్యమైతే మార్చవచ్చును. దానికి సంబంధించే మీ అన్వయం అవీ చూసుకోండి - అని చెప్తే మూడురోజులూ మూడయిదులు లేకపోతే మూడార్లు పద్దెనిమిది గంటలు - భగవద్గీతా పర్వములు, భారత యుద్ధము 18 రోజులు - అ 18 గంటలు మా కృషి జరిగింది. మాకు చేతనైనట్లుగా యథాశక్తిగా అది పరిష్కరించడం జరిగింది. ఈ అవకాశం నాకిచ్చినటువ కార్యకర్తలకు నా ధన్యవాదాలు తెలుపుకొంటూ నేను శలవు తీసుకుంటున్నాను.

ముఖ్య అతిథి ప్రసంగం : శ్రీ సముద్రాల లక్ష్మణయ్య నాయుడు గారు

సభాధ్యక్షులకు, వేదిక నధిష్ఠించిన పెద్దలకు, విశేషించి ఈ కార్యక్రమానికి సూత్రధారులైన శ్రీ వేటూరి ఆనందమూర్తి గా సభాసదులైనటువంటి సహృదయులకు అందరికీ వందనాలు. వేదము మనకు మార్గదర్శి. ధర్మమూలము. వేదోఖిలో ధర్మమూలం ఆ వేదం చెప్పినదే ఏష ఆదేశః ఏష ఉపదేశః. ఆదేశమైనా, ఉపదేశమైనా వేదాన్ని ప్రధానంగా తీసుకొని నడవండి - అని. అది మన జా మరి ఈ సృష్టిలో వచ్చినటువంటి ఒకానొక సంప్రదాయము. ఆ వేదం ఏం చెప్పిందంటే కలుసుకుంటూ వుండండి. పరస్ప ముచ్చటించుకోండి. మీ మనస్సుల్లో భావాలను వినిమయం చేసుకోండి. ఒక సంజ్ఞానానికి, ఒక నిర్ణయానికి, ఒక తీర్మానానికి రండి. సమస్యలను ఈ ప్రకారంగా పరిష్కరించుకోండి - అన్న ఉపదేశము ఆ వేదం యొక్క ఆదేశంలో దాగివున్నది. యునైటెడ్ నేషన్స్ లా సంస్థలో కూడా ఏదైనా దేశాలకు, కొన్ని దేశాలకు వైరుధ్యాలు వచ్చినప్పుడు, భావభేదాలు వచ్చినప్పుడు Summits - శిఖరాగ్ర చర్చలు జ లేదా వారి యొక్క సమితి కేంద్రాలలో చర్చించి పరిష్కారానికి వస్తూవుంటారు, ముందు సంప్రదింపులతో పరిష్కారము అని. ఒకవిధ ఈ మూడురోజులు కూడా ఈ శిలాశాసనాలు లేదా శిలాలేఖనాలలో నున్న రచనలనండీ, ఈ రచనల గురించినటువంటి సంశయాల న తెలుసుకోదగినటువంటి తాత్త్వికమైనటువంటి అంశాలనండి, సంగీతపరంగా దాగివున్నటువంటి రహస్యాలనండి - వాటిమీద జిజ్ఞాసతో ఇక జరిగినటువంటి ఒక చర్చని - అంటే వేద ఆదేశాన్ని పాటించి మూడురోజులు దేవస్థానం సహకారంతో పండితులు, గాయకులు, మహనీయు పరిశోధకులు, కవులు - అందరూ చేరి ఒక నిర్ణయానికి వచ్చినారన్నమాట. ఈ నిర్ణయం తప్పకుండా ఫలప్రదమవుతుంది. ఆ ప్రకార ఫలప్రద మయ్యేటట్లు పరమాత్మ తప్పకుండా అనుగ్రహిస్తాడు.

నేను ఈ పాటలను కొన్నిటిని అలవోకగా - అలా చూడడం ఈరోజు సంభవించింది. మరి సంస్కృతపదప్రచురమైనటువం ఇప్పుడు మరి నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులవారు చెప్పినట్లుగా మరి సుదీర్ఘమైనటువంటి - ఇక్కడికి తెగిపోయిందా పదబంధమని సందేహం వచ్చి మళ్లీ ఇది పెద్ద సమాసంగా వున్నదే - అని అన్వయించుకొంటే గాని తెగనటువంటి భావ విశేషాలు, సందర్భాలు కనిపించిన అలాగే అక్కడక్కడా పూరకాలు వున్నాయి. ఇవన్నీ యతిప్రాసలతో కూడుకున్న రచనలే కాబట్టి వారు చెప్పినట్లుగా పూరించే ప్రయ కష్టసాధ్యం కాకపోవచ్చును. నేను, రామసుబ్బశర్మ గారు రెండు సంవత్సరాలు ఈ రేకులు ముందు బెట్టుకొని వారు యెత్తి వ్రాస్తుంటే నే వ్యాఖ్యానం చేసుకొంటూ మధ్యలో గంటల తరబడి చర్చించుకొనేవాళ్లం. ఏదైనా తుప్పుపట్టి వుంటే - రేకులు పరిశుభ్రత చెయ్యాలే అప్ప - తుప్పుపట్టివుంటే పదస్వరూపం తెలియకపోతే యతిస్థానమో, ప్రాసస్థానమో అయితే సులభంగా కనిపెట్టవచ్చు, అదేం కష్టం కాదు. ఒక పెద్ద వరం. పదనిర్ణయం చేయటానికి. ఇదిలా వుండవచ్చని వూహించుకొని, మళ్లీ అది కొంచెం clean చేసుకొంటే అదిగానే వుం అవి చాలా వుపకరిస్తాయి. అలాంటి సందర్భాలు దీంట్లో కూడా వుండవచ్చు. ఉదాహరణకి ఇక్కడే నాకు ఒకటి అలాంటిదే కనిపిం - మరి పెద్దలు గుర్తించే వుంటారు - మొదట ర వున్నది. ఒక అక్షరం లేదు, రణయుజ శేషాళీ అని వచ్చింది. ఇక్కడ శే అనేది (స్థానమౌతున్నది. తరువాత రచనా ధోరణిని బట్టి. గతికేళి, పశుకాళి, శేషాళీ - అని వచ్చింది కాబట్టి ఈ శేకి అనుకూలమైన పదమే ఒకటి తలచుకుంటే సరిపోతుంది. గురువక్కడ ఇమడదు. అందువల్ల చిరరణ అనో స్థిరరణ - అనో మనం వూహించుకోవాలి. ఇట్లా పదా

కూడా ఒక్కొక్క చోట ఒక్కొక్కసారి వూహించుకోవచ్చు. ఆ ప్రకారంగా అవి మనకు మార్గదర్శకంగా వుపయోగపడతాయి.

తరువాత వారు చెప్పినట్లుగా ఉద్గ్రాహంలో ఇక్కడ మనకి పల్లవి, అనుపల్లవిలను గుర్తించినట్లుగా ఈ నాలుగో పాదాన్ని గుర్తించినారు ఇదొక సంప్రదాయాన్ని బట్టి. కాని నాలుగోపాదంలో ఏముున్నదంటే -

అరుణాంకక మమితోలల్ల దురుకీలా - అని వున్నది. దురుకీల అని అవుతుంది - పదచ్ఛేదం లేకుండా చేస్తే. శాసనంలో వున్న ప్రకారంగానే దురు కీలా, దురుకీలా - అని ఇక్కడ ముద్రించడం కూడా జరిగింది. కాని విడగొడితే అది - ఉరుకీల అని కావాలి. కాబట్టి తరువాత రచనను మనం ముద్రణకు అందించేటప్పుడు ఇలాంటి సందర్భాలలో ఉరుకీలా అని బాగా విడదీసి ప్రింటు చేస్తే బాగుంటుందేమోనని అనిపిస్తుంది.

సరే తరువాత ఇక్కడ ప్రయోగాలు చేశారు. మంచి స్వరకల్పనంతో చేశారు. ఇదంతా సంతోషకరమైనదే. సంగీతంలో సాధన చేసిన వాళ్లకి, దీనిమీద ప్రయోగాలు చేసేవాళ్లకి, పాడేవాళ్లకి చాలా అనుకూలమైనటువంటిదే. కాని సాహిత్య దృష్టితో కూడా ఈ పాటలని, ఈ స్వరసంయోగాలు లేకుండా కేవలం సాహిత్యం మాత్రమే, ఏ గుర్తులు లేకుండా పాదాల్ను మాత్రం విడగొడుతూ, ప్రాసయతులు తెలిసేటట్లుగా కేవలం సాహిత్య పద్ధతిలో మూలాన్ని మాత్రం ప్రింటుచేస్తే అది కూడా వుపయోగపడుతుంది, పెద్ద text ఏమీకాదు. కొన్ని పేజీల్లో దాన్ని కూడా పూర్తి చేయవచ్చు. అదికూడా నా యొక్క సూచన. మరి మీరు కూడా అనుకొనే వుంటారు ఈ విషయాలన్నీ కూడా ఆ ప్రకారంగా చేస్తే చాలా అనుకూలంగా వుంటుంది. చాలా సంతోషం. ఆ దిశలో కృషి సాగుతూ వున్నది. ఇది చాలా అద్భుతమైనటువంటి క్రియ. ఎందుకంటే నేను చెప్పినట్లుగా మనం సంగమనమో సంయమనమో జరిగింది కాబట్టి సంవాదాలు జరిగినయి కాబట్టి తప్పకుండా ఫలముంటుంది. ఇది శేషాద్రీశ్వరుడు, అన్నమాచార్యులు - నిజంగా అన్నమాచార్యులదా కాదా అని మనమింకా మీమాంసలోనే వున్నాం. కాని అనేక ప్రమాణాలతో 'ఇది అన్నమయ్యదే' అని తీర్మానమయ్యేటువంటి పరిస్థితే ఎదురుపడితే మనం అంతకంటే సంతోషించాల్సిన అవసరము వుండదు. ఇది మహానందాన్ని అందరికీ కలిగిస్తుంది. అట్లా జరుగుగాక! పరమాత్మ ఆ ప్రకారంగా అనుగ్రహించుగాక! ఈ పెద్దలకి నేనీ నాలుగు మాటలు రాత్రే చెప్పాను. ఇప్పుడు కూడా చెప్పే అవకాశం యిచ్చినందుకు ఈ కార్యకర్తలకు, పెద్దలకు అందరికీ వందనములు.

వందన సమర్పణము

ఆచార్య వేటూరి ఆనందమూర్తి గారు

సభకు నమస్కారం.

కొంతకాలం క్రితం ఒక అయిదుగురం సమిష్టిగా చేసిన కృషి ఈనాటికి ఒక స్వరూపాన్ని అందుకొంది. కీర్తిశేషులు తిరుమల రామచంద్రగారు ఈనాడు మనమధ్య లేరు. అది మన దురదృష్టం. ఆనాడు ఈ సంపాదకమండలిలో సభ్యులుగా వారు చేసిన కృషి అసామాన్యమైనది. ఆ తరవాత పి.వి. పరబ్రహ్మ శాస్త్రిగారు, ఆకెళ్ల మల్లికార్జున శర్మగారు, ఎన్. ఎస్. శ్రీనివాసన్ గారు, నేను - ఈ అయిదుగురం - ఒక మండలిగా కూడి ఈ పరిష్కరణ కార్యం సాధిద్దామనేటువంటి ప్రయత్నం చేశాము.

తిరుమల రామచంద్ర గారు ఎప్పుడూ అంటూవుండేవారు. ఇలాంటి యత్నం ఇంతకుముందు జరగలేదు. ఇవి ప్రథమ స్వరసహిత సంకీర్తన శిలాశాసనాలు - అని. ఆ మాటను మేము విశ్వసిస్తూ వున్నాము. ఈ కార్యక్రమం కొన్ని మాసాలపాటు జరిగింది. బళ్లో విద్యార్థులకు మల్లే మేం అందరం పదిన్నరకి ఆర్కియలాజికల్ ఆఫీసుకి వెళ్లి కూర్చుని సాయంత్రం $5^1/_2$-6, దీపాలు వేసుకుని 7 గంటల దాకా కూడా కూర్చొని శాసనాన్ని చదివిందే చదివి, చదివిందే చదివి - ఒక్కొక్క పాఠం దగ్గర సమస్య వచ్చినప్పుడు మళ్లీ మళ్లీ చదివి పాఠ నిర్ణయం కోసం ప్రయత్నం చేసి - ఇట్లా ఎన్నిసార్లు చదివామో! ఆ శాసనపాఠం సరిగాలేకపోతే ప్రసాద్ గారు, డైరెక్టరు గారు - ఆయన మళ్లా కొమరయ్య గారిని తిరుపతికి పంపించి మరొక estampage తెప్పించారు. అవీ దగ్గర పెట్టుకుని, ఇట్లా రెండు మూడు estampageలతోటి కొన్ని మాసాలపాటు దాదాపు నాలుగుమాసాలపాటు నిరంతరం పరిశ్రమ చేసి నిరంతరం మననం చేస్తే దానికి ఒక 80% వరకూ నెగ్గేము అనుకొనేటటువంటి ఒకానొక రూపం ఏర్పడ్డది.

Epigraphical Department - వారి పద్ధతుల ప్రకారం వాటిని వెంటనే అచ్చుకిచ్చి, దానిమీద లోకం చర్చించుకుంటుంది, వదిలేద్దామన్నే ఆలోచన ఒకటి. ఎందుకో నాకది మనస్కరించలేదు. దానిమీద ఒక గోష్ఠిని నిర్వహించి పండితుల్ని, విద్వాంసుల్నీ పిలిచి, ఒక కొంత చర్చ జరిపి, సాధ్యమైన, శక్యమైన, ప్రామాణికమైనటువంటి రీతిగా పరిష్కరిస్తే బాగావుంటుందని అనుకొన్నాము. ఆవిధంగా చేశాము.

దానికి తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం సంపూర్ణమైనటువంటి సహకారం అందించింది. వారికి తెలుగుదేశం అందరిపక్షాన నే కృతజ్ఞతాభినందనాలు అర్పిస్తూ వున్నాను. ప్రత్యేకంగా ఈ సంపాదక మండలి సభ్యుల తరపున.

సత్కార కార్యక్రమము

ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న వారినందరినీ ఈనాడు దేవస్థానం వారు సత్కరించడానికి ముందు రావడం చాలా సంతోషంగా వుం ప్రథమంగా డాక్టరు పి.వి. పరబ్రహ్మ శాస్త్రి గారిని వేదిక మీదికి ఆహ్వానిస్తున్నాను. ఆకెళ్ల మల్లికార్జున శర్మగారు, ఎన్.ఎ స్. శ్రీనివాసన్ గా

(వేటూరి ఆనందమూర్తి గారికి సన్మానం. తిరుమల రామచంద్రగారి తరపున మెమెంటోను స్వీకరించ వలసిందిగా వేటూ ఆనందమూర్తి గారిని ఆహ్వానిస్తున్నాను.)

ఈ గోష్ఠి కార్యక్రమంలో మాతో సహకరించినటువంటి పెద్దలందరినీ కూడా దేవస్థానం వారు సత్కరిస్తున్నారు. మొదట ప్రొఫెస ఆర్. శ్రీహరి గారు, శ్రీ ఎస్. నందకుమార్ గారు, మా యీ కార్యక్రమానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన పెద్దలు ఆచార్య శ్రీ ఆర్. సత్యనారాయ గారు. డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు గారు, శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల వారు, ఆచార్య సాళ్వ కృష్ణమూర్తి గారు, శ్రీ సింగరాజు సచ్చిదానందం గారు, విద్వాన్ శ్రీ పుదుక్కోట్టై కృష్ణమూర్తి గారు, ఆచార్య పి. నరసింహారెడ్డి గారు, ఆచార్య కె. సర్వోత్తమరా గారు, డా॥ చిపుకుల అనంత పద్మనాభశాస్త్రి గారు, డాక్టరు ఎన్. ఎస్. రామచంద్రమూర్తి గారు, శ్రీ డా॥ ఎస్. దక్షిణామూర్తి గారు.

ఇప్పుడు ఆప్తులైన పెద్దలకు కొందరికి మెమెంటోలు బహూకరించడం జరుగుతుంది. డాక్టరు మేడసాని మోహన్ గారు, శ్రీ జ బాలకృష్ణ ప్రసాదు గారు, శ్రీ జూలకంటి బాలసుబ్రహ్మణ్యం గారు. మన ఈనాటి కృషికంతటికీ మూలకారణమైన estampageలు తీసుకొ చాలా నిపుణమైన estampage తీసుకొచ్చినటువంటి ఆర్కియలాజికల్ డిపార్టుమెంటు అసిస్టెంటు - కొమరయ్య గారిని వేదిక మీదక ఆహ్వానిస్తున్నాను. మరొక మిత్రుడు శ్రీరాములు గారు, సర్వే ఆఫ్ ఇండియా నుంచి వచ్చిన అసిస్టెంటు శ్రీ గోపాల్ గారు, ఈనాటి ముఖ అతిథి శ్రీ సముద్రాల లక్ష్మయ్య గారికి డాక్టర్ మేడసాని మోహన్ గారు మెమెంటో అందిస్తారు.

(ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా గురుతరబాధ్యత నిర్వహించినటువంటి ఆత్మీయులు శ్రీ ఎ. సుభాష్‌గౌడ్ గారికి జ్ఞాపి నందించవలసిందిగా శ్రీ వేటూరి ఆనందమూర్తి గారిని ప్రార్థిస్తున్నాను.)

(వ్యక్తిగతంగానూ, శ్రీ ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు పక్షానను వేటూరి ఆనందమూర్తి గారు వందన సమర్పణ గావించినారు)

ఎందరో మహానుభావులు. అందరికీ వందనములు. తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారికి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వినాయక్, I.A.S. గారికి ప్రధానంగా నేను కృతజ్ఞతాంజలి ఘటిస్తూ వున్నాను. డా॥ మేడసాని మోహన్ గారు ప్రాజెక్టు డైరెక్టరుగా ఇందుల విశిష్టమైనటువంటి పాత్రను నిర్వహించి సహకరించినందుకు వారికి నా ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. ఈనాటి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి శ్రీ సముద్రాల లక్ష్మయ్య గారికి నా నమస్కారాలు సమర్పిస్తున్నాను. ప్రత్యేక ఆహూతులుగా విచ్చేసిన డా॥ ఎన్. ఎస్. రామచంద్రమూర్తి గారికి, డా॥ చిపుకుల అనంత పద్మనాభ శాస్త్రి గారికి నా వందనాలు సమర్పిస్తున్నాను. అలాగే మా గోష్ఠిలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి సభ్యులందరికీ పేరుపేరునా మరొక్కమారు నా నమస్సుమాంజలులు అర్పిస్తూ వున్నాను. శలవు. నమస్కారము. ఇతంటితో గోష్ఠి కార్యక్రమం సంపన్నమైనది.

❋ ❋ ❋

అనుబంధము - 6

MUSICAL EVENING SESSION *

(27-10-1998)

ACHARYA SRI. R. SATHYANARAYANA GARU

Distinguished gentlemen who graced this stage a little while ago, especially the revered Anna Rao couple and my 'riend Dr Medasani Mohan garu. Today's lecture should have been normally delivered by Vidwan Nanda Kumar himself. 3ut he felt that his interposing words between music is not a very convenient thing for a musician, a performer, to do. Therefore he has asked me to supply the various foot notes which are relevant to this rendering of the particular pieces which he is going to perform this evening.

Vidwan Nanda Kumar hails from a family of musicians, the earliest of whom was the disciple of Thyagaraja and his disciple. Sri Nanda Kumar belongs to the fourth disciple *paramparā* of Śrī Thyāgarāja and an Engineer turned musician. He has travelled widely as cultural missions abroad to give concerts and lecture demonstrations on Indian music, and is broadly based in several disciplines. He has worked on a Research Project of Ressurecting ancient Indian musical compositioins -- under a fellowship of the Human Resources Development, Ministry of India and he has conducted quite a bit of research in music and dancing. So in a sense he is competent to perform this evening certain pieces which are aimed at playing two Sūḷādis in a comparative study.

And since Sri Nanda Kumar is going to perform in part, a Sūḷādi which is found in the inscription which is being discussed these three days, it is relevant for me to briefly refer to the brief but learned presentation made by Dr Medasani Mohan. I was very impressed with the objective approach he made to the study and as an elder person in the field of research, especially musical and literary research, I would like to submit a few things with regard to what he said.

Very briefly Dr Mohan referred to a negative kind of evidence in which non-mention was taken as an evidence for the non-composing of Sūḷādi by Sri Annamayya garu, particularly the non-reference by Sri Prabhakara Sastry garu and Sri Rallapalli Anantha Krishna Sarma garu and Archakam Srinivasacharyulu. Secondly he pointed out that there are many other composers also having the same 'mudra' as Veṅkaṭa, Veṅkaṭagiridhava, etc. And thirdly he pointed out that this particular inscription should not be called the first world inscription of this kind. In the course of his lecture he very ably referred to the Kuḍimiyāmalai inscription and said that that is the first inscription which has been done in this particular regard and therefore if at all the present inscription would not be the first, but one of the series coming later.

In this connection I would like to very briefly submit because, we are going to present part of the inscription here as music, firstly those other poets or composers who have adorned the 'aṅkitha' of Veṅkaṭa with suffixes or prefixes should be first proved to be music composers. Second, that they have composed Sūḷādis. Three that there should be enough evidence to say that this compostion which is now found in this inscription belongs to one of those earlier Veṅkaṭas rather than Śrī Annamayya garu.

So far as the Kuḍimiyāmalai inscription is concerned, I would strongly suggest that our very learned friend, who has really done a great deal of research in the field and which I admire should go to the original sources so far as the Kuḍimiyāmalai inscription is concerned. In his brief address he simply mentioned secondary sources in which mentions

---

* SEE ANNEXURE (అనుబంధము) 4 - సంగీతవిభావరి

were made. The Kuḍimiyāmalai inscription has been first published in the Epigraphia Indica Vol 12, edited by Bhandarkar Later on this was edited again and published in whole by the Pudukkottai state inscriptions. Thirdly after having studied both these inscriptions in person, in the site and having requested the ASI to supply me with a fresh estampage, I have studied it in detail and brought out a third edition of the same inscription. This inscription is not a "Swara Sāhitya Śilālēkha". It is a "Swara Lēkha Śilālēkha". It contains only Catuṣprahāra Swarāgamas and it does not contain the Mātu portion, it contains only the Dhātu portion, that also not in respect of any tāḷas but in respect of Rāgālāpas which were present in the sixth centry or seventh century and under the tutelage of Parama Māhēswarēṇa Mahēndra Varmēṇa. That Mahēndra Varma under the tutelage of Rudrācārya composed this inscription for Śiṣyahitārtha, so that Śiṣyas may perform the music in this inscription in respect of the various phases of the play that he wrote. This particular play that he wrote is called Bhagavadajjukīyam. For Bhagavadajjukīyam he had to compose the music and for that music he engraved in this inscrption, which is 18 feet by 16 feet behind the Śikhānātha Swāmi temple in Kuḍimiyāmalai and this inscription does not contain Sāhitya, it contains only the Swara.

So the first hand evidence about this inscription says that it is not a Swara Sāhitya Śilālēkha. And there are other inscriptions which have already been published by me edited in the Epigraphia Indica and Epigraphia Karnataka. There are certain Śilālēkhanās with Mātu but not with Swaras. So among the various inscriptions so far discovered, it is in my humble experience and my humble knowledge, what has been discovered at Tirupati is the first "Prathamōpalabdha Swara Sāhitya Śilālēkha". Please note the phrase "Prathamōpalabdha". If there is another inscription which is going to be discovered, say which originally belongs to the 10th century or the 12th century very clearly this will not be the Prathama Śilālēkha but it will be only the Prathamōpalabdha Śilālēkha.

And finally I would like to very firmly say that no body who has come from afar, as particpants in the seminar, nobody since yesterday, today has been really bothered whether the composition was composed by Annamācārya or not. We have not discussed the style of Annamācārya, we have not discussed either the musical or the literary style of Annamācārya at all. We have been presented with a particular task, the task of editing the music, task of editing the text. And while doing so, Annamācārya's name is mentioned only incidentally now and then, only to find out if there is a possibility.

In my keynote address yesterday, I insisted that one of the first things to be done about the inscription is the authentication of the record to guard against the forgery of the inscription. And secondly to authenticate not only the authorship and the date- this is a bit of work which must take a little more research -- than has already been put into this exercise in the sense that the music is only available in part, the Sāhitya is available only in part, whatever is available today must again be examined on stylistic grounds in the comparison of the recurrence of ideas, concepts and literary phrases. These are among the things that must go into the study of the inscription moreover to determine whether it is or it is not Śrī Annamācārya's composition.

We, who have come here have a totally open mind, whether it is a composition of Śrī Annamācārya if so we are extremely happy, but the inscription that is presented to us for study here, certainly has many features which are unique. Unique both in the field of Sāhitya and unique in the field of Saṅgīta. It is that aspect of the music which is going to be presented to you this evening. In additon to it, I would like to submit that while there may be other composers bearing name of Veṅkaṭa it is also a point for consideration that this inscription was found where? It was found at a place which was very near where the copper plates of Śrī Annamācārya was found. They were found in the same precinct and therefore we naturally assumed wrongly or rightly and this will only be determind in time and by further research. It is a natural assumption and it has not been authenticated yet, but is a working hypothesis. If this is going to be disproved

:er, no body will be happier than this particular group of scholars who have come here to acknowledge their error and ctify it and place the credit where it is really due.

And in addition to that I would like to humbly submit that the work which has gone so far was with regard to the ıalysis of the inscription. We must take into account the material which is available and this is only partly available day. Every effort must be made to discover the rest of the inscription. Only two phases of the inscription have so far ɜen discovered. They are number 2 and 4 respectively, therefore the presumption is there should be the first phase, ere must have been the third, and since the fourth is inconclusive, it is to be assumed that there is also a fifth phase ɿd posibly a little more. Only when these are fully available one will be in a position to say whether this inscription was ɿgraved and composed by Annamācārya and engraved at his instance at all.

In the meanwhile considering the various factors given to us under the consideration the working hypothesis is ıat it is Śrī Annamācārya's, and I have great pleasure in inviting so brilliant an intellect and so objective an academician ɜ Dr. Medasani Mohan garu to join the band and offer his discoveries, to us and in my keynote address, if I get a copy f his very learned paper, I shall review it as an appendix to the keynote address that I have already offered. With this ɜry brief, I think, necessary introductory words, I now say that Sri Nanda Kumar is going to present part of the music ı the inscription and a Sūḷādi by Śrī Purandaradāsa. First and foremost we have taken here a particular section of a ūḷādi which is given to us in this inscription, again I do not refer to the authorship but refer only to the music portion ere. This is given in the Varāḷi Rāgam,. and it is in dhruva tāḷa. In order to understand what Sri Nanda Kumar is going ɔ sing and what I am going to present here, I must very briefly explain the terms which we are going to use during this resentation.

Every musical song has a begining and an end and a content. The beginning is given the Sanskrit word Udgrāha ınd because "Yēna Udgrahyatē", because the song is taken up there. And ābhōga is parisamāpti, paripūrṇata-yēna ıyasyatē, where the compositon ends. Therefore ābhōga is the end, the udgrāha is the beginning. And then the content ıf the song is called dhruva, dhruvathvācca dhruvah. Therefore, the song must contain these three portions the Udgrāha ınd the dhruva, the constant body of the song and the end portion called the ābhōga. These three terms I repeat Udgrāha -- the beginning, Dhruva --- body of the song, Ābhōga the end of the song. And there also used to be a particular bridge ɔetween the first two, called Mēḷāpaka, which Sri Srinivasacharyulu wrongly reported in the introdction to the 16th ɾolume as contained in the inscription. This inscription does not contain this term. Now Mēḷāpaka is a bridge which was ɹsed in earlier times which does not occur in the inscription and therefore it does not mention. However in the type of he compostions which are being presented today and from about the 13th, 14th centuries in Indian music a particular ɔridge between dhruva, the constant portion, and the end codex or coda as it is called, that was introducd as antara, an ɔptional piece of music which was introduced to bridge between the constant, the dhruva portion and the ābhōga portion These are the things which are going to be used in these songs. So I repeat Udgrāha, Dhruva, Antara and Ābhōga.

Now there were two streams of Sūḷādis which were practised. There were many in North India which I have already presented in my keynote address yesterday which I need not refer to again. One presented in Karnataka and one presented in Andhra. The Andhra presentation is found only in this inscription and incidentally it is not as it were that Śrī Annamācārya was a stranger to the Sūḷādis, because one Sūḷādi attributed to him has been published in the 31st volume of Śrī Annamācārya's compositions and wherein the unique thing about this Sūḷādi is it is a Bahurāga Nivēśita instead of most other Sūḷādis being ēkarāga nivēśitas. So in this bahurāga nivēśita Sūḷādi, the aṅkita is very clear, there. He has employed seven rāgas in that composition. So it is not as if Annamācārya was totally a stranger to this type of composition.

So we are going to present to you a song from the inscription. This is the kind of Sūḷādi which is being presen if it may be called a Sūḷādi at all of which I have only a small doubt about which I need not enter into in this gene assembly. It is enough to say that about 90 per cent of the probability lies on its being a Sūḷādi because 'bahūn tāḷānām ēkatra gumphanam Sūḍam'. So this definition offered in the 16th century goes to prove because I 'bahutāḷānām ēkatra gumphanam' occurs here, it is a Sūḷādi to that extent.

And also the Sūḷādi, each of the composition presented contains many caraṇas, each set to different tāḷas. A each of them strung into a single compostion and each of which is ēkarāga nivēśitas. Under these circumstances assume for want of better evidence that it is a Sūḷādi. And of this Sūḷādi there were nine- the nine were named Dhru Manṭha, Pratimanṭha, Nihsāruka, Rāsa, Adda, Eka but in the stream adopted in Karnataka and in Andhra Pradesh t names of the tāḷas were Dhruva, Maṭhya, Rūpaka, Jhampa, Tripuṭa, Aṭa and Ēka. These are called the Sūḷādi sapta tāḷ These are the tāḷas which are employed today.

Now, the differences between the music found here in the inscription and that practised in Karnataka are- first this Udgrāha, Dhruva and Ābhōga system is totally different in the song in this inscription. It uses what is called Udgrāl and inserts a particular portion called Jyāvaḷa which may be liberally interpreted as dhruva and antara and it contair Prayōga, a kind of a free ālāpana containing words of bhāṇḍīra bhāṣa and such as Iyya, thiyya, Oyi etc. and these a uniquely found only in this inscriptiion, not even in the dēśi Sūḷādi found in the 31st volume of Śrī Annamācāryulu ar then it contains the ābhōga.

So Sri Nanda Kumar is first going to sing you the dhruva tāḷa Varāḷi Rāga Sūḷādi and the dhruva portion of i because if offers an excellent comparison basis for the dhruva part composed by the Haridāsa composers on one hand he is going to sing not only this dhruva, he is also going to sing a dhruva from Śrī Purandaradāsa's song. So first of a Śri Nanda Kumar will sing dhruva in Varāḷi Rāgam. This compostion starts with 'bhuvana racana pōṣa laya catura' it refer to the Lord as the one who is dexterous in Racana -- creation, Poṣa -- Sustenance, Laya - Samhāra of the entire bhuvana It starts with a panageric on that one and goes to- there are five lines of the Udgrāha, actually seven lines of the Jyāvaḷa Jyāvaḷa is a term which is not found anywhere, (it is not the Jāvaḷi found in a different context) and therefore the Jyāvaḷa is the first introduction into compositions of this kind at all in this inscription, whether by Annamācārya or by x, y or z it doesn't matter, this inscription is certainly unique to this extent.

It also contains Prayōgam which is in bhāṇḍīra bhāṣa portion and it contains ābhōga. And the unique thing is i has the Jyāvaḷa again. The ābhōga is the natural end of a song, but the composer for some reason or the other is no satisfied with the ābhōga, he introduces Jyāvaḷa again. Here Nanda Kumar sings dhruva part of the composition in the Varāḷi rāga.

[Recital of the songs]

అనుబంధము 7

*SAÑKĪRTANA LAKṢAṆAMU : CORRELATION OF LAKṢYA WITH LAKṢAṆA

ENDEAVOURS OF TĀḶḶAPĀKA POETS

Prof. Salva Krishnamurthy, *M.A., M.Litt., Ph.D.*

Certificate in German

Padakavitā Pitāmaha, Saṅkīrtanācārya, Harikīrtanācārya Tāḷḷapāka Annamācārya flourished in the 15th century, ı is said to have authored Veṅkaṭācala Māhātmya in *Sanskrit*, Rāmāyaṇa in Dvipada metre in Telugu along with a zen other Śatakas. Out of these only Veṅkaṭācala Mahātmya and Veṅkaṭēswara Śataka are available. Besides he the author of 32,000 Saṅkīrtanās, mostly in Telugu and some in Sanskrit out of which some 12,000 are extant. is also known to have composed a Saṅkīrtana Lakṣaṇam in Sanskrit (Telugu S.L. verse 15). His son Peda umalācārya is known to have flourished roughly between 1473-1553 A.D. He was a great scholar and held the ɜs *Vēdamārgapratiṣṭhāpanācārya, Śrīrāmānuja Siddhānta Sthāpanācārya, Vēdantācārya, Kavitārkika Kēsari and raṇāgata Vajrapañjara*. He is known to have written Dvipada Harivamśamu in Telugu (not extant), Āndhra-Vēdānta ıagavadgīta), Udāharaṇa kāvyas, Nīti-Sīsa Satakamu, Śṛngāra Vṛtta Śataka, Cakravāḷa Mañjari, Sudarśana Ragaḍa, ıgāra Daṇḍakamu and Vairāgya Vacana-mālikā-gītālu. He was a great devotee of Lord Veṅkaṭeśwara and like his ıer, composed Saṅkīrtanas at the rate of one per day. Also he is known to have written a commentary. He got the Saṅkīrtanas, his father's and his own, inscribed on copper plates, established the Saṅkīrtana Bhaṇḍāra in the ˀkaṭēswara temple at Tirumala sometime in 1540 A.D. with a singer, and two vaiṣṇavite servants appointed. Cina ımalācārya, the eldest of the five sons of Peda Tirumalācārya, was also a great scholar. He may be said to have ırished between 1493 and 1553 A.D. With the permission of his father he wrote Saṅkīrtana Lakṣaṇamu in Telugu. other work is Aṣṭabhāṣā Daṇḍakamu which is extant. Like his grand-father and father, he was also a composer. has composed Sṛngāra and Adhyātma Saṅkīrtanas. Tāḷḷapāka cina Tiruveṅgaḷanātha has written Annamācāryula ta Caritramu in Dvipada which records the meeting of Annamācārya and Purandaradāsa at Tirupati. Purandaradāsa ; a younger contemporary to Annamācārya. As Annamācārya, Peda Tirumalācārya and Cina Tirumalācārya have ıposed Saṅkīrtanams on Lord Veṅkaṭēśwara and as these three have been connected with the laying down of regulations for Saṅkīrtana composition albeit the non-availability of Annamayya's Sanskrit original and Peda malācārya's commentary, whatever correlation is made between the lakṣyas and the lakṣaṇa, it should be deemed :he endeavours of the Tāḷḷapāka poets. Cina Tirumalācārya is known to have got some examples chiseled with .ra notation on stone slabs of seven feet length and four feet width. This establishes the presence of writing with .ra notation in Carnatic music as early as the sixteenth century. The credit of discovering and bringing them to : goes to Sri Udayagiri Srinivasacharya This discovery was made in 1949 and happily we have him here with ıarticipating in this workshop. Again it was given to Sri Srinivasacharya to edit and publish 119 Śṛngāra Saṅkīrtanas ˀ60 Adhyātma Saṅkīrtanas of Cina Tirumalācārya through Vol. XVI published in 1962 by the Tirumala Tirupati ɜsthanams. It is said that the T.T.D. has published 33 volumes of Saṅkīrtanams.

This writer has had the privilege of editing the text of Saṅkīrtana Lakṣaṇamu with the help of chemically cleaned ɔer plates preserved in the museum at Tirupati and offering a prose translation of the same in English with a mentary both in Telugu and English. The work was published by the Institute of Asian Studies, Chemmancherry, ınai-119.

The copper plates have the title legend as "*śrīrastu. śrīmatē rāmānujāya namah. tāḷḷapāka annamācāryulakumāruṇḍu ı Tirumalācāryulu vāri kumāruṇḍu cina Tirumalācāryulu ānaticcina saṅkīrtana lakṣaṇamaina padacchandamu.*" It

---

ːe also అనుబంధము (annxure) 3.

is clear Saṅkīrtana Lakṣaṇamu is synonymous with Padacchandamu. Again the prose linkage between the verses 1 and 18 of S.L. reads as " *mahanīyambagu saṅkīrtananāmaka padasampradāyam beṭṭidanina* " Verse 19 h "padamārgacchandō mūḍhātmukavita". This work *Saṅkīrtana Lakṣaṇamu* revives the tradition of Pada-niryukta Bharata's Nātya Śāstra. Indeed the first 12 verses of S.L. is a eulogy of padams of Annamācārya. It would appe Annamācārya had written S.L. after he had composed many saṅkīrtanams and came to be called Padakavitā Pitāmah The word pitāmaha means creator and not merely the grand-old man.

This work *Saṅkīrtana Lakṣaṇamu* or Padacchandamu is a rare one the like of which does not exist either Kannada or in Tamil. This work is a original *lakṣaṇa grantha* by Annamācārya. Before we attempt correlating the lakṣy with the lakṣaṇa laid down by the author, some introductory remarks are called for.

The word *padam* indicates a musical composition. The compound Dhruvāpadam seems to have become Dhrup in North-Indian or Hindustāni music. The kīrtanakār-tradition of Maharashtra uses the word *pad* for a music composition. The songs of dāsa-sāhitya of Kannada are referred to as *padagalu* and Purandaradāsas kīrtans are call so. The kirtans in the Bengal Vaishnavite tradition are called padāvaḷi. There is a dance tradition in Orissa pertaini to *padāvaḷi-kīrtana*. In Telugu also compositions of Peddidāsu and certain others are called *padālu*. Thus *padam* a pan-Indian classical term for a musical composition. *Gāndharva* is the name given to the pan-Indian mārga-saṅgīt *Gānam* is the name given to the regional variety of music. Because of its hoary past gāndharva is treated as creat by God or *apauruṣēya*. *Gānam* is composed by vāggēyakāras and hence treated as *pauruṣēya*. Gāndharvam, accordi to Bhārata, is swara tāḷa *padātmakam* (N.S. 32-25). Any composition of meaningful words evocative of swara ar tāḷa is padam. The meaningful words generally speak of some story material (vastu). This padam can be of two typ *nibaddham* or framed in or *anibaddham* (not framed in, free). Whatever is framed-in with dhātu or swara and tā is *'nibaddha'*. Whatever is not so framed-in is *'a-nibaddha'*. This latter implies lack of prosody also. The *'tāḷa adhyā* of Nāṭya Śāstrā as well as Saṅgīta Ratnākaram speak of *niryuktam, padaniryuktam* and *aniryuktam*. The Tāḷa Adhyā of Nāṭya Śāstra, in the context of Sapta Gīta Prakṛti, says that Padaniryuktam is in the cause of worshipping go and that it is devoid of subsidiaries of *bahirgītam (bahirgītaṅgaśakhāvihīnam)*. Saṅgīta Ratnākara (5-58, 59) also defin 'Padaniryuktam' as a song in praise of a god. Vipradāsa, a writer prior to 1625 A.D. in his Śaṅgīta candram sa the subsidiaries 'asravaṇa' etc., meant towards praising gods are of two kinds: 'a-padam' and 'pada-baddham'; whi 'a-padam' is 'nirgītam' (without libretto), 'pada-baddham' is called 'bahirgītam' and that 'asravana' etc., should be pad baddhas only.

Now this nibaddham has three synonymous names: 1. prabandha 2. rupakam 3. vastu. The word prabandh is still being used for 'gīta prabandhas' 'vādya-prabandhās' the name 'rūpaka' is used in the context of 'ālapti' 'rūpakālapti' and 'rāgālapti'. 'Rūpakālapti' is 'ālāpana' with the specific rāga and tāḷa; rāgālapti has no tāḷa constrai The word 'vastu' is used in the context of 'vastu-prabandha' and 'varnaka-prabandha'.

Saṅgīta Makaranda of Nārada (Sangīta Adhyāya 4 pāda-34 sl.) says a singer (gāyaka) has to be a past-mast in 'prabandha-gāna'. It is a specific genre in nibaddha dēśi gāna. *'Sañjñā trayam nibaddhasya prabandhō vas rūpakam'* says Saṅgīta Ratnākara (4-6) *'Prabandhō rūpakam vastu nibaddhasyābhidhā trayam'* says Saṅgīta Sama Sāra of Pārśvadēva (Adhi 4-1). It is clear that *Padam, Prabandha* and *Saṅkīrtanam* are synonymous with one anoth Saṅkīrtana Lakṣaṇamu uses these terms in one and the same sense.

These *nibandha nāmaka padams* are composed with the dhātus called 1. udgrāham, 2, mēḷāpakam, 3. dhruva 4. antara and 5. ābhōgam. The limbs of a prabandha are 1. swara 2. biruda 3. pada 4. tēnaka 5. pāṭa and 6. tā It is said padam and tēnaka are the eyes for the Prabandha Puruṣa; pāṭa and birudam are the hands; (pāṭa mea the vādya swaras produced by hand on the percussion instruments like mṛdaṅgam); swara and tāḷa are the ea

Ēlāpadam or Ēlā-prabandham is a very ancient genre. Saṅgīta Cūḍāmaṇi of Jagadēkamalla (1134-1143 A.D has more than hundred ślōkas on this; Saṅgīta Sudhākaram of Haripāla Mahīpāla (c 1175 A.D.) gives it briefly; Saṅgi Samayasāra of Pārśvadēva also gives it briefly. Saṅgīta Ratnākaram of Sāraṅgadēva gives some 356 kinds of Ēl prabandha. Broadly they are categorised under three heads: 1. Sūḍā-prabandhas 2. Aḷi-prabandhas and 3. Viprakīrṇ

prabandhas. Sūḍa-prabandhas are gīta-viśēṣas and they are to be sung in one of the seven tāḷas 1. Dhruva 2. Maṭhya 3. Rūpaka 4. Jhampa 5. Tripuṭa 6. Aṭṭa and 7. Ēka. Aḷi-prabandhas are intermediaries in Sūlādis. Viprakīrṇas are different from these two varieties. Saṅgīta Ratnākaram gives 8 Sūḍaprabandhas, 24 Aḷiprabandhas and 36 Viprakīrṇaprabandhas. Now although Ēlāprabandha is one of the Sūlādis there is a rule that Ēlāprabandha has to be sung with one of the tāḷās from Manṭhya, Dvitīya, Kaṅkāḷa and Pratitāḷa. This information is helpful in fixing the tāḷa to the innumerable compositions of Annamācārya where tāḷa is not indicated.

The word 'Ēla' means 'the Exalted' or *'ātta'*. This exalted nature pertains to the Nāyaka (protagonist) and his qualities. These Ēlāprabandhas are of four kinds: 1. Gaṇaila 2. Mātraila 3. Varṇaila and 4. Dēśaila. This Dēśaila is again five kinds: Karṇāṭaila, Lāṭaila, Gauḍaila, Āndhraila, and Draviḍaila. Karṇāṭaila is embellished with anuprāsas in the beginning the middle and the end; Draviḍaila has no prāsa but full of emotion and aesthetic relish; Āndhraila is bursting with a variety of 'gamakas, rāgāmśas and rasa-bhava; Lāṭaila has 'prāntaprāsa'; Gauḍāila has only one rasa without any gamakas and prāsas. These observations of Saṅgīta Ratnākara are mentioned only to highlight the musicological superiority of Āndhraila.

Verse 18 of the Saṅkīrtana Lakṣaṇamu (S.L.) establishes the hoariness of 'Padam' from the time of Bharata's Nāṭya Śāstra, Saṅgīta Cūḍāmaṇi of Jagadēkamalla, Saṅgīta Candrika of Mādhava Bhaṭṭa, Saṅgīta Sudhākara of Haripāla Mahīpāla and Saṅgīta Ratnākara and he goes on to emphasize the importance of knowledge of the Padam-prosody or the know-how of padam composition and the tradition thereof, in the next few verses.

Bharata, in the context of Sapta Gītakas, has stated that all 'Gītas' have 1. Vastu and 2. Avayavas or limbs. S.L. speaks of a padam being an avayavi and avayava. It is avayavi in the form of the entire padam and avayava in the form of a 'vṛttabandham' or stanza of four lines which is nothing but the present-day 'caraṇam'. This 'Vṛttam' is 'dhātu' he says in verse 25. and compares the dhātus of prabandha with those of Ayurvēda namely Vāta, Pitta and Ślēṣma. Then it speaks of Padam and its subsidiaries of prosody etc. Verse 28 highlights the Dēśaila in Kannada, Draviḍa, Āndhra, Lāṭa and Gauḍa languages. This Dēśaila can be in Vṛttas, in nibandha form and cūrṇika form. Vṛttapadam can be in any one of the 26 forms of chandas. Saṅgīta Ratnākara mentions Vṛttaprabandham under Aḷiprabandhas. If a vṛtta is sung with a tāḷa, adding musical notes or swaras at the end of each line or the verse, it is Vṛtta Prabandham. Some say even the swaras are not compulsory. (S.R. 4-247). Āryā Prabandham from Sanskrit prosody and Kanda Prabandham from Telugu prosody cover the 'jāti' verses. In this latter Kandaprabandham the first half is to be sung as 'udgrāha'. The second half is to be Dhruva. While singing the second half it has to be started with 'pāṭa' and terminated with 'nyāsa'. This part should have 'biruda' also. (S.R. 4-204 to 208). A *viṣama* type of composition with 15 mātras in odd number-lines and 16 mātra in even numbered lines is given as Catuṣpadī-prabandha in Saṅgīta Ratnākara (4-271-272). This brings us to the vṛttabandhas or stanzas of four lines. These can be *sama, viṣama* and *ardhasama* as in the case of prosody. Many instances of sama-pāda caraṇas can be found in Annamayya's Saṅkīrtanas although they are in mātrā chandās:

'Jaladhikanyāpāṅga-lalitēkṣaṇamulalō
kalisivelugucununna-kajjalambitaḍu
jalajāsanuni vadanajaladhi-madhyamunandu
alaraveluvaḍina para-māmṛtambitaḍu' (Vol. 1-170)

This vṛttabandha or caraṇa has some 20 mātras or syllables for each line. An example for 'ardhasama' composition:

'nārīmaṇi cirunavvulunavvaga
āriti nīkavi andinavi
sāreku sarasamu cavigānāḍaga
pēraḍiyāsalu pērinavē' (20-178)

The first and third lines have 16 mātras or syllables and the second and fourth have 14 mātras each. For viṣama vṛtta-bandha:

'tagavulu ceppabōtē tamalōni māṭalaku
tagulanāḍe nannu tagunē tānu
mogamulucūci nēnu mokkulu mokkagabōtē
ciguru cētuluvaṭṭi cenakulu niñcēnē' (27-69)

This has a dissimilar composition with 21, 16, 22 and 20 syllables respectively. In the sama-vṛtta composition the requirement is that it should be freely amenable to 'tāḷa' rather than having the exact number of gaṇās/mātras/letters. (verse 32)

Verse 34 of S.L. enumerates yatis, prāsas and mātras as well as tāḷa as adjuncts of nibandha padam. Yatis and prāsas are the simple prosodial requirements for padam composition. Now there are some six types of specific compositions for music in the classical system. Prabandham, gītam, tānam, kīrtana, pādam and varṇam. Among them a pada is counted in terms of tāḷa āvṛttas. In Prabandha, Gīta and Tāna, yati and prāsam are only embellishments. There is no harm even if there is an occasional default. But in the case of kīrtana, padam and varṇam the observance of yati and prāsam are compulsory: The following ślōkas from Adharvaṇa Kārikāvaḷi are the authority for this:

'prabandha gīta tāneṣu kīrtanē pada varnayōh
tālavṛttātmakam pādam gāyakāh paricakṣatē ll

prabandhādi trikē prāsaviśrāmau cārutāvahau
na tayōh kutracit hānamapi dōṣāvaham viduh ll

kīrtanādi trayē nityā prāsa viśrāma saṅgatih
samskṛtē padyavannyāsa stadyōge' bhyuccayōmatah ll

gānavinyāsa bhēdasya vivakṣā mātra drisyatē
pratipādam yati prāsa bhaṅgē dōsastu padyavat ll (Ajanta 103-106)

It is interesting to note that these prosodial requirements of yati and prāsam are insisted upon for kīrtana, padam and varṇam. Not only that, they are desired for compositions in Sanskrit. Annamācārya has observed yati and prāsam in the case of his Sanskrit compositions.

For example, 'kaṁsam haniṣyāmi-khaḷamiti vyājēna
samsārō' yamā-caritah purā
himsādūra na ca-hitamidam vrajavadhū
samsāraṇalīlām pra-saktum tatra' (12-374)

Yati is between Ka-kha, sa-ca, hi-hi and sa-sa in the four lines respectively. Prasam, the second syllable of each line is bindupūrvaka sakāra: kamsa, samsara, himsā and samsaraṇa have this.

Now about the mātrā-gaṇas. Before we proceed further it is necessary to know a little about the historical evolution of Ēla. Earlier works to Saṅgīta Ratnākara like Saṅgīta Sudhākaram and Saṅgīta Samayasāram enjoin six padams/terms/phrases for each line in Ēla. Three lines with prāsam is 'udgrāha dhātu'. There must be gamaka prayōga at the end of each line. Thereafter pallavi. This pallavi has no regulation of gaṇas or mātras. The fourth line should have the mēḷāpaka dhātu. After that comes the 'dhruva' embedded with the name of the 'nāyaka' which is embellished with anuprāsam. And then there will be the caraṇa with the vāggēyakāra mudra with 'ābhōga' dhātu. After singing ābhōga', 'dhruva' has to be sung and 'nyāsa' or conclusion made. This is the prescribed method of singing. (vide Saṅgīta Sudhākara Gīta Prakaraṇam, Saṅgīta Samayasāram- Adhyā 4-sl. 130 to 134). These works consider Ēla as caturdhātuka, enjoin gamaka prayōga at the end of each of the first three lines and do not prescribe any prosodial quantification of gaṇas or mātras. By the time of Saṅgīta Ratnākarā Ēla Prabandham came to be treated as 'tridhātuka' and the 12 gaṇas of first two lines got redistributed as the khaṇḍa traya with 5+5+2 terms. And Saṅgīta Ratnākaram treats the last three padams of each of the first two lines as Pallavam. In this school, besides the 12 terms or padams

there will be 3 terms in 'dhruva' and 1 with 'ābhōga' totalling to 16. Among the three pallava terms of first two lines, the first two padams or terms are to be sung in vilambita-māna and the third in druta-māna. Similarly the first two terms of padams of the fourth line are to be sung in madhya-māna and the third in vilambita-māna. And while Kallinātha, one of the commentators of Saṅgīta Ratnākara instructs that the 16 pādās or terms have to be sung a second time and nyāsa made at the first word or term of the fourth line. Siṅgabhūpāla another commentator, says after singing the fifth line with 'ābhōga' dhātu, the fourth line with 'dhruva' may be sung and concluded.

These Ēlas were conceived in terms of the three lettered gaṇas, or mātra or mere letters or varṇās. Thus Gaṇaila, Mātraila, Varṇaila came into being. Dēśaila of regional languages is another variety. In music gaṇas with two Akṣaras are called Rati gaṇas: gaṇas with three are called Kāmagaṇas; gaṇas with four are called Cha-gaṇa, pa-gaṇa, ca-gaṇa, ta-gaṇa and da-gaṇa respectively. Varṇaila has a fixed number letters for each line in the aṅghri-khaṇḍa dvaya 6+6, 7+7, 8+8 and so on up to a maximum of 29 letters. Coming to the Dēśaila in Telugu, Vellaṭūri Liṅgana Mantri gives the prosody for padam thus: three units of smara laghus of 5 plus one sūrya gaṇa with yati after the first two gaṇas and prāsam being observed both at the end as well as at the beginning. Liṅgana Mantri flourished sometime between 1550 and 1600 A.D. The change over from tryakṣara gaṇas to mātras can be clearly seen here. Smaragaṇas/Kāmagaṇas pertain to the third chandas with three Akṣaras. One more laghu is prefixed to the laghvādi gaṇas. This gives the Kāmagaṇas. For a Sūryagaṇa either na-gaṇa or ha-gana. Thus 5x3=15+3 = 18 matra. Then, Vārtākavi Raghunāthaiah (1660-1680 A.D.), in his Lakṣaṇa Dīpika, enjoins 16 matra per line with yati and prāsa for pada composition. By the 18th century Pottapi Veṅkaṭaramaṇa Kavi in his Lakṣaṇa Śirōmaṇi came to prescribe mātrāsamaka pa-gaṇas with three lines being khaṇḍika-traya, pallavi and upa-pallavi. Pa-gaṇa has only five mātras. The three caraṇas indicate the three dhātus with pallavi and anu-pallavi. No specific limit for the number of mātrā gaṇas in a line is indicated. Dēśaila in Telugu came to adopt a certain number of mātras per line with, of course, yati, prāsa, pallavi and anupallavi.

As for Tāḷas there is no indication of tāḷa for many except a few. 'Viccēyavammā vennelabomma' (4-104) in Rāmakriyarāga is given Rūpaka tāḷa; 'mandharadhara madhusūdana' (1-267) in Kuravañji is given Aṭa tāḷa. As S.L. text verse 37 mentioned Mārga and Dēśi tāḷas one would presume the currency of both at that time. Perhaps the Dēśi tāḷas were more popular. Today the tāḷas Dhruva, Maṭhya, Rūpaka, Jampe, Tripuṭa, Aṭa and Ēka are in vogue. These were in vogue at the time of Annamācārya as the previous examples show.

S.L. verse 88 enumerates the five dhātus as limblike avāntara padas of nibandhanāma padam. These are 1. Udgrāham 2. Mēḷapakam 3. Dhruva 4. Antara and 5. Ābhōgam. There is separate 'dhātu-vicāram' for stringed and wind instruments like vīṇa and flute, besides vādya prabandhas. The period of S.L. seems to have been a period of transition. The 'dhātu' part consisting of the swaras or musical notes came to be called 'gītam' by the time Saṅgīta Sūryōdaya of Baṇḍāru Lakṣmīnārāyaṇa who was the court musician and composer of Kṛṣṇadēvarāya (1509-1530 A.D.). 'Rañjaka swara samūhō gītamityabhidhīyate / tadēva kaiscid vidvadbhih dhāturityabhidhīyate (S.Su. 5-2). It is enough to remember here that there were two schools: one which considered a prabandha as 'caturdhātuka' and the other which considered it 'tridhātuka'. Many of Annamayya's compositions are 'tridhātukas'. The dhātu 'antara' does not count in this discussion. This 'antara' or 'antari' is called 'upāntara' by laukikas or non-musicians. The author of Saṅgīta Ratnākara calls the dhruva segment 'antara'. In some places dhruva khaṇḍa is indicated by 'antarastu akṣaranirmitah'. Elsewhere it is also 'ālāparacita' (S.R. 4-357). More about the dhatus after a while.

Verse 39 and 40 define Pallavi and quantify it. Earlier we have noted that before the time of Saṅgīta Ratnākara Pallavi was sung after 'gamaka prayōga' at the end of each line and this pallavi had no regulation of gaṇās or varṇās. Now, we find S.L. defines Pallavi as the integrater or correlator of the meaning of all the terms (in a caraṇa) and is repeated at the end of each caraṇa. No doubt there was Pallavi before Annamācārya. Some kīrtans attributed to Narahari Tīrtha, the Madhva Pontiff, have pallavi. But its stabilisation and quantification seem to have come by the time of Annamācārya. Verse 40 says Pallavi is equal to the length of two lines of the padam; that is half the caraṇa. And half of this pallavi is termed as Śikhāpadaṃ i.e., one line. Annamācārya padams have pallavi of this type.

'ēla rāḍamma-intirō vā
ḍēla rāḍamma na-nnēlina vāḍu II (pallavi) II
paccani pulugula-baṇḍimīdanuṇḍu
paccaviṇṭi pinna-bāluni taṇḍri
paccanicāyala-bāyani baṇgāru
paccaḍamu gaṭṭina-bāgaina vāḍu' II (ēla) II

The quantification is in terms of the dhātu and not the mātu.

Śikhāpadam was in vogue as complement either to complete the sense or even for enhancing the auditory effect (śravaṇōtkarṣa). Earlier it was regulated to be the length of the third line. Saṅgīta Ratnākara (Adhyā 4-125 to 126), in the context of Karṇaṭaila speaks of Śikhāpadam as a point of 'Ēlābhāsas'. Perhaps this quantification of Śikhāpadam could have suggested and resulted in the quantification of Pallavi. In all probability this Śikhāpadam should have become the present day 'anupallavi'. There was a restriction that if there was pallavi there should not be Śikhāpadam and vice versa. But Annamācārya seems to have experimented with both pallavi and Śikhāpadam in the same padam. 'Ḍōlāyām cala ḍōlāyām, hari ḍolāyām' (7-110) can be taken as Śikhāpadam.

Verses 42 to 45 deal with Caturdhātuka, Tridhātuka, Dvidhatuka and Ēkadhātuka padams. Among the nibandha nāma padams, a caturdhātuka padam will have udgrāha, mēḷāpaka, dhruva and ābhōga with pallavi. 'Antara' dhātu is dropped.

'nīruvaṭṭugonnacōta-nētadīrunā
sāre nātanipondulē calimandulu nāku', (18-242)

is said to be caturdhātuka padam. A mahāprabandha is always a caturdhātuka, avers Kallinātha. A tridhātuka has udgrāha, dhruva and ābhōga with Pallavi. Any number of examples can be had from Annamācārya's Saṅkīrtanas A dvidhātuka has udgrāha and dhruva with pallavi. In this the mudra occurs in Dhruvam. There is no 'Ēkadhātuka' padam avers S.L. but mentions 'mogavari' in regional drama-halls. This reference is to Tamil 'mogavari'. Starting with an 'eḍuppu' (ettugaḍa) and singing with a few words similar to pallavi is prevalent in Tamil dramas. But this cannot be characterised as 'ēkadhātuka'. As there can be many kinds of take off with the dhātu changing each time it is not correct to designate them as 'Ēkadhātukas'. In the context of Lambha Prabandha there are some which have many 'udgrāhas' without having dhruva and ābhōga. There, Kallinātha argues, they cannot be endowed with the designation of ēkadhātukatva even partially.

Verses 46 to 55 deal with certain specific padams: They are aṣṭapādapadam, padamālika, śarabhapādapadam daruvu, jakkularēkulu, ēlalu, gobbiḷḷu, vākyamulu, and candamāmapadamulu, ardhacandrikalu, and cūrṇapadamu.

Now Aṣṭapāda padam with pallavi is characterised as similar to Jayadēva's Aṣṭapadis. 'ahō suratavihārōyam/ sahaja parājaya śaṅkā nāsti' (12-78) is an example from Annamācārya. These can be composed in many ways with gaṇās of 4,5 or 7 mātras, says Pottapi Veṅkaṭa Ramaṇa Kavi. These can be seen in Telugu Yakṣagānas in the context of Nāyika pining for Nāyaka. These are in Ēkatāḷa with gaṇās of 4 mātra. While some are in madhuragati others are in Riṣabhagati fit for Tripuṭa tāḷa. With a relishable pallavi and artha cāturya, Padamālika reigns like Sīsa mālika says S.L. The lakṣaṇa for Sīsamālika is provided by Citrakavi Peddana (c 1550 A.D.) 12 or 18 lines for Sīsa mālika. Pottapi Veṅkaṭaramaṇa Kavi prescribes 10, 12 or 18 lines with gīti at the end. 'enta vēgirakāḍavēmōy pantagāḍavintalōna-vadarakumōyi' in Mukhāri (13-220) is an example of Padamālika with 12 lines. Śarabhapādapadam is different from Aṣṭapādapadam. 'nityātmuḍaiyuṇḍi nityuḍai velugondu' in Śrī Rāga (1-75) is a Śarabhapāda padam Now S.L. goes on to deal with compositions which can be either in two lines or four lines. First, Daruvu can be muktaka or kuḷaka. Vastu is a time unit of three mātras. If there is kriyābhēda it can become chēdyaka; if there is ēkakriyānvaya it becomes kuḷaka. As chēdyaka it is daruvu; as kuḷaka it is padam. These daruvus should be sung in druta and madhya māna with tāḷa. The mode of singing is with 'citra' vṛtti. It means the instrument is brief. Drutalaya

nayati and anāhata graham preponderate. Annamācārya has conceded even madhyamāna for daruvu. These daruvus generally called 'tāḷa daruvus'.

irimerigi kaikōvu nī
amulē nerapēvu' (12-310)

an example from Annamācārya. Jakkula rēkulu are ragaḍa compositions with tāḷa. These are named with the tāḷa even rāga prefixed to them. Tripuṭarēku, Jamperēku Bauḷirēkulu and Mukhārirēkulu are some such. Half of a rēku called Ardhacandrika. We have Ardhacandrikapadam in Annamācārya's compositions. Udgrāham, Dhruvam and hōgam have to be sung half only and pallavam has to be inserted. Tānams will be many in this. 'Ātiśōbhitēyam dhā satata vilāsavaśārādhā' (4-48) is an example. Gobbipadam, some say, is similar to Garbha Nṛtya. The word ems to have descended from the Tamil word 'kumbiḍu=to make obeisance; to worship.' koṇḍa goḍugugā-gōvulagācina ṇḍuka śiśuvuku gobbiḷḷō' (3-327) is an example with 16-14-16-14 mātras for each line. Though S.L. speaks of irṇika and Tāḷagandhi, Annamācārya does not seem to have composed any. In verses 56 to 59 he says that the oken tongue can be used with appropriateness in the case of women involved in erotic situations. Verses 60 and 1 define Adhyātmas. These have been present from earlier days. Saṅgīta Samayasāra says 'gūḍhārthaih paramārthaisca ṃsāra sukhadūṣakaih padairniyōjitam gitāmadhyātmam yōgivallabham'. There is no need to cite examples for this enre from Annamācārya. Now Vākyam is a composition dealt with in S.L. Verse 62 says a Vākyam is sung without āḷam but with great tānam and involvement with the meaning 'ēdaivamu śrīpādanakhamunabuṭṭina gaṅga-lōkapāvanamucēyanu-tripathagāminiyāyenu' in Nāṭa (11-3-34) seems to answer the lakṣana. I am inclined to agree ith Dr.Ananda Murthy. Verse 64 speaks of candamāma padam as expressive of pining of the Nāyika for Nāyaka r vice versa. Though not in that pattern there are three Candamāma pādams in Annamācārya's compositions. Verse 5 gives Yālapāṭa padam. This is a folk genre with calling out the Nāyaka with some rāga and mlēccha-paribhāṣa. nēḍalekki ninnujūci-kūḍēnaneyāsatōḍa vāḍudēri vūssurandurā-veṅkaṭēśa yāḍanuṇṭivindākānūrā' in Dēsāḷam rāga (13-23) is an example that runs to some 25 caraṇas. Verse 66 mentions Yakṣagānapadams. Under these come ppagintapāṭalu, Alakapāṭalu, Allōnērēḷḷu, Gobbiḷḷu tandānapadam, talupudaggaripāṭa, dhavaḷamulu, nalugupāṭalu, bantulāṭa, angaḷamu, mēlukōlupulu, lālipāṭalu, śōbhanamulu, suvvisuvvāla etc. There are many 'mēlukolupu songs in Annamācārya's ompositions, some addressed to Viṣṇu, some to Kṛshṇa and some to Veṅkatēswara.

vinnapālu vinavale-vintavintalu II (pallavi) II

pannagapudōmatera-paikettavēlayya II (anupallavi) II (14-25).

Suvvi pāṭalu are the songs sung by married women while pestling paddy for auspicious rice used for *talambrālu* at he time of marriage by the bride and bride-groom. The subject matter can be sṛngāra or adhyātmam. 'suvvi suvvi suvvālamma, navvucu dēvaki nandanuganiyē' (pallavi) in Bhūpālam (12-353) is one such. Allōnērēḷḷu are the songs sung in the moonlit nights, at the time of pestling 'cimmili' during the celebration of a girl on attaining puberty. Nērēḍu s 'jambu' tree and its fruit. Allanērēḷḷu are the bigger variety of juicy fruit. This word is used as refrain. There is only one with 'allōnēreḷḷu' in the refrain in Annamayya's saṅkīrtans although there are others where the word is mentioned. 'neyyamulallōnēreḷḷo voyyanavūreḍi vuvviḷḷō' (pallavi) in Dēsāḷam (12-179) is the song. Sōdepāṭalu are those sung by gypsy like *Erukatas* while fortune-telling to the inquisitive women. Kuravanji Yakṣagānas invariably have this character 'kuravata' (tribal fortune-telling women). There is one 'sōdepāṭa' in Annamayya's compositions. 'erukaceppē nīyiccayellā nerugudu merugaina sommulicci meccavayya nannu (pallavi)' in Telugu kāmbōdi (13-312).

The word 'jājara' is a derivative of the word 'carcarī' in Sanskrit. Jājarapāṭalu are connected with the Spring-festival (Vasantōtsavam) and are sung at the time of Holi by men and women marking time with small sticks. Jājara has come to mean the fragrant dust of pollen, kasturi and sandal powder people throw at one another on festive occasions. There are at least two songs with the rafrain 'jājara' in Annamayya's compositions. 'jagaḍapujanavula jājara saginalamañcapu jājara (pallavi)' in Hindōḷa Vasantam (12-274) and again 'cālujālu nī jājarā nannu jālibarace nī jājara (pallavi)' in Mukhāri (12-332). The word 'tummeda' meaning 'bee' is a metaphor for the 'Individual Soul'. Tummedapāṭalu

are an ancient genre dealing with instruction in philosophical matters either directly or in self-instruction f Annamayya's Tummedapāṭa addresses Śrīnivāsa obviously because of the swarthy colour attributed to Viṣṇu in diffe forms. 'tolliṇṭivalegāvu tummedā inka vōllavugāmammu nō tummedā' in Śrī Rāgam, Ékatāḷi (4-9) is the padam. word 'ciluka' meaning 'parrot' also is a metaphor for the individual soul and 'cilukapadālu' have the refrain 'cil 'jīvātumuḍaiyuṇḍu cilukā nī vāvaliki paramātmuḍaiyuṇḍu cilukā' in Āhiri is such a song. Tandāna pāṭalu have the re 'tandāna or 'tandāna tāna/ tāna tandāna'. There is at least one such song in Annamayya's composition.

'tandanānā āhi tandanānā purē
tandanānā bhaḷā tandanānā II (pallavi) II

brahmamokkaṭē parabrahmamokkaṭē para
brahmamokkaṭē parabrahmamokkaṭē II (tanda)' II

in Bauḷi (7-151). Śōbhanamu generally indicates an auspicious event. In particular it is denotative of marriag consummation of marriage. Śōbhanam songs are sung on these occasions by married women whose husbands alive. 'piluvakavaccitimi pēratāṇḍlamu' in Māḷavi (24-53), 'niccanicca śōbhanālu, nelamūḍu śōbhanālu' in Śuc Vasantam (26-412), 'śōbānabāḍēmu mēmu sudatulamu' in Lalita (27-40), 'niṇḍuśōbanamu nēḍu neyyapu dampatul in Bhūpālam (15-55) 'īpeku nitaḍu dagu nitanikīpe dagu' in Sāḷaṅga Nāṭa (22-295) and 'podduvoddukiṭ bhogiñcarayya iddarikigaligēnēḍidivōśōbhanamu,' in Pāḍi (27-417). Similarly there are Hārati (ārātrika) pāṭalu 'ēl āratu lintulāla' in Srī Rāgam (14-84). 'Kṣīrābdhi kanyakaku śrī mahālakṣmikini nīrajālayakunu nīrājanam' in Maṅ Kauśika (26-295) and Nivāḷi Pāṭalu (nī duvāli = may you live long) like 'niccanicca jēkonu nivāḷi' in Malahari (129), and Dhavaḷams (benidictory songs) like 'jayamaṅgaḷamu nīku sarvēśwarā, jayamaṅgaḷamunīku jalajavāsinik Guṇḍa Kriya (7-197), Uyyāla pāṭalu (1-67), Lāli pāṭalu (12-246), Jōlapāṭalu like 'jō acyutānanda jō jō mukuı in Aṭa tāḷam, and Maṅgaḷa gītālu (1-46) (26-189) and Sāsamukhālu (Heccarikalu) are many and deservedly fam

After speaking about coalescene S.L. stresses the importance of 'tānaka rāga' in dēśi padam as also the lite elements like bhāvam, rasam, alaṁkāram, śāyya etc., S.L. deprecates plagiarism in composing in verse 70. In there is a longish composition 'verrulāra mīku-vēḍukagaligitēnu' (copper plate 196) in ten caraṇas has deprec chāyāpahāra of his Saṅkīrtanams. Verse 71 condemns 'gīta cauryam' (theft of music) by alluding to Bharata's opi Saṅgīta Ratnākaram in its Prakīrṇa Adhyāyam 11-12 ... Vastu Kavi is the best; Varṇaka Kavi mediocre and who composes words for somebody's musical co... the worst and is called Kuṭṭikāra.

S-L. gives a comprehensive lakṣaṇam fo... Padam, prabandham, kīrtan and saṅkīrtanam are integrated into one genre. Whatever may be the ...al possibibilities as a science and art ancients h conceived it as an articulation in terms of a spirit... ...nt process with meaningful song as libretto. Without s ...ong music will be delimited to the sense pl... runs the danger of becoming profane. The nādōpāsan a musician is certainly not the equivalent of nādānu...dhāna of a yōgi who listens to 'a-nāhata' nāda through ṣaṇm mudra in laya yoga. It is in this context that the work of Tāḷḷapākā poets assumes significance. There is no dc the lakṣaṇa they have propounded and the lakṣyas we find in thier compositions fully justify each other withou blemish.

(Special lecture presented on 26-10-19

Bibliography

1. Tunes of Divinity (Sankīrtana Lakṣaṇamu) : Telugu-English with translation and commentary by SAI KRISHNAMURTHY (1990)

2. Annamayya Saṅkīrtanallō jānapadagēyaphaṇitulu : Telugu by Dr. Ponna Leelavatamma (1986)

అనుబంధము 8

ప్రథమస్వరసహితసంకీర్తనశిలాశాసనాలు - గోష్ఠీకార్యక్రమాలు

ఒక నివేదిక

తిరుమల తిరుపతి దేవస్థానం వారు, శ్రీ ప్రభాకరపరిశోధకమండలి, హైదరాబాదు వారు సంయుక్తంగా నిర్వహించిన మూడురోజుల గోష్ఠీకార్యక్రమం, 1998 అక్టోబరు 26, 27, 28 తేదీలలో తిరుపతిలో అతివైభవంగా సాగింది. అహూతులైన విద్వాంసులందరూ పాల్గొన్న ఈ సంగీతసాహిత్యగోష్ఠులు ఫలప్రదంగా ముగిసినవి.

26 అక్టోబరు ఉదయం శ్రీ అన్నమాచార్యకళామందిరంలో జరిగిన సభకు శ్రీకార్యసహనిర్వహణాధికారి శ్రీ వెంకట్రామయ్య, IFS గారు, ముఖ్యాతిథిగా విచ్చేసి ప్రథమోపలబ్ధస్వరసహితసంకీర్తనశిలాశాసనాల మీది గోష్ఠిని ప్రారంభించారు. దేవస్థానంవారు అన్నమాచార్యులవారి సంకీర్తనరచనలప్రాచుర్యానికి చేస్తున్న కృషిని వివరిస్తూ ఆ విషయమై వేటూరివారు, రాళ్లపల్లివారు కావించిన మౌలిక కృషిని వారు కొనియాడారు. శ్రీ ప్రభాకరపరిశోధకమండలి, హైదరాబాదు వారి పక్షాన ఈ శిలాశాసనఫలకాలను పరిశోధించి గోష్ఠి కనువు కల్పించిన సంపాదకమండలి వారి కృషిని శ్లాఘించారు. ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారి స్వాగతవచనాలతో సభాకార్యక్రమం ప్రారంభమైనది. నాటి సభాధ్యక్షులు డా॥ పి.వి. పరబ్రహ్మశాస్త్రిగారు ఈ సంకీర్తన శిలాశాసనాల పఠనంలోనూ పరిష్కరణంలోనూ సంపాదకమండలి వహించిన జాగరూకతనూ శ్రద్ధను వివరించి, కీర్తిశేషులైన డా॥ తిరుమల రామచంద్రగారి స్మృతికి అంజలి ఘటించారు. విద్వాన్ శ్రీ ఆకెళ్ల మల్లికార్జున శర్మగారు సంపాదకమండలిసభ్యులుగా శాసనస్థములైన సంగీతరచనావిశేషాలను వివరించారు. ఆనాటి వక్తలలో విశిష్టాతిథులు, శ్రీ ప్రభాకర గురుదేవుల శిష్యులు, ఈ సంకీర్తనశిలాశాసనాలవునికి మొదట గుర్తించినవారు అయిన విద్వాంసులు శ్రీ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు శాసనోపలబ్ధిని గురించి ప్రస్తావిస్తూ తమ గురుదేవులందించిన స్ఫూర్తితో తాము కావించిన సేవను వివరించారు. అన్నమాచార్యచరిత్ర పీఠికలో చేర్చదలచిన ఫోటోలు తీయడంకోసం కొండకు వెళ్లి చూస్తున్నప్పుడు చంపకప్రదక్షిణపథంలో రెండు శిలాశాసనఫలకాలు గోడకు చేర్చి నాటబడివుండడం గుర్తించి, గురువుగారికి నివేదించి, వాటిని సంపాదించిన వైనాన్ని వారు వివరించారు. నిశితంగా పూర్వాపరాలనుశోధించి, 15, 16 శతాబ్దుల నాటి సంగీతసత్కవిత్వాధికుల వాగ్గేయరచనలను కూడా పరిశీలించి, శాసనస్థసంగీతరచనలు ఎవరివగునో నిర్ధారించే యత్నం చేయదగునని వారు సూచించారు. అంతకు పూర్వం జరిగిన కృషిని సమీక్షిస్తూ తాళ్లపాకకవులవిషయంలో శ్రీప్రభాకర శాస్త్రిగా రందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పూర్తిగా చదవలేకపోయినా వారి ప్రసంగవ్యాసం విషయసంభరితంగానూ ఆలోచనాత్మకంగానూ సాగినది. ఆ పిదప కీలకోపన్యాసం కావించిన మైసూరు విద్వాంసులు మహామహోపాధ్యాయ ఆచార్య ఆర్ సత్యనారాయణగారు శాసనస్థసంగీతసాహిత్యవిశేషాలను, సూళాదిరచనానిర్మాణ విశేషాలను సాధికారంగా విశదీకరిస్తూ సంపాదకమండలివారి కృషిని, ఈ గోష్ఠిని నిర్వహింపజేయడంలో ప్రభాకరశాస్త్రిగారి తనయులైన ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు తీసుకొన్న చొరవను, సాధించిన విజయాన్ని, శ్లాఘించారు. అసమగ్రంగా లభించిన ఈ శాసనాలలో అందలి వాగ్గేయరచనల కర్తృత్వవిషయం ఇదమిత్థంగా తెలియరాకున్నా అన్ని ఉపపత్తులనూ పరిశీలించి సంపాదకమండలి వారు నిగ్గుతేల్చగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రథమోపలబ్ధ స్వరసహితసంకీర్తనశిలాశాసనాలు అనేకవిధాల విశిష్టములైన వన్నారు. వీటిల్లోని సూళాదిరచనలు ఆంధ్రులు కూర్చిన విశిష్టమైన బాణీని వెల్లడిస్తున్నవనీ, అవీ సంస్కృత బాషలో వుండడం; జ్యావళ ప్రయోగ ఖండాలతో కూడి వుండడం; ప్రయోగ ఖండం తాళాలప్తి కలిగివుండడం; ఒకే రచనలో రెండేసి జ్యావళలు, ఆభోగాలు రావడం; ఆవృత్త ప్రమాణాన్ని సూచించే దండచిహ్నాలుండడం, మొదలైన అంశాలలో తక్కిన కన్నడ ఒరిస్సా బాణీలకన్నా భిన్నంగా వుండడం గుర్తింపదగిన విశేషాలన్నారు. కర్తృత్వవిషయంతో పాటు ఈ శిలాలేఖనాలు ఏ సందర్భంలో ఎందుకు ఎప్పుడు ఏ ప్రయోజనాన్ని కాంక్షించి చెక్కించి వుంటారో కూడా పరిశీలింపదగిన అంశాలని సూచించారు. శాసనపాఠం నేడు దర్శనీయంగా వున్నది గనుక ఇందులోని రచనల నామరూపలక్షణ విశేషాలు శోధింపదగినవని చెబుతూ ఈ గోష్ఠికార్యక్రమం ఆయా అంశాల మీద వెలుగులు నింపగలదని ఆశించారు.

చివరగా మద్రాసు నుండి వచ్చిన విద్వాంసులు ఆచార్య సాళ్వ కృష్ణమూర్తిగారు భరతమతానుసారంగా అన్నమాచార్యులు సంస్కృతభాష కూర్చిన సంకీర్తనపదచ్ఛందాన్ని చిన తిరుమలాచార్యులు కావించిన అనువాదం ఆధారంగా లక్షణ సహితంగా పరిశీలిస్తూ స్వరతాళానుభావకక్ష పదస్వరూపాన్ని విశదీకరించారు. శిఖాపదమే తరువాతి కాలంలో అనుపల్లవి అయిందేమో పరిశీలించా లన్నారు.

నాటి సభ ముగిసేవేళ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టరు డా॥ మేడసాని మోహన్ గారు మాట్లాడుతూ ఈ శాసనస్థ రచనలు అన్నమం రచనలుగా భావించడానికి వెంకట ముద్ర ఒక్కటే చాలదనీ అన్ని ఉపపత్తులూ సాకల్యంగా పరిశీలించి కర్తృత్వనిర్ణయం చేయుట తగు అన్నారు.

ఆ మధ్యాహ్నం నుండీ గోష్ఠికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన పండితులూ, సంగీతవిద్వాంసులూ, సంగీతసాహిత్య విద్యాగోష్ఠులుగా విడి మూడురోజులపాటూ సమావేశాలు జరిపి, చర్చాకార్యక్రమాలు సాగించారు. ఈ గోష్ఠి కార్యక్రమాల్లోని చర్చలన్నీ అనంతరపరిశీలనార్థం సంపూర్ణం రికార్డు చేయడం జరిగింది.

1998 అక్టోబరు 27 నాటి సాయంత్రం సభకు కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్.బి. రఘునాథాచార్యులవా ముఖ్యాతిథిగా విచ్చేసి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంస్కృతసంకీర్తనసాహిత్యవైశిష్ట్యాన్ని విశదీకరించారు. స్వరసహితసంకీర్తనశిలాశాసన సాహిత్యపంక్తుల నుదాహరిస్తూ, అది ఏ వ్యాసుడో, వాల్మీకియో రచించి నారన్నంత మహనీయంగా వున్నవని చెబుతూ ఈ సందర్భంలో ఏర్పాటై గోష్ఠిలోని చర్చలు శాసనఫలకాలలోని అపూర్వ సంగీతసాహిత్యాంశాలను విపులంగా వెల్లడించగలవని అన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించి అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టరు డా॥ మేడసాని మోహన్‌గారు శాసనస్థసంకీర్తనలు అన్నమాచార్యులవారిరచనలు కావేమోనన్న శంకను వెలిబుచ్చి ఇతరుల రచనలు కాదగునేమో పరిశీలించాలన్నారు. అనంతరం విశిష్టాతిథిగా విచ్చేసిన విద్వాంసులు శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు మాట్లాడుతూ ఈ శిలాశాసనాలను పరిష్కరించిన సంపాదకమండలి వారి కృషినీ, ఆచార్య ఆనందమూర్తిగారి పూనికను శ్లాఘిస్తూ ఈ విషయమై దేవస్థాన వారూ, పబ్లికేషన్సు కమిటీవారూ అందించిన సహాయ సహకారాలను సంపూర్ణంగా సమర్థించారు. సాహిత్యవిషయంలో అభిప్రాయభేదా చర్చలు ఎప్పుడూ సాగుతూనే వుంటాయనీ ఆకారణంగా పరిశోధన దృష్టి సన్నగిల్లరాదనీ, మంచిపని కెప్పుడూ ప్రోత్సాహం లభించి తీరవలసిం అనీ అన్నారు. త్వరలో ఈ పరిష్కృత శాసనపాఠాన్ని మూడులిపులలో ముచ్చటగా దేవస్థానం పబ్లికేషన్సుకమిటీవారు ముద్రించనున్నార అప్పుడు ఆంధ్రుల సంగీతసాహిత్య సేవ ప్రపంచాని కవగతంకాగలదనీ ఆశించారు. ప్రముఖ విద్వాంసులు శ్రీ సింగరాజు సచ్చిదానందంగా స్వాగత వచనాలతో ఆరంభమైన ఆనాటి సభ సాయంత్రపు సంగీతవిభావరి కార్యక్రమంతో ముగిసింది. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించి ఆచార్య ఆర్. సత్యనారాయణ గారు సందర్భవశాన ఏడవ శతాబ్దినాటి కుడిమియామలైశాసనమే స్వరసాహిత్యాలతో కూడిన తొలి శాసనమంట సభాధ్యక్షులు డా॥ మోహన్‌గారు చేసిన వ్యాఖ్య సరికాదంటూ సుకుమారంగా త్రోసి పుచ్చి యాథార్థ్యాన్ని వెల్లడించారు. ఆ శాసనంలో మాతు (సాహిత్యం) లేదనీ ధాతుమాతుసమాయుక్తమై ఇప్పటికి లభించిన శాసనాలలో నేడు చర్చింపబడుతున్న తిరుపతిశాసనాలే ప్రథమోదాహరణల విశదీకరించారు.

ఈ గోష్ఠి కార్యక్రమంలో భాగంగా ఆ సాయంత్రం ఏర్పాటైన సంగీతవిభావరి కార్యక్రమం రెండవరోజున ఉజ్జ్వలంగా సాగి శ్రోతల నాకట్టుకొన్నద మైసూరుకి చెందిన యువగాయకులు, సూళాదులగానంలో ఆరితేరినవారు శ్రీ నందకుమార్‌గారు శాసనస్థమైన స్వరసహిత వరాళి ధ్రువతా గేయఖండాలను శాస్త్రసంప్రదాయాల నెరిగి మనోజ్ఞంగా శాసనంలో వున్న తీరునతిక్రమించకుండా గానం చేశారు. అలాటిదే పురందరదాసులవా మరొక కన్నడసూళాదిని కూడా తారతమ్య పరిశీలనకై రమ్యంగా పాడి వినిపించారు. నందకుమార్‌గారి గానానికి వ్యాఖ్యగా, సూళాదుల పా తీరును, వాటి రచనా నిర్మాణాన్నీ వివరిస్తూ మైసూరు మహావిద్వాంసులు ఆచార్య ఆర్. సత్యనారాయణ గారు చేసిన పరిచయాత్మక ప్రసంగ సంప్రదాయాగతజ్ఞానసహితంగా విషయనిర్భరంగా ఆలోచనాత్మకంగా వుండినది. స్వరరచన కనుమరుగైన కారణాన అన్నమాచార్యులవారి సంకీర్తనలక ఎవరికి నచ్చిన వర్ణమెట్టును వారు కల్పించుకొని పాడుకొంటున్నారు. ఈ శాసనాలలోని గేయప్రబంధరచనలు 15, 16 శతాబ్దుల నాటి స్వరలిపి కూడుకొని వున్న కారణాన గాయకులు వాటినట్లే నిలుపుకొని పాడుకొని ప్రచారానికి తేవడం అభిలషణీయమని వీనులవిందుగా సాగిన ఆనా సంగీత విభావరి కార్యక్రమం చాటింది.

మూడవరోజు ముగింపుసమావేశం అక్టోబరు 28, 1998 నాడు ముచ్చటగా ముగిసింది. సంగీత విద్వాన్ మురళీవాదన నిపుణులు శ్రీ ఎన్.ఎస్. శ్రీనివాసన్‌గారి స్వాగతవచనాలతో సభ ప్రారంభమైనది. శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టరు డా॥ మేడసాని మోహన్‌గారి ఆధ్యక్ష్యంలో జరిగిన సభలో మైసూరు ఆర్కియలాజికల్ సర్వేవారి డెప్యుటేషను మీద విచ్చేసిన డా॥ చివుకుల పద్మనాభశాస్త్రిగారు శాసనస్థసాహిత్యంలోని వృత్తరచనావిశేషాన్ని వివరించారు. కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయసమీపంలో లభించుననుకొన్న ఒకటవ నెంబరు శాసనఫలకవిషయమై వారు ప్రయత్నించారు గానీ అది ఈ శాసనావళిలోనిది కాదని తేలింది. ఇంకా కొండమీది స్వామిపుష్కరిణి గట్టుమీద వున్న శిలను దేవస్థానం వారి సహకారంతో త్రవ్వి శోధించవలసినపని మిగిలే వున్నది. అటుపై రాష్ట్ర పురాతత్త్వశాఖవారి డిప్యుటేషను మీద విచ్చేసిన డా॥ ఎన్.ఎస్. రామచంద్రమూర్తిగారు ఈ శాసనాల విషయమై పూర్వం తాము కొంతచదివే ప్రయత్నం చేసినా చారిత్రక ప్రాధాన్యం కలది కాదన్న కారణం చేత మధ్యలోనే ఆ యత్నాన్ని విరమించామనీ తిరిగీ డా॥ పరబ్రహ్మశాస్త్రి, ఆచార్య ఆనందమూర్తి ఇంకా సంపాదక మండలి సభ్యులైన వారి కృషివలన ఈ గోష్ఠి నేడు విజయవంతగా సాగుతున్నదని ఇందులో పాలుపంచుకొనే అవకాశం కల్గడం తమ అదృష్టమనీ అన్నారు.

సంగీతసాహిత్యగోష్ఠులలో సాగిన చర్చల సారాన్ని శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులవారూ, విద్వాన్ శ్రీ ఆకెళ్ల మల్లికార్జున శర్మగారూ తమ నివేదికలలో సభకు సమర్పించారు. సభలో ముఖ్యాతిథిగా పాల్గొన్న శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు ప్రసంగిస్తూ శాసనస్థసాహిత్యభాగాన్ని జిజ్ఞాసువులకోసం విడిగా ముద్రించడం ఆవశ్యకమన్నారు. శ్రీ ప్రభాకరపరిశోధకమండలివారు, సంపాదకమండలివారు ఈ విషయమై ఇంతవరకూ చేసిన కృషిని శ్లాఘిస్తూ ఈ మహా యజ్ఞంలో దేవస్థానంవారితోపాటు దేశంలోని పండితులందరూ కూడా చేతులు కలిపి సహకరించగలరని ఆశించారు.

సంగీత గోష్ఠీ నిర్వాహానికి సారధ్యం వహించిన విద్వాన్ శ్రీ ఆకెళ్ల మల్లికార్జున శర్మ గారందించిన తమ తుదినివేదికలో ఏకాభిప్రాయానికి వచ్చిన సంగీతజ్ఞుల పరిశీలనను బట్టి అసమగ్రాలుగా లభ్యములైన ఈ రెండు శిలాశాసనఫలకాలలోను గోచరిస్తున్న తాళమాలికాప్రబంధాలలో రెండింటి రాగాల పేర్లు తెలియరాకపోయినా వాటి స్వరరీతిని బట్టి అవి ఇప్పటి గౌళ, మాళవగౌళ అనే రాగాలకు దగ్గరగా వున్నట్లుగా వివరించారు. వీటిలో గౌళరాగంలోని ఏకరాగ తాళమాలిక దశావతారసూళాది కావడం విశేషం. ఇందులో లోపించిన రెండు అవతారాల సాహిత్యభాగాన్ని ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు పూరించగా, విద్వాన్ శ్రీమల్లికార్జున శర్మగారు గౌళరాగంలోనే సంగీతభాగాన్ని పూరించి అసమగ్రమైన ఆ దశావతారసూళాదికి సమగ్రతను చేకూర్చారు. రెండవ రచన మాళగౌళలోసాగిన ఏకరాగతాళమాలిక. అసమగ్రము. మూడవరచన వరాళిరాగంలో వున్న ఏకరాగతాళమాలిక. ఇదీ అసంపూర్ణమే. ఇక నాల్గవ రచన శాసనంలోని స్వరరీతిని బట్టి, బహురాగతాళమాళికగా సంగీతజ్ఞులు గుర్తించారు. ఇదీ అసమగ్రమే. అయినా ధ్రువతాళ గేయఖండాలు నాటరాగంలోనూ, మఠ్యతాళ గేయ రచనలు పాడి రాగంలోనూ, రూపకతాళ గేయరచనలు మాళవగౌళ రాగంలోనూ వున్నట్లుగా గోష్ఠిలో పాల్గొన్న సంగీత విద్వాంసులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ విధంగా సంగీతగోష్ఠి జరపిన విద్వాంసులు 15, 16 శతాబ్దుల నాటి శాసనస్థసంగీతసరస్వతిని జయప్రదంగా ఆవిష్కరించారు.

ఇలాగే ఆచార్య ఆర్. శ్రీహరిగారి నేతృత్వంలో మూడురోజుల పాటు సాగిన సాహిత్యగోష్ఠి డా॥ పి.వి. పరబ్రహ్మశాస్త్రిగారి శాసనపఠనపర్యవేక్షణలో శాసనస్థసాహిత్యలేఖనాన్ని నిశితంగానూ, నిపుణంగానూ పరిశీలించారు. ఈ విషయమై ఆ యిరువురు విద్వాంసులపక్షాన సంగీతసాహిత్య విద్యావిశారదులు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులవారు తమ తుదినివేదికను సమర్పించారు. ఇందులోని భాష, వ్యాకరణము, సంబుద్ధులు, సమాసచాలనము, యతులు, ప్రాసలు, గతులు, గమకాలు, లుప్తభాగాలు, లేఖనదోషాలు, అన్వయాలు అర్థాలూ మొదలైన విషయాలన్నిటిని మండలి నిశితంగా పరిశీలించి సాధ్యమైనంత వరకూ శాసనపాఠానికి సన్నిహితంగా వుండే తీరుగానే పరిష్కార సూచనలు చేసినట్లు చెపుతూ చమత్కారంగా మహాభారతసమరం పద్దెనిమిదిరోజులపాటు జరిగినట్లే ఈ సాహిత్యగోష్ఠికూడా పద్దెనిమి గంటలపాటు జగద్ధితంగా జరిగి ఫలప్రదమైన దన్నారు. చాలాచోట్ల ఏకాభిప్రాయం కుదిరినా అసలు అర్థంకాని ఒకటి రెండుతావుల మొగమాటమిలేకుండా ప్రశ్నార్థక చిహ్నముంచారే గానీ ఎక్కడా శాసనపాఠాన్ని అతిక్రమించి పరిష్కరించే సాహసం చేయలేదు. ఉదా:- "వినయగుణార్థితభార్గవ" - "గుణా(న్వి)త' అని యతికోసం చెన్నైన చిన్నమార్పు. ఇలాంటిదే 'అయుగవృషాధివచోవన - అయుగ! వృ(తా)ద్యవచోవన' అనే మార్పుకూడా. "శాతిత యతి సంనాహిత - తత గుణ .... ఇచిత" - ప్రాసపూర్వాక్షరనియతిని పాటిస్తూ "(ఆ) తతగుణ(జాలా)ంచిత" గా చేసిన మార్పు కూర్పు సరసంగా వున్నవి.

"పరిరంభణపాకారుణ......................", ('చరణానతసంతారణ') పాదపూరణకు.

"నవవినాయిత సకల కువలయ

భవన తర్కవ (?) భక్త సముదయ" - అర్థము కాని చోట ప్రశ్నార్థక చిహ్నాముంచడానికి.

కనుక సంగీతసాహిత్యవిషయాలు రెండింటా శాసనపరిష్కరణం మాతృకకు సన్నిహితంగా సరసంగా సాగినట్లే భావించవలెను.

అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్న పండితమండలిని, సంపాదకమండలివారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంలోనే ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారిని వారి 69వ జన్మదినసందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు పక్షాన డా॥ మేడసాని మోహన్ గారు ప్రత్యేకంగా సత్కరించి శుభాభినందనలు అందించారు. ప్రామాణికపరిశోధన కావించిన ప్రభాకరుల తనయులైన ఆనందమూర్తిగారిని ప్రభాకరుల ప్రియశిష్యులైన శ్రీ అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులవారి చేతుల మీదుగా సత్కరింపజేయడం విశేషం.

ఈ "ప్రథమోపలబ్ధస్వరసహితసంకీర్తనశిలాశాసనాల" మీద సాగిన ఈ మూడు రోజుల గోష్ఠీకార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానంవారి పబ్లికేషన్సు కమిటీవారి సహాయసహకారాలతోనూ, ప్రభాకరపరిశోధకమండలి, హైదరాబాదు వారి శ్రద్ధాసక్తుల వల్లనూ, రాష్ట్ర, కేంద్ర పురాతత్త్వశాఖ వారి సౌజన్యం మూలంగానూ విజయవంతంగా ముగియడమే కాక ఈ దిశలో భావి పరిశోధనలకు క్రొత్తబాటలు కూడా తీర్చినట్లైనదని విజ్ఞులు భావిస్తున్నారు.

అనుబంధము 9

మన ప్రాచీన సంగీత గ్రంథాలు – పెదతిరుమలాచార్యుని ఝొంబడ ప్రబంధాలు

శ్రీ తాళ్లపాక పెదతిరుమలాచార్యులు పాడిన "ఝొంబడ ప్రబంధ" రచనలొకటి రెండు నేడు క్రొత్తగా లభించినవి. అవీ స్వరసహితంగా లభించడం మరీ విశేషం. తిరుమల-తిరుపతులలో లభించిన "ప్రథమస్వరసహితసంకీర్తనశిలాశాసనఫలకా"లలో ధాతుమాతుప్రయోగసహితములై లభించిన సంస్కృసూళాదిరచనలు తాళ్లపాకవారి రచనలు కాదగునేమో అన్న దృష్టితో పరిశీలిస్తున్న సమయాన తంజావూరు సరస్వతీమహలు గ్రంథాలయంలోని ప్రాచీన సంగీతతాళపత్రగ్రంథాలలో ఇవి బయలుపడడం స్వామివారి దివ్యసంకల్పం నిర్వాహం చెందడానికీ, తాళ్లపాక కవుల సంకీర్తనరచనా మాహాత్మ్యం ఆవిష్కృతమై జగద్విదితం కావడానికీ, పితృపాదులైన ప్రభాకరగురుదేవుల ఆశయాలు ఫలించడానికీ నిదర్శనంగా భావిస్తున్నాను. ఈ అపూర్వావిష్కృతికి నేను నిమిత్తకారకుడను కావడం నా సుకృతం.

రాజాస్థానాలలో వర్తిల్లి 'నరపరం'గా గేయప్రబంధాలనల్లిన 'రాయబయకారు'ల పేర్లు విన్నామేగాని దేవస్థానంలో స్వామినంటిపట్టుకొని 'దేవపరం'గా సంకీర్తనపదకవితలల్లిన 'దేవబయకారు'లను గూర్చి మనకంతగా పూర్వం తెలియరాలేదు. పదకవితాపితామహుడనిపించుకొనిన శ్రీతాళ్లపాక అన్నమాచార్యులు అంతకుపూర్వపు వచనసంకీర్తనకవితాపద్ధతిని పదకవితాపద్ధతిగా తీర్చిదిద్దిన ప్రథమవాగ్గేయకారుడనీ, ఆయన శ్రీవేంకటేశ్వరస్వామి కంకితంగా 32000 పదాలకు పైగా పాడుకొన్నాడనీ, ఆ మార్గాన్నే అనుసరించి పుత్రుడు శ్రీ తాళ్లపాక పెదతిరుమలాచార్యులూ, పౌత్రుడు శ్రీచినతిరుమలాచార్యులు పదాలుచెప్పినారనీ కీ॥శే॥ పితృపాదులు శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించి ప్రకటించిన 'అన్నమాచార్య చరిత్ర' ద్విపద ఆధారంగానూ, దానికి వారు వ్రాసిన గొప్ప పీఠిక మూలంగానూ ఆ తరువాతి కాలపు పరిశోధనల మూలంగానూ లోకానికి విస్పష్టంగా విదితమైనది.

తాళ్లపాకకవుల సంకీర్తనపదకవితలలోని సాహిత్యస్వరూపం వ్యక్తమైనట్లుగా అప్పటి వారి సంగీతస్వరూపం మనకింతకు పూర్వం ఏమీ తెలియరాలేదు.

స్వామికృపవలన 1949లోనే శ్రీప్రభాకరశాస్త్రిగారి పర్యవేక్షణలో, వారిప్రేరణతో, వారి శిష్యులైన శ్రీ ఏ.వి. శ్రీనివాసాచార్యులవారి పరిశీలనలో బహిర్గతములైన "ప్రథమోపలబ్ధస్వరసహితసంకీర్తనశిలాశాసనఫలకా"లలోని ధాతుమాతుప్రయుక్తములైన వాగ్గేయరచనల సంపూర్ణస్వరూపం 50 ఏళ్ల తర్వాత ఈనాడు మనకు సువ్యక్తంగా తెలియవస్తున్నది. పండితులు, పరిశోధకులు, సంగీతవిద్వాంసులు, లిపిశాస్త్రవేత్తలు సమిష్టిగాకూడి కావించిన కృషి విద్వద్గోష్ఠిలో చర్చింపబడి గ్రంథరూపాన తిరుమల తిరుపతి దేవస్థానము వారి సహకారంతో అతిత్వరంలో అచ్చుపడి, 15-16 శతాబ్దులనాటి సంగీతసాహిత్యసరస్వతిని ఆవిష్కరించనున్నది.

స్వామివారికృపావిశేషమెట్టిదోగానీ ఈ విషయమై నేను తంజావూరు సరస్వతీమహలులోని ప్రాచీనసంగీతరచనలున్న తాళపత్రగ్రంథాల మైక్రోఫిల్ములు పరిశీలిస్తుండగా ఆనాటి తాళ్లపాకకవుల స్వరసహితగేయప్రబంధాల ఉనికిని గూర్చిన పరిజ్ఞానం మరిన్ని స్పష్టరేఖలతో దృగ్గోచరం కాసాగింది. ఈ పరిశోధనలో చూచేకొద్దీ ముందుముందు మరెన్ని విశేషాలు వెల్లడి కానున్నవోకానీ ప్రస్తుతానికి గోచరించిన ఒకటి రెండు అంశాలనే పరితోషం పట్టలేక పత్రికాముఖానవెల్లడిస్తున్నాను.

శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు పదకవితారచనలకు పరికల్పకుడైతే, ఆయన తనయుడు పెదతిరుమలాచార్యులు వాటిని తన రచనలతో పాటుగా పోషించి ఆవారసత్వాన్ని నిలిపిన మహాపురుషుడు. అలాగే తన రచనలతోపాటే తండ్రితాతల వాగ్గేయరచనలను కూడా నిలుపరించి, ప్రచారానికి తెచ్చి, దాక్షిణాత్యభజనసంప్రదాయపద్ధతికి రూపకల్పనచేసి, సంగీతసంప్రదాయప్రదర్శినీకర్త చేత కీర్తితుడైన మహనీయుడు

చినతిరుమలాచార్యుడు. ఇలా మన తెలుగు పదకవిత్రయం వారు కావించిన సంగీతసాహిత్యసేవ ప్రపంచవిఖ్యాతినందుకొనే సమయమాసన్నమైనట్లున్నది.

1998 నవంబరు 16-19 తేదీలలో హైదరాబాదు జి.ఓ.ఎం.ఎల్‌లోని మైక్రోఫిల్ముల్లో ఒక నాల్గింటిని అరువుతీసుకొని ఆర్కైవ్సువారి రీడర్‌మీద చదువుతూ వాటిల్లో అక్కడక్కడా ఏవో కొన్నికొన్ని రచనల వివరాలను పంక్తులను కాపీ చేసుకొని వచ్చాను. తొందరలో అలా వ్రాసుకున్న నాచేతివ్రాతలో ఒకచోట "తాఅంతాకలకంణయ" అని వున్న వ్రాతతీరును గమనించి, పరిశీలనార్థం తిరిగీ అవే ఫిల్ములు చూడాలనిపించి 23వ తేదీన వెళ్లి చూద్దునుగదా స్పష్టంగా స్వరసహితంగా వున్న ఆ పంక్తుల్లో "అఅఅలౖమెఎఎలూౖమంగఅస్త్రీౖవెంకటెఎశౖతాఅంళం-పఅకంణయౖ నంంంంందనవూౖతిరుమల గురుౖవెంకటబఇకరుౖవరఅఅఅఅదుయౖ....." వగైరా లుండడం గుర్తించి, ఆహా స్వామివారి కృపావిశేషమేకదా అన్న కృతజ్ఞతాభావంతో ఆ పాటనంతా ఉన్నదున్నట్లు చూచి వ్రాసుకొన్నాను. ఆ ఆనందంతో ఇక ఆ ఫిల్మును రీడర్‌నుండి తీసివేసే యత్నంలో ముందుకి త్రిప్పుతుండగా 'అంతేనా? ఇంకాచూడు !' అన్నట్లుగా నాచెయ్యి ఆగినచోట మీది పంక్తిలో "ఆళాపచారి" అనేమాట కనబడింది. 'అరె ఇది ఇదివరకు నేనెరిగినమాటలాగానే వున్నదే! (నాసిద్ధాంతవ్యాసంలో పేర్కొన్నాను)' అన్న స్ఫురణ కలిగి దిగువ పంక్తులలో చూడగా తాళ్లపాక పెదతిరుమలాచార్యులదే మరొక రచన గోచరించింది. ఇనుమడించిన పరితోషంతో అదీ కాపీ చేసుకొన్నాను. మరికొంత ముందుకుపోయి చూడగా వెనుకటి మొదటిపాటే తిరిగీ పునరుక్తమై కానవచ్చింది. అప్పటికే ఆఫీసుమూసేవేళ కాగా ఆనాటికాపని ఆపి ఇంటికి వచ్చి మిత్రులకీ విషయం తెలిపాను. వెంటనే ఆంధ్రప్రభమిత్రులకీ విషయం ఫోనులో చెప్పి, ఈ వ్యాసాన్ని వ్రాయడానికారంభించాను. ఇదంతా నాకృషి, నాయోగ్యత అనికాక గురుకృప, వేంకాస్వామివారి అనుగ్రహము అనితోచి పాఠకులకు ఈ కథను కాస్త వివరించి చెప్పాలనిపించింది. అందుకే ఈ ముందుమాటలతో శ్రీతాళ్లపాక పెదతిరుమలాచార్యులవారి ఆ రెండు ఝొంబడ ప్రబంధాలను ఇప్పుడు ప్రకటిస్తున్నాను.

వీటిల్లో ఇప్పటికి తెలియవస్తున్న సరిక్రొత్త విశేషాలివీ :- 1) తాళ్లపాక పెదతిరుమలాచార్యులకున్న మరికొన్ని బిరుదులతో పాటు "వెంకటబయకారుడు", "దేవబయకారుడు", "తోడరమల్లు" అనే బిరుదులు కూడా వున్నవి. ఈ విషయం తిరుపతిలో మనకు లభించిన తామ్రపత్రరచనల్లో గుర్తింపవీలుకాలేదు. కాని తాళ్లపాక చిన్నన్న తన అష్టమహిషీకల్యాణం ద్విపదల్లో "అరసి సాళగము రాయములేర్పరించి మార్గదేశికి తాళమానంబు వింతమార్గంబులైయొప్ప....డాలుగా గాణతోడరమల్లుడిట్లు వేణుగానంబు గావించె" అన్న పంక్తులు చదివి ఆనాడు దాని అర్థం ఆళియరామరాజు ఆస్థానంలోని రాయబయకారుడూ; తోడరమల్ల బిరుదాంచితుడూ; తాళ్లపాకవారికీ అచ్యుతదేవరాయలకూ సన్నిహితుడూ; స్వరమేళకళానిధికర్తా అయిన బయకారరామామాత్యుని పరోక్షంగా స్మరించే విషయమనుకొన్నానే గానీ అది తన తండ్రిని గూర్చి సస్మరణకూడాకాదగునుసుమా అని ఇప్పుడర్థమవుతున్నది. ఈ దృష్టితో తిరిగీ వారి ఆయా రచనలన్నీ పరిశీలించవలసి వున్నది. రామయామాత్యుడు 'రాయబయకారు'డుకాగా పెదతిరుమలాచార్యులు 'దేవబయకారుడు". ఇప్పటివరకు తోడరమల్ల బిరుదుగల కల్లినాథుడు (1423-1446) మొదటి రాయబయకారుడనీ, తోడరమల్ల బిరుదున్న బండారు లక్ష్మీనారాయణుడు (1500-1550) రెండవ బయకారుడనీ పరిశోధకుల తలంపు. కాని ఇప్పుడు 'రాయబయకారు'లకు ప్రతిగా 'దేవబయకార'బిరుదాంచితులలో తాళ్లపాక పెదతిరుమలాచార్యులే ప్రథములని తెలియవస్తున్నది. (మరి అన్నమాచార్యులవారికీ, ఆకాలపుమరికొందరు వాగ్గేయకారులకూ కూడా ఈ బిరుదు వున్నట్లు అనంతరకాలంలో గుర్తింపబడితే వారూ "(ప్రథమ)దేవబయకార"బిరుదాంచితులని చెప్పడానికి సాక్ష్యం లభించినట్లవుతుంది). అంతేకాదు పెదతిరుమలాచార్యులకు "వెంకటబయకారు"డని కూడా సార్థకమైన బిరుదున్నట్లు ఇప్పుడు దొరికిన మొదటిపాట అందిస్తున్న సమాచారము. (ఇలాగే 'అహోబలనాథబయకారు' లొకరున్నట్లు తంజావూరు తాళపత్రాల్లో కానవస్తున్నది. ఇవన్నీ పరిశీలింపవలసిన అంశాలే.) తాళ్లపాక పదకవిత్రయం వారు "వెంకట" ముద్రతోనే తమ సంకీర్తన పదరచనలన్నీ చేశారు. ఇక ఆ మాటకు ముందు వెనుకల చేర్చిన తిరు, శ్రీ - ఈశ్వర, పతి, గిరి, నాథ మొదలైనవన్నీ పూర్వాపరాల్లో సంధించిన అనుబంధాలే. జాగ్రత్తగా పరిశీలించి చూడగా తాళ్లపాకవారి రేకుల్లో వున్న సంకీర్తనల్లో సగానికి పైగా అన్నమాచార్యులవారి రచనలు 'తిరు/శ్రీ-వేంకటేశ' ముద్రతో వున్నవి. అలాగే 'అలమేల్మంగా (సహిత) శ్రీ వేంకటేశ్వర' ముద్రతో పెదతిరుమలాచార్యులవీ, 'వేంకటనాథ' ముద్రతో చిన తిరుమలాచార్యులవీ ఉన్నట్లు గ్రహించగలము. ఇది ప్రాధాన్యవివక్ష కాగా "వెంకట" ముద్రమాత్రమే మూలము. అదేవారి ముద్రలోని మూలమంత్రము.

2) పెదతిరుమలాచార్యులకే 'తిరుమలగురు'డని ప్రసిద్ధి (చూ. నా రచన 'తాళ్లపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు' - 1974. పు. 467, 472.) "శ్రీవేంకటేశేన సరోజజాతా సేయం సరోజాసనలాలనీయా ఇతీవ నిత్యం హృదయారవిందే నివేశితా మాం కమలాలయావ్యాత్॥ ఆసీదాసేతునీహారగిరివిఖ్యాతనామవాన్ తాళ్లపాకాన్నయాచార్యః వేంకటేశపదాంచితః తతోభవః త్తిరుమలగురు ర్గురుసమానధీః" (సుధానిధివ్యాఖ్య).

3) ఈ పాటల్లోని "తాళపాకంణయ" అన్నమాచార్యులవారే. భాషలో సంధివశాన తాళ్లపాక అన్నమయ్య - "కన్నమయ్య"గా స్ఫురించడం చేత కాబోలు వెనుక (1950) కన్నడ గురురాజచరిత్ర పీఠకాకర్త అన్నమయ్యను కన్నమయ్యగా భ్రమించి పేర్కొన్న విషయాన్ని 'తాళ్లపాకకవుల పదకవితలు' అనే నాగ్రంథంలో (పు. 555) ప్రస్తావించాను. ఇక్కడ ఆ భ్రమకు తావులేదు.

4) ఈ రచనలు లక్షణ(?) ప్రబంధములు అనదగినవేమో సంగీతజ్ఞులు వివరింపదగుదురు. గీతములు అనే వాగ్గేయరచనలను గురించి వ్రాస్తూ సంగీతసంప్రదాయప్రదర్శినిలో సుబ్బరామదీక్షితులవారు ఇలా అన్నారు - "గీతంబుల మాతువులు సంస్కృతాభాసమైన ప్రాకృతాది పదములును, ఆభోగఖండ మాతువులలో అర్థములేని అఅ, ఇయ్య, తియ్య, అంవో అరె యను శబ్దములును ఉండవలెను." వీటిల్లో ఇలాటివి కొన్ని వున్నవి. 'దేవపర' మైన ఈ గీతాలలో అంకితాంకమైన 'వెంకట'ముద్రతో పాటు 'తాళ్లపాక అన్నయనందను దేవబయకార తోడరమల్ల రచినవె' అని స్వనామముద్రకూడా వున్నది. ఇంకా 'ముందరజావడ', 'ముద్ర', 'ఇది రెండుమార్లు పాడవలెను', వంటి గేయగాన సూచనలున్నవి. వీటిల్లో మరొకటి 'ఆళాపచారి' (రాగాలప్తితో పాడదగిన రచనావిశేషమని అర్థమేమో!). లభించిన ఈ రెండు రచనలూ 'ఝొంబడప్రబంధములు' గానే గుర్తింపబడినవి. ఈ ఝొంబడప్రబంధాలను గూర్చి మా సోదరులు డా॥ రజనీకాంతరావు గారు తమ వాగ్గేయకారచరిత్రలో (పు. 64) ఇలా వ్రాశారు - "చిత్ర, విచిత్రలీల మున్నగు 90 భేదాలు. వీటినింకా రసాలను బట్టి విభజిస్తే 1170 భేదాలు. గద్యజములు, పద్యజములు అనే విభజనం వల్ల 3510 ఝొంబడాలు వస్తాయి." ఆ లక్షణాన్నే వీటిల్లోని "త్రిసహస్రపంచశతభేద ఝొంబడాది ప్రబంధురే"అనే పంక్తి పేర్కొంటున్నది.

తాళ్లపాక పెదతిరుమలాచార్యులుఝొంబడాది ప్రబంధరచనలు (-ఆది అనడం చేత మరికొన్ని ప్రబంధాలను కూడా) చేసినట్లు మనకింతవరకు తెలియరాకపోవడం మన దురదృష్టమే. దీనికి కాలమహిమ సగం కారణమైతే మన అశ్రద్ధ మరోసగం కారణమవుతున్నది. తంజావూరులోని ఈ ప్రాచీనలేఖనాలు మనకావిషయాన్ని ప్రదర్శించి, ఇలా ఇంకా ఎన్ని వున్నవో ప్రాచీనసంగీతతాళపత్రగ్రంథాలన్నీ జాగ్రత్తగా పరిశీలించి చూడవలసినవే సుమా అని హెచ్చరిస్తున్నవి. ఈ రెంటిలోని ఒక ప్రబంధం దశావతారవర్ణనం గలది. ఇలాగే తిరుపతిలోని స్వరసహిత సంకీర్తన శిలాఫలకాలలోనూ దశావతారసూళాది ఒకటి వున్నది.

5) నేను వడివడిగా చూచిన 37, 36, 34, 33 నెంబర్లు గల మైక్రోఫిల్ములలో ఇవేకాక ఇంకా ఎన్నెన్నో ఎందరెందరివో, ఎన్నెన్ని ముద్రలు గలవో ప్రబంధరచనావిశేషాలున్నవి. ఉదాహరణకు - పాడిరాగమాతృకా ప్రబంధం, అచ్యుతప్పనాయకుని మీది చిత్రకరణ ప్రబంధం, ఆనందతీర్థాది గురువర్యుల మీద చెప్పిన గీతాలు, మోహనలో సప్తతాళేశ్వర ప్రబంధం, వెంకటమఖి ఉమాతిలకప్రబంధం, అష్టరాగాలసూళాదులు, కైవాడ ప్రబంధాలు, వ్యాసరాయలవారి శ్రీకృష్ణముద్రగల 'కృష్ణకృపాకరా' అనే గీతం. అటతాళతానీకరణం, తంజావూరి అచ్యుత, రఘునాథ భూపాలుర మీది గేయరచనలు, వెంకటమఖిగీతరచనలు, ఓబామాత్యకృతలంబక ప్రబంధం, వారిదే మరో ఉమాతిలకప్రబంధం, శ్రీముష్ణమాదివరాహస్వామివారి మీద లాలి, వైకుంఠేశసూళాదిపదగళు, ఆభేరినామావళి, సూళాదినామావళ్లు, దానద(?) ప్రబంధం, ఆంధ్రదేశి - తోడిరామాయణగీతం, మరో(?) తోడరమల్లు రచించిన కైవాడ ప్రబంధం, అలాగే రూపక ప్రబంధం, విలాస ప్రబంధం, గీతాలు, సూళాదులు, ఝొంబడాలు, ఠాయాలు, తానాలు మొదలైనవెన్నో స్వరసహితంగా వున్నవి. వాగ్గేయకారులలో భండారులక్ష్మీనారాయణ, వ్యాసరాయలు, ఓబామాత్యులు, వేదంమాన్య, కువ్వణ(??) మొదలైన వారి గీతరచనలున్నవి. అక్కడక్కడా క్షేత్రయ్య పదాలూ వున్నవి. నాగరిలిపిలో వ్రాసియున్న 23 తెలుగు శృంగార పదములు కడపట బిలహరి రాగంలో మీనలోచనాంబ మీది కీర్తన మొకటి వెరసి 24 పాటలున్నవి. ఈ ప్రాచీన రచనలన్నిట్లో అధికంగా అచ్చుకానివే ఎక్కువ వున్నవి. ఇప్పుడు ప్రకటిస్తున్న రెండు పాటలే కాకుండా వీటిల్లో మరికొన్ని కూడా పెదతిరుమలాచార్యుల రచనలు కావచ్చునేమో సావధానంగా అన్నీ పరిశీలించి చూడవలసి వున్నది. ఎందుకంటే ఇలాటివే మరెన్నో ఝొంబడప్రబంధాలు గుత్తులుగుత్తులుగా వున్నవి. సమర్థులైనపెద్దలు, ఆసక్తి కలిగిన యువవిద్యార్థులు ఇలాటి విషయాలలో శ్రద్ధ వహించగలరని ఆశిస్తాను. నా ఈ రచన వారికి ప్రేరకమగునుగాకని ప్రార్థన.

చివరగా మరోమాట. అసమగ్రంగా ప్రాసఘటితం కాకుండా, రెండు పాదాలు మాత్రమే లభించిన ఈ క్రింది స్వరసహిత సాహిత్య పాదాలు తాళ్లపాక అన్నమాచార్యులవారు అహోబిలంలోని నవనారసింహుల మీద పాడుకొన్న సుప్రసిద్ధ సంకీర్తనమగునేమో అని తోచినది. ఇంకా పరిశీలించవలెను.

'నవనారసింహనమోనమో
భవనాశితీర అహోబలనారసింహా॥' 5-278 (అన్నమాచార్యుల రచన)

మైక్రోఫిల్ము సంఖ్య 34లోని పంక్తులివి మీది రచనగానో దాని రూపాంతరంగానో తలపదగినవి.

"బలహంస॥ ఖండిక ఝంప॥

స రి పా ప మ రీ మ । గ రి । సా స ని ప ధ ధ సా స ।

భ వ నా శి తి ఇ ర । ని ల । యా న మొ ఒ ప్ర హ లా ద ।

స రి పప ద ప ప ని పా ప । మ గరి సా

వ ర దా హో బ ల న అ ర । సిం హా ఆ ॥

ఇలాగే ఈ తాళపత్రసంచయంలోని "మందరగిరిధరమధుసూదనా" అనే శుద్ధధన్యాసి - రూపకతాళ గీతం దాదాపు అదే పల్లవిగల "మందరధరమధుసూదనా" (కురంజి రాగం......1-267) అనే అన్నమాచార్య కీర్తనను పోలినదే.

ఇలా ఎందరెందరివో ఎన్నో రచనలున్న ఈ తంజావూరి తాళపత్ర సంగీతగ్రంథాలలో పదకవితాపితామహుని రచనలు లేకుండునా అనే చూపుతో చూడడం చాలా అవసరం. దానికి పెదతిరుమలాచార్యుల రచనలివి రెండూ తగిన ప్రేరణ కలిగించగలవని నా విశ్వాసము.

ఈ వ్యాసాన్ని 28 నవంబరు 98 లో ఈవార్త రిపోర్టు అవుతున్నప్పుడే ఎడిటరు శ్రీ వాసుదేవ దీక్షితులుగారి కందించాను. వ్యాసాంశం కన్నా వార్తగా మొదటిపేజీలో రిపోర్ట్ అయినప్పుడే విషయం హైలైట్ అవుతుందని వారు భావించి అలాచేశారు. ఆ తర్వాత ఈ మధ్యనే తంజావూరు మైక్రోఫిల్ములలో ముఖ్యములైనవాటిని కొన్ని కాపీ చేయించుకొన్నాను. వాటి పరిశీలనకు, పరిష్కరణకు ప్రణాళిక సిద్ధమవుతున్నది. ఇంతవరకు లోకమెరుగని ఆంధ్రకర్ణాటకవాగ్గేయకారుల స్వరసహితరచనలు రచయితలపేర్లు ఎన్నో మనకందువెల్లడి కానున్నవి. ఇంతవరకు ఎట్టి పరిశీలనకు నోచుకోని ఈ తాళపత్రరచనల ప్రాముఖ్యాన్ని ప్రదర్శించడానికి మచ్చునకివి రెండు మూడు పాటలు ప్రకటిస్తున్నాను.

త్రిఖండ గీతం (తివుడ)

(ఆకులు 54-57) తంజావూరు తాళపత్ర ప్రతి

ని స రి మ ప ద ప ప మ రి మ ప ప మ రి స । రి మా రి స రి స రి

మ అ ధ వ అ మ ధు సు ఉ ద న అ ము కు ం ద । ము రా రి[1] ఇ ము ర హ

స రి స స ని ప । ద ద ప ద స స స రి స రి । రి మ ప ద ప మ ।

వ ం ం ం ం ద్య । క అ మ ర అ అ జి ణ ం త । అ అ అ అ అ అ ।

రి ప మ రి స । ని స రి స ని ప ద ప ద ప మ రి స ॥ **(అంతరం)** ॥

అ అ అ అ అ[2] । క వు శి క అ ము ని య జ్ఞ ర అ క్ష క ॥ **అంతరం** ॥

ద ద ప ప ద ప ప మ రి । మ మ ప ప ని స రి ప ప మ మ రి స ।

కృ ష్ణ కృ ప అ అ క ర అ । న రె రె ఎ య ణ అ న ర క అం త క ।

ప ని సా ప ని స రి

వ అ సూ దె ఎ ఎ వ

---

1. మాధవ! మధుసూదన ! ముకుంద! మురారీ !

2. (?)

స స రి । మ ప ద ద ప మ రి । ప ప ప ప మ రి స । రి స ని ।
అ అ అ । వ అ స వ అ అ ది । వ ం ద్య చ ర అ అ । ణ అ అ ।
ప స స స స స స । రి స స రి । రిం మా ప మ రి స ॥ (ప్రయోగం)॥
ద అ మొ ఒ ద ర అ । ద అ అ న । వం తా క అ అ అ[3] ॥ ప్రయోగం ॥
రి స రి స స ని ప
ఇ య ఇ య ఇ య ఇ

మ ద ద ద ప మ రి । ప మ రి ప ప ప ప ద ద ప ।
య అ ఇ య ఇ య ఇ । య ఇ య అ ఇ య ఇ య ఇ య ।
స స స స రి రి స । ని ప రి మ ద ప । దా ద ప ప ప మ ।
అ ఇ య ఇ య ఇ య । అ ఇ య ఇ య య । ఇ య్య ఇ య ఇ య ।
రి మ ప ద ప ప ।
ఎ ఎ ఎ ఎ ఎ ఎ ।

ద ద ప ద ప ప ప మ । రి పా మ రి మ । ప మ రి స ।
ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ । ఎ ఏ ఎ ఎ ఎ । ఎ ఎ ఎ ఎ ।
రి స స రి స . స రి స ని ద । ద ద ప మ । రి మ ద ద ప మ రి
ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ । ఎ ఎ ఎ ఎ । అ అ అ అ అ అ అ
స స స స
అ అ అ అ

ప ద మ । రి ప మ । రి మ ప । ద ద ద ప । ని సా ని ప ద
అ అ అ । అ అ అ । అ అ అ । అ అ అ అ । చ ణు వు వు ఉ
ప ప మ రిమ ప । ద పా మ రి ప మ రి ప మరి స ని ప ॥ (ముద్ర) ॥
ఉ ఉ ర మ ల్లు । మ దగ జ క ం ం ం ం ఠీ ఇ ర వ[4] ॥ కృష్ణముద్ర ॥

దా ప మ రి ప ప పా । ద ప ప గ ప మ రి । ద ప మ రి రి ప ।

స్వా మి పు ష్క ర అ ణీ । తి ఇ ర ని వ అ స । శ్రీ ఇ వె ం క ట ।
ప ప మ రి స । రి స రి స స ని ప । ద ప ద । ద ని స రి ।
ం న అ అ ద । స క ళ లో ఒ ఒ ఒ । ఒ ఒ క । న అ య క ।
మ ప ద ప మ । రి ప ప మ రి రి స ని ప ॥ (కృష్ణకృప) ॥
ర మ అ అ అ । అ ణ న మొ ఒ న మొ ఒ ఒ[5] ॥ కృష్ణకృప ॥

---

3. కౌశికమునియజ్ఞరక్షక ! కృష్ణ! కృపాకరా! నారాయణ! నకరాంతక! వాసుదేవ ! వాసవాదివందితచరణా! దామోదరా! దానవాంతకా !
4. చాణూరమల్ల మదగజకంఠీరవా !
5. స్వామి పుష్కరిణీతీరవాస! శ్రీవేంకటనాథా! సకలలోకనాయక రమణ! నమోనమో!
(ఇందలి 'కృష్ణముద్ర'ను బట్టి ఇది వ్యాసరాయలవారి గీతరచన కాదగునని భావన. "వెంకటనాథ" ముద్ర తాళ్లపాక చినతిరుమలాచార్యుల (గేయ ఉన్నది)దే కాని ఇది వారిది కాకపోవచ్చును.)

ఛాయాగౌళ । అటతాళం

రి రి స ని సా రి స । సా రి రి స ని । దా ని సా ।
హ ం స అ కం స అ । భం జ న అ అ । కా ళి యా ।
ధ ని సా స ని సా దద ప ।
మ ర దం ను ఉ రెఎ ఏ రె[1] ।

మా ప ప ద ద ని సా । రి గ రి గ మా గ స । రి స ని సా ।
ఆ ఇ య ఇ య ఇ య । శ క అ అ ట అ అ । పు ఉ త నా ।
రి మ మ ప ప ద స మ గ సా ।
త్ర ణ అ అ అ అ వ త్ర అ ఆ[2] ।

॥ ఇది ఇనుమారు ॥

॥ పాడేది ॥

॥జావడ॥ పా పా మ మ పా మ । ప మ మ మ గ రి గ మ్మా ।
రే రే వృ ష భా అ । సు ర బ క అ దె ఎ క్కా ।
ర స్పా రి రి మ మ ప ప ధ ప ।
ది బ్బా అ అ అ అ అ అ అ క ।

మ ప మ ప మం గ సా । రి గ మ రి గ మ । సా పా మ ప ।
నె ఎ ఎ క దైఇ తు దా । న వ అ అ అ అ । సం హా ర క[3] ।
మ మ రీ గ సా రి రి స ని । దా ని సా ॥
గొ ఒ పా ల పా ల కు ఉ ఉ[4] । అ ఇ యా ॥

॥వంచనై॥ మ ప మ ప ధ ని స రి । మ గ రి గ మ ప మ ।
అ ఇ య ఇ య ఇ య ఇ । య ఇ య ఇ య ఇ య ।
మ ప మ ధ ప ప మ గ మ రి గ మ ప ప । ధ పా మా గ సా ॥
అ ఇ య ఇ య ఇ య ఇ య అ అ అ అ అ - అ ఆ రే ఎ రే ॥

॥అంతరి ముద్ర॥ ద ధ ప మా ప ప పమ గ మ । రి రి గ మా గ స ।
న ం ద గో ప కు మా ర క । న వ ని ఈ త అ ।
ధ ధ ప మా పా మ । మ మ గమ రీ గ మా గ స ॥
చొ ఒ ర బృం దా అ । వ న సం చా ర ణుఉ ఉ ఉ ॥

---

1. హంసకంసభంజనా కాళియ మర్దనురే !
2. శకట పూతనాతృణావర్త -
3. రేరే వృషభాసురబకధేనుక డిభకానేకదైత్యదానవసంహారకా !
4. గోపాలబాలకా !

॥జావడ॥ పా పా మ మ పా పా ద ధ నీ సా రి స రి గ మ రి గా మ ప మ ।

రే రే ద శ పం చా క స హ స్రా గొ ఒ పి క మ అ నో అ అ అ[5] ।

ప రీ మ్మ ద ధ ప

కృ ష్ణ ల క్ష్మీ ఇ న

ప మగ మా । రి గ రి గ మ రి గ మ ప ప ధ పా మ (ం) గ స ॥

ర సిం హ్వా[6] । జ య జ య అ అ అ అ అ అ అ ఆ రె ఎ రె ॥

శ్రీరామాయ ॥

మంగళం ॥

\- వేటూరి ఆనందమూర్తి

---

5. దశ, పంచ, ఏక(సహస్ర) గోపికా మనోహరా !

6. ఈ 'కృష్ణలక్ష్మీనరసింహ ముద్ర' ఎవరిదో ?

(ఇలాటి గేయరచనలను వాటి స్వరగతిని బట్టీ, ఛందో రీతినిబట్టీ,పాఠాంతరాలను బట్టీ తగినవిధంగా పరిష్కరించుకోవలసి యున్నది. ఇందలి సంకేతపదాలలో అంతరం; అంతరి; ముద్ర; ప్రయోగం; జావడ; పంచనై (ప్రయోగమునకే పర్యాయనామము), ఇది ఇనుమారు పాడేది మొదలైనవి పరిశీలింపదగినవి.)

అనుబంధము 10

అన్నమయ్య కుమారుడు రచించిన రెండు కీర్తనలు దొరికాయి★

"చారిత్రక ప్రాముఖ్యం గల పెద తిరుమలచార్యులవారి అపురూపమైన పాటలు రెండు కొత్తగా వెలుగుచూశాయి. తంజావూరు సరస్వతీమహ లోని తాళపత్రాల్లో భద్రంగా ఉన్న ఈ పాటలను సుప్రసిద్ధపరిశోధకులు సాహితీమూర్తి శ్రీ వేటూరి ఆనందమూర్తి కనుగొని పరిష్కరించారు. ఇవి రెండూ స్వరయుక్తంగా ఉండటం అన్నిట్లోకీ విశేషం. తెనుగు పదకవిత్రయం అనదగిన తాళ్లపాక అన్నమయ్య, ఆయన పుత్రుడు పె తిరుమలాచార్యుల, పౌత్రుడు చిన తిరుమలాచార్యుల కీర్తనల్లో ఇప్పటిదాకా ఇట్లా స్వరసహితమైనవి లభించలేదు. మొదటిసారిగా స్వరయుక్తమై కీర్తనలు కొన్ని తిరుమల-తిరుపతిలో ఒక సంకీర్తనాశిలాశాసనంలో ఉల్లేఖితమై కనిపిస్తున్నాయి. తత్కర్త ఎవరో ఇవాళ్టిదాకా తెలియరాలే ప్రస్తుతం వేటూరివారి పరిశోధనతో ఆ సస్వరకీర్తనలూ పదకవిత్రయంలోనివారివే అయి ఉంటాయన్న ఊహ బలపడవచ్చు. ఈ కీర్తన 'ఝొంబడ ప్రబంధ' ప్రక్రియలో ఉన్నాయి. ఈ కీర్తనల కర్త పెదతిరుమలాచార్యులు పదిహేనోశతాబ్దానికి (క్రీ.శ. 1458-1554) చెందినవా ఇతడు అన్నమాచార్య రెండవ భార్య అక్కలాంబ ప్రథమసంతానం. అట్లా ప్రస్తుతం లభించిన కృతులు దాదాపు ఐదువందలేండ్ల కిందటివి

'రాజాస్థానాల్లో వర్తిల్లి నరపరంగా గేయప్రబంధాలను అల్లిన 'రాయబయకారు'ల పేర్లు విన్నామే గాని దేవస్థానంలో స్వామిని అంటిపెట్టుక 'దేవపరం'గా సంకీర్తన పదకవితలు అల్లిన 'దేవబయకారు'లను గూర్చి మనకు అంతగా తెలియరాలేదు. కానీ ఇపుడు లభించిన కొత్త పాట దేవబయకారుల ప్రస్తావన కనిపిస్తోంది' అని ఆనందమూర్తి 'ఆంధ్రప్రభ'కు చెప్పారు. 1949లో వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పర్యవేక్షణలో వా అంతేవాసులైన ఏ.వి.శ్రీనివాసాచార్యుల పరిశీలనలో బహిర్గతమైన "ప్రథమోపలబ్ధ స్వరసహిత సంకీర్తన శిలాశాసనా"ల్లోని ధాతుమాతు ప్రయుక్తా వాగ్గేయరచనల సంపూర్ణస్వరూపం 50 ఏళ్ళ తర్వాత ఇపుడు సువ్యక్తమయింది. ఇపుడు వేటూరివారికి లభించిన కీర్తనల మూలంగా కూడ ధాతుమాతుప్రయుక్తాలైన తాళ్ళపాకవారిసాహిత్యం వ్యక్తమవుతోంది.

తాళ్ళపాక అన్నమయ్య పదకవితారచనలకు పరికల్పకుడైతే ఆయన పుత్రుడు పెదతిరుమలాచార్యుడు వాటిని పోషించి ఆ వారసత్వా నిలిపినవాడు. చినతిరుమలాచార్యుడు తండ్రీతాతల వాగ్గేయరచనలను ప్రచారానికి తెచ్చి దాక్షిణాత్యభజనసంప్రదాయపద్ధతికి రూపకల్పన చేసినవా ఇపుడు ఆనందమూర్తిగారికి తాళపత్రాలలో వీరి పదకవితలకు సంబంధించిన విలువైన సమాచారం ఉపలబ్ధమైంది. హైదరాబాద్‌లో ప్రభుత్వప్రాచ్యలిఖితప్రతుల గ్రంథాలయంలో తాళపత్రాల మైక్రోఫిల్ములను పరిశీలిస్తుండగా వేటూరివారికి ఈ పాటలు చిక్కాయి.

తాళ్ళపాక పెదతిరుమలాచార్యులకు మరికొన్ని బిరుదులతో పాటు "దేవబయకారుడు", "తోడరమల్ల" అనే బిరుదులు కూడా ఉన్నాయ ఇపుడు కొత్తగా దొరికిన పాటల వల్ల తెలుస్తుంది. "దేవబయకార" శబ్దం పెదతిరుమలాచార్యుల విషయంలో ప్రయుక్తమవటం వల్ల అట్లా బిరుదే అన్నమయకూ ఉండి ఉంటే అతడు "ప్రప్రథమ దేవబయకారుడు" అవుతాడు. ఇంకోవైపున పెదతిరుమలాచార్యులకు "వెంకటబయకా డనే బిరుదు కూడా ఉందని ఇపుడు దొరికిన రెండో పాట అందించే సమాచారం. తాళ్ళపాక పదకవిత్రయంవారు 'వెంకట' ముద్రతోనే త సంకీర్తనారచనలన్నీ చేశారు. ఇపుడు లభించిన కీర్తనల వల్ల అది మరింత ధ్రువపడుతుంది. పెదతిరుమలాచార్యులవారు "తిరుమలగురుడు ప్రసిద్ధులు. ఇది కూడా ప్రస్తుతం దొరికిన పాటలో ఉంది. అలమేల్మంగా(సహిత)శ్రీవేంకటేశ్వర ముద్రతో చేసిన రచనలు పెదతిరుమలాచార్యు ఆ ముద్ర కూడా ఈ పాటలో కనిపిస్తుంది. ఈ రెండింటిలోని ఒక పాటలో "తాళపాకంణయ" అన్న సంజ్ఞ అన్నమాచార్యులవారిదే ఆనందమూర్తిగారు వివరించారు. వీటిని లక్షణ(ప్రబంధా)లని అనవచ్చునేమో సంగీతజ్ఞులు పరిశీలించాలని ఆయన సూచించారు. మొత్త 3510 ఝొంబడ భేదాలు ఉన్నాయన్న విషయం "త్రిసహస్రపంచశతభేద ఝొంబడాది ప్రబంధురే" అన్న పంక్తి వల్ల ధ్రువపడుతోందని ఆయ

★ చూ. "ఆంధ్రప్రభ ప్రతినిధి" చూ. ఆంధ్రప్రభదినపత్రిక శనివారం 28 నవంబరు, 1998

విశ్లేషించారు. 'పెదతిరుమలాచార్యులు ఝొంబడాదిప్రబంధరచనలు చేసినట్లు మనకి ఇంతదాకా తెలియకపోవటం దురదృష్టమే'అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వెలుగుచూసిన పాటల్లో ఒకటి దశావతారవర్ణనం గలదని ఆనందమూర్తి వివరించారు.

ఇంకా తాను చూసిన 37,36,34,33 నెంబర్లుగల మైక్రోఫిల్ములలో మరిన్ని ప్రబంధరచనావిశేషాలున్నాయని ఆయన చెప్పారు. వీటిల్లో అసమగ్రంగా ప్రాసఘటితం కాకుండా రెండు పాదాలు మాత్రమే లభించిన స్వరసహితసాహిత్యపాదాలు అన్నమయ అహోబిలంలోని నవనారసింహుల మీద పాడుకున్న సంకీర్తన కావచ్చునేమో నని ఆయన అభిప్రాయపడ్డారు. "నవనారసింహా నమోనమో / భవనాశితీర అహోబల నారసింహా" అన్నది ఆ కీర్తన అయితే ప్రస్తుతం లభించిన మైక్రోఫిల్ములో "భవనాశితిఇర/నిల/యా నమ ఒ ప్రహలాద/వరదాహోబల న అర/సింహ ఆ" అన్న పంక్తి స్వరసహితంగా కనిపిస్తున్నదని ఆనందమూర్తి వెల్లడించారు. ఈ కీర్తనలను నాయకరాజుల కాలంవాడైన రామాభట్ల రాఘవయ్య ఒక చోటి నుంచి ఎత్తిరాసుకుంటే దాని నుంచి మరొకరు ఇంకో ప్రతి తయారు చేసుకున్నారు. ఆ ప్రతి నుండే ఆనందమూర్తికి ఇవి లభించాయి. ఎన్నో రచనలున్న ఈ తంజావూరి తాళపత్ర సంగీతగ్రంథాలలో అన్నమయ రచనలు కూడా ఉండొచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలావుండగా తిరుమల సస్వర సంగీత శిలాశాసనంపై ఇటీవల ఒక కార్యగోష్ఠి నిర్వహించామనీ ఆ శాసనాన్ని పండిత బృందం పరిష్కరించిందనీ దాన్ని (త్వరలో) టిటిడి అచ్చొత్తిస్తున్నదనీ ఆనందమూర్తి తెలియజేశారు.

పాటల పూర్తిపాఠం దిగువ ఇస్తున్నాం :"

రూపకం ॥

ఝొంబడ ప్రబంధం ॥

(ఆకులు 56-57)

స గ ధ ప మ గ । మ ప ధ ని ధ ని సా । గ రి స ని ద ప ।
జ ల చ ర ధ రు(ర)[1] । మ ం ద ర ధ ర ణా[2] । కి రి తి(వి)గు రు ఉ[3] ।
మ ప ధ ని సా ని ధ ప ।
న ర ప ం చా అ న న[4] ।

ని ధ ప ధ ప ధ । మ ప ధ ని ధ ప । మ ప ధ స ని ధ ।
త్ర ఇ ఇ వి ఇ ఇ । ద్ర(క్ర) ం మ ము వి ఇ । ఇ ఇ ఇ ఇ రు ఉ[5] ।
రి గా స రి ని రి గ రి స ని ధ ।
భి గూ రు లు నం ద న[6] ర వ అ ణు ।

గ రి స ని ధ ప । మ ప మ ప ని ధ మ గ మ గ రి స ।
బ ం ధు ఉ కు ల । ది ఇ ప ణి య య య య య య ఆ అ[7] ।
॥ ఇది రెండు ॥ ముంద్వర ॥
॥ మాఋ్లు ॥ జావడ ॥

సా సా రి గ ప మ పా । ప ధ ప మ గ ప మ గ । రి స ని ధ ।
ఆ రే ము స లి క రూ[8] । త(?)రు గో ఒ పి ం వ రు । రె ఎ రె ఎ[9] ।

---

1. జలచరధర = మత్స్యావతారం, 2. మందరధరణ = కూర్మావతారం, 3. కిరివిగ్రహ = వరాహావతారం, 4. నరపంచానన = నృసింహావతారం, 5. త్రైవిక్రమ = వామనావతారం, 6. వరభృగునందన = భార్గవుడైన పరశురామావతారం, 7. రావణబంధుకులదీపమణి = విభీషణుని కాపాడి అతని కులాన్ని వెలిగించిన రామావతారం, 8. ముసలి = ముసలం ధరించిన బలరామావతారం, 9. వరగోపీవరురేరే = గోపికామనోహరుడైన శ్రీకృష్ణావతారం,

మ ప ధ ని సా ।
స ం ప ం ఙూ ।
స రి స ని ధ ప మ ప । ధ స రి గ మ గ రి స ని ధ ప మ ।
క లి ఇ కి రు ఉ ఉ పు[10] । వి ఇ శ్వే స రి రు న అ ర ణ రె ఎ[11] ।
గ మ ప ద ।
ఇ యు అ అ ।

ని ధ మ గ రి స । స గ స గ మ ప । ని ధ ప మ గ మ ।
ఇ య ఇ య ఇ య । ఇ య ఇ య ఇ య । ఇ య ఇ య ఇ య ।
ప గ గ ప మ గ ।
ఇ య ఇ య ఇ య ।

స గ మ ప ద ప ధ ప సా ం ని ధ ప మ । గ ప మ గ రి స ।
ఇ య ఇ య ఇ య ఇ య ఐ ం ఇ ం వ అ । ఇ య ఇ య ఇ య ।

ని సా రి గా ప మ గ మ పా । ద ధ ని స స గ రి గ మ ప మ గ ।
ఇ యా ఇ యా ఇ య ఇ య రే । ఇ య ఇ య ఇ య ఇ య ఇ య ఇ య ।

ధ ప మ గ రి స ని ధ । ధ ప మ ప । ని ప మ గ రి స ॥
అ అ అ అ అ అ అ అ । అ అ అ అ । ఇ య ఇ య ఇ య ॥
చ(జ)లచర ధరు(ర) మందరధరణా
॥ముద్ర॥

గ రి గా రి స । రి స ని ధ మ ప ధ స రి గ । మ గ రి స ని ధ ।
చ తు రూ ర్ద్ధ స(ర్దశ) । భు వ ం న భి(ధి)ఇ తక రి ఇ ఇ ।[12] అ స మ అ అ న ।

ప మ గ మ ప ధ । స రి స ని ధ ప మ ప । ధ ని ని ధ ప మ గ ।
ప ర ం జొ ఒ తి । జ గ ం న మొ ఒ హ ను । అ ప్ర తి ఇ క మ లు ।

మ గ రి స[14] ॥ ఇది రెండుమాఱ్లు॥ ధ ప మ గ । ప మ గ రిగా ।
ద య అ అ ॥ ముందరజావడ ॥ అ అ అ ల । మె ఎ ఎ లూ ।

గా మ మ పా । మ ప ధప మ గ । మా పం ధా ని స స స స రి ।
మంగ అ (శ్రీ) । వెం క టె ఎ శ । తా అం ళం ప అ క ం ణ య ।

10. కలికిరూపు = కల్కి అవతారం. ఇందు దశావతార సమన్వయము కలదు. 11. విశ్వేశ్వర నారాయణరే, 12. చతుర్దశభువనాధీశ్వరి(?) 13. అసమాన పరంజ్యోతి
14. జగన్మోహన అప్రతికమలోదయ

ని ధ ప మ ప ధ ని సా । ప మ గ రి స ని । ప ధ మ గ స గ మ ప।
ం ం ం ం ం ద ను వూ । తి రు మ ల గు రు । వె ం క ట బై ఇ క రు।

ని ధ (ం) ప మ గ । సా సా స రి స ని ధ ప మ ప ।
ర అ (అ) అ అ దు[15] । తీ రీ(త్రి) స హ అ స్ర ప ం ం చ ।

ని ప ద । మ ప ధ ని ధ ప మ గ । మ ప ద స రి గ ।
త ద శ । భె ఎ ద అ ఝో ం బ డ । అ అ అ అ అ ది ।

ప మ గ రి స ని ధ ప మ । గ మ ప ధ ని ధ మ గ రి స ॥
బ ం ధు రె ఎ ఎ ఎ య అ । ఇ య ఇ య ఇ య ఇ య ఇ య ॥

ంరుద్దస (ర్దశ) భువంన భి ఇత(క)రి ఇ ॥--॥

మాయ మంగళం శ్రీ ॥----॥---॥

మేలుమంగా శ్రీ వేంకటేశ తాళ్లపాక అన్నయనందను తిరుమలగురు వెంకటబయకరవరదు

హస్రపంచశతభేద ఝోంబడాది ప్రబంధురీ.

॥ముద్ర॥లఘు॥ఆళాపచారి॥

(ఆకు 48)

మ మ మ మ మ మ మ గ । మ ప ద పా మా గ రి గ మ ప మా గా రి సా ।
[1]అ నె ఎ ఎ ఎ ఎ ఎ ఎ । ఎ ఎ ఎ ఎ ఏ ఎ ఎ ఎ ఎ ఏ ఎ ఏ ఎ ఏ ।
స ని ని ని ।
ఎ ఎ ఎ ఎ ।

స మ గ మ గ మ గా రి సా ని ద ని స రి స ని ద ని సా ।
వి ల అ అ అ అ ఆ అ నూ ఉ ఉ ఉ ఉ ఉ ఉ ఉ ఉ ఉ ఊ ।

రి ని రి ని మ మ మ మ గ పా మ ప మా గ మ గ గ రి స స ని స ద ప
స వి ఇ ఇ ఇ ఇ ఇ ఇ ఇ మా ఊ ఊ ఉ ఉ ఉ ఉ ఉ ఉ రె ఎ రె ఎ ఎ ।

మ ప మ గ రి స ని సా స । స స ని ని సాం మ మ మ గ రి గ
ఇ య అ ఇ య అ రె ఆ రె । [2]అ ల మె ఎ ల్మం గ అ చె(శ్రీ)అ ప్ర అ
గ రి స ని సా ।
అ అ అ అ ణ ।

మ గ రి గ మ ప । మ ప మ మ । గ రి స ని । స ని ధ ప మ గ॥
న అ అ అ అ అ । య కు శి రి । వె ం క ట । ర అ అ అ అ ఉ॥ఝొంమ

సా స స ని రి రిరి ని మ గ మ ప । రి ప మ మ గ గ రి స ।
[3]తా ళ ప అ కం ణ య న ం ద ను । తి రు మ ల గు రు దె ఉ ।

స ని గా రి స స ని । ని స ని స రి గ మ ప మ గ రి స స ని ధ ప।
బ ఇ కా అ ర తో ఒ । డ ర మ లు ర చి న లె ఝొ మ్మ డ అ ప్ర బ ం ధు।

ని స నిస ద ప మ గ ప ప మ మ మ గ రి స ।
జ గె ఎం మ అ అ యి ది హ అ అ రి రి ఉ ఉ ।

---

1. (??).
2. అలమేల్మంగశ్రీప్రాణనాయక శ్రీవేంకటరాయ ॥
3. తాళ్లపాకన్నయనందను తిరుమలగురు దేవబయకార తోడరమల్లు రచనవె ఝొంబడ ప్రబంధు.. జగన్మోహన ... ??

పరిశిష్టము

1

★The Royal Artist - Mahēndravarman I

Dr. T.N. Ramachandran

"We shall examine the contributions of this royal artist to South Indian Art under the following heads :-

(1) Architecture and sculpture.

(2) Fine Arts :

(a) Painting *(b) Music*

(3) Literature (poetry, drama etc.)" (p. 220)

☆ ☆ ☆

Kuḍimiyāmalai.

"An inscription of the same characters as those found in the other records of *Mahēndravarman*, and in any case dating from the 7th century was discovered at *Kuḍimiyāmalai* in the Pudukotta state. It was incised on a rock on the slopes of the hill behind the *Śikhānāthasvāmi* temple of the place, and at the right end of the sixth and seventh sections of this inscription, the basement of a *maṇḍapa* belonging to an adjoining rock-cut temple called *Mēlaikkōvil* covered it up so that a few notes in each sub-section together with the words "*samāptāh svarāgamāh*" are lost. This inscription is devoted entirely to music and is said to have been engraved at the instance of a king, a disciple of *Rudrācārya* for the benefit of the pupils. Dr. Jouveau Dubreuil has on sufficiently strong grounds which we shall examine under 'Music', identified this unnamed king with Mahēndravarman whom he calls an accomplished musician." (p. 233-234)

☆ ☆ ☆

"Coming to the inscription itself, it is divided into seven sections corresponding to the seven classical *rāgas*, viz., *(1) Madhyamagrāma, (2) Ṣadjagrāma, (3) Ṣāḍala*(va), *(4) Ṣādhārita, (5) Pañcama, (6) Kaiśikamadhyama* and *(7) Kaiśika*. The arrangement of the notes on the stone is described by Mr. Bhandarkar as follows :- "Each section consists of a collection of groups of four notes, arranged in sub-sections of 16 each sub-section taking up one line of the inscription .... Each group in a sub-section ends in the same note. The note in which a particular *rāga* must be ended is called the *nyāsa* (final). That sub-section which consists of groups having the *nyāsa* for their ending note, is put the last in a section. The other sub-sectins are arranged according to the position of the ending note in the Hindu *gamut* "sa, ri, ga, ma, pa, dha, ni," a sub-section consisting of groups ending in *sa* preceding

★ JOR (Madras) Vol VII - Part 3 & 4 1933. Excerpts taken from his fifty four page article.

one of groups ending in *ri* and so on."*(1. E.I., Vol. XII, p. 227).* The seven *rāgas* mentioned in this inscriptior are not mentioned in the work of Bharata. The later works such as *Māradī-śikṣā* and the *Saṅgīta-ratnākara* of *Sārṅgadēva* have them, though with slight differences.

Thus our inscription is the earliest, permanent record of a wonderful system of notation designec by King *Saṅkīrṇajāti*, whom we can call unhesitatingly "the father of South Indian Music". On comparinc this with the definition of the *rāgas* found in the other two later works, Mr. Bhandarkar has demonstratec that the music of our record agrees more with the *Māradī-śikṣā* than with the *Saṅgīta-ratnākara*, a point that establishes the indebtedness of the *Māradī-śikṣā* to our record. This is further corroborated by a South Indian tradition *(Even Chinnaswami Mudaliar records it in his Oriental Music)* that the present South Indian Music is based on the teachings of sage *Nārada*. Narada is the arch-songster of Hindu mythology. If he is the author of the *Sikṣā* named after him, is he after all the follower of *Mahēndra*, the Father of South Indian Music? Surely even the superior musical accomplishment of the celebrated sage-musician pale into insignificance before the high musical equipment of a "*Mattavilāsa*." The peculiarities in the engraving of this record that reflect the rollicking funny temperament of their royal engraver are :-

(1) It begins with "Siddham", a term of auspicious commencement that is most common in Buddhist records such as the *Āsokan* edicts, the *Amarāvatī* and other Buddhist inscriptions. This is followed by "*Namaḥ Śivāya*" in which the so-called convert to *Śaivism* is offering worship to the "Destroyer of the Universe."

(2) Each *rāga* has got its label or heading on the left side in a margin and is placed against the section concerned, mostly at the beginning of each section.

(3) The letters are in an excellent state of preservation and are written exactly in the same way as other inscriptions of *Mahēndra* are at Trichinopoly, *Kāñcīpuram* and *pallāvaram*. Their palaeography easily points to the record being assigned to Mahēndravarman.

(4) At the bottom of the record, on the left hand side again, a colophon reading as "*Śrī-Rudrācāryaśiṣyeṇa Paramamāhēśwarēṇa rājñā śiṣya-hitārtham kṛtāh svarāgamāḥ*" announces the author of this musical treatise, who is a king, the devoted disciple of *Rudrācārya*. He is said to have made the classification of the *swaras* for the good of the *śiṣyas*. Who are the *śiṣyas* ? Surely those vocalists that were required as a result of his invention to learn to produce in vocal music (*kaṇṭhaśruti*) *(See Mamandur Inscription)* all the *swaras* that a *vīṇa* can easily produce. The term *śiṣyas* would mean all lovers of music or students of music.

The above colophon is followed by four words in Tamil of about the same period which serve the purpose of a correction slip or general remark on the whole subject. They run as "*eṭṭirkum ēḻirkum ivai uriya*" and mean "These (*svaras*) are common to eight and seven." This statement is another stunt probably. Knowing as we do by now *Mahēndravarman*'s ways, we are tempted to suspect that *Mahēndra* probably introduced another *rāga* also, thus making the total number of *rāgas* eight. The statement would either mean that all the *svaras* mentioned in all the seven sections would apply to the eighth *rāga* that he had invented or that the *svaras* mentioned in the seventh section under the seventh *rāga* would also apply to the eighth *rāga*." (P. 305-307)

☆ ☆ ☆

2

THE KUḌIMIYĀMALAI INSCRIPTION ON MUSIC VOL. 1 - SOURCES*

-Ed. R. Sathyanarayana

"The present work has for its subject matter the musical inscription at *Kuḍimiyāmalai* in dukkottai state in South India. At *Kuḍimiyāmalai* (lit : the hill of Him who has the *Śikhā*) is the :*hānāthasvāmi* temple near the *Mēlaikkovil.* This huge inscription is engraved on a rock on the pe of the hill behind the *Śikhānāthasvāmi* temple. The end-signs and some of the last letters of the ɜs of the final sections of the inscription are obscured by the rock-cut *maṇḍapam* in front of the ·laikkovil, but otherwise the writing in the inscription is fairly well-preserved.

It is written in pallavagrantha characters, containing all the headings and the colophon in *samskṛta* ɔept a line in tamil at the end. It contains quadruple groupings of musical notes pertaining to the ven archaic *Śuddhagrāmarāgas - Madhyamagrāma, Ṣaḍjagrāma, Sādhārita, Pañcama,* :*iśikamadhyama* and *Kaiśika* in vogue in ancient India. Thus the inscription which, to my owledge, is unique in the world, and certainly the only primary evidence of contemporary musical ıctice in ancient India, is worthy of wide notice and systematic research. Unfortunately, a similar ;cription at Tirumayyam near Pudukkottai was erased in greater part at a later period and is now nost in an undecipherable condition.

However, I intend to recover what is left of this inscription at a future date. Besides, on the 'ength of certain reasons into which I need not enter here, I believe in the probable existence of me other inscriptions of a similar nature in the same area and I have requested the Archaelogical ›partment of India (southern circle) to institute a search for them.

The inscription is believed to have been composed in the seventh century A.D. on the strength scriptorial and other evidence. Its author is generally believed to be Mahēndra Vikrama Varman I the Pallavas.

Though the inscription was discovered as early as in 1904 and edited by P.R. Bhandarkar in ı14 with commentary with the help of an estampage supplied by the late Rao Saheb Sri H. Krishna ıstri, only an occasional or a casual study of the inscription has been made till now. Thus the Board Research felt that a systematic study of the inscription would be of considerable value in the study Indian Music in its historical perspective.

Among the interesting features of the inscription deserving special notice are the quadruple ouping of musical notes, dots placed on some musical notes, the use of the notes a, u, e and ka, ku, ·; the conspicuous absence of the usage of the notes i and ki, the peculiar end-signs placed at the ıd of each line in the inscription and the line '*eṭṭiṛkum ēḻiṛkum ivai uriya*' at the end". (Foreword vii-viii)

☆☆☆

---

* Pub. Sri Varalakshmi Academies of Fine Arts, Mysore - 1957.

3

కృష్ణదేవుఁడు గాదు, బాలకృష్ణుఁడు★

తెలుఁగు సకలకథాసారసంగ్రహము అయ్యలురాజు రామభద్రవిరచితము "శ్రీకృష్ణదేవరాయ ప్రేరణమున తదంకితముగా రచితమయ్యె" అని వెనుక నొకప్పుడు వ్రాసితిని. అది కృష్ణరాయప్రేరణముననే రచింపఁబడెనుగాని శ్రీకృష్ణదేవరాయనికిఁ గాక శ్రీకృష్ణదేవుని కంకితము సేయఁబడినది అందిట్లు గలదు:

"కనకవస్త్రంబుగల మృదుతనువువాఁడు
భర్మనూపురయుతపదాబ్జములవాఁడు
మించి వేదాంతముల సంచరించువాఁడు
ప్రౌఢి శ్రీకృష్ణుఁ డను పేరఁ బరగువాఁడు.

మదీయభాగ్యవశంబున స్వప్నకాలంబునఁ బ్రసన్నుండై పరమమంత్రోపదేశపూర్వకంబుగా సకలకథాసారసంగ్రహంబునకుఁ గృతినాయకునిఁ గావింపు మని హితోపదేశంబు చేసి యంతర్హితుండయ్యె."

స్వప్నవృత్తాంతమును గవి కృష్ణరాయల కెఱిఁగించెను, ఆ రాజముఖ్యుం డిట్లనియె:

"నీవును బాలకృష్ణపదనీరజభక్తుఁడ వార్యచిత్తమో
దావహసద్గుణుండవు రమాధిపునిం గలలోనఁ గాంచి య
ద్దేవు హితోపదేశమునఁ దేజము నొందినవాఁడ విన్నిటన్
గావున నీ ప్రబంధము ప్రకాశముగా హరి కిమ్ము నావుడున్."

ఇందు పురాణాదులనుండి పుణ్యకథలను రామభద్రకవియే సేకరించినట్లున్నది. రాయలవారి సంస్కృతగ్రంథానుస్మరణము లేదు. ఉపలభ్యమానమగు గ్రంథము తుదిపద్య మిది:

"కడు వచియింపరానిఘనకష్టము లెల్లను గృష్ణు సత్కృపన్
గడచితి మింకమీఁదను ఘనస్ఫుటరాజ్యరమాభివృద్ధిచొ
ప్పడు నని మీరు గోరుటలు బాపురె వ్యర్థము లాయె; నింక నే
నుడువఁగనేల మృత్యు వెడనూల్కొని కొనఁగవచ్చు చేటులన్".

ఈ తుదిపద్యము కృతికర్తదో, కాదేని కృతిప్రేరకునిదో యవసానమును దెలుపుచున్న ట్లున్నది.

శ్రీకృష్ణదేవరాయలవారి కడపటికాలపుకడగండ్లకే యీపద్యము కడుంగడు సరిపడునదిగా నున్నది. ఏకపుత్త్రుఁడు చనిపోవుట, తిమ్మరుసుకన్నులు తీయించుట, తత్పుత్త్రుని తిరుగఁబాటు, తగవులు, ఈ సంక్షోభములో రాయల మరణము - ఇన్నింటి నీ పద్యము ధ్వనించుచున్నది.

శ్రీకృష్ణరాయఁడు రామభద్రకవిని "నీవును బాలకృష్ణపదనీరజభక్తుఁడవు" అన్నాఁడట. ఇక్కడ విశేష మేమనఁగా, నుదయగిరిని జయించినప్పు డక్కడనుండి మిక్కిలి చక్కని బాలకృష్ణవిగ్రహమును శ్రీకృష్ణదేవరాయలు విద్యానగరమునకుఁ గొనివచ్చి దేవళము కట్టించి యందుఁ బ్రతిష్ఠించి పూజించుచుండుఁవాఁడట.

★ చూ. తెలుగు మెఱుగులు. పు. 143-147.

ఆయన బంగరునాణెములందుఁగూడ నాబాలకృష్ణుని విగ్రహము ముద్రితమయియున్నది. కృష్ణరాయలతోపాటు రామభద్రకవియు నా బాలకృష్ణమూర్తిని గొల్చుచుండువాఁడు గాఁబోలును! దివ్యసుందరవిగ్రహ మగునాబాలకృష్ణమూర్తి యిప్పుడు మద్రాసు మ్యూజియములో పూజాపురస్కారములు లేకున్నను దర్శనీయమై యున్నది.

దొరికినవఱకు శ్రీ కృష్ణరాయకృత మగుసకలకథాసారసంగ్రహ శ్లోకము లివి:-

"క్షీరాంభోధితపఃఫలేన మహతా నీరాజితోరఃస్థల
స్ఫారాధీశదినాథిథనయనో ధారాధరశ్యామలః
యో వేదాంతగిరా మలక్ష్యమహిమా దేవేశముఖ్యైస్స్తుతః
సోఽయం తిష్ఠతు మామకీనహృదయే శ్రీ వేంకటాద్రీశ్వరః."

"సాంద్రానందఘన స్సమగ్రకరుణాసంపూర్ణనేత్రాంచలః
మందాకిన్యధివాసమంజుళజటాజూటో....
కళ్యాణాచలకార్ముకః కలయతాం కళ్యాణ మవ్యాహతం
చంద్రాలంకృతమౌళి రద్రితనయాశృంగారితాంగ శ్శివః."

"శ్రీమా నభూ త్తుర్వసువంశమౌళి శ్రీతిమ్మభూపో జగదేకవీరః
స దేవకీనామ్ని కళత్రరత్నే ప్రాసూత ధీరం సుత మీశ్వరాఖ్యమ్"

"స బుక్కమాంబాం పరిణీయ తస్యా మౌదార్య గాంభీర్య వివేక శౌర్యైః
దాక్షిణ్య కారుణ్య నయైశ్చయుక్తం లేభే తనూజం నరసక్షితీశమ్."

"సబాల్య ఏవావని మర్ణవాంతా మత్యర్థశౌర్యేణ నిరంకుశేన,
మాంధాతృముఖ్యాన్ మహితాన్ మహీపాన్ యశోవిశేషై రఖిలా నజైషీత్."

"బాహ్వోర్బలే నార్జితవిత్తజాతైః కృతార్థయిత్వాఖిలమర్థిసార్థమ్-
కాశీప్రయాగాది మహార్హతీర్థే మహాంతి దానాని ముహుశ్చకార."

"కులేన శీలేన గుణేన భక్త్యా ప్రేమ్ణానుకూల్యేన చ సంయుతాయామ్.
నాగాంబికాయాం నరసక్షితీశః ప్రాసూత మాం న్యక్కృతవైరివర్గః".

"సోఽహం సుతం శ్లాఘ్యగుణాన్వితాయం తిమ్మాంబికాయా మిహతిమ్మ భూపమ్,
ఉత్పాద్య నామాస్య సహార్థజాతై స్సమార్పయం వేంకటశైలభర్త్రే".

"ఏవం చ చేతస్యనవాప్య తృప్తిం వాచాపి పూజాం కలయే కథం వా,
శ్రీవేంకటాధీశితు రి త్యుదారం చిత్తే విచారం కలయన్నవాత్సమ్."

"ఉత్సాహం మమ వీక్ష్య మద్గురు రథ శ్రీవ్యాసతీర్థోమునిః
పర్యాలోచ్య పురాణశాస్త్రవివిధామ్నాయేతిహాసాదికాన్,
లబ్ధ్వా స్తత్ర కథాహరేః పశుపతే స్సామ్యం నిరూప్యా (రస్యా?)ధికం
విష్ణుం కీర్తయ సర్వథే త్యుపదిశన్ మహ్యం ముదా దత్తవాన్."

★ ★ ★

4

GLORY OF SRINIVASA★

Dr. R.N. Aralikatti

"Not only *Haridasas* but *Acharyas* and even King Krishnadevaraya of Vijayanagar empire have composed *songs* in *Sanskrit* and *Kannada* singing the *glory of 'Veṅkaṭēswar'* and highlighting the importance of devotion and surrender to God. These songs are very sublime and possess a blend of rhythm and meaning. They display a high order of musical excellence and literary graces. Sincere and passionate devotion of the poet-devotees are transperant throughout. They are the spontaneous outpourings of the emotional ecstasy of the ardent poets. It would be proper on this auspicious occasion (of Brahmotsavam of *Lord Veṅkaṭēswara*) to consider some of the sample songs in Sanskrit, in Kannada and in Marathi by Karnataka King, Acharyas and Haridasas. We may take up the Sanskrit songs first one by king Krishnadevaraya and then by others both in Sanskrit and in Kannada and one in Marathi.

There is a palm-leaf manuscript (incomplete) in Madras Govt. Oriental Manuscripts Library (bearing No. 18299) which is titled 'Krishnadevaraya Kriti' (in Sanskrit) by Krishnadevaraya the famous ruler of Vijayanagar Kingdom. The manuscript records the biographical details of King's family and his great Guru, who advised him to worship Lord Venkateswara etc. In the first and third verses, Lord Venkateswara is saluted and His glory is described. He has dedicated his Kriti to the Lord. He says "*samarpayam Veṅkaṭshaila bhartre*" because he was counselled by Vyasatirth his teacher to sing the glory of Vishnu in all respects in view of the fact that there is no similarity between Hari and Hara and also that all Vedas, Puranas, Shastras, epics (itihasas) proclaim 'Hari' as supreme (Sarvottama). "My guru saw my enthusiam for devotion and he instructed me accordingly". His original words are

"utsaham mama veekshya
madgurunatha shrivyasatirtho munih
paryalochya puranashastra
vividhamnayetihasadikan
labdhahstatra kathah Hareh
pasupateh samyam nirasyadhikam
Vishnum kirtaya sarvathetyupadishan
mahyam muda dattavan".

In the opening verse the king says, "Let that Lord who is designated as Venkatesh, make his abode in my heart. He is one, who is worshipped by waving ceremonial lights around him by none other than sea of milk Kshirasagar)- a privilege he got as a result of his great penance. The Lord has sun and moon as his eys. He is dark blue in complexion like a cloud. His glorious attributes are

---

★ Reproduced as it is from Saptagiri - Sept, 1996.

yond the description of Upanishadic words. He is lauded by all the Gods lead by their chief. To ote the original,

"Kshirambodhi tapah phalena
mahata nirajitorasthalah
taradhisha-dinadhinatha nayano
dharadharshyamalah
yo vedantagiramalakshyamahima
deveshmukhyaih stutah
soyam tishtatu mamakina hrdaye
Shri Venkateshabhidhah"

In the third verse also the king praises the Lord Venkateswara designating him as Mukunda in e following words. "Lord's true essence would have been confined to words alone had His form not rvaded all the worlds (universe) eternally. His attributes are described in detail in Upanishadic atements. He is the Lord of both Sridevi and Bhudevi. He is free from all blemishes. He is unborn d is eternal bliss. I salute such a Lord Mukund (Venkatesh). To quote,

Brahmandanyakhilani chenna satatam
vyaptani tattadrga
Pyakaram sabadamatratamupagatam
yasyaiva satyatmanah
tam vedantavacah prapancitagunam
lakshmimahivallabham
nityanandamajam nirastaduritam
vande mukundam vibhum II

From a sample of the couple of verses cited above it would be obvious that the king's poetic ords reflect the glory of the Lord, as contained in the vedas and puranas. He says he could not get lace in his heart by mere verbal praise (stuti) of the Lord. So his teacher advised him to perform ja daily and to become permanent devotee of Lord Venkateshwar. He says :

evam ca cetasyanavapya trptim
vacapi pujam kalaye katham va;
Sri Venkateshadhishiturityudaram
citte vicaram kalayan avatsam

Perhaps this refers to his stay in Chandragiri with his guru Vyasatirtha, when he was inspired by e latter to be an ardent devotee of Lord Venkatesh by actually performing His daily worship. The otsteps to the Hill from Chandragiri side were constructed for this purpose and this bespeaks of evotion of the king to the Lord". (p 3-5)

☆ ☆ ☆

5

A NEW SANSKRIT WORK OF KṚṢṆADEVARĀYA★

V. Prabhakara Sastri

(Govt. Oriental Mss. Library, Madras)

"*Kṛṣṇadevarāya* states in his *Āmuktamālyadā* that he composed some works in Sanskrit, *viż* *Madālasācarita, Jñānacintāmaṇi, Sakalakathāsārasaṅgraha, Satyāvadhūprīṇana* and *Rasamañjaı* Some verses from the *Rasamañjarī* and *Satyāvadhūprīṇana* are cited in the Sanskrit anthologicı work called the *Prapañcadarpaṇa*, (A Ms. of this work was acquired near the border of Orissa for the Madrı Government Oriental Mss. Library), in which, however, these works are attributed not to *Kṛṣṇarāya* himse but to his poet laureate *Allasāni Peddana*. It may, however, be noted that, like other anthologies, th *Prapañcadarpaṇa* also shows a good deal of confusion regarding the authorship of works cited in i

A play ascribed to *Kṛṣṇarāya*, called the *Jāmbavatīkalyāṇa* not mentioned in the *Āmuktamālyad* is found in the Sarasvati Mahal Library at Tanjore. A part of the *prastāvanā* in this play is lost. Bı what remains of the *prastāvanā* and the colophon makes it clear that *Kṛṣṇarāya* is the author of th work.

शेषक्ष्माधरनायकस्य कृपया सप्तार्णवीमध्यगां
रक्षन् गामिह कृष्णरायनृपतिर्जीयात्सहस्रं समाः ।

A new Sanskrit work of *Kṛṣṇarāya* has been recently discovered in the Madras Governmeı Oriental Mss. Library. **The Ms. is a fragment containing only the introductory portion of th work. The names of the work and the author cannot be distinctly made out, but from th verses that are preserved, there can be no doubt that the work was written by *Kṛṣṇadevarāy*ı From the drift of the verses we can make out the name of the work as th *Sakalakathāsārasaṅgraha*.** In the *Āmuktamālyadā* it is said that *Kṛṣṇadevarāya* culled out storie from *Śruti, Purāṇa, Upapurāṇa* and *Saṁhitā* and composed the *Sakalakathāsāra- saṅgraha*. Tr Ms. mentioned above answers this description. Therefore I have identified it as th *Sakalakathāsārasaṅgraha*.

Kṛṣṇarāya states that he undertook to write this work at the command of his Guru *Vyāsa Tīrth* *Vyāsarāya* is said to have been a Guru of *Kṛṣṇadevarāya* according to *Mādhva* literary tradition; bı no exact reference to this fact is found in any known historical work. It is noteworthy that this fact explicitly mentioned in this work composed by *Kṛṣṇadēvarāya* himself. The poet *Ayyalarāż* *Rāmabhadra* began to compose in Telugu at the instance of *Kṛṣṇadēvarāya* a big *Vaiṣṇavite Prabandl* called *Sakalakathāsārasaṅgrahamu*, to be dedicated to the king, (This work was intended to be dedicated n to the King *Kṛṣṇarāya* but to *Bālakṛṣṇa* the Lord whom they worshiped. This correction was given by Sri Sastri in his no "*Bālakṛṣṇa* not *Kṛṣṇadeva*" See Telugumerugulu PP. 143-147 (1948; 1960)) (*Pariśiṣṭam*-3)but owing probably to tr unexpected death of the *Rāya*, the work was not completed. This unfinished work is available in tr Madras Government Oriental Mss. Library. It can be inferred that this Telugu compilation of *Rāmbhad* is an adaption of the *Rāya's* Sanskrit work of the same name, mentioned in the *Āmuktamālyadā*, ar

★ JOR. Madras (July - Sept. 1939).

tten by the *Rāya* at the instance of *Vyāsarāya* as is known from the available fragmentary . There seems to be a similar connection between the Sanskrit *Satyāvadhūprīṇana* of *Kṛṣṇaraya* d the Telugu *Pārijātāpaharaṇa* of Nandi Timmanna, both of which deal with the same story. Though Sanskrit original is not available, its Telugu adaptation is available.

Extracts from the Madras Ms. of the *Sakalakathāsārasaṅgraha* of *Kṛṣṇarāya.*

स बुक्कमाम्बां परिणीय तस्या-
मौदार्यगाम्भीर्यविवेकशौर्यैः ।
दाक्षिण्यकारुण्यनयैश्च युक्तं
लेभे तनूजं नरसक्षितीशम् ।।

स बाल एवावनिमर्णवान्ता -
मत्यर्थ(?)शौर्येण निरङ्कुशेन ।
मान्धातृमुख्यान् महितान् महीपान्
यशोविशेषैरखिलानजैषीत् ।।

बाह्वोर्बलेनार्जितवित्तजातैः
कृतार्थयित्वाखिलमर्थिसार्थम् ।
काशीप्रयागादिमहार्हतीर्थे
महान्ति दानानि मुहुश्चकार ।।

कुलेन शीलेन गुणेन भक्त्या
प्रेम्णानुकूल्येन च संयुतायाम् ।
नागाम्बिकायां नरसक्षितीशः
प्रासूत मां न्यक्कृतवैरिवर्गः ।।

सोऽहं सुतं श्लाघ्यगुणान्वितायां
तिम्माम्बिकायामिह तिम्मभूयम् ।
उत्पाद्य नांमास्य सहार्थजातैः
समार्पयं वङ्कटशैलभर्त्रे ।।

एवं च चेतस्यनवाप्य तृप्तिं
वाचापि पूजां कलये कथं वा ।
श्री वेङ्कटधीशितुरित्युदारं
चित्ते विचारं कलयन्नवात्सम् ।।

उत्साहं मम वीक्ष्य मद्गुरुरथ श्रीव्यासतीर्थो मुनिः
पर्यालोच्य पुराणशास्त्रविविधाम्नायेतिहासादिकान् ।
लब्धास्तत्र कथा हरेः पशुपतेः साम्यं निरूप्या (निरस्या) धिकं
बिष्णुं कीर्तय सर्वथेत्युपदिशन् मह्यं मुदा दत्तवान् ।।"

☆☆☆

6

లేఖలు - లేఖాంశాలు

౧

Prof. V. ANANDA MURTHY
M.A., Ph.D.
Head (Retired)

DEPARTMENT OF TELUGU
Osmania University
Hyderabad - 500 007.

28/4/94

విద్యాశాఖామాత్యులు
మాన్యశ్రీ డా॥ పి.వి. రంగారావు గారికి

ఆర్యా! వందనములు.

15, 16 శతాబ్దుల నాటి శిలాశాసనాల ప్రతిబింబాలు తిరుపతి నుండి సేకరించినవి వెంటనే పరిశీలింపవలసినవి. అవి మన సంస్కృతికి ప్రతిబింబాలు. స్వరసహితమైన సంకీర్తనసాహిత్యం అందులో ఉన్నది. వాటిని పరిశీలించి ఆవిష్కరించి ఆనాటి సంగీత స్వరూపాన్ని తాళ్లపాకకవులసాహిత్యాన్ని ఉద్ధరించవలసి ఉన్నది. ఈ విషయమై జూన్ నెలలో ఒక వర్క్‌షాప్ నిర్వహిస్తే బాగుండును. సంగీత సాహిత్యవేత్తలను పదిమందిని ఆహ్వానించి ఇక్కడే ఆర్కియాలజీ శాఖలో ఆ గోష్ఠిని నిర్వహింపదగును. శాసన ప్రతిబింబాలు కూడా పురాతత్త్వశాఖవారి కడనే ఉన్నవి. ఈ విషయాన్ని ఆమోదించి పురాతత్త్వశాఖ వారికి తగు ఆదేశాల నందిస్తే మీ సూచనల మేరకు ఆ కార్యము నిర్విఘ్నముగా నెరవేరునని నా విశ్వాసము. ఇది మన రాష్ట్రప్రభుత్వము, తిరుమల తిరుపతి దేవస్థానమువారు పూనుకొని గొప్పగా నిర్వహించవలసిన సన్నివేశము. ఉచితము చేయ ప్రార్థన.

మీవాడు
వేటూరి ఆనందమూర్తి.

ఌ

Prof. V. ANANDA MURTHY
M.A., Ph.D.
Head (Retired)

DEPARTMENT OF TELUGU
Osmania University
Hyderabad - 500 007.

మనవి

తాళ్లపాకకవుల సంకీర్తనసాహిత్యాన్ని ప్రఖ్యాతపరచిన కీర్తి కీ.శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారిదే. వారే గుర్తించి సేకరించిన రెండు సంగీతశిలాశాసనాలు* గత అర్ధశతాబ్దికాలంగా తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆధీనంలోనే వున్నవి. అయినా నేటివరకూ వాటిని పట్టించుకున్నవారుగానీ, పరిశీలించినవారుగానీ లేకపోయినారంటే ఆశ్చర్యమే !

ఈ శాసనాలు మన కర్ణాటకసంగీతచరిత్రవికాసపరిశీలనకు, అవగాహనకు దోహదం చేసే ప్రప్రథమ సంగీత రచనలు. సస్వరంగా రాగతాళాలతో శాసనబద్ధమైన సంకీర్తనలిందులో వున్నవి. లిపిని బట్టీ, భాషను బట్టీ, ముద్రను బట్టీ ఇవి తాళ్లపాకకవులకృతులే అన్నది నిశ్చయము.

మొత్తము 5 గానీ అంతకు అధికంగాగానీ చెక్కించిన అప్పటి శిలాశాసనాలలో మనకిప్పుడు తిరుపతిలో లభ్యమైనవి రెండుమాత్రమే. తక్కిన వాటికోసం తిరుపతిలోనే ఇంకా పరిశీలన జరగాలి.

బహుకాలంగా గుర్తింపు లేక పడివుండిన ఈ సంగీత శాసనాలను ఇటీవలనే క్రింది విద్వన్మండలి కలిసికట్టుగా మూడు నాలుగు మాసాలపాటు శ్రమకోర్చి చదివి, పాఠ పరిశీలన గావించి, శక్యమైన విధంగా సంస్కరించి ఒక దారికి తీసుకువచ్చింది.

1. డా॥ పి.వి. పరబ్రహ్మశాస్త్రి, లిపిశాస్త్రవేత్తలు
2. డా॥ తిరుమల రామచంద్ర, సంస్కృతవిద్వాంసులు
3. శ్రీ ఆకెళ్ళ మల్లికార్జున శర్మ, సంగీతవిద్వాంసులు
4. శ్రీ ఎన్.ఎస్. శ్రీనివాసన్, సంగీతవిద్వాంసులు
5. డా॥ వేటూరి ఆనందమూర్తి, సాహిత్యపరిశోధకులు., మొదలగువారు.

కనుక ఈ విషయమై వెంటనే ఒక సంగీతసాహిత్యగోష్ఠి ఏర్పాటు కావాలి. పేరుమోసిన సంగీతసాహిత్య విద్వాంసులను, ఆ సమావేశాలకు ఆహ్వానించి, తిరుపతి / హైదరాబాదుల్లో జాతీయస్థాయిలో కనీసం మూడు రోజుల పాటు ఒక గోష్ఠిని నిర్వహించి శాసనస్థ సంగీతసాహిత్యవిషయాలను చర్చించుకోవాలి.

అందుకు విద్వన్మండలి పఠించి పరిష్కరించిన శాసనపాఠాన్ని కంప్యూటర్ కెక్కించి తగు జాగరూకతతో పరిశీలనార్థం ఎన్నికగన్న సంగీతసాహిత్యవిద్వాంసులకు ముందుగానే అందించి పరిశీలింపజేయాలి.

ఆపైన ఆయా విషయాలను శాసనలిపి ప్రతిని దగ్గరుంచుకొని తిరిగి చదివి చర్చించి శాసనపాఠంలోని సమగ్రరూపాన్ని ఆవిష్కరించుకోవాలి. ఆ పిదప నాగరి, తెలుగు, ఆంగ్ల లిపుల్లో పరిష్కృతశాసనపాఠాన్ని ఎస్టాంపేజీలతో సహా అంతర్జాతీయ స్థాయిలో ముద్రించుకోవాలి. అప్పుడు మన కర్ణాటకసంగీతవికాసచరిత్రపరిశోధనలో ఒక అపూర్వఘట్టాన్ని ప్రప్రథమంగా ప్రపంచానికి చాటిన ఖ్యాతి తెలుగువారికి దక్కుతుంది.

విద్వన్మండలి కావించిన ఈ కృషికి గుర్తింపు కలుగుననీ, తాళ్లపాకకవులు మన కర్ణాటకసంగీతవికాసానికి చేసి మౌలికమైన సేవ జగద్విదితం కాగలదనీ, మన సాంస్కృతికవారసత్వం ఖిలమైపోకుండా నిలువగలదనీ, ఈ విషయమై మన రాష్ట్రప్రభుత్వం / తిరుమల తిరుపతి దేవస్థానం వెంటనే తగు చర్య గైకొనగలదనీ హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము ఈ గోష్ఠి నిర్వహణకు, గ్రంథ ముద్రణకు ఎంత వ్యయమైనా వెనుదీయరాదనీ హృదయపూర్వకంగా నివేదిస్తున్నాను.

వేటూరి ఆనందమూ

20 నవంబరు, 199

VETURI PRABHAKARA SASTRY MEMORIAL TRUST

(Regd. No. 1573/IV/1982)
6/2 RT (New), Vijayanagar Colony, Hyderabad - 500 057.

Date : Nov. 25, 1996

To
The Chairman,
T.T. Devasthanams,
Tirupathi.

Sir,

Sub : Publications - Printing of the Newly discovered Svarasahita Kirtanas of Annamayya - Financial Aid - Requested.

***

Way back, during 1948-49 two huge stone slabs (7' x 4' x 9") containing some Kirtanas of Annamacharya, in Sanskrit and Telugu Script have been discovered in the temple complex at Tirumala and subsequently the stones were removed to the Sri Venkatesvara Museum, Tirupati. The late Sri Veturi Prabhakara Sastry garu was the Chief source of inspiration behind this Monumental Discovery*.

About three years back, on my initiative, the writings on the stones have been carefully taken in the form of estampages through the courtesy of the State Archaeological Department. The copied estampages so prepared were studied and deciphered by a team of eminent scholars in Sanskrit, Padasahitya, Epigraphy and Musicology. It took about four months to the team to decipher and prepare a definitive reading of all the 194 lines containing more than 21 Musical compositions.

The manuscript is now with the team of scholars which intends to publish the same incorporating and acknowledging suggestions if any, for a better and meaningful reading in a formal group discussion with select scholars, preceding the publication, in view of its rare and unique nature.

As the Musical compositions are in Sanskrit language it is appropriate to publish them in a book form both in Telugu and Nagari characters, so that non-Telugu music lovers and scholars the world over, could get the benefit of reading and learning the musical tradition of the past from the available compositions of the earliest known 15th Century Telugu Vaggeyakara.

Above all, this is the earliest and the only known instance where Annamayya's Kirtanas are found incised on stones with Sahitya coupled with detailed Svara notation and indications of Raga, Tala, Pallavi,

Charanam and the nature of the compositions as well. Such a monumental work should be publish forthwith without any further delay or relegating the same to the Museum walls goes without saying.

On my initiative again in April 1994 the then Government of A.P. issued a G.O. sanctioning fun asked for the conduct of a workshop in this regard. The Director of Archaeology and Museums, A. promised to arrange for the workshop and the publication. However, it is unfortunate that even after tv and half years the project has not materialised till date, perhaps for paucity of funds. In view of t International importance of the subject we, the team members of the Editorial Board take full responsibili to get this book published.

In this connection, we request the T.T.D. Authorities to meet the full financial expenditure and suppc publication of this rare work connected with the Devasthanams, in a fitting manner. Budget Estimate for t Project is enclosed.

Yours sincerely,

Sd/-

(V. ANANDA MURTHY)

TIRUPATI

★ శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు 1949లో ఈ స్వరసహితసంకీర్తనశిలాలేఖఫలకాలు తాళ్లపాకకవుల రచనలనియే భావించిరి. నేడు "ప్రథమోపల స్వరసహితసంకీర్తనశిలాలేఖఫలకము"ల గ్రంథసంపాదకులును పరిశీలనానంతరము అట్లే భావించి విశ్వసించుచున్నారు. తాళ్లపాకకవు చరిత్రను, వారి సంకీర్తనవాఙ్మయమాహాత్మ్యమును ప్రఖ్యాతపరచిన కీర్తి మౌలికముగా శ్రీ ప్రభాకరులదే కనుక ఇట్టిపట్టులందు లేఖల వారినే, వారి ప్రేరణమునే ప్రధానముగా స్మరించుటాయెను. నాటి యీ పరిశోధనసందర్భము లెరిగినవారి కిది వ్యక్తమే.